
కీర్తనలు

# సంకీర్తనల్లో తిరుమల శ్రీనివాసుని ప్రశంస - ఒక పరిశీలన



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# కృతజ్ఞతాంజలి

**"ప్రముఖ కన్నడాంధ్ర వాగ్గేయకారుల సంకీర్తనలలో తిరుమల శ్రీనివాసుని ప్రశంస - ఒక పరిశీలన"** అనే అంశంపై పరిశోధన చేయడానికి అవకాశమిచ్చి పరిశీలించడానికి అంగీకరించి, నిర్మాణాత్మకమైన సూచనలిస్తూ, పర్యవేక్షించిన గురువులు డా. సి. గోవిందరాజు. తెలుగు శాఖాధ్యక్షులు (10-7-98 వరకు) కర్నూలు వారికి.

నా పరిశోధనాంశాన్ని సూచించి ప్రోత్సహించిన గురుతుల్యులు ఆచార్య కె. సర్వోత్తమరావు, డీన్, హ్యూమానిటీస్, శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం, తిరుపతి వారికి.

నా పరిశోధనలో అమూల్యమైన సలహాలందించి, యెంతో వుత్తేజాన్నిచ్చిన డా. టి. జి. ఆర్. ప్రసాద్, తెలుగు ఉపన్యాసకులు, శ్రీ వైద్యం వేంకటేశ్వరాచార్యులు, సిల్వర్ జూబ్లి కళాశాల, కర్నూలు వార్లకు,

నా పరిశోధనలో సలహాలనిస్తూ వచ్చిన మా నాన్నగారు శ్రీ మాళగి నారాయణాచార్యులు, విషయ సేకరణలో తోడ్పడిన టి. టి. డి. దాస సాహిత్య ప్రాజెక్టు స్పెషల్ ఆఫీసర్ శ్రీ కె. అప్పణాచార్యులు వార్లకు,

గ్రంథ ముద్రణకు ఆర్థిక సహకారాలనందించిన తిరుమల తిరుపతి దేవస్థానం వారికి, శ్రీమత్‌భాగవత సేవా సమితి వ్యవస్థాపకులు పండిత శ్రీ పగిడాల ఆనంద తీర్థాచార్యులు, ఉత్తరాదిమఠము వార్లకు ,

పరిశోధనకు ప్రోత్సహించిన శ్రీ చంద్రశేఖర కల్కూర, శ్రీ వసంత మురుడిత్తాయ, శ్రీ జి. నరసప్ప, శ్రీ యం. రామగోవిందప్ప గార్లకు,

పరిశోధనను తొందరగా పూర్తి చేయడానికి సహకరించిన నా జీవిత భాగస్వామిని శ్రీమతి మాళగి వసుధకు, నేను వ్రాసుకుంటున్నప్పుడుగాని, చదివేటప్పుడుగాని, అల్లరి చేయని మా అమ్మాయి దుర్గ, అబ్బాయి చి. పవన్ రాజ్‌లకు,

పరిశోధన చేయుటకు నన్ను ప్రోత్సహించిన అన్నయ్యలకు, అక్కయ్యలకు, వదినలకు మరియు బావగార్లకు,

ఈ ప్రతిని సకాలంలో అందంగా డి. టి. పి. చేసి మరియు ముద్రించి యిచ్చిన శ్రీ పి. వీర రాఘవ రెడ్డి, చి. నరేంద్రనాథ రెడ్డి (బుజ్జి) నరేంద్ర గ్రాఫిక్స్, కర్నూలు వారికి,

నా పరిశోధనలో ప్రత్యక్షంగా, పరోక్షంగా, సహకరించిన అందరికి

నా హార్దమైన కృతజ్ఞతలు

**మాళగి వ్యాసరాజ్**

# విషయ సూచిక


| | పుటలు |
|---|---|
| 0. ప్రవేశిక | i - iii |
| 0.1 పరిశోధనాంశం - పరిమితి | |
| 0.2 ఎన్నిక - హేతువులు | |
| 0.3 పరిశోధనాకరాలు | |
| 0.4 లక్ష్యం - ప్రణాళిక | |
| 1. భక్తి స్వరూప వికాసాలు - తిరుమల శ్రీనివాసుడు | 1-16 |
| 1.1 భక్తి - ప్రాచీనత | 1 |
| 1.2 భక్తి - నిర్వచనం | 2 |
| 1.3 ప్రాచీన గ్రంథాల్లో భక్తి | 3-8 |
| 1.3.1 భక్తి రసాయన గ్రంథము | 3 |
| 1.3.2 భక్తి సారామృత సింధువు | 3 |
| 1.3.3 ద్రవిడోపనిషత్సార సంగ్రహము | 3 |
| 1.3.4 భగవద్గీత | 3 |
| 1.3.5 శ్రీమద్భాగవతం | 6 |
| 1.3.6 ప్రాచీనాంధ్ర సాహిత్యం - భక్తి | 6 |
| 1.4 సంస్కృత సాహిత్యం - తిరుమల శ్రీనివాసుడు | 8-13 |
| 1.4.1 వేదాలు - వేంకటేశ్వరుడు | 9 |
| 1.4.2 ఉపనిషత్తులు - వేంకటేశ్వరుడు | 10 |
| 1.4.3 పురాణాలు - వేంకటేశ్వరుడు | 10 |
| 1.5 తెలుగు పద్యకవిత - శ్రీనివాసుని ప్రశంస | 13-16 |
| 2. వాగ్గేయకారులు - తిరుపతి | 17-48 |
| 2.1 నిర్మాణాలు | 17-21 |
| 2.1.1 స్వామి పుష్కరిణి | 17 |
| 2.1.2 మండపాలు | 18 |
| 2.1.3 శిల్పాలు | 18 |
| 2.1.4 తిరుమల శిఖరం | 18 |

2.1.5 సంకీర్తన భాండాగారం 20
2.1.6 అనుబంధ దేవాలయాల జీర్ణోద్ధరణ 20
2.1.7 మఠాలు 21
**2.2 అర్చకత్వం 21–23**
**2.3 తిరుపతి పాలకులు – వాగ్గేయకారులు 23–29**
2.3.1 సాళువ నరసింహ రాయలు – శ్రీపాదరాయలు 23
2.3.2 సాళువ నరసింహ రాయలు – అన్నమయ్య 25
2.3.3 శ్రీకృష్ణదేవరాయలు – వ్యాసరాయలు 27
2.3.4 శ్రీకృష్ణదేవరాయలు – పురందరదాసులు 29
**2.4 వాగ్గేయకారుల మధ్య సంబంధ బాంధవ్యాలు 30–36**
2.4.1 గురు శిష్య పరంపర 30
2.4.2 సహాధ్యాయ సంబంధం 30
2.4.3 రక్త సంబంధం 30
2.4.4 పరస్పర ప్రభావం 31
2.4.5 ఏకరాజాశ్రయం 32
2.4.6 సమకాలీన సంబంధం 32
2.4.7 సమాగమాలు 34
**2.5 ప్రతీతులు 36–38**
2.5.1 స్వప్న సంబంధితాలు 36
2.5.2 కొండనెక్కడంపై జనశ్రుతులు 37
**2.6 సాహిత్యసంస్థలు – వాగ్గేయకారులు 38**
**2.7 ఉత్సవాలు, కైంకర్యాలు – వాగ్గేయకారులు 38–39**
2.7.1 వారోత్సవాలు – అభిషేకం 39
**2.8 సాహిత్యసేవ 39–48**
2.8.1 తాళ్ళపాక అన్నమాచార్యులు 40
2.8.2 శ్రీపాదరాయలు 40
2.8.3 తాళ్ళపాక పెద తిరుమలాచార్యులు 40
2.8.4 శ్రీ వ్యాసరాయలు 41
2.8.5 శ్రీ వాదిరాజులు 42
2.8.6 శ్రీ పురందర దాసులు 44

2.8.7 శ్రీ కనకదాసులు 44
2.8.8 తాళ్ళపాక చినతిరుమలాచార్యులు 44
2.8.9 శ్రీ విజయదాసులు 45
2.8.10 శ్రీ ప్రసన్న వేంకటదాసులు 45
2.8.11 శ్రీ గోపాలదాసులు 45
2.8.12 శ్రీ జగన్నాథ దాసులు 45
2.8.13 తరిగొండ వెంగమాంబ 46
2.8.14 గురుశ్రీశ విఠలదాసులు 46
2.8.15 త్యాగయ్య 46
2.8.16 ముత్తుస్వామి దీక్షితులు 47
2.8.17 సుబ్బరాయ శాస్త్రి 47
2.8.18 వీణా కుప్పయ్య 47
2.8.19 శ్రీ గురుజగన్నాథ దాసులు 47
2.8.20 పట్నం సుబ్రహ్మణ్యం అయ్యర్ 47
2.8.21 ఉరగాద్రివాస విఠలదాసులు 48

**3. శ్రీనివాస సంకీర్తనలు - వర్గీకరణ 49-82**

**3.1 కన్నడాంధ్ర వాగ్గేయకారుల సంస్కృత సాహిత్యం 49-58**

3.1.1 సంస్కృత సంకీర్తనలు 50
3.1.2 సంకీర్తనేతరాలు 55

**3.2 కన్నడాంధ్ర సంకీర్తనలు 58-82**

3.2.1 వ్యావహారిక కీర్తనలు 58
3.2.2 సంకీర్తనల్లో జానపద గేయరీతులు 69
3.2.3 వర్గీకరణ పట్టిక 82ఎ

**4. శ్రీనివాస సంకీర్తనలు - వస్తువైవిధ్యం 83-188**

**4.1 తిరుమల 83-99**

4.1.1 తిరుమల కొండ 83

4.1.2 మోకాళ్ళ ముడుపు 86
4.1.3 గోపురాలు 87
4.1.4 తిరుమల శ్రీనివాసుని దర్శించవలసిన పద్ధతి 88
4.1.5 తిరుమల తీర్థాలు 90
4.1.6 వరాహ స్వామి 94
4.1.7 మహాద్వారం మొదలుకొని లోపలి భాగమంతా 95
4.1.8 తిరుమలలో తీర్థ విక్రయం 96
4.1.9 తిరుమలకు విచ్చేసే భక్తులు 97
4.1.10 తిరుమలలో యితర వేల్పులు 98
4.1.11 తొండమాన్ చక్రవర్తి 98

**4.2 శ్రీనివాస విగ్రహ వర్ణన 99-111**

4.2.1 పాదాలు 99
4.2.2 పాదాల నుండి నడుము వరకు 101
4.2.3 ఉదర భాగంపైనుండి 103
4.2.4 అభయ హస్తం 106
4.2.5 ముఖ పద్మం 107
4.2.6 ఆభరణాలు 107
4.2.7 ఆయుధాలు 109

**4.3 రామాయణ ఘట్టాలు 111-129**

4.3.1 సంకీర్తనల్లో సంగ్రహ రామాయణం 111
4.3.2 యాగ సంరక్షణ 116
4.3.3 అహల్యా శాపవిమోచనం 117
4.3.4 సీతాకళ్యాణం 118
4.3.5 వనవాసం 120
4.3.6 శబరి కథ 122
4.3.7 వాలి వధ, సుగ్రీవ పట్టాభిషేకం 124
4.3.8 వారధి నిర్మాణం 125
4.3.9 రావణ సంహారం 126
4.3.10 విభీషణ పట్టాభిషేకం 128
4.3.11 ఉత్తరకాండ 129

**4.4 భాగవత పాత్రలు** **129-162**

4.4.1 మానవీకరించబడ్డ పాత్రలు 129

4.4.2 సహజ పాత్రలు 133

4.4.3 భాగవత పాత్రల వర్గీకరణ పట్టిక 161

**4.5 సంబోధనలు** **163-188**

4.5.1 ప్రాదేశిక సంబంధి 163

4.5.2 పౌరాణిక సంబంధి 170

4.5.3 సంబోధనల వర్గీకరణ పట్టిక 187

4.5.4 సంకేతాల వివరణ 188

**5. శ్రీనివాస సంకీర్తనలు - తాత్వికత** **189-232**

**5.1 జ్ఞానం** **189-209**

5.1.1 పరమాత్మ తత్త్వం 190

5.1.2 జీవతత్త్వం 201

5.1.3 దేహం 205

5.1.4 ముక్తి 206

5.1.5 సాధన 207

5.1.6 గురువు 207

5.1:7 స్వామివారి అనుగ్రహం 208

**5.2 భక్తి** **209-228**

**5.3 వైరాగ్యం** **228-230**

**5.4 కీర్తనల్లో భగవద్గీతాంశాలు** **230-232**

ఉపకరించిన గ్రంథాలు **233-241**

అనుబంధం **242-247**

# ప్రవేశిక

ఎన్నుకొన్న పరిశోధనాంశం - దాని పరిమితి, ఎన్నికకు కారణాలు, పరిశోధనకు ఉపకరించిన ఆకరాలు, ఈ పరిశోధనా లక్ష్యం, ప్రణాళిక ఈ ప్రవేశికలో యివ్వబడ్డాయి.

## 0.1 పరిశోధనాంశం - పరిమితి

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పిహెచ్. డి. పట్టాకోసం ఎన్నుకోబడిన పరిశోధనాంశం ''ప్రముఖ కన్నడాంధ్ర వాగ్గేయకారుల సంకీర్తనలలో తిరుమల శ్రీనివాసుని ప్రశంస - ఒక పరిశీలన. ఈ శీర్షికలో కన్నడాంధ్ర వాగ్గేయకారులని పేర్కొన్నప్పటికి పరిశోధనలో కన్నడ వాగ్గేయకారులకే ప్రాధాన్యతనివ్వడం జరిగింది. ప్రముఖ తెలుగు వాగ్గేయకారులు చేసిన శ్రీనివాస ప్రశంసను సందర్భానుసారంగా పేర్కొనడం జరిగింది. తాళ్ళపాక వంశీయులైన అన్నమయ్య, పెద తిరుమలయ్య, చిన తిరుమలయ్యల జీవితాలు, రచనలపైన యిప్పటికే ఎంతో పరిశోధన జరిగింది. చర్విత చరణం అవుతుందనే ఉద్దేశ్యంతో గ్రంథం విస్తరభీతిచేత ఈ పరిశోధనలో తెలుగు వాగ్గేయకారుల సంకీర్తనలలోని తిరుమల శ్రీనివాస ప్రశంసకు రేఖామాత్రంగా ప్రాధాన్యతను యివ్వడం జరిగింది.

## 0.2 ఎన్నిక హేతువులు

కన్నడ హరిదాసుల సాహిత్యంలో వుండే పరిచయం, ద్వైత సిద్ధాంతం మీద వుండే అభిలాష ఈ పరిశోధనకు ప్రేరేపించిన వైయక్తిక కారణాలు. ''అన్నమయ్య – పురందరదాసు'' లాంటి కన్నడాంధ్ర పద కవులను తీసుకొని తూలనాత్మక పరిశోధనలు వెలువడ్డాయి. అయితే ప్రముఖ కన్నడాంధ్ర పదకవుల సంకీర్తనలమీద ప్రత్యేకించి పరిశోధనలు జరుగలేదు. ఈ లోటును తీర్చే క్రమంలో ఈ పరిశోధన సాగింది.

## 0.3 పరిశోధనాకరాలు

ఈ పరిశోధనకు తిరుమల తిరుపతి దేవస్థానం వారి దాస సాహిత్య ప్రాజెక్టు వారు ప్రచురించిన శ్రీనివాసునిపై కన్నడ వాగ్గేకారుల సంకీర్తనలుండే ఆరు సంపుటాలు ప్రధాన ఆకరాలుగా నిలిచాయి. వీటిలో తొమ్మిది మంది హరిదాసుల కీర్తనలు మాత్రమే ఉన్నాయి. మిగిలిన ముగ్గురికి సంబంధించిన కీర్తనలను ఇతర గ్రంథాలనుండి గ్రహించవలసి వచ్చింది. తాళ్ళపాకవారి రచనలన్నీ తి.తి. దేవస్థానంవారి సంకలనాలే. మిగిలిన వారి కీర్తనలు వేరు వేరు గ్రంథాలనుండి స్వీకరించబడ్డాయి.

## 0.4 లక్ష్యం – ప్రణాళిక

ప్రముఖ కన్నడాంధ్ర వాగ్గేయకారులు తమ సంకీర్తనల్లో తిరుమల శ్రీనివాసుని వాఙ్మసూనాలతో ఎలా అర్చించారో తెలుసుకోవడమే ఈ పరిశోధన ధ్యేయం. వేసుకొన్న లక్ష్యాన్ని సాధించడానికి ఈ కింది విధంగా ప్రణాళికకు రూపకల్పన జరిగింది.

ఈ పరిశోధనకు నేపథ్యంగా ప్రథమాధ్యాయంలో భక్తి స్వరూప వికాసాలు, అటు సంస్కృత సాహిత్యంలో యిటు తెలుగు పద్య కవితలో శ్రీనివాసుని ప్రశంస స్థూలంగా పరామర్శించడమైంది.


రెండవ అధ్యాయంలో వాగ్గేయకారులు పలు నిర్మాణాల్లో పాలు పంచుకొన్న విషయాలను నాటి పాలకులతో వున్న సంబంధాలను, సాహిత్య సేవలను సంగ్రహంగా అనుశీలించడమైంది.

మూడవ అధ్యాయంలో వాగ్గేయకారుల సంస్కృత సాహిత్యాన్ని కన్నడాంధ్ర సంకీర్తనలను వర్గీకరించి పరిశీలించడమైంది.

నాల్గవ అధ్యాయంలో సంకీర్తనల్లో తిరుమల శ్రీనివాస విగ్రహ వర్ణన, రామాయణ ఘట్టాలు, భాగవత పాత్రలు, సంబోధనలు అనే శీర్షికలుగా వింగడించి సంకీర్తనల్లో వస్తువును పరిశీలించడమైంది.

చివరి అధ్యాయంలో ''శ్రీనివాస సంకీర్తనలలోని తాత్త్వికత'' లో జ్ఞానం, భక్తి, వైరాగ్యం వంటి అంశాలను క్లుప్తంగా సమీక్షించడమైంది.

చివరిలో ఉపయుక్త గ్రంథ సూచిక, అనుబంధాలు యివ్వబడ్డాయి.



# 1

# భక్తి స్వరూప వికాసాలు - తిరుమల శ్రీనివాసుడు

భక్తి- ప్రాచీనత, భక్తి - నిర్వచనం, ప్రాచీన గ్రంథాల్లో భక్తి, సంస్కృత సాహిత్యం- తిరుమల శ్రీనివాసుడు, తెలుగు పద్యకవిత - శ్రీనివాసుని ప్రశంస అనే అంశాలుగా వర్గీకరించి భక్తి స్వరూప వికాసాలు - తిరుమల శ్రీనివాసుని గురించి ఈ అధ్యాయంలో స్థూలంగా పరామర్శించడమైంది.

## 1.1 భక్తి - ప్రాచీనత

ప్రకృతిలో అడుగడుగునా ఆశ్చర్యపరిచే దృశ్యాలను, సంఘటనలను చూసినడుపు వాటికి హేతువైనవాడొకడున్నాడనీ, అతడే సర్వశక్తిమంతుడనీ మానవుడు ఊహించడంలో అతని మనస్సులో భక్తి భావం మొలకెత్తింది. మానవ శక్తికి అతీతమైన ఈ అద్భుతాల సృష్టికి మూలకర్తా, రక్షకుడూ, వినాశకుడూ అయిన పరమాత్ముని చూడాలని, సేవించాలని అతని మదిలో మెదలిన మహోత్కంఠే భక్తిగా పరిణమించింది.

మానవ సమాజం వికాసం పొందిన కొద్దీ అనేక మతాలు ఏర్పడ్డాయి. భక్తి ప్రకటన మార్గాలు మారుతూ వచ్చాయి. కొందరు ప్రకృతి స్వరూపాలైన వరుణుని, అగ్నిని, కొలుస్తూ వచ్చారు. ఇష్టదేవతల ఆరాధనలు ప్రారంభమైనాయి. మత స్థాపకులనే దైవాంశ సంభూతులుగా, దైవ దూతలుగా సంభావించారు. సాకార పరబ్రహ్మను, నిరాకార నిర్గుణ బ్రహ్మను పూజించడం ప్రారంభించారు. భక్తి వైయక్తికం కావడంతో విభిన్న ఆరాధనా పద్ధతులు క్రమేపీ చోటు చేసుకొన్నాయి.

## 1.2 భక్తి - నిర్వచనం

నారదుని భక్తి సూత్రాల్లో ఈశ్వరుని పట్ల వుండే పరమప్రేమే[1] భక్తి అని చెప్పబడింది. భక్తుడు తన హృదయాన్ని ఈశ్వరునిపై లగ్నంచేస్తాడు. **ఏ వస్తువును పొంది అతడు సిద్ధుడవుతాడో, అమృతుడవుతాడో, తృప్తుడవుతాడో** అదే భక్తి [2] అని కూడా సూత్రీకరి ంచబడింది.

ప్రాచీన మహర్షులు కొందరు భక్తిని కింది విధంగా నిర్వచించారు.

1. ***పూజాదిష్వనురాగ ఇతి పారాశర్యః :*** పూజాదుల అనురాగమే భక్తి - పరాశరుడు.
2. ***కథాస్వితిగర్గః :*** భగవత్కథానురాగమే భక్తి - గర్గుడు
3. ***ఆత్మరత్యవిరోధేనేతి శాండిల్యః :*** విరోధములేని ఆత్మరతియే భక్తి - శాండిల్యుడు.
4. భగవన్మహిమానుభూతివల్ల కలిగే ప్రీతే భక్తి - స్వప్నేశ్వరుడు
5. జ్ఞానకర్మ రూపావరణాలను తొలగించి అనన్య కాంక్ష రూపంగా భగవదనుభూతి పొందడమే భక్తి - రూపగోస్వామి.

నారదుని భక్తి సూత్రాల్లో పేర్కొబడ్డ పదకొండు రకాల భక్తిని ఆ తరువాత పౌరాణికులు ప్రతీకాత్మకంగా సాహితీకరించారు.

గుణ మహాత్మ్యాసక్తికి నారద భీష్మాదులు; రూపాసక్తికి బృందావనాది స్త్రీలు; పూజాసక్తికి అంబరీషాదులు; స్మరణాసక్తికి ప్రహ్లాదాదులు; దాస్యాసక్తికి హనుమదాదులు; సఖ్యాసక్తికి ఉద్ధవార్జునాదులు; వాత్సల్యాసక్తికి యశోదాదులు; కాంతాసక్తికి రుక్మిణీ సత్యభామాదులు; ఆత్మ నివేదనాసక్తికి బలివిభీషణాదులు; తన్మయతాసక్తికి సనత్కుమారాదులు; పరమ విరహాసక్తికి గోపికాదులు ప్రాతినిధ్యం వహిస్తారు.

---

1. నారద భక్తి సూత్రాలు – రెండవ సూత్రం
2. నారద భక్తి సూత్రాలు – నాలుగవ సూత్రం

## 1.3 ప్రాచీన గ్రంథాల్లో భక్తి

సూత్రప్రాయంగా తెల్పబడిన భక్తిని ఆ తరువాతి కవులు వారి గ్రంథాల్లో వివరిస్తూ చర్చించారు.

### *1.3.1* భక్తి రసాయన గ్రంథము

ద్రుతస్య భగవద్ధర్మాత్ ధారావాహికతాం గతా।
సర్వేశే మనసోవృత్తిః భక్తిరిత్యభిధీయతే ॥

– సర్వేశ్వరుని పట్ల ధారావాహికమైన మానస ప్రవృత్తే భక్తి.

### *1.3.2* భక్తి రసామృత సింధువు

అన్యాభిలషితా శూన్యం జ్ఞానకర్మాద్యనావృతం।
ఆనుకూల్యేన కృష్ణానుశీలనా భక్తిరుత్తమా ॥

– ఇతర కోరికలు ఏవీ లేకుండా జ్ఞాన కర్మాదులేవీ ఆవరించబడకుండా కృష్ణుని అనుకూలంగా అనుశీలించడమే భక్తి.

### *1.3.3* ద్రవిడోపనిషత్సార సంగ్రహము

యా ప్రీతి రస్తి విషయేష్వవివేకభాజాం ।
సైవాచ్యుతే భవతి భక్తి పదాభిధేయా ॥

– అవివేకులకు విషయ వాంఛల్లో ఏ ప్రీతి అయితే వుంటుందో అదే అచ్యుతుని మీదుంటే భక్తి అని పిలువబడుతుంది.

### *1.3.4* భగవద్గీత

ప్రాథమిక భక్తితోపాటు గీత పరాభక్తిని కూడా ప్రభోదించింది. ఫల పుష్పాదులతో భగవంతుని ఆరాధించడం సాధారణ భక్తి మార్గం. హృదయమనే ఉద్యానవనంలో ఉద్భవించిన సద్గుణాలనే పుష్పాలతో భగవంతుని అర్చించటమే పరాభక్తి.

గీతలోని చాలా అధ్యాయాల్లో భక్తి మార్గం ప్రస్తావించబడింది.

అ) జ్ఞానయోగం

శ్లో. స ఏవాయం మయా తే ద్యయోగః ప్రోక్తస్సనాతనః ।
భక్తో సియే సఖా చేతి రహస్యం హ్యేతదుత్తమమ్ ॥(4-3)

- అర్జునునికే భగవద్గీతను ఉపదేశించడానికి కారణం అతడు తన భక్తుడు కావడమేనని శ్రీకృష్ణ పరమాత్మ ఉవాచ.

ఆ) విజ్ఞానయోగం

శ్లో. తేషాం జ్ఞానీ నిత్యయుక్తః ఏక భక్తిర్విశిష్యతే ।
ప్రియోహి జ్ఞానినోత్యర్థమహం సచమమప్రియః ॥(7-17)

- ఆర్తుడు, జిజ్ఞాసువు, ధనార్థి, జ్ఞాని అనే నాలుగు రకాలైన భక్తుల్లో ఏకభక్తి విశిష్టుడైన వాడే జ్ఞాన శ్రేష్ఠుడని శ్రీకృష్ణుడు తీర్మానిస్తున్నాడు.

ఇ) రాజ విద్యా రాజగుహ్యాయోగం

శ్లో. పత్రం పుష్పం ఫలం తోయం యోమే భక్త్యా ప్రయచ్ఛతి ।
తదహం భక్త్యుపహృతం అశ్నామి ప్రయతాత్మనః ॥(9-26)

- నిష్కాముడైన భక్తుడు భక్తితో సమర్పించే పత్రం, పుష్పం, ఫలం, జలం ఏదైనా స్వీకరిస్తానని శ్రీకృష్ణుడు అంటున్నాడు.

ఈ) విశ్వరూప సందర్శనయోగం

శ్లో. భక్త్యా త్వనన్యయాశక్య అహమేవం విధోర్జున ।
జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరంతప ॥(11-54)

- విశ్వరూపుడైన పరమాత్ముని వాస్తవంగా గ్రహించడానికి, దర్శించడానికి, ప్రవేశించడానికి అనన్య భక్తి ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని స్వామి చెబుతున్నాడు.

ఉ) భక్తియోగం

శ్లో. అనపేక్షః శుచిర్దక్షః ఉదాసీనో గతవ్యథః ।
సర్వారంభ పరిత్యాగీ యోమద్భక్త స్సమే ప్రియః ॥(12-16)

- ఆపేక్ష లేనివాడు, పరిశుద్ధుడు, సమర్థుడు, నిర్లిప్తుడు, బాధలుడిగినవాడు, కర్మఫలాన్ని ఆశించనివాడు తన నిజభక్తుడని శ్రీకృష్ణుడు పేర్కొంటున్నాడు.

ఊ) క్షేత్రక్షేత్రజ్ఞ విభాగయోగం

శ్లో. ఇతి క్షేత్రం తథాజ్ఞానం జ్ఞేయం చోక్తం సమాసతః ।
మద్భక్త ఏతద్విజ్ఞాయ మద్భావాయోపపద్యతే ॥(13-19)

- క్షేత్రం, జ్ఞానం, జ్ఞేయం అనే విషయాలను తెలిసికొనినవాడు తన భక్తుడని, అతడే తన స్వరూపాన్ని పొందడానికి యోగ్యుడని తెలుపుతున్నాడు.

ఋ) గుణత్రయ విభాగయోగం

శ్లో. మాం చ యో వ్యభిచారేణ భక్తి యోగేన సేవతే ।
సగుణాన్ సమతీత్యైతాన్ బ్రహ్మ భూయాయ కల్పతే ॥(14-26)

- ఎవడు అకుంఠిత భక్తితో స్వామిని సేవిస్తున్నాడో వాడు గుణత్రయాన్ని అతిక్రమించి బ్రహ్మస్వరూపాన్ని పొందుతాడని బోధిస్తున్నాడు.

ౠ) మోక్ష సన్న్యాసయోగం

శ్లో. మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు ।
మామేవైష్యసి సత్యంతే ప్రతిజానే ప్రియోసిమే ॥(18-65)

- అర్జునా! నీ మనస్సు నాపైనే లగ్నం చేయి నాపైనే భక్తిని నిలుపు. నన్నే ఆరాధించు, నాకే నమస్కారం చేయి. నన్నే పొందుతావు. అని

శ్రీకృష్ణ పరమాత్ముడు మార్గం చూపిస్తున్నాడు.

భగవద్గీతలోనే పై అధ్యాయాల్లో భక్తిని ప్రస్తావించడమే కాకుండా పలు సందర్భాల్లో భక్తునికి వుండవలసిన లక్షణాల్ని పేర్కొనడం జరిగింది.

మైత్రి, కరుణ, సహనం, నిత్య సంతుష్టి, మనో నిగ్రహం, దృఢ నిశ్చయం, మనో బుద్ధులను భగవంతునికి సమర్పించడం, శుచిత్వం, కార్య సామర్థ్యం, తాటస్థ్యం, సర్వకర్మ పరిత్యాగం, సంగవర్జితం, మౌనం, సంతృప్తి, స్థిరబుద్ధి భక్తునికి వుండవలసిన లక్షణాలు.

ఏ ప్రాణిని ద్వేషించటం, మమత్వం, అహంకారం, భయం, హర్షం, క్రోధం, అపేక్ష, మనో వ్యాకులత్వం, శోకం, కోరిక, నివాసంపై అభిమానం భక్తునికి వుండకూడని లక్షణాలు. అవేకాక భక్తుడు సుఖ దుఃఖాల్లో, శుభాశుభాల్లో, మానాభిమానాల్లో శీతోష్ణాల్లో, నిందాస్తుతుల్లో శత్రు, మిత్రులపట్ల సమభావం కలిగి వుండవలె.

### 1.3.5 శ్రీమద్భాగవతం

శ్లో. శ్రవణం కీర్తనం విష్ణోః స్మరణం పాద సేవనం ।
అర్చనం వందనం దాస్యం సఖ్యమాత్మనివేదనం ॥

అని భక్తి తొమ్మిది రకాలుగా వ్యాస భాగవతం లో పేర్కొనబడింది.

### 1.3.6 ప్రాచీనాంధ్ర సాహిత్యం - భక్తి

ప్రాచీన కవులు తమ గ్రంథాల్లో భక్తి తత్త్వాన్ని ఏదోఒక రీతిలో ప్రతిపాదిస్తూనే వచ్చారు. రామకృష్ణుల కథల్ని కావ్యవస్తువులుగా గ్రహించి వారి మహిమల్ని లోకానికి వెల్లడించారు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణార్థం అవతరించిన విష్ణువు దశావతార వర్ణనల్ని కవులు విరివిగా చేశారు. భక్తుల చరిత్రలు పతివ్రతల గుణగణాలు కావ్యాల్లో చోటు చేసుకున్నాయి. క్షేత్రమాహాత్మ్యలను వివరించారు. ఉపాఖ్యానాల్లో భగవన్మహిమల్ని

నిబంధించారు. శతకాలు, దండకాలు, ఉదాహరణలు, సంకీర్తనలు, యక్షగానాలనే ప్రక్రియల ద్వారా స్వామిని అర్చించి తరించారు. కావ్యారంభంలో చేసిన ఇష్టదేవతాస్తుతుల్లో తమ భక్తిని ప్రకటించుకొన్నారు.

భారత రామాయణాలు భక్తి కల్పద్రుమాలు. భాగవతం భక్తిరసానికి విజయకేతనం. హరివంశం విష్ణుమహత్వ ప్రతిపాదకం. కుమార సంభవం, హర విలాసం, శివలీలా విలాసాత్మకాలు; విష్ణుపురాణం, కాశీఖండం, భక్తి ప్రబోధాత్మకాలు; పాండురంగ మహాత్మ్యం, కాళహస్తీశ్వర మాహాత్మ్యం, క్షేత్ర మహిమ నిరూపకాలు; రాయలవారిఆముక్తమాల్యద భక్తితత్వాన్ని ప్రతిష్ఠించడంలో అగ్రగణ్యం. అనంతరం వచ్చిన యక్షగానాలు సైతం ఈ పనినే చేశాయి.

భారతాన్ని వినే భాగవతులకు భక్త వత్సలుడైన శ్రీవల్లభుడు భవభయాలు బాపి యిష్టార్థాలను సమకూరుస్తాడని నన్నయ పేర్కొన్నాడు.

తలచి పిలిచిన భక్త వత్సలుడు రాడే అని నన్నెచోడుడు కుమార సంభవంలో పేర్కొన్నాడు.

పాల్కురికి సోమనాథుడు బసవ పురాణంలో **శివుని ప్రతిబింబ మూర్తియె భక్తుడు భవికి, మతిజూడ మానవాకృతి నుండు ధరణి, గావున శివభక్త గుణముల మహిమ!** అనిర్వచనీయమన్నాడు.

భక్తి భావానికి వుండే విశిష్టతను వివరించడానికి రంగనాథ రామాయణకర్త ఉడుత కథను ప్రస్తావిస్తూ.

....... భవదంఘ్రి కమలమున్ భక్తి
నెవ్వడు మది నిల్పి యెసగ దృణంబు
నవ్వేల్పు గిరిబోలు మనిన గాకున్నె?
కావున భక్తియే కారణంబనఘ ........ అంటాడు.

కవిసార్వభౌముడైన శ్రీనాథుడు శంభుని భక్తి కనుక నిశ్చయంగా నిలిస్తే.......... కల్పవృక్షం బదేటికి? కామధేను సముదయంబేల? అని ప్రశ్నిస్తాడు.

భక్తుడెందు జనిన బరతెంతు వెనువెంట, గోవువెంట దగులు కోడె భంగి... అని పోతన భక్తునికి భగవంతునికి వుండే దగ్గరి చుట్టరికాన్ని తెలిపాడు.

భద్రాచల రామదాసు... హరిదాసులకు పూజలాచరించిన జాలు హరిని పూజసేతుననే యహమదేటికె... అని పేర్కొన్నాడు.

భక్తి కలుగు వాడె పరమార్థపరుడయా... భక్తి లేని పూజ ఫలములేదు... భక్తి కలుగు కూడు పట్టెడైనను చాలు... అని వేమన భక్తికి అధిక ప్రాధాన్యం యిచ్చాడు.

భారతీయ సంస్కృతిలో భక్తితత్వం ఒక విశిష్ట స్థానాన్ని ఆక్రమించుకొని సాహిత్యంలో అవిభాజ్యమై సాగుతూ వచ్చింది. శివుడే సర్వస్వం అని ప్రబోధించినవారు కొందరైతే, విష్ణు సర్వోత్తమ తత్వాన్ని ప్రసాదించినవారు యింకొందరు. విష్ణు భక్తులు శ్రీవైష్ణవులుగాను, హరిదాసులుగాను పిలువబడుతూ శ్రీరామ, కృష్ణ, వేంకటేశ్వరులలో ఒకే రూపాన్ని దర్శించి కీర్తించారు. శ్రీరామకృష్ణులను ఉత్తరాది వాగ్గేయకారులు ప్రముఖంగా కొలిస్తే దాక్షిణాత్యులైన కీర్తనకారులు తిరుమల శ్రీనివాసుడిని వారి వాక్ప్రసూనాలతో సేవించారు.

## 1.4 సంస్కృత సాహిత్యం - తిరుమల శ్రీనివాసుడు

తిరుమల స్వయం వ్యక్త మహాక్షేత్రాల్లో ఒకటి. కృతయుగంలో వృషభాద్రిగా, త్రేతాయుగంలో అంజనాద్రిగా, ద్వాపర యుగంలో శేషాద్రిగా, కలియుగంలో వేంకటాద్రిగా ప్రసిద్ధి పొందింది. క్రీ.పూ. ఒకటవ శతాబ్దానికి చెందిన తొండమాను చక్రవర్తి శ్రీ వేంకటేశ్వరుడికి

ఆలయాన్ని కట్టించాడని ప్రతీతి. తిరుమల తిరుపతి దేవస్థానం వారు ప్రచురించిన 1252 శాసనాల ఆధారంగా తిరుమల తిరుపతి ఆలయ చరిత్ర తెలుస్తోంది. తిరువెంగడ ముడయన్... గా తిరుమల శ్రీనివాసుడి పేరు తి.తి.దే. మొట్టమొదటి శాసనంలో కనిపిస్తుంది. శ్రీనివాసుని మహిమలు వేదాల్లో, ఉపనిషత్తుల్లో, పురాణాల్లో కనిపిస్తాయి.

### 1.4.1 వేదాలు - వేంకటేశ్వరుడు

వేదాలు అపౌరుషేయాలు. వాటిలో మొదటిది ఋగ్వేదం... ఋచ-స్తుతే... అనే ధాతువు నుండి ఋక్ శబ్దం ఏర్పడింది. ఈ వేదంలో వేంకటేశ్వరుడికి స్థానమైన వేంకటాద్రి ప్రస్తావన ఈ క్రింది మంత్రంలో కనిపిస్తోంది.

అరాయికాణే వికటేగిరి గచ్ఛ సదేన్వే।
శిరిం బిరస్య సత్త్వభిస్తేభిష్ట్వాచాత యామసి ॥

(ఋ. సం. 10-1.55-1)

.. ఓ అజ్ఞానీ! నీకు ఎదురయ్యే క్లిష్ట పరిస్థితుల్లో శ్రీదేవినే వక్షస్థలంలో నిలుపుకొని ప్రకాశించే శ్రీనివాసుడి నిలయమైన తిరుమలను అధిరోహించమని భావం.

ఈ వ్యాఖ్యకు బలాన్నిస్తూ భవిష్యోత్తర పురాణంలోని వేంకటాచల మాహాత్మ్యంలో పై మంత్రం ఉల్లేఖనం కనిపిస్తోంది.

శ్లో. ఏవం శ్రీకృష్ణ రూపేణ క్రీడితో వేంకటాచలే
అరాయి కాణే వికటే గిరింగచ్ఛే... తితం విదుః।
ఏవం వేదమయః సాక్షాత్ గిరీంద్రః పన్నగాచలః
ఛన్నవర్మకదేహోఢ్యో వైకుంఠాదధికోప్యభూత్ ॥

(భ.పు. 4.21/22)

## 1.4.2 ఉపనిషత్తులు - వేంకటేశ్వరుడు

ఉపనిషత్తుల్లో పారమాత్మికోపనిషత్తు ప్రసిద్ధి చెందింది. వైఖానస సంప్రదాయంగా పరిగణించబడే ఈ ఉపనిషత్తులో

రయిః కకుద్మాన్ విదధద్వినష్టం రయి మద్విధానమ్ ।
తస్మై కకుత్రై వికటాయ పిత్రే స్వాహా ॥ (పా.ఉ. 7.3)

అంటూ వేద ప్రతిపాద్యుడైన శ్రీనివాసుడు, పర్వత స్థితుడు, రక్షకుడు అయిన ఈ స్వామికి ఈ హవిస్సును అర్పిస్తున్నానని ప్రస్తావించబడింది.

## 1.4.3 పురాణాలు - వేంకటేశ్వరుడు

ధర్మార్థ కామ మోక్షాలను మానవులకు అందించే వేదోపదేశాన్ని ఆఖ్యాన, ఉపాఖ్యాన పద్ధతుల్లో సంస్కృత పురాణాలు మహాపురాణాలు, ఉప పురాణాలని రెండు రకాలుగా విభజించబడ్డాయి.

### అ) మహా పురాణాలు

మహా పురాణాలు పద్దెనిమిది. ఎనిమిదింటిలో తిరుపతి శ్రీనివాసుని ప్రస్తావనలు కనిపిస్తాయి.

#### *1)* వరాహ పురాణం

ఇది వరాహ ధరణీ సంవాద రూపం. ఇందులో 24 వేల శ్లోకాలున్నాయి. ఈ పురాణంలో స్వామి పుష్కరిణీ, కుమార ధారా, కపిలాది సప్తదశ తీర్థాలు, వాటి మాహాత్మ్యలు, పద్మావతీ శ్రీనివాస పరిణయం, ఆకాశరాజు, తొండమాన్ ప్రభృతుల వృత్తాంతాలు వర్ణించబడ్డాయి.

### 2) పద్మ పురాణం

దేవతల దేవదర్శన సంవాద రూపంలో సాగే 50 వేల శ్లోకాలతో కూడినదీ పద్మపురాణం. ఈ పురాణంలో ఆకాశ గంగ మహిమ, పద్మ సరోవరం లాంటి తీర్థాల మహిమలతో బాటు శ్రీనివాసావిర్భావం, శ్రీ వరాహావిర్భావం వంటివి కూడా ప్రస్తావించబడ్డాయి.

### 3) గరుడ పురాణం

ఇది శ్రీ మహావిష్ణువు గరుడుల సంభాషణాత్మకం. 16 వేల శ్లోకాల్లో సాగే ఈ పురాణంలో పాపవినాశనం, తుంబురు తీర్థాల ప్రశంసతో పాటు అరుంధతి చేసే భగవత్ప్రార్థనలు కనిపిస్తాయి.

### 4) బ్రహ్మాండ పురాణం

12వేల శ్లోకాలుండే భృగు, నారద సంవాద రూపంలో సాగే ఈ పురాణంలో వేంకటాద్రికి వచ్చిన రకరకాల పేర్లకు సంబంధించిన కథలు, శ్రీనివాస మహోత్సవాల ప్రస్తావనలున్నాయి.

### 5) మార్కండేయ పురాణం

ఈ పురాణం మహర్షి - సూత సంవాద రూపంలో వుంది. 32వేల శ్లోకాలున్న ఈ పురాణంలో మార్కండేయుని తీర్థయాత్రలో భాగంగా వేంకటాచల వైభవం వర్ణించబడింది.

### 6) వామన పురాణం

14వేల శ్లోకాలతో పులస్త్య - నారద సంవాదంతో సాగే వామన పురాణంలో శేషాచలంలో అగస్త్యాదులకు అద్భుతాలు కనిపించడం, బ్రహ్మచేసిన వేంకటాచలదశ మహోత్సవం వంటి ప్రస్తావనలున్నాయి.

### 7) బ్రహ్మ పురాణం

బ్రహ్మ మరీచికి 10వేల శ్లోకాలలో అనేక విషయాలు తెలియచేస్తాడు.

ఇందులో దుర్వాసుడు దిలీపునికి వేంకటాచల వైభవాన్ని వివరిస్తాడు. వేంకటాద్రిపై శేషుని తపస్సు, వేంకటాచలానికి వశిష్ఠాదులు విచ్చేయడం వంటివి వున్నాయి.

### 8) స్కాంద పురాణం

ఒక లక్ష శ్లోకాలతో ఈశ్వర - స్కంద సంవాద రూపంలో సాగే ఈ పురాణంలో వేంకటాచల క్షేత్ర వర్ణన, అనేక తీర్థాల మాహాత్మ్యం, అంజనాదేవి తపస్సు, ఈ వేంకటాద్రిపై చేయవలసిన దానాల ప్రస్తావనలు కనిపిస్తాయి.

## ఆ) ఉప పురాణాలు

ఉప పురాణాలు 34. ఇందులో హరి వంశ, ఆదిత్య, భవిష్యోత్తర ఉప పురాణాల్లో శ్రీ వేంకటేశ్వరుని ప్రస్తావనలు కనిపిస్తాయి.

### 1) హరి వంశ పురాణం

భారతంలోని శేష ధర్మోపాఖ్యానములోనిదీ హరివంశము. ఇది భీష్మ ధర్మరాజుల సంవాద రూపంలో 24వేల శ్లోకాలతో కూడింది. ఇందులో శ్రీవేంకటాచలంలోని మహాజనుల చరిత్రలు, భీష్ముడు యుధిష్ఠిరుని శ్రీనివాసుని సేవకోసం ప్రోత్సహించడం కనిపిస్తాయి.

### 2) ఆదిత్య పురాణం

సూత శౌనక సంవాద రూపంలో సాగే ఈ పురాణంలో శ్రీనివాస వైభవం, దేవశర్మ వృత్తాంతం, శ్రీనివాస విగ్రహ సౌందర్య వర్ణన, విశ్వరూపుడి వర్ణన, దేవశర్మకు శ్రీనివాసుడు వరాలివ్వడం అనే అంశాలతో అయిదు అధ్యాయాల్లో శ్రీ వేంకటాచల మాహాత్మ్యం వర్ణించబడింది.

### 3) భవిష్యోత్తర పురాణం

ఇది శౌనక సూత సంవాద రూపం. ఇందులో శ్రీనివాసుడు శేషాచలానికి చేరడం, మృగయా విహారం, పద్మావతీ ప్రాదుర్భావం, పద్మావతీ శ్రీనివాస సమాగమం, పరిణయం, ఆలయ నిర్మాణం, బ్రహ్మ చేసిన ఉత్సవం, భీముడనే కులాలుని వృత్తాంతాల ప్రస్తావనలు సవిస్తరంగా కనిపిస్తాయి.

ఈ విధంగా వేదోపనిషత్తుల్లోను, ప్రధాన, ఉప పురాణాల్లోను శ్రీ వేంకటేశ్వరుడు, అతడి నివాస స్థలం, కళ్యాణం, తీర్థ మాహాత్మ్యాలు వంటి అనేక అంశాలు కనిపిస్తాయి. ఇవి తరువాతి కవులకు, వాగ్గేయకారులకు వస్తువులుగా నిలిచాయి.

## 1.5 తెలుగు పద్య కవిత - శ్రీనివాసుని ప్రశంస

విజయనగర రాజులు దేవాలయం అభివృద్ధిని ఒక క్రమబద్ధ చేయడం వల్ల ప్రజలకు తిరుమలకు సంబంధం పెరిగింది. శ్రీ వేంకటేశ్వరుడు అటు ప్రజలకు వరాలిచ్చే దేవుడిగా ఎదుగుతూ యిటు కవులకు స్ఫూర్తినిస్తూ వారి కృతుల్లో ప్రవేశించాడు. తెలుగులో పద్య కవితలోనే కాక పద కవితలో, జానపదగేయాల్లో కూడా స్వామికి సముచిత స్థానం వుంది.

ఎందరెందరో కవులు భక్తి ప్రపత్తులతో శ్రీనివాసుని స్తుతించి ధన్యులైనారు. కొందరు అవతార మహిమలను కావ్యేతివృత్తంగా స్వీకరించారు. మరి కొందరు కావ్యకన్యలను శ్రీనివాస పదాంకితం చేశారు. వీరిలో శ్రీకృష్ణదేవరాయలు అగ్రగణ్యుడు. ఆయన శ్రీవేంకటేశ్వరస్వామి ప్రార్థనతోనే తన కావ్యానికి శ్రీకారం చుట్టాడు.

**శ్రీకమనీయ హారమణి జెన్నుగ దానును, గౌస్తుభంబునం**
**దాకమలా వధూటియు నుదారత దోప, బరస్పరాత్మలం**

దాకలితంబులైన తమ యాకృతులచ్చుత బైకి దోచి య
స్తోకతనందు దోచెనన శోభిలు వేంకట భర్త గొల్చెదన్. (ఆముక్త 1-1)

రమాసమేతుడైన వేంకటేశ్వర స్వామినే సకల శుభాలిమ్మని కోరుతూ రాయలు సేవించడం దేనికి?

అంకితమోయన నీకల
వేంకటపతి యిష్టమైన వేల్పుగుట దదీ
యాంకితము సేయు మొక్కొక
సంకేతమకా కతడ రసన్నేగానే (ఆముక్త 1-16)

రాయలవారి యిలవేల్పు శ్రీ వేంకటేశ్వర స్వామి. అందువల్లనే పారిజాతాపహరణంలో తిమ్మన్నకవి సర్వాభీష్ట ప్రదుడైన వేంకటేశ్వర స్వామి తన కృతిపతి అయిన కృష్ణరాయ నృపతిని కృతార్థుని చేయుగాక! అని ఇష్ట దేవతాస్తుతిలో ఆశీర్వదించాడు.

శ్రీమదికింబ్రియంబెసగ జేర్చిన యుయ్యేల లీలవై జయం
తీమిళితాచ్ఛకౌస్తుభము నిద్దపు గాంతిద నర్చియాత్మవ
క్షోమణి వేది బొల్పెసగ జూడ్కుల పండువు సేయు వేంకట
స్వామి గృతార్థు సేయు నరసక్షితి నాథుని కృష్ణరాయనిన్
(పారిజాత 1-1)

మనుచరిత్రలో పెద్దన శ్రీనివాసుని పాద పద్మాలను నిరంతరం స్మరించే మహాభక్తుడని కృతిపతి కృష్ణరాయలను ప్రస్తుతించాడు. (మను 1-47, 3-1)

రామాభ్యుదయకర్త అయ్యలరాజు రామభద్రుడు, రాజశేఖర చరిత్రకావ్య నిర్మాత మాదయ గారి మల్లన తమ కృతి పతులైన గొబ్బూరి నరసరాజును, నాదెండ్ల అప్పయ్యలను వేంకట నగాధ్యక్షుండు రక్షించుగాక అని కావ్యారంభంలో ప్రార్థించాడు.

తుళువ వంశ రాజుల తరువాత విజయనగరంలో ప్రాచీన వైభవం పునః ప్రతిష్ఠ చేయటానికి కృషి చేసిన రాజులలో మట్ల వంశీయులు ప్రముఖులు. మట్ల అనంతరాజు కావ్యలోలుడు. కకుత్‌స్థ విజయం లో అలమేల్మంగా వరుని తనకు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ప్రార్థించాడు.

శ్రీపాదాంబురు హద్వయంబిది మదిన్ సేవించు వాడెవ్వడో
యా పుణ్యుండలచేతి రత్నమగు మాకన్నట్లుగా దాదృశ
వ్యాపారోన్ముఖ రత్నహస్తమగు తత్త్వంబాయురారోగ్యలీ
లాపూర్తుల్ దయగావ్యకర్తకల మేల్మంగా వరుండీవుతన్ (1-1)

దూబగుంట నారాయణ కవి పంచతంత్రం కావ్యావతారికలో కాంతాజన స్మేరాలోకన పూర్ణ చంద్రుడైన బసవరాజును జయలక్ష్మీ నాయకుని జేయుతన్ అని అంజనశైల భర్తను అభ్యర్థించాడు. ఈ బసవరాజు మాధవ వర్మ వంశీయుడైన తిమ్మరాజు కుమారుడు.

దక్షిణాంధ్ర యుగకవులకు ఆశ్రయ కల్పకమైన రఘునాథ భూపాలుడు తన వాల్మీకి చరిత్రలో ఏడెనిమిది పద్యాల్లో సప్తర్షులు తీర్థ సందర్శనం చేస్తూ శ్రీరంగమన్నారుగుడి, కుంభకోణం, చిదంబరం మొదలైన వాటితో పాటు తిరుపతి, శ్రీశైల క్షేత్రాలను కూడా దర్శించారని ఈ మహామునులు తిరుపతిలోని పాండవ తీర్థంవద్ద దానాలు చేశారని తుంబురు తీర్థంలో స్నానాదులు చేశారని, స్వామి పుష్కరణిలో తీర్థమాడారని అంటూ ప్రత్యేకంగా క్షేత్ర వైభవాన్ని వర్ణించాడు.

అతని ఆస్థాన కవి వరేణ్యుడు, ప్రతి పద్యచమత్కృతితో విజయ విలాస ప్రబంధం రచించిన చేమకూర వేంకటకవి శృంగార రసలుబ్ధుడైన శ్రీనివాసుడు శృంగార నాయకుడైనరఘునాథ నాయకుని రక్షించమని యిలా ప్రార్థించాడు.

శ్రీరుచిరాంగి నీభవనసీమ ధ్రువంబుగ నిల్పు నేలుదీ
ధారుణి నీవయున్న క్రియ దక్షిణ పాణి నెరుంగ జేయు శృం
గార రసాబ్ది వేంకట నగస్థిరవాసుడు పూర్ణ దృష్టి నెం
తేరఘునాథ భూరమణ దేవుగుణంబుల ప్రోవుబ్రోవుతన్

(విజయ 1-3)

ఈ విధంగా శ్రీనివాసుడు కవులచేత, రాజకవులచేత, కృతికర్తలచేత, కృతిభర్తలచేత సకల జనోపాస్యుడై సర్వాభీష్ట ప్రదుడై సాహితీకరించబడ్డాడు.

ప్రముఖ కన్నడాంధ్ర వాగ్గేయకారులకు తిరుమలతో వున్న అనుబంధం తరువాతి అధ్యాయాల్లో పరిశీలించడమైంది.





౨

# వాగ్గేయకారులు

## తిరుపతి

కన్నడాంధ్ర వాగ్గేయకారులకు తిరుమల శ్రీనివాసునితో వుండే అనుబంధాన్ని నిర్మాణాలు, అర్చకత్వం, తిరుపతి పాలకులు - వాగ్గేయకారులు, వాగ్గేయకారుల మధ్య సంబంధ బాంధవ్యాలు, ప్రతీతులు, సాహిత్య సంస్థలు - వాగ్గేయకారులు, వాగ్గేయకారులు చేసిన కైంకర్యాలు, వాగ్గేయకారుల సాహిత్య సేవ అనే ఎనిమిది అంశాలుగా వర్గీకరించి క్రింద పరిశీలించడమైంది.

## 2.1 నిర్మాణాలు

కన్నడాంధ్ర వాగ్గేయకారులు శ్రీనివాసునిపై తమ అపారమైన భక్తిని ప్రకటించుకొంటూ స్వామి పుష్కరిణిని జీర్ణోద్ధరణ గావించారు. మండపాలను నిర్మించారు. ప్రఖ్యాతిగాంచిన శ్రీనివాస భక్తులను శాశ్వత స్మృతిపథంలో వుండే విధంగా వారి శిల్పాలను గోడలపై చిత్రీకరించారు. తిరుమల శ్రీనివాసుని ఆనంద నిలయ శిఖర నిర్మాణంలో, సంకీర్తన భాండాగారపు కట్టడంలో పాలు పంచుకొన్నారు. తిరుపతిలోని అనుబంధ దేవాలయాలను జీర్ణోద్ధరణ చేశారు. మఠాలను కట్టించారు.

### 2.1.1 స్వామి పుష్కరిణి

శ్రీ వేంకటేశ్వరునికి, వరాహ స్వామికి కలిపి ఉపయోగపడే పుష్కరిణి **స్వామి పుష్కరిణి** అని వ్యవహరిస్తారు. ఈ పుష్కరిణిలో మార్కండేయ, అగ్ని, యామ్య, వశిష్ఠ, వరుణ, వాయు, కుబేర, గాలవ అనే ఎనిమిది తీర్థాలు ఎనిమిది దిక్కుల నుండి వచ్చి కలుస్తాయి. తాళ్ళపాక అన్నమాచార్యులు ఈ కోనేటిని అభివృద్ధి పరిచారు. 1532లో [1] వేసిన శాసనాలు ఈ విషయాన్ని తెలుపుతున్నాయి. పెదతిరుమలా చార్యులు

1. 4-20-641 టి.టి., 4-40-497 టి.టి., 4-41-372 టి.టి.

కూడా స్వామి పుష్కరిణి జీర్ణోద్ధరణ చేసి [1] చుట్టూ మెట్లు కట్టించాడు.

### 2.1.2 మండపాలు

తిరుమల తిరుపతులలో అనేక మంటపాలున్నాయి. తి.తి.దే. మొత్తం శాసనాలన్నిట్లో కలిపి సుమారు 222 మండపాల ఉల్లేఖనాలు కనిపిస్తాయి[2]. వీటిలో తాళ్ళపాక తిరుమలయ్య నీరాళి మంటపం **(4-193)**, తాళ్ళపాక తిరుమలయ్య మంటపం **(4-17)**, వ్యాసరాయ మంటపం **(3-34)**, దాసర మంటపం **(2-106)**, చిన తిరుమలాచార్య మంటపం **(5-300)** వంటి పేర్లతో మంటపాలు కనిపిస్తాయి. పెద తిరుమలాచార్యులు స్వయంగా మండపాలను నిర్మించాడు[3]. తాళ్ళపాక వారి యింటిముందు నిర్మించిన మండపం వాటిలో ఒకటి.

### 2.1.3 శిల్పాలు

తిరుమల శ్రీనివాసుని వాక్ప్రసూనాలతో అర్చించిన వారు వాగ్గేయకారులు. వారు సాహిత్యంలో శాశ్వతంగా నిలిచినట్లే శిలారూపంలో కూడా అక్కడక్కడా నిలిచారు. చిన తిరుమలాచార్యులు క్రీ.శ. 1540వ సంవత్సరంలో శ్రీనివాస మంగాపురం కళ్యాణ వేంకటేశ్వర దేవాలయపు గోపుర ప్రాకార శిలాస్తంభ కుడ్యాలపైన అన్నమయ్య, వ్యాసరాయలు, పురందరదాసు, రామామాత్యుల శిల్పాలు చెక్కించాడు[4].

### 2.1.4 తిరుమల శిఖరం

తిరుమల దేవాలయపు గర్భగుడి శిఖరాన్ని ఆనంద నిలయమని కూడా

1. తాళ్ళపాక పెద తిరుమలాచార్యుడు – డా.సి. రమణయ్య, పుట : 18
2. టి.టి.డి. శాసనాల్లో తిరుపతి – డా. డి.సి. రెడ్డి, పుట : 75
3. తాళ్ళపాక పెద తిరుమలాచార్యుడు – డా.సి. రమణయ్య, పుట : 18
4. తాళ్ళపాక కవుల పద కవితలు – భాషా ప్రయోగ విశేషాలు – ఆచార్య వేటూరి ఆనంద మూర్తి, పుట : 51

పిలుస్తారు. శ్రీ వ్యాసరాయలు ఈ శిఖరానికి బంగారుతో పూత పూయడమే కాక ఉత్తర దిక్కులో శ్రీనివాసుని మంగళమూర్తిని ప్రతిష్ఠించారు [1].

శాసన ఆధారాలను బట్టి శిఖరానికి ఆరుసార్లు బంగారు పూత పూయించినట్లు, వాటికొరకు కైంకర్యాలు అర్పించినట్లు తెలుస్తోంది. క్రీ.శ. 1517లో శ్రీకృష్ణదేవరాయలు మైప్పైవేల బంగారు వరహాలను శిఖరంకోసం యిచ్చాడన్నీ, ఈ సందర్భంలోనే శ్రీ వ్యాసరాయలు విమాన వేంకటేశ్వరుని ప్రతిష్ఠచేసి వుంటాడని ఊహించవచ్చు

శ్రీ జె.వి. గోపాలాచారి గారు ఆనంద నిలయాన్ని గురించి ఇలా తెలిపారు.

"Among these figures, there is one which is very important. If a Bhakta visits this famous shrine for the first time, he will find piligrim going round the pradakshina and suddenly stopping on the northern side and offering prayers and it is for the Vimana Srinivasa. Tradition speaks that Vyasathirtha, the great saint of the Dvaita cult worshipped the vimana Srinivasa and obtained grace of the Lord within. Even to this day the members of the Madwa community collected themselves on the raised platform on the northern side of the pradakshina just facing the Vimana Srinivasa and read puranas.[2]

శ్రీ వ్యాసరాయలచే ప్రతిష్ఠించబడింది కావడం వల్లనే మాధ్వ అనుయాయులు ఇప్పటికీ ఆ విమాన శ్రీనివాసుని ఎదురుగా శ్రీ వేంకటేశ్వర మాహాత్మ్యం వంటి శ్లోకాలను పారాయణం చేస్తున్నారు.

1. శ్రీ వ్యాసరాయరు (క) - శ్రీ కొరటి శ్రీనివాస రావు, పుట 193
2. T.T.D. Golden Jubilee Sovenir 1983 by J.V. Gopalachari, Page : 11

## 2.1.5 సంకీర్తన భాండాగారం

తెలుగులో తాళ్ళపాక పదకవులు వ్రాసిన సంకీర్తనలను తరతరాలకు అందివ్వాలనే సత్సంకల్పంతో తాళ్ళపాక పెద తిరుమలాచార్యులు రాగి రేకులపై వ్రాయబడిన కీర్తనలను గర్భగుడికి ఉత్తరం వైపున్న మంటపంలో దక్షిణ దిక్కుగా వున్న అరలో భద్రపరిచారు. దీన్నే సంకీర్తన భాండాగారం, తాళ్ళపాక అర అని వ్యవహరిస్తారు. ఈ భాండాగారానికి తాళ్ళపాక తిరుమలయ్య నైవేద్యాలు ఏర్పాటు చేసినట్లుగా శాసనాల ద్వారా తెలుస్తోంది[1]. ఆయా ఉత్సవాల సమయంలో సంకీర్తనల ఆలాపనకు కొంతమంది ఉద్యోగస్తులను నియమించడం కూడా జరిగినట్లు మనకు శాసనస్థ ఆధారాలున్నాయి.

## 2.1.6 అనుబంధ దేవాలయాల జీర్ణోద్ధరణ

దిగువ తిరుపతిలోని కళ్యాణ వేంకటేశ్వరాలయాన్ని శ్రీనివాస మంగాపురం అనికూడా అంటారు. చంద్రగిరినుంచి తిరుమల పైకి వెళ్ళే దారిలో 1-1/2 కి.మీ. దూరంలో దేవళ తీర్థం దగ్గర వైకల్యానది ఒడ్డులో ఈ గుడి వుంది. 1540వ సం.లో తాళ్ళపాక చిన తిరుమలయ్య ఈ ఆలయానికి మరమ్మత్తులు చేయించాడు. 1540వ సం.లో వేసిన శాసనాన్ని బట్టి[2] ఈ గుడి పూర్తి మరమ్మత్తులకు లోనయినట్లు తెలుస్తోంది.

వాగ్గేయకారులు తిరుమల తిరుపతిలోని దేవాలయ నిర్మాణంలో భాగం పంచుకోవటమే గాక ఆలయంలో ప్రధాన దైవమైన శ్రీ వేంకటేశ్వరుని స్వయంగా అర్చించిన దాఖలాలు కూడా చరిత్రలో కనిపిస్తున్నాయి.

---

1. 5-47-681 టి.టి.
2. 4-144-429 జి.టి.

## 2.1.7 మఠాలు

తి.తి.దే. శాసనాల్లో తిరుపతి తిరుమలలోని 25 మఠాల ప్రసక్తి కనిపిస్తోంది. అందులో అహోబిల మఠం **(6-67)**, తిరుపతి మఠం **(5-208)**, వ్యాసరాయ మఠం **(3-328)** ప్రఖ్యాతి చెందినవి. తిరుమలకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం సత్రాలను పాలకులు కట్టించేవారు. అయితే వారి వారి శిష్య ప్రశిష్యులకోసం వివిధ మఠాలవారు కూడా కట్టించడం జరుగుతోంది. అటు వాగ్గేయకారుడిగానే కాక యిటు మఠాధిపతిగా ఖ్యాతికెక్కిన శ్రీ వ్యాసరాయలు పుష్కరిణికి ఉత్తరంలో కట్టించిన శ్రీ వ్యాసరాయ మఠం పలు జీర్ణోద్ధరణలతో యిప్పటికీ కనిపిస్తుంది. (చూడు : అనుబంధం 2 పు. 12-14). శ్రీ రాఘవేంద్ర స్వామి కూడా తిరుమలకు విచ్చేసి శ్రీనివాసుని దర్శించుకొన్నారు. ఆ తరువాతి కాలంలో వారి మఠం అక్కడ వెలసింది. ఇదే విధంగా ఉడిపి వాదిరాజాదుల పరంపరకు చెందిన మఠాధిపతులు కూడా మఠాన్ని అక్కడ యాత్రికులకోసం ఏర్పరిచారు.

## 2.2 అర్చకత్వం

తిరుమల శ్రీనివాసుని దివ్యమంగళ మూర్తిని నిత్యం సుప్రభాత సేవతో ప్రారంభించి పవ్వళింపు సేవల వరకు అన్నింటినీ నిర్వర్తిస్తూ అర్చకత్వ బాధ్యత చేపట్టిన ఏకైక వాగ్గేయకారులు శ్రీ వ్యాసరాయలు. వారు తంత్రసారోక్త ఆగమానుసారం పూజాదులను నిర్వహించారు. వీరు తిరుమలలో క్రీ.శ. 1486-1498 వరకు (12 సంవత్సరాలు) అర్చకత్వాన్ని చేపట్టారు. శ్రీ వ్యాసరాయల శిష్యులైన శ్రీ శ్రీనివాస తీర్థులచే రచింపబడిన శ్రీ వ్యాస విజయమనే సంస్కృత కావ్యంలోని కింది శ్లోకాల ద్వారా ఈ విషయం స్పష్టమవుతోంది.

శ్రీనివాసేచ్ఛయాం ప్రాప్తం నిశ్చిత్యార్చన వైభవం।
ఓమిత్యుక్త్వా భక్తి భవః తంత్రసారోక్త మార్గతః॥ 91

అపూజయత్ శ్రీనివాసం వ్యాసరాజో ద్విషట్ సమాః।
వైభవైః వివిధైః సర్వైః యోగీ భక్తి పురస్సరం ॥ 92

పై విషయాలను సమర్థించే శాసనాలేవీ మనకు కనిపించవు. అందుకు కారణం వారి వైరాగ్య వృత్తియే కారణమని శ్రీ వేటూరి ఆనందమూర్తి గారు అభిప్రాయపడ్డారు(1)

శ్రీ వ్యాసరాయల దినచర్యను శ్రీ గురు జగన్నాథ దాసులు ఈ రీతిగా వర్ణిస్తున్నారు.

శేషగిరి యను సాదుర్వెంకట
ఈశమూర్తియ పూజెసంతత
ఆశె ఇల్లదెగైదు ద్వాదశ వరుషబిడదంతె
ఇళిదు గిరియను ధరణి తళదలి
మలవు మూత్రవు మాడిమత్తె
జలధి స్నానవగైదు పాతవహోళి హరిపూజా
ఇళెయ సురవర సంఘు మధ్యది
బెళగు తిప్పను వ్యాసమునియు
కళెగళిందలి పూర్ణచంద్రను నభది తోర్పంపె (2)

వీరు ఆ పన్నెండు సంవత్సరాలు స్వామి పూజను విడువక తిరుమలను పవిత్ర భూభాగంగా భావించి ప్రతిరోజు కొండదిగి తన మల మూత్ర విసర్జనలను తీర్చుకొని స్నానం ద్వారా శుద్ధుడై పూజ, పాఠ ప్రవచనాదులను చేసేవారని గురు జగన్నాథదాసులు పై కీర్తనలో తెలుపుతున్నారు.

శ్రీ వ్యాసరాయలు శ్రీనివాసుని అర్చకత్వం బాధ్యతను వహించడానికి ప్రధాన కారణం ఆనాడు వారి గురువులైన శ్రీపాద రాయలవారికి ఆనాటి తిరుపతి పాలకుడైన సాళువ నరసింహ రాయలకున్న

1. తాళ్ళపాక కవుల వివిధ సాహితీ ప్రక్రియలు - డా. వేటూరి ఆనందమూర్తి, పుట: 40
2. శ్రీనివాసన హాడుగళు, సం. 2, పుట : 31

సంబంధ బాంధవ్యాలు. తిరుపతి పాలకులను అనాటి వాగ్గేయకారులు ప్రభావితం చేశారు.

## 2.3 తిరుపతి పాలకులు - వాగ్గేయకారులు

విజయనగర సామ్రాజ్యకాలంలోనే తిరుమల దేవాలయంతో నాటి పాలకుల సంబంధాలు పెరిగాయి. సాళువ నరసింహరాయలు శ్రీ వేంకటేశ్వరాలయ అర్చనాది విషయాలలో శ్రద్ధ వహించాడు. మఠాధిపతులైన వాగ్గేయకారులను కలిసి పూజాది విషయాలపై ఆలోచించాడు. అన్నమయ్య సంకీర్తనలకు పులకించాడు. ఆ తరువాత శ్రీకృష్ణదేవరాయలు కూడా వాగ్గేయకారులకు గొప్ప స్థానాన్నిచ్చి గౌరవించాడు.

### 2.3.1 సాళువ నరసింహరాయలు - శ్రీపాదరాయలు

1466వ సం. ప్రాంతంలో సాళువ నరసింహరాయలు పెనుగొండ పాలించే రోజుల్లో చిత్తూరు, ముళబాగిలు అనే మండలాలు అతని రాజ్యంలో భాగంగా వుండేవి. అతను విజయనగర చక్రవర్తుల సామంతుడు. తిరుపతి అతని ఏలుబడిలోనిదే.

ఆకాలంలో తిరుపతి అర్చకులు దేవాలయపు వ్యవస్థను స్వార్థానికి వుపయోగించుకోవడం, నైవేద్యాలను అమ్ముకోవడం, దేవాలయపు వస్తువులను తమ ఇంటికి వాడుకోవడం వంటివి చేసేవారు. సాళువ నరసింహరాయలు వారిని పిలిపించాడు. వారు రావడానికి నిరాకరించడంతో శిక్షించాలనుకొన్నాడు. ఈ విషయాన్ని తెలిసికొని అర్చకులు పరివారంతో ఆత్మహత్యలు చేసుకొన్నారు(1).

సాళువ నరసింహుడికి బ్రహ్మ హత్యాదోషము ఏర్పడినట్లుగా బాధపడ్డాడు. ఆ దోష పరిహారార్థం మహామహిమాన్వితులుగా అప్పటికే

1. శ్రీ వ్యాసరాయరు (క) - కొరటి శ్రీనివాసరావు, పుట : 169

ఖ్యాతిని పొందిన ఇప్పటి కర్ణాటకలోని ముళబాగిలుకు చెందిన శ్రీపాదరాయలను ప్రార్థించాడు. వారి శంఖోదకంతో ఉపశాంతిని పొందారు. ఈ విషయాన్ని శ్రీపాదరాయల శిష్యులైన శ్రీవ్యాసరాయలు క్రింది కీర్తనలో ప్రస్తావించారు.

మహిమ సాలదే ఇష్టే మహిమ సాలదే ||ప||
అహిశయనన ఒలుమెయింద మహియ శోమ్మె
శ్రీపాద రాయన || ||అ.ప.||
ముత్తిన కవచ మేల్కులావి రత్నకెత్తిద కర్ణకుండల
కస్తూరి తిలక శ్రీగంధ లేపన విస్తారదింద మెలదు బరువు 1

విప్రహత్య దోషబరలు క్షిప్రశంఖోదకది కళెయె।
అప్రబద్ధరు దోషిసెగేరెణ్ణ కప్పు వసనవశుభ్రమాడిద 2

హరిగె సమర్పిసిదనానా పరియశాకగళను భుంజిసి
నరరు నగలు శ్రీశకృష్ణన కరుణ దింద హరియ తోరిద

శ్రీపాద రాయల వారి మహిమను ఈ కీర్తనలో కొనియాడుతూ రెండవ చరణంలో విప్రహత్యా దోషమేర్పడిన రాజుకు శంఖపు తీర్థంతో శుద్ధుడిని చేశాడని శ్రీ వ్యాసరాయలు అంటున్నారు.

హక్క-బుక్క-రాయలతో ప్రారంభమై విరూపాక్ష రాయల కాలంలో సాళువ నరసింహ రాయల చేతికి సింహాసనం లభించింది. సాళువ నరసింహ రాయలు శ్రీపాదరాయల వారిని రాజగురువులుగా నియమించారు.

శ్రీనిధి తీర్థులనే మరొక శిష్యులు
నమద్వీర నృసింహనామ నృపతేర్బ్రాదేవ హత్యావ్యథాల
ధూరీకృత్యత దర్పితోజ్వల మహాః సింహాసనే సంస్థితః ।



NOS-II

సేవ్యేపూర్వకవాట నామక పురే సర్వేష్ట సిద్ధి ప్రదః
సః శ్రీపాదయతీశ్వరః ప్రతిదినం భూయాద్భుహుశ్రేయసే ॥[1]

అని శ్రీపాద రాజాష్టకంలో కీర్తిస్తూ నరసింహరాయుని బ్రహ్మ హత్యాదోషాన్ని నివారించినందుకు అతను వీరిని తన సింహాసనంపై అధిష్ఠింపచేశాడని తెలుపుతున్నాడు.

## 2.3.2 సాళువ నరసింహరాయలు - అన్నమయ్య

అన్నమయ్య సంకీర్తన వాఙ్మయంలో సాళువ వంశస్తుల ప్రస్తావన ఎక్కడా కనిపించదు. కాని చిన్నన్న ద్విపద ఆధారంగా మాత్రమే సాళువ నరసింహరాయుల ప్రస్తావన కన్పిస్తోంది. ఇతడు ఇంచుమించు అన్నమయ్యకు సమకాలికుడు. సాళువ నరసింహరాయలు అన్నమయ్యను హితునిగా, గురువుగా భావిస్తాడు.

పావనుండగు తాళ్ళపాకన్నమయ్య
దీవెనలంది వర్ధిల్లుచు నారాజు (అన్నమాచార్య చరిత్ర, ద్విపద. పుట 32)
పెనుగొండ రాజ్యానికి ప్రభువవుతాడు.
ఒకనాడురాయలు అన్నమయ్యతో
వెన్నునిపై విన్నవించిన లోక
సన్నుతంబైన మీ సంకీర్తనములు (అన్న.చరిత్ర. ద్విపద. పుట 32)

వినిపించమని కోరతాడు. అన్నమయ్య రాయల కోరికను మన్నించి

తేనెలపై తేట తిన్నని చెఱకు
పానకముల నేరుపఱచిన మేలు
చక్కెరలో తీపు చల్లదెమ్మరలు
చిక్కని కపురంబు జీవరత్నములు
కలయమృతంబు మీగడ మీది చవులు

1. శ్రీపాదరాజ స్తుతిమాలిక (సం) - పండిత శ్రీ హనుమేశాచార్య గంగూరా, పుట 16

చిలుకంచు గవులెల్ల జేయెత్తి మొక్క
సింగారమొకకుప్ప జేసినరీతి (అన్నమాచార్య చరిత్ర - ద్విపద పుట 33)

రంగైన రాగవర్ణాలతో కర్ణపేయంగా ఎన్నో సంకీర్తనలు వినిపిస్తాడు. అన్నమాచార్యుని మహత్త్వమంతా వినికూడా

పదరక వేంకటపతిమీద నుడువు
పదముల రీతి నాపైనొక్క పదము
చెప్పుమా.... అని అన్నమయ్యను కోరతాడు.
(అన్నమాచార్య చరిత్ర. ద్విపద. పుట - 36)

.... చెవులిరుగేల
నప్పళింపుచు మూసి హరి హరీయనుచు
పరమ పతివ్రతా భావంబు బూని
హరి ముకుందుని గొనియాడు నా జిహ్వ
నినుగొనియాడంగ నేరదు. (అన్నమాచార్య చరిత్ర -ద్విపద. పుట - 37)

అని రాజుకు తేటతెల్లం చేసి అన్నమయ్య సభనుండి నిష్క్రమిస్తాడు. నరసింహరాయలు ఈ ధిక్కారాన్ని సహించలేకపోతాడు. భటులచే అన్నమయ్యకు సంకెల వేయించి చెఱసాలలో బంధిస్తాడు. అప్పుడు అన్నమయ్య

ఆకటివేళలను నలపైన వేళలను ... (సం. పు. 1 సంకీ. 158)

అని ఆర్తత్రాణ పరాయణుడైన శ్రీ వేంకట విభుని ప్రార్థించగా సంకెళ్ళు వూడిపోయాయంటారు. రాజు ఈ చర్యకు భయభ్రాంతుడై అన్నమయ్య చరణాలకు మ్రొక్కి

అపరాధినపరాధినన్నమాచార్య
కృపజూడుమను నీవు కృపణ శరణ్య
నీవలిగిననల్గు నీలవర్ణుండు

నీవు మెచ్చిన మెచ్చు నీరజోదరుడు
నాయర్థమంతయు నన్నమాచార్య
నీయందె కంటిమి నిక్కంబుగాగ
ననిపట్ట మహిషితో... (అన్నమాచార్య చరిత్ర, ద్విపద. పుట-39-40)

అన్నమయ్యను వేడుకొని రాచమర్యాదలతో ఆదరిస్తాడు.

## 2.3.3 శ్రీకృష్ణదేవరాయలు - వ్యాసరాయలు

సాళువ నరసింహుని అనంతరం అతని కుమారుడు తమ్మరాయుడని పేరుండే భుజబలరాయుడు, అతని తరువాత నరసనాయకుడు రాజులైనారు. నరసనాయకుడికి ముగ్గురు పత్నులు. పెద్దరాణి తిప్పాంబికకు వీర నరసింహుడు, నాగాంబికకు కృష్ణదేవరాయలు, ఓబాంబికకు అచ్యుతరాయలు, రంగరాయలనే వారు జన్మిస్తారు. తండ్రి తరువాత వీర నరసింహుడు పట్టాభిషిక్తుడవుతాడు. అతడు రోగగ్రస్తుడై మరణించడం వల్ల మంత్రి తిమ్మరుసు సహకారంతో కృష్ణదేవరాయలు సింహాసనాన్ని అధిరోహిస్తాడు.

విజయనగర రాజులలో శ్రీకృష్ణదేవరాయలు ప్రసిద్ధుడు. ఇతడు దక్షిణ భారతదేశంలోని ఎన్నో దేవాలయాలను దర్శించి భూరి విరాళాలిచ్చి తన భక్తిని చాటుకొన్నాడు. తిరుమల శ్రీ వేంకటేశ్వరుడు తన యిలవేల్పు. తన పరిపాలనా కాలంలో తిరుమలకు ఏడుసార్లు వచ్చినట్లు శాసనాలు తెలుపుతున్నాయి.

సమర్థుడు, దక్షుడు, ధర్మిష్ఠుడు అయిన అతనికి ధైర్యాన్నిస్తూ మార్గదర్శనం చేస్తూ విజయనగర సువర్ణాధ్యాయ నిర్మాణానికి ఆధారమైనవారు శ్రీవ్యాసరాయలు.

శ్రీ వ్యాసరాయల ప్రియశిష్యులైన శ్రీ పురందరులు వారి గురువు గారిని ఒక సుళాదిలో కింది విధంగా కీర్తించారు.

శేషావేశ ప్రహ్లాదనవతార వెనిసిదె
వ్యాసరాయనెంబో పెసరు నినగందంతె
దేశాధిపగె బందకుహుయోగవను నూకి
నీసింహాసన వేరి మెరెదె జగవరియె
వ్యాసాబ్ధియను బిగిసి కాశిదేశదొళగెల్ల
భాసుర కీర్తియను పడదె నీను గురురాయ
వాసుదేవ పురందర విఠలన్న దాసరొళు
లేశనిన్నంతె వెగ్గళర కాణెను నాను [1]

శ్రీకృష్ణదేవరాయలకు ఏర్పడిన కుహుయోగమనే గండంనుంచి తప్పించిన మహానుభావులని శ్రీ వ్యాసరాయలను పేర్కొన్నారు. అందుకు ప్రతిఫలంగా కృష్ణదేవరాయలు వారిని సింహాసనాధిష్ఠులను చేశారని, ఆ పిమ్మట వ్యాససముద్రం అనే గ్రామాన్ని దానం చేశారని శ్రీపురందర దాసులు తెలుపుతున్నారు.

శ్రీ వ్యాసరాయలు శ్రీకృష్ణదేవరాయలచే సేవించబడిన మహా మహిమాన్వితులనడానికి క్రీ.శ. 1527కు చెందిన ఒక శాసనం ఆధారంగా నిలుస్తుంది. అందులో

నిగమాగ న్నిర్ణీత నిర్జరాధీశ మంత్రిణే।
నృపేంద్ర మకుటీరత్న విరాజిత నిజాంఘ్రియే
నిరహంకార చిత్తాయ నీతి మార్గోపదేశినే।
శేషాయ నరవేషాయ శిక్షితాంతర వైరిణే।
పురాణ పురుషధ్యాన పుష్యత్పులిక మూర్తయే।
మధ్వాచార్య మతాం భోజ మార్తాండాయిత తేజసే।
బ్రహ్మణ్య తీర్థశిష్యాయ బ్రహ్మ నిర్మల మూర్తయే।
వ్యాసతీర్థ యతీంద్రాయ విద్వందిందీవరేందవే ॥

అని వ్యాసరాయలు కీర్తించబడ్డారు.

---

1. శ్రీనివాసన హాడుగళు, సం. 2, పుట 35

శ్రీ వ్యాసరాయలకు ప్రియశిష్యులై దాసులంటే పురందర దాసులే సుమా అన్న కీర్తిని గడించిన శ్రీ పురందర దాసులను సైతం శ్రీకృష్ణదేవరాయలు ఆదరించి గౌరవించారు.

## 2.3.4 శ్రీకృష్ణదేవరాయలు - పురందర దాసులు

శ్రీకృష్ణదేవరాయలు దాస సాహిత్యాన్ని ఆస్వాదిస్తూ హరిదాసులను గౌరవించేవారు. ఒకసారి రాయలవారు పురందరదాసులతో మీరు గొప్పా? మేము గొప్పా? అని అడిగారట. సమాధానమిస్తూ దాసులు ఈ క్రింది కీర్తనతో తమ ఆధిక్యాన్ని చాటుకొన్నారు.

నిమ్మ భాగ్య దొడ్డదో నమ్మ భాగ్యి దొడ్డదో
సమ్మతిండ నావూ నీవూ సాటిమాడి నోడువ బన్నీ ||
.......................
.......................
నిమ్మ భాగ్య లక్ష్మీదేవి నమ్మభాగ్య నారాయణను
నమ్మ నిమ్మ భాగ్యదొడెయ పురందర విఠలను ||

అంటూ రాయుల భాగ్యం లక్ష్మీదేవి అయిదే తమ అదృష్టం శ్రీ నారాయణుడేనని అంటున్నారు[1].

రాయలవారితో ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాలకు శ్రీ పురందర దాసులు వచ్చేవారు. వారికోసం ఒక శిలా మంటపాన్ని రాయలు కట్టించి వారి ఆహ్నిక విధులను నిర్వర్తింపజేసేవారు[2].

పురందరదాసులు తిరుపతి పాలకులతో సత్సంబంధాలుంచుకోవటమే కాకుండా సంకీర్తనా ప్రపంచంలో తమతో కలిసి నడిచే వాగ్గేయకారులతో సంబంధాలు పెంచుకొని ఆ పరంపరను కొనసాగించారు.

---

1. శ్రీ కర్ణాటక భక్త విజయ – బేలూరి కేశవదాసరు, పుట : 168
2. శ్రీ పురందర దాసరు – వి. సీతారామయ్య, పుట : 37

## 2.4 వాగ్గేయకారుల మధ్య సంబంధ బాంధవ్యాలు

తిరుమల శ్రీనివాసుని కీర్తించి తరించిన కన్నడాంధ్ర వాగ్గేయకారుల మధ్య సంబంధ బాంధవ్యాలను గురుశిష్య పరంపర, సహాధ్యాయ సంబంధం, రక్త సంబంధం, పరస్పర ప్రభావం, ఏకరాజాశ్రయం, సమకాలీన సంబంధం, సమాగమాలు అనే అంశాలుగా వర్గీకరించి పరిశీలించడమైంది.

### 2.4.1 గురుశిష్య పరంపర

కన్నడ వాగ్గేయకారులు వారి గురువు దగ్గర కాని లేదా స్వప్నంలో శ్రీహరిద్వారా ప్రేరణ పొంది ముద్రికను స్వీకరించి కీర్తనలను వ్రాయడం పరిపాటి. వీటిలో గురుశిష్య పరంపరను బాగా చూడవచ్చును.

శ్రీపాదరాయులవారు శ్రీవ్యాసరాయులకు గురువులు. శ్రీవ్యాసరాయలవారు శ్రీవాదిరాజులవారికి, శ్రీపురందర దాసులకు, శ్రీకనకదాసులకు గురువులు. శ్రీవిజయదాసుల వారు శ్రీగోపాల దాసులవారికి, శ్రీజగన్నాథదాసుల వారికి గురువులు.

### 2.4.2 సహాధ్యాయ సంబంధం

ఒకే గురువు వద్ద వుంటూ సహాధ్యాయులుగా వుండే కన్నడ వాగ్గేయకారులు శ్రీవాదిరాజులు, శ్రీపురందరదాసులు, శ్రీకనకదాసులు. వీరు ముగ్గురు శ్రీవ్యాసరాయుల వద్దే వుండి విద్యాభ్యాసాన్ని చేశారు.

### 2.4.3 రక్త సంబంధం

తండ్రి తనయులుగా, తాత మనవలుగా సంబంధం వుండేవారు తెలుగు వాగ్గేయకారులలో కనిపిస్తున్నారు. కన్నడంలో కూడా ఆ సంబంధాలున్నా శ్రీనివాసుని కీర్తించిన వాగ్గేయకారులలో అవి కన్పించవు.

అ) తండ్రి తనయులు

పద కవితా పితామహుడిగా ఖ్యాతిపొందిన అన్నమయ్యను ఆయన కుమారుడైన శ్రీ పెదతిరుమలాచార్యులు అనుసరించారు.

ఆ) తాత మనుమడు

అన్నమయ్య ప్రారంభించిన శృంగార ఆధ్యాత్మ సంకీర్తనా రచనా వ్యాసంగాన్ని అతడి మనుమడు తాళ్ళపాక చిన తిరుమలాచార్యుడు కొనసాగించాడు.

## 2.4.4 పరస్పర ప్రభావం

వాగ్గేయకారులందరు ఏ భాషకు చెందినవారైనా శ్రీనివాసుని కీర్తించారు. నిర్మల భక్తి వీరందరిలో ఒకే విధంగా సూత్రప్రాయంగా పయనిస్తుంది. ఇతర భాషలకు మత సిద్ధాంతాలకు చెందిన వారైనా ఒకరిపై మరొకరి ప్రభావం లేకపోలేదు.

అన్నమయ్య సమకాలికులు శ్రీపాదరాయులు. వారి ప్రభావం అన్నమయ్యపై వున్నట్లు సంకీర్తనలను బట్టి తెలుస్తుంది. దాస సాహిత్య బీజాన్ని నాటిన ఆనాడు మధ్వ సిద్ధాంత ప్రచారంలో విప్లవాన్ని తెచ్చినవారు కాబట్టే వారి ప్రభావం కొంతవరకు అన్నమయ్య కవితపై వుండవచ్చు అనే అంశాన్ని శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు అంగీకరించారు.

శ్రీ పురందరదాసుల ప్రభావం త్యాగయ్యపై వుందని తెలుపడానికి అనేక ఆధారాలు కనిపిస్తాయి.

ఒకే భాష, ఒకే సాంప్రదాయంతో పయనించే వాగ్గేయకారుల ప్రభావాలు ఆ తరువాతివారిపై కనిపించడం సహజం. అలాకాక పై కన్నడాంధ్ర వాగ్గేయకారుల ప్రభావాల వల్లే పద సాహిత్యం పరిమళిస్తూ సాగిందని చెప్పవచ్చు.

## 2.4.5 ఏకరాజాశ్రయం

విజయనగర సామ్రాజ్యకాలం నాటి పాలకులు తిరుపతి అభివృద్ధి గురించి ఆలోచించడం వల్ల వాగ్గేయకారుల పరంపర పెరుగుతూ వచ్చిందా? లేక వారి సాహిత్య సంగీత పోషణ వల్ల తిరుపతి అభివృద్ధి అవుతూ నిలిచిందా? అన్న ప్రశ్నలకు సమాధానమివ్వడం కష్టమే! అవి రెండూ పరస్పర పూరకాలు. నాటి పాలకులు రెండు భాషలకు చెందిన వాగ్గేయకారులను గౌరవించేవారు.

సాళువ నరసింహరాయలు అటు అన్నమయ్యను ఇటు శ్రీపాదరాయలను, శ్రీవ్యాసరాయలను గౌరవించినట్లు కనిపిస్తోంది.

శ్రీకృష్ణదేవరాయల కాలంలో తెలుగులో పెద తిరుమలయ్య, చిన తిరుమలయ్య జీవిస్తే కన్నడంలో శ్రీవ్యాసరాయలవారి దాసకూటంతో వెలుగొందారు.

## 2.4.6 సమకాలీన సంబంధం

కన్నడ తెలుగు వాగ్గేయకారులు వారి జీవన కాలాన్ని బట్టి గమనిస్తే కింది విధంగా తెలుసుకోవచ్చు.

సమకాలికులు

| కన్నడం | తెలుగు |
|---|---|
| 1. శ్రీపాదరాయలు (1404-1502) | అన్నమయ్య (1408-1503) |
| 2. వ్యాసరాయలు (1447-1539) | పెద తిరుమాచార్యులు (1458-1562) |

| | | |
|---|---|---|
| 3. | వాదిరాజులు (1480-1600)<br>పురందరదాసులు (1480-1504)<br>కనకదాసులు (1508-1607) | చిన తిరుమలాచార్యులు (1488-1562) |
| 4. | విజయదాసులు (1682-1755)<br>ప్రసన్న వేంకటదాసులు (1680-1752) | లేరు |
| 5. | గోపాలదాసులు (1722-1762)<br>జగన్నాథ దాసులు (1728-1809) | తరిగొండ వెంగమాంబ (-1817వరకు జీవించింది) |
| 6. | లేరు | త్యాగయ్య (1767-1847)<br>ముత్తుస్వామి దీక్షితులు |
| 7. | గురు జగన్నాథ దాసులు (1837-1918) | సుబ్బరాయ దీక్షితులు (1803-1862)<br>వీణా కుప్పయ్యర్<br>శ్రీపట్నం సుబ్రమణ్యం అయ్యర్ (1845-1902) |

పై పరిశీలనవల్ల క్రీ.శ. 1404 నుండి 1607 వరకు ప్రసిద్ధ కన్నడాంధ్ర వాగ్గేయకారుల మధ్య సమకాలీన సంబంధం వుండేదని స్పష్టమవుతోంది.

## 2.4.7 సమాగమాలు

భిన్న భాషలకు చెందిన వాగ్గేయకారులు ఒకే కాలంలో జీవించినవారు, ఒకే రాజ్యంలో వున్నవారు, ఒకే స్వామిని ఆరాధించేవారు ఏదో ఒక సమయంలో కలువడానికి అవకాశాలున్నాయి. అయితే వాటికి శాసనాధారాలవంటివి కాక గ్రంథస్థ ఆధారాలు దొరకవచ్చు.

శ్రీపాదరాయలు, అన్నమయ్య ఒకేకాలంలో జీవించినా వారి జీవితకాలంలో కలుసుకొన్నారని చెప్పడానికి ఏ ఆధారాలు లేవు. అన్నమయ్య జీవిత చరిత్రను రచించిన చిన్నన్న ఈ విషయాన్ని ఎక్కడా ప్రస్తావించలేదు. అయితే అన్నమయ్య పురందర దాసులు ఒకరినొకరు కలుసుకొన్నారని ఆ చరిత్రలో తెలిపాడు.

గద్యపద్యముల డెబ్బది రెండుమంది
యాద్యులచే గొనయాడించుకొన్న
రసికుండు శ్రీపాండురంగ విఠలుడు
కొసరెడు భక్తిచే కూరజేసేత
నెనయ సంధ్యలకు నీళ్ళయ్య జేకొనుచు
దనమ పురందర దాసాహ్వయుండు
పరమ భాగవతుడై పరుగుచునంద
వరకులాగ్రణియైన వైష్ణవోత్తముడు
సవరించు మురవైరి సంకీర్తనములు
కువలయంబున చేరుకొన్న మాత్రమున
తలచిన భూత భేతాళ పిశాచ
ములు పారిపోవ నిమ్ముల శుభంబెసగ
విని కని యనులోన వెఱగంది కొనుచు
చని తాళ్ళపాక శాసనుడన్నమయ్య
వెనున్ననిగానె భావించి కీర్తించి

సన్నుత సేయ నాచార్య వర్యుండు
నతని విట్ఠలునిగా ననిశంబుదలచి
ప్రతిలేని గతుల సంభావించెనపుడు [(1)]

చిన్నన్న ఈ రచనలో పురందరదాస అన్నమాచార్యులకు సమానమైన స్థానాన్నిచ్చి వర్ణించారు. వారిద్దరూ కలిసి సంభాషించుకొన్నట్లు చిత్రించారు.

అయితే అన్నమయ్య పురందరుల సమాగమాన్ని కర్ణాటకకు చెందిన ప్రముఖ పరిశోధకులు శ్రీ ఆర్. యస్. పంచముఖిగారు అంగీకరించడం లేదు. వారు తెలిపే కారణాలలో ఒకటి జీవేశ భేదాలను అంగీకరించే సిద్ధాంత దీక్ష వుండే పురందరదాసు అన్నమాచార్యుని విష్ణువుగా భావించి కీర్తించారనడం అంత విశ్వసనీయంగా కనిపించదు.

ద్వైత సిద్ధాంతంలో దేవతారాధన కక్ష్యా తారతమ్యాలను అనుసరిస్తుంది. స్వతంత్రం అస్వతంత్రంచ ద్వివిధం తత్త్వముచ్యతే- జీవి అస్వతంత్రుడని, దేవుడు సర్వోత్తముడని అతడే సర్వ స్వతంత్రుడనీ ప్రాథమిక సూత్రానికి వ్యతిరేకంగా శ్రీపురందరులు అన్నమయ్యను వెన్నునిగానె భావించి కీర్తించుట తగదన్న శ్రీ పంచముఖిగారి వాదన సకారణంగానే కనిపిస్తుంది.

డా. అక్కమహాదేవిగారు వారి కన్నడ పరిశోధనా గ్రంథమైన పురందరదాసర మత్తు అన్నమాచార్యర కీర్తనగళ సాంస్కృతిక అధ్యయనలో పురందర దాసులు క్రీ.శ. 1503వ సం. కంటే ముందే తిరుపతికి వెళ్ళినట్లుగా తెలుపుతూ అందుకాధారంగా కిందికీర్తనను వుటంకించారు[(2)]

వెంకటేశన యాత్రెగె దాసరు పోదాగ అనే కీర్తనను

1. తాళ్ళపాక కవుల పదకవితలు - భాషా ప్రయోగ విశేషాలు,
 - డా. వేటూరి ఆనందమూర్తి, పుట : 43
2. శ్రీ పురందర దాసరు మత్తు అన్నమాచార్య కీర్తనగళ సాంస్కృతిక అధ్యయన
 - డా. అక్కమహాదేవి, పుట : 132

ఇదు ఒప్పువ భృత్యనాద రఘునాథ పేళిదను అంటూ ముగించారు. ఈ కీర్తనను ఉత్తరాది మఠ పరంపరకు చెందిన శ్రీ రఘునాథ తీర్థులు రచించారు. వారు ఈ కీర్తనలో శ్రీపురందరులు తిరుపతిని దర్శించారని తెలిపారు. శ్రీ రఘునాథ తీర్థులు క్రీ.శ. 1502లో బృందావనస్థులైనందున వారి కీర్తనను బట్టి శ్రీపురందరులు క్రీ.శ. 1502కంటె పూర్వమే తిరుపతికి వెళ్ళినట్లు అనుకోవడానికి వీలుంది.

సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి ఆంగ్ల గ్రంథమైన తిరుపతి శ్రీ వేంకటేశ్వర లో పురందదాసు, అన్నమయ్య కలిసి ఒకే కీర్తన చేసి వుండవచ్చని ఆ కీర్తన వారి వారి ముద్రికలతో ప్రఖ్యాతి గాంచినదని వుదహరించారు(1).

నారాయణతే నమో నమో అనే కీర్తనలో చివరి చరణంలో
వేదోద్ధర తిరువేంకటనాయక
నాదప్రియతే నమో నమో అంటూ అన్నమయ్య
వేదోద్ధర వేంకటనాయక
పురందర విఠల నమో నమో అని పురందరులు కలిసి పాడినట్లుగా భావించవచ్చు.

## 2.5 ప్రతీతులు

శాసన గ్రంథాధారాలు లేని నమ్మకాలే ప్రతీతులు. జనశ్రుతులే వీటికి ప్రమాణం. తిరుపతి వాగ్గేయకారులకున్న అనుబంధాల్ని తెలుపుతూ అనేక జనశృతులున్నాయి. వాటిని స్వప్నసంబంధితాలు, తిరుమలకు నడకపై ఏర్పడిన శృతులు అని వర్గీకరించి పరిశీలించడమైంది.

### 2.5.1 స్వప్న సంబంధితాలు

స్వప్నావస్థ చేతనాచేతన అవస్థ. ఈ అవస్థలో జరిగిన సంఘటనలను నమ్ముతూ ఒక శాస్త్రమే వెలువడింది.

1. Tirupati Sri Venkateswara - Sri S.S. Sastry, Page : 375

శ్రీకనకదాసులకు శ్రీనివాసుడు కలలో కనిపించి తిరుమలకు రమ్మని చెప్పాడని పలువురు చెబుతుంటారు. శ్రీకనకదాసుకు కలలో శ్రీహరి కనిపించి తిరుమలలో తన వివాహానికి రమ్మని ఆహ్వానిస్తే వీరు వెళ్ళారట. ఏడుకొండలు ఎక్కుతూ వస్తున్న ఈ దాసులను సాదరంగా ఆహ్వానించమని దేవాలయ అధికారులకు వారి స్వప్నంలో శ్రీనివాసుడు చెప్పాడు. వారంతా పూర్ణ కుంభంతో బయలుదేరారు. వీరినే కలిసి **కనకదాసు ఎక్కడ?** అని ప్రశ్నించారు. అప్పుడు వీరు **ముందు వచ్చే వారికి వెనుక, వెనుకవచ్చే వారికి ముందున్నాడని** సమాధానం యిచ్చారు. వారికి అర్థంకాక వెళ్ళిపోయారు. జనం రద్దీవల్ల దాసులకు దైవదర్శనం కాలేదు. ఆ రాత్రి ఆకలితో బాధ పడుతున్న దాసులకు స్వామి మరోరూపంతో వచ్చి ఆకలి తీర్చి కప్పుకునేందుకు చక్కటి జలతారు వస్త్రాన్ని యిచ్చి వెళ్ళాడు. మరునాడుదయాన్నే అధికారులు స్వామి వస్త్రాన్ని దొంగిలించిన వాడిగా యితడిని పట్టుకొని కొట్టించారు. ఇతడికి తగిలిన దెబ్బలు స్వామి విగ్రహానికి వాతల రూపంలో కనిపించగా కనకదాసు మహా మహిమాత్ముడిగా గుర్తించారట.

## 2.5.2 కొండనెక్కడంపై జనశ్రుతులు

పూర్వం కాలిబాటగుండా తిరుమల కొండను ఎక్కి స్వామిని దర్శించేవారు. ఈనాటికీ వాహనాల సంఖ్య పెరుగుతున్నా నడిచేవారి సంఖ్య కూడా తగ్గడం లేదు. నేటికీ భౌతిక వాదులు బయట ఎన్ని చెప్పుకున్నా స్వామి మూర్తి కనబడగానే చేతులెత్తి మొక్కడం వుంది. భక్తులు తమ కోర్కెలు నెరవేరితే పిల్ల పాపలతో నడచివచ్చి మొక్కు తీర్చుకుంటున్నారుకూడా. కొండను పవిత్రంగా భావిస్తూ చెప్పులతో నడవరాదని, స్త్రీలు పూలు ముడువరాదనీ ఎప్పటినుండో వస్తున్న ఆచారాలు.

అన్నమయ్య కొండను ఎక్కుతూ అలసట పొంది, చేతకాని

సమయంలో పద్మావతీదేవి మారువేషంలో వచ్చి సేద తీర్చి చెప్పులతో కొండ ఎక్కవద్దని తెలిపినట్లుగా వాడుకలో వుంది.

శ్రీవాదిరాజుల వారికి తిరుమల కొండంతా సుందర సాలగ్రామంగా భాసిస్తూ కనిపించడం వల్లే వారు పాదాలతో కాక మొకాళ్ళతో నడిచేవారని ప్రతీతి వుంది.

## 2.6 సాహిత్య సంస్థలు - వాగ్గేయకారులు

శ్రీనివాసుని కీర్తిస్తూ వ్రాసిన సంకీర్తనలకు శాశ్వతత్త్వం కలిగించిన వాగ్గేయకారులు పెద తిరుమలాచార్యులు, శ్రీవ్యాసరాయలు. వీరిలో మొదటివారు సంకీర్తనలను రాగిరేకులపై వ్రాయించి వాటిని తిరుమల దేవాలయంలో భద్రపరిచారు. ఆనాడు సంకీర్తన భాండాగారాన్ని నెలకొల్పి ఆ సాహిత్య సంస్థను సువ్యవస్థితం చేశారు. శ్రీవ్యాసరాయలు కన్నడ కీర్తనలను రాగిరేకులపై వ్రాయించారో లేదో తెలుసుకోవటానికి ఏ ఆధారాలు కనిపించవు. అయితే వారు దాస కూటాన్ని స్థాపించి జన సామాన్యంలో కీర్తనలు పాడుకొనే రీతిగా ప్రయత్నించారనడంలో ఏమాత్రం సందేహం లేదు.

## 2.7 ఉత్సవాలు, కైంకర్యాలు – వాగ్గేయకారులు

ఉత్సవమంటే సాంసారికమయిన దుఃఖ సముద్రాన్ని తరింపజేసేదని పాద్మ సంహిత చెబుతోంది. ఆలయాల్లో సహజంగా నిత్యోత్సవాలు, వారోత్సవాలు, పక్షోత్సవాలు, మాసోత్సవాలు, సంవత్సరోత్సవాలు జరుగుతుంటాయి. నిత్యోత్సవాలలో మేలుకొలుపు, కొలువు, ఏకాంతసేవ వంటివి వుంటాయి. వాగ్గేయకారులు నిత్యోత్సవాలలో పై సందర్భాలలో సంకీర్తనల ద్వారా తిరుమల శ్రీనివాసుని కొలిచినట్లు తెలుస్తోందే తప్ప వారి కైంకర్యాలు కనిపించవు.

### 2.7.1 వారోత్సవాలు - అభిషేకం

వారోత్సవమంటే వారంలో ఒకరోజు నిర్దిష్ట దేవతామూర్తికి జరిగే ఉత్సవం. ఉదా. : తిరుమలలో బుధవారం సహస్ర కలశాభిషేకం, గురువారం తిరుప్పావడ, పూలంగి, శుక్రవారం మూల మూర్తికి జరిగే అభిషేకం వంటివి.

క్రీ.శ. 1532వ సం. శాసనం ఆధారంగా[1] ప్రతి శుక్రవారం అభిషేక సమయంలో అన్నమయ్య కుమారుడు తాళ్ళపాక పెద తిరుమలాచార్యులు స్వామివారి నిత్య నైవేద్యానికి నలభై తిరుప్పొనకం, ఒక అతిరసపడి, ఒకటిన్నర ఫలం శుద్ధి చందనం, నలభై వక్కలు, ఎనభై తమలపాకులు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది.

క్రీ.శ. 1545వ సం. శాసనం[2] ఆధారంగా తాళ్ళపాక తిరుమలాచార్యులు సంవత్సరంలో అరవై ఆరు రోజుల అభిషేకానికి మూడు బంగారు రేకుల విలువ గలిగిన పసుపు పొడిని నియమనం చేశాడు. ఏభై మూడు శుక్రవారాలకు ఏభైమూడు తిరుమంజనం పదమూడు మార్గశీర్ష నక్షత్రాల్లో స్వామివారికి దేవేరులకు పదమూడు తిరుమంజన వ్యవస్థ కల్పించాడు. ఒక నెలకు ఒక బంగారు రేకు, నాలుగు పణం వంతున యిద్దరికి జీతం ఏర్పాటు చేశాడు.

వీరు వారోత్సవాల్లోనే కాక సంవత్సరోత్సవాలలో కూడా కైంకర్యాలు చేశారు.

### 2.8 సాహిత్య సేవ

తిరుమల, తిరుపతులలో అనేక అనుబంధాలున్న వాగ్గేయకారులు స్వామిని సందర్శించి కీర్తించారు. పదేతర సాహిత్యంతో శ్రీనివాసుని

1. T.T.D. Inscription Vol. IV - 14
2. T.T.D. Inscription Vol. V - 47A

వర్ణించడం కంటే పదకుసుమాలతో అర్చించడమే వారి ప్రధాన ధ్యేయం. గానలోలుడైన శ్రీనివాసునికి అది ఆనందంకూడా. వయస్సులో పెద్ద, చిన్న అనికాక సమకాలికుల్లో కూడా శ్రీనివాసునితో అనుబంధం ముందుగా యేర్పడ్డ వాగ్గేయకారులను మొదట తీసుకొని వారి సాహిత్య సేవను స్థూలంగా పరిశీలించడమైంది.

### 2.8.1 తాళ్ళపాక అన్నమాచార్యులు (1408-1503)

సంకీర్తనాచార్యునిగా, పద కవితా పితామహునిగా ఖ్యాతి చెందిన అన్నమాచార్యులు సుమారు 32వేల శృంగార, ఆధ్యాత్మ సంకీర్తనలు రచించాడని ప్రసిద్ధి. ఇందులో ఎక్కువగా శ్రీనివాస సంకీర్తనలే కనిపిస్తాయి. విఠల, చెన్నకేశవ, నారసింహ స్వామి ఇలా ఏ మూర్తిని కీర్తించినా శ్రీనివాస అభేదంగా కీర్తించడం గమనార్హం. సంస్కృతంలో వేంకటాచల మహాత్మ్యం, సంకీర్తన లక్షణ గ్రంథాల్ని రచించి తరించారు. తెలుగులో శృంగార మంజరి, వేంకటేశ్వర స్వామి మకుటంతో కూడిన 12 శతకాలు రచించారని ప్రసిద్ధి.

### 2.8.2 శ్రీపాదరాయలు

అన్నమయ్యకు యించుమించు సమకాలికులైన శ్రీపాదరాయలు (1400-1486) రంగ విఠల అనే ముద్రికతో తిరుమల శ్రీనివాసుని కన్నడంలో కీర్తించారు. వీరు అనేక కీర్తనలు వ్రాసినారని ప్రతీతి వున్నా మైసూరు విశ్వవిద్యాలయం మాత్రం ఒక వంద కీర్తనలు మాత్రమే ముద్రించింది. అందులో ఆరు సంకీర్తనలు శ్రీనివాసాత్మకాలు. వాటిలో **భూషణకె భూషణ** అనే కీర్తన భూషణాలలో భూషణమైంది.

### 2.8.3 తాళ్ళపాక పెద తిరుమలాచార్యులు

శ్రీపాదరాయల తరువాత శ్రీనివాసుని స్తుతించి తరించినవాడు తాళ్ళపాక పెద తిరుమలాచార్యులు. (1458-1554) వీరి శృంగార,

ఆధ్యాత్మ సంకీర్తనలే గాక శ్రీ వేంకటేశ్వర వచనములు, శృంగార దండకము, వేంకటేశ్వరోదాహరణము, శ్రీ వేంకటేశ్వర ప్రభాత స్తవము, శృంగార వృత్తశతకాదులన్నీ శ్రీనివాసాత్మకంగానే పరిభ్రమించేవే..

## 2.8.4 శ్రీవ్యాసరాయలు (1447-1539)

పెద తిరుమలయ్య కాలంలోనే శ్రీవ్యాసరాయలు జీవించారు. వీరు సిరికృష్ణ అనే ముద్రికతో కన్నడంలో అనేక సంకీర్తనలు చేపట్టారు. వాటిలో శ్రీనివాసాత్మక కీర్తనలన్నీ రక్కసి తంగడి యుద్ధంలో[1] నాశన మయ్యాయి[2]. తిరుమల శ్రీనివాసుని దర్శిస్తూ ప్రభాత సమయంలో స్తోత్రించిన కింది సంస్కృత శ్లోకత్రయం మనకు లభిస్తోంది.

శ్లో. ప్రాతః స్మరామి రమయా సహ వేంకటేశం
మందస్మితం ముఖసరోరుహ కాంతి రమ్యం ।
మాణిక్య కాంతి విలసన్మకుటోర్ధ్వ పుండ్రం
పద్మాక్ష లక్ష మణికుండల మండితాంగం ॥ 1

---

1. భారత దేశ చరిత్రగతిని మార్చివేసిన యుద్ధాలలో రాక్షసి తంగడి యుద్ధం ఒకటి. క్రీ.శ. 1564 డిసెంబర్ 25వ తేది ప్రారంభమై 1565 జనవరి 23వ తేదీన పరాకాష్ఠకు చేరింది. పంచపాదుషాలనే పేరు పొందిన దక్కను సుల్తానులు విజయనగరంపై దండెత్తారు. ఈ యుద్ధంలో రామరాయలు మరణించారు. విజయోన్మాదంతో ముస్లిం సైన్యాలు విజయనగరంలోకి ప్రవేశించి ప్రజలను హింసించి, దోచుకొని ఐదు నెలలపాటు రాజప్రాసాదాలను, ఆలయాలను ధ్వంసం చేసి సర్వనాశనం చేశాయి. ఈ దారుణ విధ్వంసకాండను రాబర్ట్ సూయల్ మాటలలో చెప్పాలంటే అగ్నిజ్వాలతో, ఖడ్గాలతో, గుణపాలతో, గొడ్డళ్ళతో రోజుల తరబడి విధ్వంసకాండను నిర్వహించి దివ్యంగా వెలుగొందే మహా నగరాన్ని స్మశానంగా మార్చారు. ఇటువంటి మహాదారుణం, విధ్వంసకాండ ప్రపంచంలో మరెక్కడా జరుగలేదు. (ఆంధ్రప్రదేశ్ సమగ్ర చరిత్ర) పి.వి.కె. ప్రసాదరావు పుట : 271.
2. శ్రీ వ్యాసరాయరు – కొరటి శ్రీనివాసరావు, పుట : 189

శ్లో. ప్రాతర్భజామి కరరమ్య సుశంఖ చక్రం
భక్తాభయ ప్రదకటిస్థల దత్తపాణిం।
శ్రీవత్స కౌస్తుభలసన్మణికాంచనాఢ్యం
పీతాంబరం మదనకోటి సుమోహనాంగం॥ 2

శ్లో. ప్రాతర్నమామి పరమాత్మ పదారవిందం
ఆనంద సాంద్ర నిలయం మణినోపురాఢ్యం।
ఏతత్సమస్త జగతామితి దర్శయంతం
వైకుంఠ మాత్ర భజతాం కరపల్లవేన॥ 3

వ్యాసరాజ యతిప్రోక్తం శ్లోకత్రయ మిదం శుభం।
ప్రాతఃకాలే పఠేద్యస్తు పాపేభ్యోముచ్యతేనరః॥

## 2.8.5 శ్రీవాదిరాజులు

శ్రీవ్యాసరాయలవారికి వాదిరాజులు, పురందరదాసులు, కనకదాసులు శిష్యులే. ఇంచుమించు సమకాలికులే. వ్యాసరాయలు సోసలే మఠాధిపతులు, అలాగే వాదిరాజులు కూడా సోదె మఠాధిపతులు. కాబట్టి ముందుగా వారిని ప్రస్తావించడం జరిగింది.

వాదిరాజులు (1480-1600) హయవదన అనే ముద్రికతో కన్నడంలో సుమారు మూడు వందలకు పైగా సంకీర్తనలు రచించారు. శ్రీనివాసుని కీర్తిస్తూ పదులలో కీర్తనలున్నాయి. అంతేకాకుండా తీర్థ ప్రబంధం అనే గ్రంథంలో తిరుమల శ్రీనివాసుని 11 శ్లోకాలలో స్తోత్రించారు.

శ్లో. శ్రీవేంకటలసచ్ఛైలవాసి దాసీకృతామరః।
ఛాయయా పాతుమాం నిత్యం శ్రీనివాస సురద్రుమః॥ 19

శ్లో. దృష్ట్వా దిశిదిశి స్వీయాన్ దయయా పాలయన్నివ।
వర్తతే విశ్వతశ్చక్షుః వేంకటేవేంకటేశ్వరః॥ 20

శ్లో. యేశంఖ చక్రో జ్వల బాహు యుగ్మాః
స్వాంఘ్రిం భజంతే భవసింధురేషః ।
కటి ప్రమాణస్త్వితవేంకటేశః
స్ఫుటీ కరోత్యాత్మ కరాంబుజాత్తైః ॥ 21

శ్లో. ప్రాయోన్యత్ర గతాం శ్రియం నిజవశాంకర్తుం ముహుః కాంక్షితం
భక్తానాం ప్రదిశన్ ధనం ప్రతిదినం సంసాధ్యసాధ్యప్రియః ।
తత్రైవ పునః సమగ్ర గుణితం పశ్యన్ ఘనశ్యామలః
తేషాం వేశ్మసు విస్మితో నివసతి శ్రీవేంకటేశోనిశం ॥ 22

శ్లో. ఆరూఢ గరుఢ స్కంధం ఆలింగతరమాధురం ।
ఆనమజ్జన సర్వస్వం ఆశ్రయే వేంకటేశ్వరం ॥ 23

శ్లో. కశిపూకృత్య యాశేతె గిరి కృత్యాధితిష్ఠతి ।
అవతీర్ణోనుజీకృత్య సతద్భక్తాగ్రణీః ఫణీ ॥ 24

శ్లో. శంకర రవి శశి ముఖ్యాః కింకర పదవీముపాశ్రితాయస్య ।
వేంకటగిరి నాథో సౌ పంకజనయనః పరాత్పరోజయతి ॥ 25

శ్లో. శ్రీవేంకట గిరిద్రోణీ క్షణీ యస్యానణీ యసీ ।
తంవరేణ్యం సురాగ్రణ్యం వేదగమ్యం భజామహే ॥ 26

శ్లో. శ్రీవేంకట పతిదీనగతే రమ్యాకృతే క్షితౌ ।
సమస్తమస్త మర్త్యార్తి ప్రమర్దన కిమస్తితే ॥ 27

శ్లో. సమస్త సుజనాధారం దోషదూరం గుణాకరం ।
శ్రీవేంకటాచలావాసం శ్రీనివాసం భజేనిశం ॥ 28

శ్లో. ఆనంద తీర్థ వరదే దాన వారణ్య పావకే ।
జ్ఞానదాయినీ సర్వేశే శ్రీనివాసే స్తుమేమనః ॥ 29

## 2.8.6 శ్రీ పురందరదాసులు (1480-1564)

తెలుగు పదకవుల పేర్లు చెప్పగానే మొట్టమొదట అన్నమయ్య గుర్తుకు వచ్చినట్లు కన్నడ దాస సాహిత్యం పేరు వినగానే శ్రీపురందరదాసులవారు మన స్మృతిపథంలో మెదలుతారు. వారు పురందర అన్న ముద్రికతో మూడు లక్షల డెబ్బై అయిదు వేల కీర్తనలు వ్రాసినట్లు ప్రతీతి. తి.తి.దే. వారు వీరి అరవై ఒక్క శ్రీనివాస సంకీర్తనలను ముద్రించారు.

## 2.8.7 శ్రీకనకదాసులు (1508-1607)

వ్యాసరాయల శిష్యునిగా వుంటూ సహాధ్యాయి పురందరులచేత కీర్తించబడినవారు కనకదాసులు[1] ఆదికేశవ అనే ముద్రికతో ముద్రితమైన సుమారు 200 కీర్తనల్లో ఇరవై వరకు శ్రీనివాసాత్మకమైనవి వున్నాయి. వీరి కాలంలోనే తాళ్ళపాక పదకవుల పరంపరలో చిన తిరుమలాచార్యులు జీవించారు.

## 2.8.8 తాళ్ళపాక చిన తిరుమలాచార్యులు

వీరు తండ్రి, తాతల అడుగు జాడల్లోనే శృంగార, ఆధ్యాత్మ సంకీర్తనలను రచించడమే గాక అష్టభాషాదండకాన్ని, తెలుగు సంకీర్తన లక్షణ గ్రంథాన్ని అనువదించారు.

---

1. వ్యాసరాయలవద్ద శ్రీ కనకదాసులతోపాటు అనేకమంది శిష్యులుండేవారు. ప్రియశిష్యులైన కనకదాసు బ్రాహ్మణేతరుడు. మిగిలిన శిష్యులు అసూయ చెందేవారు. ఒకసారి శిష్యులను పరీక్షిస్తూ శ్రీ వ్యాసరాయలు ఒకరోజు (బహుశా ఏకాదశి) అందరికీ ఒక్కొక్క అరటిపండునిచ్చి ఎవరికీ కనపడకుండా తినిరమ్మన్నారు. అందరూ తినిరాగా శ్రీ కనకదాసులు అరటిపండును తెచ్చి స్వామి ముందుంచి ఎవరూ లేని స్థలం ప్రపంచంలో లేదని శ్రీ హరి సర్వవ్యాపకుడని తెలిపి తన అశక్తతను తెలుపుకున్నాడు. మిగిలిన శిష్యులకు జ్ఞానోదయమైంది. ఈ కీర్తనలో శ్రీ పురందర దాసులు శ్రీ కనకదాసుల జ్ఞాన దృష్టిని తెలుపుతూ కీర్తిస్తున్నాడు.

## 2.8.9 శ్రీ విజయదాసులు (1682-1755)

వీరు రాయచూరు జిల్లాలోని చీకల పర్వి గ్రామంలో జన్మించారు. స్వప్నంలో శ్రీపురందరదాసుల ద్వారా విజయవిఠల అనే ముద్రికను స్వీకరించి ఇరవై అయిదువేల కీర్తనలు రచించారు. క్రీ.శ. 1716 నుండి ప్రతి సంవత్సరం తిరుపతి బ్రహ్మోత్సవాలకు వెళ్ళేవారని వారి జీవితచరిత్రను బట్టి తెలుస్తుంది. తిరుమల శ్రీనివాసునికి సంబంధించి దాదాపు తొంబై కీర్తనలున్నాయి.

**ఎందోడ నాడువె, నిన్న దరుశనకె, నిన్ననోడలి బందె, జయమంగళం** అనేవి వీరి కీర్తనలలోనివే. వీరి కాలంలోనే జీవించినవారు ప్రసన్న వేంకటదాసులు.

## 2.8.10 శ్రీ ప్రసన్న వేంకటదాసులు (1680-1752)

వీరు ఉత్తర కర్ణాటకలోని బీజాపూర్ జిల్లాలో బాగల కోటిలో జన్మించారు. దాస దీక్షను పొందాలన్న ఆకాంక్షతో తిరుమలకు వెళ్ళగా శ్రీనివాసుడే దాసుడిరూపంలో వీరికి దీక్షను ఇచ్చాడని ప్రసిద్ధి. ప్రసన్న వేంకట అన్న ముద్రికతో కీర్తనలు వ్రాశారు. వాటిలో 70కి పైగా శ్రీనివాసాత్మక కీర్తనలు కనిపిస్తాయి.

## 2.8.11 శ్రీ గోపాలదాసులు (1722-1762)

శ్రీ విజయదాసుల ద్వారా మొట్టమొదట దాసదీక్షను స్వీకరించిన శిష్యవరేణ్యులు గోపాలదాసులు. రాయచూర్ జిల్లాలో మోసరుకల్లు అనే గ్రామంలో జన్మించారు. గోపాల విఠల అనే ముద్రికతో పలు కీర్తనలు వ్రాశారు. తిరుపతి బ్రహ్మోత్సవాలకు వెళుతూ స్వామిని కీర్తిస్తూ గానం చేసేవారు.

## 2.8.12 శ్రీ జగన్నాథ దాసులు (1728-1809)

వీరు రాయచూర్ జిల్లాలో బ్యాగవట్టి అనే గ్రామంలో జన్మించారు.

జగన్నాథ విఠల అనే ముద్రికతో పలు కీర్తనలు వ్రాశారు. తిరుమల శ్రీనివాసుని కీర్తించే కీర్తనలే గాక హరికథామృత సారమనే ఉద్గ్రంథాన్ని కన్నడంలో వ్రాసి ప్రఖ్యాతిగాంచారు.

## 2.8.13 తరిగొండ వెంగమాంబ

తెలుగులో వెలసిన రచయిత్రుల్లో సాటిలేని మేటి కీర్తిని పొందిన కవయిత్రి తరిగొండ వెంగమాంబ. ఆమె స్వీయ రచనల ఆధారంగా క్రీ.శ. 1817 వరకు జీవించినట్టుగా తెలుస్తోంది.

ఆమె తిరుపతి క్షేత్ర సమీపంలోని సందెకాపు మొగలిపెంట అనే కోనను చేరి శ్రీనివాసుని కూర్చి తపస్సు చేసింది. ఆ తరువాత తిరుమల చేరింది. ఆమె పద్దెనిమిది రచనలు చేసింది. ఆమె ఆశువుగా పాడిన పాటలతో పాటు తత్త్వ కీర్తనలు కూడా వ్రాసింది.

## 2.8.14 గురుశ్రీశ విఠలదాసులు

వీరు క్రీ.శ. 1745 సంవత్సరంలో రాయచూరు జిల్లా గంగావతి తాలూకాలో సుప్రసిద్ధ నరసింహ క్షేత్రమైన కనకగిరిలో జన్మించారు. వీరు రచించిన సుప్రసిద్ధ కీర్తన, ఉగాభోగ, సుళాదులను, సుమారు 37 తి.తి.దే. వారు 1993లో ప్రచురించారు. వాటిలో 9 శ్రీనివాస సంకీర్తనలు.

## 2.8.15 త్యాగయ్య

వీరు 1767-1847 ప్రాంతానికి చెందినవారు. తంజావూరులోని తిరువాయూరు వీరిది. నారదుని మెప్పుతో స్వరార్ణవమనే గ్రంథాన్ని అందుకున్నాడంటారు. ప్రహ్లాద భక్తవిజయం, నౌకాచరిత్రం, సీతారామ విజయం, శతరాగ రత్నమాలికను ఆయన రచించి స్వరపరిచాడు. మూడు వేలకు పైగా కీర్తనలు రచించాడు. తిరుమల శ్రీనివాసునిపై చేసిన రెండు, మూడు కీర్తనలు లభిస్తున్నాయి.

## 2.8.16 ముత్తుస్వామి దీక్షితులు

సంస్కృతాంధ్ర భాషలలో పండితుడైన శ్రీ రామస్వామి దీక్షితుల కుమారుడితడు. సంస్కృత భాషా ప్రయోగంలో అసాధారణమైన ప్రతిభను కనబరచిన యీతని కీర్తనల్లో అద్వైతాత్మకమైన వేదాంత తత్త్వం అంతర్లీనంగా ప్రవహిస్తూంటుంది. 300 కృతులలో 5 కీర్తనలు తిరుమల శ్రీనివాసునికి సంబంధించినవి.

## 2.8.17 సుబ్బరాయశాస్త్రి

వీరు ప్రముఖ వాగ్గేయకారుడైన శ్యామశాస్త్రుల కుమారుడు. సంగీత రత్నత్రయం తరువాత అంతటి కీర్తి సంపాదించుకున్నవారు. సుబ్బరాయశాస్త్రి సంగీత, సాహిత్య సమ్మేళనంతో రసస్ఫూర్తిని కలిగించే కృతులను వ్రాయడంలో సిద్ధ హస్తుడు. తిరుమల శ్రీనివాసుని కీర్తిస్తూ వేంకటశైలవిహారా అనేది వీరి ప్రసిద్ధి చెందిన కృతి.

## 2.8.18 వీణా కుప్పయ్యార్

వీరు త్యాగరాజ శిష్యులలో ప్రముఖులు, గాన చక్రవర్తి బిరుదాంకితులు. చాలా కృతులు, వర్ణాలు, తిల్లానాలు వ్రాశారు. వీరు తిరుమల శ్రీనివాసునిపై పంచరత్నాలు రచించారు.

## 2.8.19 శ్రీ గురు జగన్నాథ దాసులు

వీరు క్రీ.శ. 1837లో కర్నూలు జిల్లాలోని కోసిగి గ్రామంలో జన్మించారు. వీరు అనేక స్తోత్రాలు మాత్రమే కాక వారి గురువులపై చాలా కీర్తనలు చేశారు. తారతమ్యానుసారం కీర్తనలు వ్రాశారు. వీరివి ముప్పైకి పైగా శ్రీనివాస సంకీర్తనలు ప్రసిద్ధి చెందినవి.

## 2.8.20 పట్నం సుబ్రహ్మణ్యం అయ్యర్

వీరు త్యాగరాజు ప్రశిష్యులు. త్యాగయ్య కృతులలాగే వీరివి సమశైలిలో


వుంటాయి; వీరు రచించిన సమయమిదేనను బ్రోవజాల, పరిదాన మిచ్చితే పాలింతువేమో అనేవి ప్రసిద్ధి చెందిన శ్రీనివాస సంకీర్తనలు.

### 2.8.21 ఉరగాద్రివాస విఠల దాసులు

వీరు క్రీ.శ. 1871-1964 ప్రాంతానికి చెందినవారు. చిత్రదుర్గ వాస్తవ్యులు. వీరు వందకు పైగా వైవిధ్య భరిత కీర్తనలు వ్రాశారు. ఉరగాద్రివాస (వెంకటేశ) ముద్రికతో కూడిన వీరి కీర్తనల్లో చాలా శ్రీనివాసాత్మకాలే. పంచీకరణపు పాట, సువ్వి పాట ప్రఖ్యాతి గాంచినవి.

ఇంతవరకు తిరుమలతో అనుబంధం వుండే ప్రముఖ కన్నడాంధ్ర వాగ్గేయకారులు - వారి సాహిత్య సేవలను గురించి స్థూలంగా పరిశీలించడమైనది. వారి కీర్తనల్లో వైవిధ్యాలను తరువాతి అధ్యాయాల్లో అనుశీలించడమైంది.





# 3

# శ్రీనివాస సంకీర్తనలు వర్గీకరణ

కన్నడాంధ్ర వాగ్గేయకారులు తిరుమల శ్రీనివాసుని కన్నడాంధ్ర భాషల్లోనేగాక సంస్కృత సంకీర్తనల్లో స్తోత్రం చేశారు. వారి దేశీయ పదాల్లో వ్యావహారిక పోకడలతోపాటు జానపద రీతులు కూడా ప్రస్ఫుటమవుతాయి. వ్యావహారిక పదాలలో మేలుకొలుపులు, స్వాగత గీతాలు, అనుభూతికి సంబంధించిన కీర్తనలు, దండ ప్రణామాల వంటివి కనిపిస్తాయి. జానపద పోకడలు వుండే పదాల్లో నీరాజనం, శోభనం, హారతి, నివాళి, ఊయల, లాలి లాంటి పాటలు చోటుచేసుకున్నాయి.

## 3.1 కన్నడాంధ్ర వాగ్గేయకారుల సంస్కృత సాహిత్యం

వాగ్గేయకారులు సంస్కృతంలో సంకీర్తనలతోపాటు స్తోత్రాదులను కూడా చేశారు. వాటికి వుండే కారణాలు తమకున్న సంస్కృత భాషా వైదుష్యాన్ని ప్రకటించుకోవడానికి కావచ్చు. సంస్కృతంలో మధ్వాచార్యులు రచించిన ద్వాదశ స్తోత్రాలు, జయదేవుడు వ్రాసిన గీత గోవిందం ప్రభావం కావచ్చు. సంస్కృతం దేవ భాషగా ప్రసిద్ధి కావడం కావచ్చు. భక్తి తత్త్వాన్ని ప్రౌఢభావ ప్రకటీకరణకు సులభమని భావించి వుండవచ్చు. ఈ సంకీర్తనలు ఇతర భాషా వాగ్గేయకారుల నడుమ సంబంధాలను పెంచుకోవడానికి కూడా తోడ్పడుతుంటాయి. కర్ణాటక సంగీత పితామహుడిగా ఖ్యాతి చెందిన శ్రీ పురందరులు, పద సంకీర్తనాపితామహుడిగా పేరుపొందిన అన్నమయ్య కలిసి చేసిన సంకీర్తన ఒకటి లభిస్తోంది. ఈ సంస్కృత సాహిత్యాన్ని సంకీర్తనలు, సంకీర్తనేతరాలుగా చేసి పరిశీలించడమైంది.

### 3.1.1 సంస్కృత సంకీర్తనలు

తిరుమల శ్రీనివాసుని కీర్తిస్తూ కన్నడాంధ్ర వాగ్గేయకారుల సంస్కృత సంకీర్తనలు స్వామి రూపవర్ణనలను, గుణ మాహాత్మ్యాలను ప్రకటిస్తున్నాయి.

#### అ) కన్నడాంధ్ర వాగ్గేయకారులు చేసినవి

శ్రీ పురందరదాసు, శ్రీ జగన్నాథ దాసులు చేసిన సంస్కృత సంకీర్తనలు దిగువన ఇవ్వబడ్డాయి.

#### 1) శ్రీ పురందర దాసు

వెంకటాచల నిలయం వైకుంఠ పువాసం
పంకజనేత్రం పరమ పవిత్రం
శంఖచక్రధర చిన్మయరూపం
అంబుజ భవ వినుతం అగణితగుణనామం
తుంబుర నారద గాన వినోదం
అంబుధిశయనం ఆత్మాభిరామం
పాహి పాండవ పాలం కౌరవమదహరణం
బాహు పరాక్రమ ఫణిపతిశయనం
అహల్య శాప విమోచన చరణం
సకల వేద విచారం సర్వజీవి నేతారం
మకర కుండల ధర మదన గోపాలం
భకుతవిపోషక పురందర విఠలం [1]

బ్రహ్మ రుద్రాదులచేత కీర్తించబడే భక్తవత్సలుడైన వేంకటాచల నివాసుని శ్రీ పురందరులు సంస్కృతంలో కీర్తిస్తున్నారు.

1. శ్రీనివాసన హాడుగళు సం. 1, పుట : 76

## 2) శ్రీ జగన్నాథ దాసులు

శ్రీ వేంకట శైలాధిప నమో రా
జీవ భవ భవారాధ్య నమో
భూవరహాద్యవతార నమో
భూవైకుంఠ విహార నమో
కేవల నిర్గుణ బోధానంద మా
యావతారతే నమో నమో
గోవింద జగజ్జీవన జిత - మద
దేవకి నందన దేవ నమో
స్వాంత ధ్వాంత నికృంతన కమలా
కాంత శ్రీమదనంత నమో
చింతిత ఫలద మదంతర్యామిదు
రంత శక్తి జయవంత నమో
సంతతాదిమధ్యాంత వివర్జితా
నంత సనకృతాంత నమో
కుస్థనమో ఆపస్థ నమోతే
జస్థనమో వాయుస్థ నమో
ఖస్థ నమో ఆశస్థ నమోమ
ధ్యస్థనమో నమో స్వస్థానమో
మత్ స్థనమో కపులస్థ నమో
గోస్థనమో కాలస్థ నమోదే
వస్థనమో సర్వస్థ నమో [1]

సంస్కృతంలోని హరికథామృత సారమనే ఉద్గ్రంథకర్త జగన్నాథదాసులు తొమ్మిదిచరణాలతో కూడిన పై సంకీర్తనలో స్వామికి నమోవాక్కులను అందజేస్తున్నారు.

1. శ్రీ జగన్నాథదాసర కృతిగళు, పుట : 152-153

## ఆ) తెలుగు వాగ్గేయకారులు చేసినవి

అన్నమయ్య, పెద తిరుమలయ్య, చిన తిరుమలయ్య, ముత్తుస్వామి దీక్షితులు, నరకంఠీరవ శాస్త్రులు చేసిన కొన్ని సంస్కృత సంకీర్తనలు దిగువన పరామర్శించబడ్డాయి.

### 1) అన్నమయ్య

అహో సురత విహారోయం
సహజ పరాజయశంకా నాస్తి
యమునా కూలే సుమలతాగృహే
విమలసైకత వివిధ స్థలే
రమణీ రమణౌ రమతస్తయోః
ప్రమదస్య పరాత్పరం నాస్తి (12-78)

అంటూ అన్నమయ్య శృంగార శ్రీనివాసుని కీర్తించాడు. ఈ కీర్తనలో జయదేవుడి గీత గోవింద ప్రభావాన్ని మనం కాదనలేము.

### 2) పెద తిరుమలయ్య

వందేహజగద్వల్లభం దుర్లభం
మందర ధరం గురుం మాధవం భూధవం
నరహరిం మురహరం నారాయణ పరం
హరిమచ్యుతం ఘన విహంగ వాహం
పురుషోత్తమం పరం పుండరీకేక్షణం
కరుణా భరణం కలయామి శరణం (21-235)

అంటూ జగద్వల్లభుడు, గరుడ వాహనుడు, కరుణాభరణుడైన స్వామిని పెద తిరుమలయ్య శరణు వేడుతున్నారు.

3) చిన తిరుమలయ్య

మాజహిహి దుష్ట మనాయితి
యోజయ తవ పద యుగా మృతేన
పరమాత్మన్ మమ పామర చిత్తం
చిరం పాపం చికీర్షతి
కరుణా నిధేర్యకారణ బంధో
గురుతరాం కృపాంకురుమయిదేవ **(16-1-7)**

అంటూ చిన తిరుమలయ్య ఆత్మ శోధన చేసుకుంటూ స్వామిని కరుణించమని ప్రాధేయపడుతున్నారు.

4) ముత్తు స్వామి దీక్షితులు

శేషాచల నాయకం భజామి
విశేషఫలదాయకం
భాషారమణ ప్రభృత్య శేషామరనుత
కౌస్తుభ భూషాలంకృత బహుతర
వేషాత్మ విగ్రహం
మందహాస వదనం
స్వచ్ఛానంద హృదయ సదనం
సుందర జిత మదనం
ముకుందం మధుసూదనం
అరవింద పత్ర నయనం
సురబృంద సత్కృతాధ్యయనం
న[illegible] నారాయణం
పురందరాది దిక్పాల
సునందనాది మునివరాళి

వందితం అభినవ గురు గుహ
నందితమనంత కీర్తిం (1)

అంటూ ముత్తుస్వామి దీక్షితులు శేషాచల నాయకుడిని కొలుస్తున్నారు.

5) శ్రీవతిపల్లి నరకంఠీరవ శాస్త్రులు

వీరు సంస్కృత మంగళ గీతంలో శేషాచలవాసుణ్ణి మాధవుడిగా సంబోధించారు.

అంగద అంగజ కోటి స్రంగరధర
దివ్యమంగళాంగ సంగరంగ శ్రీవనత్
వంగదుత్తింగ వియుంగత్తుంగ భుజంగ
పుంగవ భోగోసంగైక శ్రవణ మంగళం
మాధవ తవ మంగళం మంగళం
కుంద కుసుమ శరదిందు శిత సుధారస
మంద హసిత బృందాసుందర వదన
అరవింద బృందారక వందిత చరణ
అరవింద కుంద ముకుంద మంగళం
మాధవ తవ మంగళం మంగళం
శుంఠ శేఖర దశకంఠ దానవనాథ
కంఠ కానన పరి బందన నిపుణ
కుంఠి తాఘనర కంఠీరవ కవి
కంఠీరవ నిత్య కంఠోక్త సుగుణ
మంగళం మాధవ తవ మంగళం మంగళం

ఇ) ఉభయులు కలిసి చేసినవి

దీనికి అన్నమయ్య పురందర దాసులు కలిసి చేసిన సంస్కృత కీర్తనను ఉదహరించవచ్చు

1. Tirupathi Sri Venkateswara, by S.S. Sastry, Page No. 381

నారాణతే నమో నమో
భవనారద సన్నుత నమో నమో
మురహర నగధర ముకుంద మాధవ
గరుడ గమన పంకజ నాభా
పరమ పురుష భవ భంజనతే నమో
నరమృగ శరీర నమో నమో
జలధిశయన రవిచంద్ర విలోచన
జలరుహ భవనుత చరణ యుగా
బలిబంధన గోవర్ధన వల్లభ
నళినోదరతే నమో నమో
ఆది దేవ సకలాగమ పూజిత
యాదవ కుల మోహన రూపా
వేదోద్ధర తిరువేంకట నాయక
నాదా ప్రియతే నమో నమో
(వేదోద్ధారక వేంకటనాయక
పురందర విఠల నమో నమో) (1)

ఈ కీర్తన పురందరులు, అన్నమయ్యను తిరుమలలో కలిసినపుడు పాడిందిగా శ్రీ సుబ్రహ్మణ్య శాస్త్రులుగారు పేర్కొన్నారు. వారి వారి ముద్రికలను చివరి చరణాలలో గమనించువచ్చు.

ఈ వాగ్గేయకారులు సంస్కృతంలో సంకీర్తనలే కాకుండా ప్రాతః స్తోత్రాలు, మంగళాష్టకాలు, అభీష్టార్థసిద్ధి కొరకు ప్రార్థనల వంటి సంకీర్తనేతరాలు కూడా రచించారు.

### 3.1.2 సంకీర్తనేతరాలు

శ్రీనివాసుని ప్రస్తుతిస్తూ చేసిన సంకీర్తనేతరాలను ప్రాతః స్తోత్రాలు, మంగళాష్టకం, స్తోత్రాలుగా వర్గీకరించి పరిశీలించవచ్చు.

1. Tirupathi Sri Venkateswara, by S.S. Sastry, Page No. 375

అ) ప్రాతః స్తోత్రాలు

వ్యాసరాయలు, శ్రీనివాసుని ప్రాతః సమయంలో స్మరించడానికి వీలుగా మూడు శ్లోకాలను రచించారు. ఈ శ్లోకత్రయమే ఒకనాటి వారి అర్చకత్వపు సమయంలో సుప్రభాతంగా వుండేదని ప్రసిద్ధి.

1. ప్రాతః స్మరామి రమయా సహ వేంకటేశం ।
మందస్మితం ముఖ సరోరుహ కాంతి రమ్యం ॥
మాణిక్యకాంతి విలసన్మకుటోర్ధ్వ పుండ్రం ।
పద్మాక్ష లక్షమణికుండల మండితాంగం ॥

2. ప్రాతర్భజామి కరరమ్య సుశంఖచక్రం ।
భక్తాభయ ప్రద కటిస్థల దత్తపాణిం ॥
శ్రీవత్సకౌస్తుభలసన్మణికాంచనాఢ్యం ।
పీతాంబరం మదనకోటి సుమోహనాంగం ॥

3. ప్రాతర్నమామి పరమాత్మ పదార వింద౦ ।
ఆనందసాంద్ర నిలయం మణినూపురాఢ్యం ॥
ఏతత్సమస్త జగతామితి దర్శయంతం ।
వైకుంఠమత్ర భజతాం కరపల్లవేన ॥

వ్యాసరాజయతి ప్రోక్తం శ్లోకత్రయ మిదం శుభం
ప్రాతః కాలే పఠేద్యస్తు పాపేభ్యోముచ్యతే నరః ॥ (1)

ఆ) మంగళాష్టకం

స్వామికి మంగళం కోరుతూ సంస్కృతంలో ఎనిమిది శ్లోకాలతో రచింపబడిందే మంగళాష్టకం. వాదిరాజులు శ్రీమద్వేంకటేశ మంగళాష్టకాన్ని రచించారు. అందులోని మొదటి చివరి శ్లోకాలు.

---

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు సం. 2 పుట : 65

1. శ్రీశ్చోణ్యో రమణీయుగం సురమణీ పుత్రోపి వాణీపతిః।
పౌత్రశ్చంద్ర శిరోమణిః ఫణిపతిః శయ్యాసురాః సేవకాః॥
తార్క్ష్యస్యరథో మహచ్చ భవనం బ్రహ్మాండమాద్యః పుమాన్।
శ్రీమద్వేంకట భూధరేంద్ర రమణః కుర్యాద్ధరిర్మంగళమ్॥

..........................

...............

8. శేషాద్రి ప్రభుమంగలాష్టకం మిదం తుష్టేన యస్యేశితుః।
ప్రీత్యర్థం రచితం రమేశ చరణ ద్వంద్వైక నిష్ఠావతా॥
వైవాహాది శుభక్రియాసు ఫలితం మైఃసాధు తేషామపి।
శ్రీమద్వేంకట భూధరేంద్ర రమణః కుర్యాద్ధరిర్మంగళమ్॥

ఇ) స్తోత్రాలు

గురు జగన్నాథ దాసులు తిరుమల శ్రీనివాసుని రెండు సంస్కృత స్తోత్రాల్లో స్తోత్రించారు.

1. <u>అభీష్టార్థ ప్రద శ్రీ వేంకటేశ స్తోత్రం:</u>

శ్లో. సద్ధేమోరు సువజ్ర రత్న ముకుటో సత్కుండలా భోర్జ్వలః
సన్ముక్తావలి నీలకుంతల వృతః ఫాలస్థపుండ్రోజ్వలః।
భ్రాజద్భ్రూయుగకంజనేత్ర యుగళోభక్తాలి కామ్యార్థదః
శ్రీమద్వేంకటనాయకస్సుర గురుర్దద్యాదభీష్టం మమ ॥

పది శ్లోకాలుగా సాగే ఈ స్తోత్రంలో శ్రీనివాసుడు తమ అభీష్టాలను నెరవేర్చమని దాసులు ప్రార్థిస్తున్నారు.

2. <u>శ్రీ వేంకటేశ స్తవరాజః</u>

శ్లో. శ్రీవేంకటేశం కమనీయ కామం
కామార్థదం కారుణికం రమేశం।
కల్పద్రుమమం కామ ఫలప్రదం తం

చింతామణే త్వాం శరణం ప్రపద్యే ॥ (1)

ఈ పదహారు శ్లోకాలలో స్వామిని శరణు వేడుతున్నారు.

## 3.2 కన్నడాంధ్ర సంకీర్తనలు

తిరుమల శ్రీ వేంకటేశ్వర సంకీర్తనలను విశ్లేషించినట్లయితే వాటిలో వ్యావహారిక పోకడలను, జానపద రీతులను గమనించవచ్చు.

### 3.2.1 వ్యావహారిక కీర్తనలు

కన్నడాంధ్ర వాగ్గేయకారులు తిరుమల గిరిపై అర్చామూర్తిగా వెలుగొందిన స్వామిని అక్కడికి వెళ్ళి నేరుగా కొలిచినట్లుగా, కీర్తించినట్లుగా ముందు అధ్యాయాల్లో తెలుసుకొన్నాం. స్వామిని దర్శించి వ్యవహార రీతిలో కనియాడారు. నిత్యం స్వామిని మేలుకొమ్మని కీర్తించారు. జగత్తంతా నిండిన స్వామికి స్వాగతం పలికారు. స్వామి తమ హృదయాల్లో వచ్చి నిలిచాడని అనుభూతి చెందుతూ పాడారు. ఆపైన స్వామిని గోవిందాది నామాలతో సంబోధిస్తూ, శరణని, నమోవాక్కులతో, జయకారాలతో స్తోత్రించారు.

#### అ) మేలుకొలుపు

తిరుమల శ్రీనివాసుని ప్రతి ఉదయం మేలుకొలుపుతూ పాడే కీర్తనలు మేలుకొలుపు కీర్తనలు. స్వామి అలుపెరుగని వాడు, నిత్య జాగ్రదవస్థలో వుండే వాడు. అయితే ప్రకృతికి అతీతుడుకాని భక్తుడు స్వామి గూడా తనలాగే విశ్రాంతి తీసుకోవాలనీ, సూర్యోదయానికి పూర్వమే మేలుకోవాలని కోరుకుంటాడు.

#### క) కన్నడ మేలుకొలుపులు

కన్నడ మేలుకొలుపు కీర్తనల్లో చరణాలను బట్టి చిన్న కీర్తనలు, పెద్ద కీర్తనలు అని రెండు రకాలుగా వింగడించవచ్చు.

---

1. శ్రీ గురుజగన్నాథ దాసర కృతిరత్నమాల పుట : 38

*i)* చిన్న కీర్తనలు

మూడు, ఐదు చరణాలుగల కీర్తనలు చిన్న కీర్తనలు. వీటిలో ప్రతి పల్లవిలో మేలుకొమ్మని స్వామిని ప్రార్థించడం జరుగుతోంది. పల్లవిలోనే గాక చరణాలలో కూడా మేలుకొమ్మనడం కనిపిస్తోంది.

3 చరణాల కీర్తనలు

ఏళయ్య బెళగాయితు[1] అనేది పురందరదాసుల కీర్తన

ఏళు బెళగాయితు యదుకులోత్తమ [2] అనేది విజయదాసుల కీర్తన.

5 చరణాల కీర్తనలు

**పూశరన జనకనె శతకోటి తరణి ప్ర**
**కాశ అగణిత కోటి బ్రహ్మాండ నాయకనె।**
**వాసవ మరాళి పరమేష్ఠి వందిత వెంక**
**టేశ ఒలిదుప్పవడిసయ్యా హరియే ॥[3]**

అనేది కనకదాసుల కీర్తన.

*ii)* పెద్ద కీర్తనలు

ఏడు, తొమ్మిది, పదకొండు చరణాలు వుండేవి పెద్ద కీర్తనలు.

7 చరణాల కీర్తనలు

హాసి గేళో [4] అనే జగన్నాథదాసుల కీర్తన 7 చరణాలతో కూడినది.

9 చరణాల కీర్తనలు

ఏళు ఏళు లోకద ఒడియనె [5] అనేది విజయదాసుల కీర్తన

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు సం. 1 పుట : 48
2. శ్రీ విజయదాసర పదగళు పుట : 104
3. శ్రీ శ్రీనివాసన హాడుగళు సం. 2 పుట : 63
4. శ్రీ జగన్నాథ దాసర కృతిగళు పుట : 226
5. శ్రీ విజయదాసర పదగళు పుట : 105

పంకజనయన పావన్నసుఖ
వెంకట నిలయా హొసిగేళు [1] అనేది జగన్నాథ దాసుల కీర్తన.

11 చరణాల కీర్తన

ఏళయ్య బెళగాయితు
బెళగాయితేళయ్య బిసిలు మైదోరుతిదె!
సుళిప్రవొరై నిమ్మ హోరైసి నిందిహరు
తళువ మాడదిరయ్య స్వామి తిరుమల
రాయసేళె మంచ దిందలేళు [2] అనేది పురందరుల కీర్తన.

## గ) తాళ్ళపాకవారి మేలుకొలుపులు

ఈ మేలుకొలుపులను అన్నమయ్య మేలుకొలుపులు, అన్నమయ్యేతర మేలుకొలుపులు అని వింగడించవచ్చు.

## ఎ) అన్నమయ్య మేలుకొలుపులు

అన్నమయ్య మేలుకొలుపు కీర్తనలు చాలా కనిపిస్తాయి. వాటిలో పల్లవిలో మాత్రమే మేలుకొలుపు వుండడం, పల్లవితోపాటు చరణాలలో మేలుకొలుపులు, చరణాంతాలలో మేలుకొలుపులు చూడవచ్చు.

పల్లవిలో మేలుకొలుపు

మేలుకొనవే
ఘూలల నాధిప భోగిశయన (11-2-21)

పల్లవి, చరణాలలో మేలుకొలుపు

ప. మేదిని జీవుల గావ మేలుకోవయ్యా
నీవయే మాకెల్ల రక్ష నిద్ర మేలుకోవయ్యా

1. శ్రీ జగన్నాథ దాసర కృతిగళు పుట 227
2. శ్రీ శ్రీనివాసన హాడుగళు సం. 1 పుట : 49

చ. తగు గోపికల కన్నుదామరలు వికసించె
మిగుల సూర్య నేత్రుడ మేలుకోవయ్యా
తెగువ రాక్షసుల నేతిమిరము విరియగ
నెగడిన పరంజ్యోతి నిద్ర మేలుకోవయ్యా (1-337)

చరణాంతాలలో మేలుకొలుపు

కనుదెరువు నాతండ్రి కమలాప్తుడుదయించె
వనితమొకమజ్జనమువడి తెచ్చెను
మొనసి మీ తండ్రి యిదె ముద్దాడ జెలగీని
దనుజాంతకుండ యికదగ మేలుకోవే (9-254)

చ) అన్నమయ్యేతర మేలుకొలుపులు

అన్నమయ్య వంశానికి చెందిన పెద తిరుమలయ్య, చిన తిరుమలయ్యల కీర్తనల్లో మేలుకొలుపులు పల్లవిలో కనిపిస్తాయి.

పెద తిరుమలయ్య మేలుకొలుపు

మేలుకొనవే నీలమేఘ వర్ణుడా
వేళ దప్పకుండాను శ్రీ వేంకటేశుడా
మంచముపై నిద్రదేర మల్లెల వేసేరు
మంచి తురుము ముడువ మొల్లల వేసేరు
కంచము పొత్తారగించ కలువల వేసేరు
పించెపు చిక్కుదేణ సంపెంగల వేసేరు (21-200)

చిన తిరుమలయ్య మేలుకొలుపు

గోవిందా మేలుకొనవయ్యా
కామించి భోగము కడమా నీకు (16-1-52)

## ఆ) స్వాగత గీతాలు

తిరుమల శ్రీనివాసుని ఆహ్వానిస్తూ పాడే గీతాలు స్వాగత గీతాలు. ఇవి ఉత్సవ సందర్భంలో స్వామి తిరువీధులలో రమ్మని కోరుతూ పాడడం కావచ్చు. మనో నేత్రాలలో భవ్య విగ్రహ దర్శనాన్ని కోరుతూ కీర్తించడం కావచ్చు. వీటిలో వాత్సల్యంగా రారా! అని పిలుస్తూ కీర్తించేవి కొన్ని. భక్తితో రావయ్యా! అని ఆహ్వానించేవి మరికొన్ని, సాగిరావయ్యా దయచేయవయ్యా అని ఆహ్వానించేవి ఇంకొన్ని.

## క) రారా! సంబోధాత్మకాలు

కన్నడ భాషలో బారో అంటే రారా! అని అర్థం.

శ్రీపాదరాయలు

బారో మనెగె గోవింద (1)

పురందరులు

వేణునాద బారో వెంకటరమణనె బారో (2)

వెంకటరమణనె బారో శేషాచల వాసనె బారో(3)

విజయదాసులు

బారో మనగె బారో వేంకటరమణ (4)

బాబా భకుతర హృదయ మందిర బాబా జగదోద్ధార (5)

వెంకట బారో రిపు సంకట బారో (6)

వెంకటాచలనె బారో (7)

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 2, పుట : 66
2. శ్రీ శ్రీనివాసన హాడుగళు సం.1 పుట : 52
3. శ్రీ శ్రీనివాసన హాడుగళు సం. 1 పుట : 53
4. తిరుపతి తమ్మప్పన్న కండహరిదాసరుగళు మత్తు అవరకృతిగళు పుట : 180
5. ,, ,, ,, పుట : 189
6. శ్రీ విజయదాసర పదగళు పుట : 85
7. ,, ,, పుట : 85

ప్రసన్న వేంకటదాసులు

దేవ బారో శ్రీనివాస దేవనె బారో [1]

బారో భావజనయ్య భాను సాసిర మైయ్య [2]

## గ) రావయ్యా! సంబోధాత్మకాలు

పురందరులు

భారయ్య వెంకటరమణ భక్తర నిధియె [3]

బారయ్య వెంకటరమణ [4]

విజయదాసులు

బారయ్య తిమ్మయ్యా తోరయ్యా ముఖవను! [5]

గోపాలదాసులు

బారయ్యా బాబా భకుతర ప్రియా శ్రీనివాసరాయ [6]

గురు జగన్నాథ దాసులు

బారయ్యా వెంకటమన్మనకె [7]

## చ) సాగిరావయ్యా! సంబోధాత్మకాలు

శ్రీపాదరాయలు

సాగిబారయ్యా నీ! బాగి నమిసువే [8]

---

1. శ్రీ శ్రీనివాస సంకీర్తనలు ( ప్రసన్న వేంకటదాసులు) పుట : 34
2. ,, ,, ,, పుట : 34
3. శ్రీ శ్రీనివాసన హాడుగళు సం. 1 పుట : 51
4. ,, ,, సం. 1 పుట : 51
5. శ్రీ విజయదాసర పదగళు పుట : 83
6. తిరుపతి తిమ్మప్పన్న కండ హరిదాసరగళు మత్తు అవర కృతిగళు పుట : 198
7. గురు జగన్నాథ దాసర కృతిగళు పుట : 200
8. శ్రీనివాసన హాడుగళు సం. 2 పుట : 68

శ్రీ విజయదాసులు

సాగిబారయ్యా నీను గోవింద వేంకట[1]

జ) దయచేయి సంబోధించేవి

శ్రీ పురందర దాసులు

వేంకటేశదయమాడో వేదవేద్యనే[2]

ప్రసన్న వేంకటదాసులు

దయమాడు దయమాడు శ్రీనివాసా[3]

ట) నడిచిరావయ్యా సంబోధాత్మకాలు

గోపాలదాసులు

నడెదు బారయ్య నీను[4]

ఇ) దర్శన అనుభూతి గీతాలు

మనస్సులోకి స్వామిని రమ్మని పిలిస్తే భక్తుడి పిలుపుకు స్పందించిన స్వామి అతడి వద్దకు వచ్చి మనోనయనాలకు దర్శనాన్నిస్తాడు. ఆ సందర్భంలో పులకించి పాడే గీతాలు అనుభూతి గీతాలుగా పేర్కొనవచ్చు.

1) పురందర దాసులు

1ప. ఇందునానేను సుకృతవ మాడిదనో
ఇందిరెయరస వెంకట బంధ మనెగె[5]

2ప. బందు నింతిహనోడి – భూతకళది వెంకట
ఇందిరెయఒడగూడి – ఒప్పువ నిరంతర
పొంది భజనెయమిడి – ఆనందబేడి.[6]

1. తిరుపతి తిమ్మప్పనన్న కండ హరిదాసరుగళు పుట : 181
2. శ్రీనివాసన హాడుగళు సం. 1 పుట : 54
3. శ్రీనివాస సంకీర్తనలు (ప్రసన్న వేంకటదాసులు) పుట : 38
4. శ్రీ గోపాల విఠలదాసర పదగళు పుట : 290
5. శ్రీ శ్రీనివాసన హాడుగళు సం. 1 పుట : 65
6. ,, ,, సం. 1 పుట : 62

3ప. దణియె నోడిదెనో వెంకటన మన
దణియె నోడిదె శిఖామణియ నిర్మలన[1]

2) కనకదాసులు

బందెవయ్యా గోవింద శెట్టి
ఇందునిమ్మ హరివాణ ప్రసాద వుంటెనలాగి[2]

3) ప్రసన్న వేంకటదాసులు

తప్పునోడదె బందెయా నన్న తందెయా
అప్పతిరు వెంగళేశనె నిర్దోషనె[3]

4) గోపాలదాసులు

బందె బందె గోవింద గోవళ! బాంధవ భక్త వత్సల
ఇందిరేశ శ్రీ వేంకటనిన్న ! సందరుశనకె సాగి నానిల్లి[4]

ఈ) స్తోత్రాత్మక కీర్తనలు

కన్నడాంధ్ర వాగ్గేయకారుల కీర్తనల్లో స్వామిని సంబోధించేవి, శరణు వేడేవి, నమోవాకాలు అందించేవి, జయగీతాలు పలికేవి కనిపిస్తాయి.

క) సంబోధాత్మకాలు

తిరుమల గిరీశుని అనేక పేర్లతో పిలుస్తూ కొలిచినా ముఖ్యంగా గోవింద, వెంకటేశ, శ్రీనివాస అంటూ సంబోధించే కీర్తనలు ఎక్కువగా కనిపిస్తాయి.

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు సం. 1 పుట : 70
2. శ్రీ శ్రీనివాసన హాడుగళు సం. 2 పుట : 89
3. శ్రీ శ్రీనివాస సంకీర్తనలు పుట : 70
4. శ్రీ గోపాల విఠలదాసర పదగళు పుట : 329

1) గోవింద

తమన సంహరిసి వేదవ తందె గోవింద
అమరరి గొలిద మృతవ నిత్తె గోవింద
భ్రమసి కంబందొళు ఉద్భవిసిదె గోవింద
... ... ... గోవింద
... .. ... గోవింద [1] (కనకదాసులు)

అంటూ చరణంలోని ప్రతిపాదాంతంలో గోవింద అంటూ కీర్తిస్తున్నారు. భజన గీతంలా పై కీర్తన కనిపిస్తుంది.

2) వెంకటేశ

ప. వెంకటేశ శ్రీ వెంకటేశ పాలిసు
కింకరన వెంకటేశ

చ. సువర్ణ ముఖరిలి శివనుత పాదాబ్జ సువర్ణగిరి వెంకటేశ
నవ్య చందన మృగనాభి చర్చిత గాత్ర అవ్యాకృత నెవెంకటేశ [2]

అంటూ ప్రసన్న వేంకటదాసులు వెంకటేశ అని ప్రతి పాదాంతాల్లో సంబోధిస్తున్నారు.

మేడలెక్కినిను జూచి - కూడేయని యాసతోడ
వాడు దేరి వుస్సురందురా - వెంకటేశ .
యాడనుండి విందాకానురా
పిక్కటిల్లు చన్నులపై చొక్కపు నీ వుంగరము
గక్కననే నద్దుకొందురా - వెంకటేశ
లక్కవలె ముద్రలంటిరా (13-223)

అంటూ అన్నమయ్య ప్రతిచరణంలో మూడవ పాదాంతంలో వెంకటేశ అని స్వామిని పిలుస్తున్నారు.

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 2, పుట : 95
2. శ్రీ శ్రీనివాస సంకీర్తనలు పుట : 66

3) శ్రీనివాస

ప. బిడనో నిన్నంఘ్రి శ్రీనివాసా
నన్నుదుడిసి కొళ్ళెలో శ్రీనివాసా
నిన్నుడియే జీతల్లో శ్రీనివాసా
నన్ననడె తప్పుకాయో శ్రీనివాసా

చ. బడియో బెన్నిలి శ్రీనివాసా
నన్నొడలా హోయ్యదిరో శ్రీనివాసా
నా బడవ కాణెలో శ్రీనివాసా
నిన్నొడల హొక్కాను శ్రీనివాసా(1)

అంటూ శ్రీ ప్రసన్న వేంకటదాసులు పల్లవి చరణాల్లోని పాదాంతాల్లో శ్రీనివాస అంటూ సంబోధిస్తున్నారు.

గ) శరణు వేడేవి

వాగ్గేయకారులు శరణని ఒకసారి, నాలుగుసార్లు ఆయా పల్లవిలోనే గాక చరణాల్లోకూడా వేడుతున్నారు.

i) పల్లవిలో శరణు అని ఒకసారి వచ్చేవి.

పురందరదాసులు :శరణు వేంకటరమణ (2)

ప్రసన్న వేంకటదాసులు : వెంకటపతి శరణు(3)

జగన్నాథ దాసులు : నారాయణాద్రి కృతవాసా శరణు(4)

గురుజగన్నాథ దాసులు : శరణు వెంకటనాథ(5)

ఉరగాద్రివాస విఠల దాసులు : జగదాది వంద్యనిగె శరణు(6)

1. శ్రీ శ్రీనివాస సంకీర్తనలు పుట : 118
2. శ్రీ శ్రీనివాసన హాడుగళు సం. 1 పుట : 75
3. శ్రీ శ్రీనివాస సంకీర్తనలు పుట : 82
4. తిరుపతి తిమ్మప్పనన్న కండ హరిదాసరగళు మత్తు అవర కృతిగళు పుట : 210
5. గురు జగన్నాథ దాసర కృతిగళు పుట : 219
6. ఉరగాద్రివాస విఠల దాసర కృతిగళు పుట : 89

2) పల్లవిలో నాలుగుసార్లు వచ్చేవి

విజయదాసులు : శరణు శేషాచల నివాసగె
శరణు వరహా తిమ్మప్పగె
శరణు అలమేలు మంగరమణగె
శరణు తిరువేంగళేశగె[1]

ప్రసన్న వేంకటదాసులు : శరణు శరణు హే పరమ పురుషా
శరణు భయంకర ఖండన
శరణు శిరివిధ మరుత పూజిత
శరణు వెంకటనాయక [2]

3) ప్రతిచరణంలో శరణు అని నాలుగుసార్లు వచ్చేవి.

వాదిరాజులు : శరణు శ్రీవైకుంఠనాయక
శరణు శ్రీ పురుషోత్తమ
శరణు శ్రీధరగరుడ వాహన
శరణు వెంకటనాయక[3]

చ) నమోవాకాలు

కీర్తనకారులు స్వామిని నమో నమో అంటూ పలుమార్లు కీర్తనల్లో ప్రస్తావించారు.

జగన్నాథ దాసులు ప. శ్రీ వేంకటశైలాధిప నమో
రాజీవభవ భవారాధ్య నమో

చ. భూవరాహద్యవతార నమో
భూవైకుంఠ విహార నమో[4]

1. శ్రీ విజయదాసర పదగళు పుట : 93
2. శ్రీ శ్రీనివాస సంకీర్తనలు పుట : 83
3. శ్రీ శ్రీనివాసన హాడుగళు సం. 2 పుట : 81
4. తిరుపతి తిమ్మప్పనన్న కండ హరిదాసరగళు మత్తు అవర కృతిగళు పుట : 206

గురు జగన్నాథ దాసులు

నమో నమో వెంకటేశా సర్వోత్తమనె శ్రీశా (1)

## జ) జయగీతాలు

కీర్తనల్లో శ్రీనివాసునికి జయకారాలు పలికేవి కనిపిస్తాయి ప్రసన్న వేంకటదాసులు

ప. **జయ జయ జయ జయ**
**దయానిధే జయ నివారక భక్తని**
**చయ నిత్య సేవ్యనె జయ జయ**
**ద్రుహిణ సమీర గురు**
**డహి నాథ మృడేంద్ర**
**సహనుత పద సరోరుహ నిత్యాజయ** (2)

పైకీర్తనలో పల్లవిలో, ప్రతి చరణం చివర జయకారం పలుకగా వీరే కింది కీర్తనలో పల్లవిలో మాత్రమే జయభో అంటున్నారు.

ప. **జయభో జయభో జయ వేంకటేశ ప్రభో**
**జయకర్తా భయహర్తా అభయ దాయక మూర్తే** (3)

### 3.2.2 సంకీర్తనల్లో జానపద గేయరీతులు

తిరుమల శ్రీనివాసుని కీర్తించిన కన్నడాంధ్ర వాగ్గేయకారుల సంకీర్తనల్లో జానపదగేయరీతుల్ని తమ కవితా వాహికగా వాడుకొన్నారు. కన్నడ హరిదాసుల దేవర నామాలలోని జానపద అంశాలపైన, తాళ్ళపాక వారి సాహిత్యం లోని జానపదగేయ ఫణితులపైన పరిశోధన జరిగింది. అయితే కన్నడాంధ్ర వాగ్గేయకారుల శ్రీనివాస సంకీర్తనల్లో జానపద అంశాల సామ్యాన్ని పరిశీలించడం యిక్కడ జరిగింది.

1. గురు జగన్నాథ దాసర కృతిగళు పుట : 218
2. శ్రీ శ్రీనివాస సంకీర్తనలు పుట : 78
3. శ్రీ శ్రీనివాస సంకీర్తనలు పుట : 76

ఈ భాషల సంకీర్తనల్లో సువ్వి పాటలు, కోలాట పాటలు, శోభన పాటలు, హారతి పాటలు, ధవళ గీతాలు, నివాళి పదాలు, ఊయల పాటలు, లాలి కీర్తనలు, మంగళ గీతాలు కనిపిస్తాయి.

### అ) సువ్వి పాటలు

ధాన్యం దంచేటప్పుడు శ్రమను మరువడానికి స్త్రీలు పాడే పాటలు సువ్వి పాటలు. వీటిని దం[illegible] పాటలుగా కూడా పేర్కొనవచ్చు.

### ఎ) ఉరగాద్రివాస విఠల దాసులు :

సువ్వి సువ్వి ఉరగాద్రివాస శ్రీ వేంకటేశ సువ్వి !!1!!
... ... ... ...
... ... ... ...
క్లేశ దేహగళెల్లా నాశగైసలు బల్ల
శ్రీ వేంకటేశాభిన్న ఉరగాద్రివాస విఠల సువ్వి
ఉరగాద్రివాస విఠల హరిసువ సంకట
పటల హృత్కమలస్థ శ్రీలోల భక్త వత్సల సువ్వి [1] !!99!!

అంటూ 99 చరణాలతో కూడిన పెద్ద సువ్వి పాటను చేశారు. సృష్టి ఎలా జరిగిందో తెలిపే సువ్వి పాట యిది. ప్రతిచరణంలో రెండుసార్లు సువ్వి ఆవృతమవుతుంది.

### బి) అన్నమయ్య

సువ్వి సువ్వి సువ్వాలమ్మ
నవ్వుచు దేవకి నందనుగనియె
శశివొడచె అలసంబులు గడచె
దిశల దేవతల దిగుళ్ళు విడిచె
కావిరి విరిసె కంసుడు గినిసె

1. ఉరగాద్రివాస విఠల దాసర కృతిగళు పుట : 175-190

వావిరి బువ్వల వానలు గురిసె
గతి సేసె అటు గాడిద గూసె
కుతిల కుడిచి జనకుడు నోరు మూసె
గగురు పొడిచె లోకము విధి విడిచె
మొగులు గురియగ యమునపైన నడిచె
కలిజారె వేంకటపతిమీరె
అలమేల్మంగ నాచారలు కలుదీరె (12-361)

శ్రీకృష్ణుని జనన సందర్భంలో రేపల్లెలోని సంఘటనలను తెలియజేయడం ఈ సువ్వి పాటలో కనిపిస్తోంది. సువ్వి అనే మాట వూతగా వస్తూంది. శృంగారాత్మకమైన సువ్వి పాటలు కూడా అన్నమయ్య రచించాడు. సువ్వి సువ్వి సువ్వని సుదతులు దంచెదరోలాలా (12-353) లో దంచే స్త్రీల సింగారాదులను అన్నమయ్య వర్ణించాడు.

## ఆ) కోలాట పాటలు

చేతులలో చిన్న కర్రలను వుంచుకొని ఆడే ఆట కోలాట. స్త్రీలు ప్రత్యేకంగా గాని లేదా పురుషులతో కలిసి కాని కోలాటం ఆడే పద్ధతులున్నాయి. ఈ పాటల్లో సంగీత సాహిత్యాలతో పాటు కొంత నాట్యానికి గూడా స్థానం వుంది. ఈ పాటలను కన్నడంలో కోలుహాడు అని అంటారు.

ఎ) ప్రసన్న వేంకటదాసులు

కోలు కామన గెద్దకోలు మాయ్గళ నొక్క
కోలు ఆనంద మునిఒడి దేహ కోలె
... ... ...
హత్తావతారది భక్త జనల పొరెవ
మత్తావకాలది రక్షిప కోలె

మత్తావకాలది రక్షిస ప్రసన్వేంకట
కర్తనంబి సుఖియాద కోలె [1]

ఈ పాటలో దశావతారాల స్తుతి కనిపిస్తుంది. కోలె అనేది ఆవృతిగా సాగుతోంది.

బి) అన్నమయ్య

వాడే వాడే అల్లరి వాడదివో
నాడు నాడు యమునా నదిలోన
కాంతలు వలయపు కంకణ రవముల
నంతంత గోలాట మాడగను
చెంతల నడుమను శ్రీరమనుడమరె
సంతతపు జుక్కలలో చంద్రునివలెను.
మగువలు ముఖ పద్మములు దిరిగిరా
నగపడి కోలాట మాడగను
నిగిడీ నడుమనదె నీలవర్ణుడు
పగటుతో గమల బంధుని వలెను
గోపిక లీరీతి గోలాట మాడగ
యేపున శ్రీ వేంకటేశ్వరుడు
లోవెల మేల్మంగ నురమున నిడుకొని
దీవించి మణులతో తేజమువలెను. **(25-343)**

అంటూ యమునా నదీతీరంలో గోపికాస్త్రీలందరూ శ్రీకృష్ణునితో కలిసి కోలాటమాడే సన్నివేశాన్ని వర్ణించాడు. ఇందులో కోలాట మాడగను అనే మాట ఆవృత్తి అవుతోంది.

*ii*) శోభన పాటలు

వివాహ సందర్భాల్లోను, మంగళ స్నాన సందర్భాల్లోను పాడే పాటలు

1. శ్రీ ప్రసన్న వేంకటదాసర హాడుగళు (సం. కావ్య ప్రేమి) పుట : 82

శోభనపు పాటలు. ఆసీనులయిన వారికి ఈ పాటలవల్ల శోభ కలగాలని ఆశిస్తూ పాడతారు. ఈ పాటల్లో ఎత్తుగడలో కాని, పాదాంతాల్లో కాని శోభనమే అనే మాట వస్తుంటుంది.

ఎ) శ్రీ పురందర దాసులు

శోభాన శోభనవె నమ్మ
శ్రీ భూదేవియర అరసు వెంకటగె !!ప!!
అందు క్షీరాంబుధి యన్ను మథిసలాగ
ఇందిరె హరుష దిందుదిసి బందు
మందార మాలెయ హాకిద దేవగె
కందర్ప కోటి లావణ్య మూరుతిగె
జనకనమనె యల్లి రాజాధి రాజరు
ఎణికె ఇల్లదె బంధిర లాగి
సనకాది వంద్యన కండు సంతోషది
జనకజె మాలెయ హాకిదరామగె
.. .. .. ..
.. .. .. ..
.. .. .. ..
పద్మ దేశద లొబ్బ దేవాంగ నెయ
పద్మ ముఖియు శృతికీర్తియాగి
పద్మనాభ శ్రీపురందర విఠలగె
పద్మావతి ప్రియ శ్రీనివాసగె (1)

అంటూ శ్రీ, భూదేవేరులతో కూడిన శ్రీనిసునికి శోభ కలిగాలని కోరుతున్నారు. క్షీర సాగర మథనంలో పుట్టిన శ్రీ లక్ష్మి మందార మాలను స్వామికి వేసిందని, త్రేతాయుగంలో సీతాదేవి, ద్వాపరయుగంలో సత్యారుక్మిణులు, కలియుగంలో పద్మావతి పరమాత్ముడికి వరమాలను

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1 పుట : 102

అర్పించారని వారందరికి శోభనం అంటూ శ్రీ పురందర దాసులు తెలుపుతున్నారు.

అన్నమయ్య

శోభనమే శోభనమే
వైభవముల పావన మూర్తికి
అరుదుగ మును నరకాసురుడు
సిరులతో జెరలు దెచ్చిన సతుల
పరువపు వయసుల బదారువేలను
పారిది బెండ్లాడిన సుముఖునికి
చెందిన వేడుక శిశుపాలుడు
అంది పెండ్లాడగ నవగళించి
విందు వలెనె తావిచ్చేసి రుకిమిణి
సందడి బెండ్లాడిన సరసునికి
దేవదానవులు ధీరతను
ధావతి పడి వారిద్దరువగను
శ్రీవనితామణి జెలగి పెండ్లాడిన
శ్రీవేంకటగిరి శ్రీనిధికి **(12-18)**

ఈ పాటలో శ్రీకృష్ణుడు పదహారువేల మందిని నరకాసురుని చెరనుండి విడిపించి, పరులెవ్వరు వారిని వివాహమాడరని అందుకే తానే వివాహమాడాడని అంతటి స్వామికి శోభనమని పలుకుతున్నారు.

ఈ) హారతి పాటలు

హారతి పాటల్లో మంగళారతులు, హారతి, నీరాజనం అనే మాటలు పల్లవి, ఎత్తుగడలో గాని పాదాంతాల్లోగాని వస్తూంటుంది. వీటిని పూజాకార్యక్రమాల్లో శుభ కార్యాల్లో పాడుతూంటారు.

ఎ) శ్రీ ప్రసన్నవేంకటదాసులు

నీరాజనవ నెత్తిరో తిమ్మయ్యగె
వారిజోద్భవేర కామరయ్యగె
ఆనకా దుందుభిద్వారది బంద
ధేను కావర హళ్ళిలి తానింద
నానాకృత్రిమ గైదాళరిగె
పానకె గోరస అపహారిగె
ఆవుకావదావాగ్నియనుంగి
గోవక్కాళాసఖర సుసంగీ
పావను కాలినింద తుళిదగె
భావకియర భావ కొలిదాగె
... ... ...
... ... ...
కుంతి పుత్రరా సుఖ బెళసీ
కాంతె పాంచాలె లజ్జా ఉళసీ
భ్రాంతా పాపి కౌరవా నాశగ
కాంతా ప్రసన్వేంకటాద్రీశగ[1]

అంటూ తిరుపతి తిమ్మయ్యకు నీరాజనం పలుకుతున్నారు. పల్లవిలో నీరాజనం అంటూప్రారంభించారు. స్వామి ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడిగా బాల్యంనుండి తన లీలలను చూపుతూ పెరిగి పెద్దయై కౌరవాది దుష్టులను సంహరించాడని పై పాటలో వర్ణితము.

బి) అన్నమయ్య

అంగన లీరే యారతులు
అంగజ గురునకు నారతులూ

1. శ్రీ శ్రీనివాసన సంకీర్తనలు పుట : 146

శ్రీదేవితోడుత జెలగుచునవ్వే
ఆదిమ పురుషుని కారతులూ
మేది నీరమణి మేల మూలాడేటి
ఆదిత్య తేజునకారతులూ
సురులకు నమృతము సొరిది నొసంగిన
హరికిదివో పసిడారతులూ
తరిమిది దుష్టుల దనుజుల నడచిన
అరి భయంకరున కారత లూ
నిచ్చలు గల్యాణ నిధియై యేగేటి
అచ్చుతునకు నివెయారతులూ
చొచ్చి శ్రీ వేంకటేశ్వరుడు నలమేల్మంగ
యచ్చుగ నిలిచిరి యారతుల

ఈ పాటలో పాదాంతాల్లో ఆరతులు అనే మాట ఆవృత్తి అవుతూంది.

ఉ) ధవళ గీతాలు

ఇవి జయాన్విత గీతాలు. ఆశీర్వాద పూర్వకంగా కూడా పాడుతుంటారు. వివాహ సమయంలోకాని, యితర శుభ సందర్భాలలో వీటిని పాడుతుంటారు. ధవళమంటే సుందరం, కర్పూరం, అని అర్థం. కర్పూరం తెల్లనిది కావడం వల్ల హారతి పాటలను కూడా ధవళ పాటలంటారు. ఈ పాటల్లో జయమంగళం వంటి ఆవృత్తి వుంటుంది.

ఎ) శ్రీపురందర దాసులు

జయమంగళం నిత్య శుభమంగళం
సచ్చిదానంద సర్వగుణ పూర్ణగె!
అత్యంత సుజ్ఞానగ భ్యాక్షగె!
మెచ్చి గోపి యరొడనె మనవిట్టుకొడిదవగె!
నిత్య కళ్యాణ నిర్దోషగె

ఆంబరీషన శాప పరిహరిసిదవనిగె!
తుంబురు నారద ముని వంద్యగె!
అంబుజ నాభగె అజన పెత్తవగె!
కంబుకంధర పురందర విఠల రాయగె![1]

ఈ పాటలో జయమంగళం నిత్య శుభ మంగళం అనేది పల్లవిగా సాగింది.

బి) విజయదాసులు

జయమంగళం నిత్య శుభమంగళం
........ ....
గిడ్డ హోరువనాగి శెరగొడ్డిదానవ బేడి
దుడ్డుకాసుగళిగ్గైయనీడి
అడ్డబిద్ద దాసరిగె విడ్డూరగళ కళెదు
దొడ్డవర మాళ్పశిరి విజయవిఠలగె[2]

శ్రీ విజయదాసులు జయమంగళం నిత్య శుభ మంగళం అనే పల్లవితోనే వామనావతారాన్ని ప్రస్తావిస్తూ శ్రీనివాసునికి జయమంగళం పలుకుతున్నారు.

సి) ప్రసన్న వేంకటదాసులు

జయమంగళం మహాశుభమంగళం
మంగళం మదన జనకంగె నిత్యా
... ... ... ...
... ... ... ...
సర్పగిరియలి నింతు నిత్య సుఖదాతనిగె
శ్రీ ప్రసన్వేంకటొడెయనె నిపగె[3]

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు సం. 1 పుట : 101
2. తిరుపతి తిమ్మప్పనన్న కండ హరిదాసరు మత్తు అవర కృతిగళు పుట : 184
3. శ్రీ శ్రీనివాస సంకీర్తనలు పుట : 153

పై కీర్తనలో దశావతారాలను ఎత్తిన తిరుమలేశునికి జయమంగళం అని పలుకుతున్నారు.

డి) అన్నమయ్య

జయమంగళం నీకు సర్వేశ్వరా
జయమంగళము నీకు జలజవాసినికి
శరణాగత పారిజాతమా
అరుదయిన సృష్టికి నాది మూలమావో
హరి నమో పరమపుటాల వాలమా
...          ...          ...
...          ...          ...
కొలిచిన వారల గొంగుపైడి
ములిగిన వారికి మొనవాడి
కలిగిన శ్రీ వేంకటరాయా
మలసి దాసులమైన మాకు విధేయా (7-197)

ఈ పాటలో జయమంగళము అనే ఆశీర్వాచక పదము ఆవృత్తి అయింది.

ఊ) ఉయ్యాల పాటలు

చిన్న పిల్లలను ఊయల్లో పెట్టి పాడే పాటలు ఊయల పాటలు. ఇవి స్వామిని పిల్లవాడిగా భావించి వాత్సల్యంతో పాడే పాటలు. దేవేరులతో కూడిన స్వామిని భక్తితో వర్ణించే ఉయ్యాల పాటలు వున్నాయి.

ఎ) పురందర దాసులు

తూగిరె రంగన తూగిరె కృష్ణన
తూగిరె అచ్యుతానంతన
తూగిరె వరగిరి అప్ప తిమ్మప్పన
తూగిరె కావేరి రంగయ్యన
....          ....

.... ....

అరళెలె మాగాయి కొరళ పదకసర!
తరళన తొట్టెల తూగిరె
ఉరగాద్రివాస శ్రీ పురందర విఠలన!
హరుషది పాడుత తూగిరె [1]

ఈ పాటలో తూగిరె ( ఊపండి) అనేది ఆవృత్తిగా వస్తోంది.

బి) అన్నమయ్య

అలరజంచలమైన ఆత్మలందుండ నీయలవాటు సేసెనీ వుయ్యాల
పలుమారుచ్ఛ్వాస పవనమందుండ నీభావంబు దెలిపెనీ వుయ్యాల
... ... ... ... ... ...
కమల కునుభూసతికి కదలు కదలుకు మిమ్ము గొగలింపజేసెనుయ్యాల
అమరాంగనలకు నీహావ భావ విలాస మందందచూపెనీ వుయ్యాల
కమలాసనాదులకు గన్నులకు పండుగై గణుతింపనరుదాయ నుయ్యాల
కమనీయ మూర్తి వేంకటశైలపతి నీకు కడువేడుకై యుండె నుయ్యాల
(1-67)

అన్నమయ్య ఉయ్యాల పాటలో వుయ్యాల అనే మాట ఆవృత్తి అయింది. ఇద్దరు దేవేరులతో కూడిన స్వామిని ఊపుతూ పాడుతున్నారు.

బు) లాలి పాటలు

మారాముచేసే పిల్లల్ని తల్లులు లాలించి నిద్రపుచ్చడానికి పాడే పాటలు లాలిపాటలు. ఈ పాటల్లో లాలి ఆవృత్తి అవుతోంటోంది. సాహిత్యానికంటే సంగీతానికి ఎక్కువ ప్రాధాన్యం వున్న పాటలుగా వీటిని చెప్పుకోవచ్చు.

ఎ. శ్రీకనకదాసులు

లాలి పావన చరణ లాలి జన్మకారణ

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు సం. 1 పుట : 103

లాలి వెంకటరమణ లలిత కల్యాణ
వనజాక్ష మాధవ వసుదేవ తనయ
సనకాది మునివంద్య సాధు జనప్రియ
ఇనకోటి శతతేజ మునికల్ప భోజ
కనకాద్రి నిలయ వెంకటరాయ జీయ !
... ... ...
... ... ...
నరమృగాకారి హిరణ్యకన వైరి
కరిరాజ రక్షక కారుణ్యమూర్తి
హరి ఆదికేశవ గురు అప్రమేయ
సిరిధర శేషగిరి వరతిమ్మరాయ [1]

శ్రీ కనకదాసులు పై కీర్తనలో లాలి అని ఎత్తుగడలో వాడారు.

బి) అన్నమయ్య

ఉయ్యాల బాలునూ చెదరుకడు
నొయ్యనొయ్య నొయ్యనుచు
బాలయవ్వనలు పసిడి వుయ్యాల
బాలుని వద్ద బాడేరు
లాలి లాలి లాలి లాలెమ్మ యెల్ల
లాలి లాలి లాలి లాలనుచు **(12-246)**

ఈ పాట చరణంలో లాలి అనే మాట ఆవృత్తి అయ్యింది.

బిiii) మంగళ గీతాలు

మంగళం అంటే శుభం, కళ్యాణం. వినోదోత్సవ శుభ కార్యాదుల్లో స్త్రీలు పాడే పాటలు మంగళ గీతాలు.

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు సం. 2 పుట : 97

ఎ) గోపాలదాసులు

మంగళం మంగళం దయానిధే
నంద నందన శ్యామ సుందర శుభకాయ
ఇందీవరాక్ష ముకుంద మురారి
దేవదేవేశ దేహికల్యాణం శ్రీధర
శ్రీవర శ్రీ శ్రీనివాస
రాజిత వరద గోపాల విఠల
రాజాధి రాజకల్ప భుజ సుతేజ (1)

మంగళం అనేది ఎత్తుగడలో వచ్చింది.

బి) అన్నమయ్య

మంగళము గోవిందునకు జయమంగళము గరుడ ధ్వజునకును
మంగళము సర్వాత్మునకు ధర్మ స్వరూపునకూ జయజయ
ఆదికిని నాధైన కచ్యుతున కంభోజనాభున
కాది కూర్మంబైన జగదాధార మూర్తికిని
వేద రక్షకునకును సంతత వేదమార్గ విహారునకు బలి
ఖేదికిని సామాదిగాన ప్రియ విహారునకు
... ... ...
... ... ...
వేంకటాచల వల్లభునకును విశ్వమూర్తికి నీశ్వరునకును
పంకజాకుచ కుంభ కుంకుమ పంకలోలునకు (1-46)

పాట ఎత్తుగడలో మంగళము అనే మాట వుంది. మత్స్యకూర్మాది అవతారాలను ప్రస్తావిస్తూ కీర్తించడం కనిపిస్తోంది.

సి) పెద తిరుమలయ్య

మాధవునకు మంగళము

1. తిరుపతి తమ్మప్పనవ్నకంద హరిదాసరగళు మత్తు అవర కృతిగళు పుట : 204

సాధు ప్రియునకు జయమంగళము
మదన గరునకు మంగళమూ - మా
మదిలోని హరికిని మంగళము
మీద (?) రిపు హరునకు మంగళము
చదువుల మూర్తికి జయమంగళము (23-287)
చిత్తజ గరుడ నీకు శ్రీ మంగళ - నా
చిత్తములో హరినీకు శ్రీ మంగళం (21-185)

తర్వాతి పుటలో తిరుమల శ్రీనివాసుని సంకీర్తనలను వర్గీకరించి పట్టికగా యివ్వడమైంది.


రాబోయే అధ్యాయంలో శ్రీనివాస సంకీర్తనలలోని వస్తు వైవిధ్యాన్ని పరిశీలించడమైంది.



# 3.2.3 తిరుమల శ్రీనివాస సంకీర్తనలు

## వర్గీకరణ పట్టిక

- 3.1 సంస్కృతం
  - 3.1.1 సంకీర్తనలు
    - (అ) కన్నడ వాగ్గేయకారులు చేసినవి
    - (ఆ) తెలుగు వాగ్గేయకారులు చేసినవి
    - (ఇ) ఉభయులు కలిసి చేసినవి
  - 3.1.2 సంకీర్తనేతరాలు
    - (అ) ప్రాతః స్తోత్రాలు
    - (ఆ) మంగళాష్టకం
    - (ఇ) స్తోత్రాలు
- 3.2 కన్నడాంధ్రాలు
  - 3.2.1 వ్యావహారిక కీర్తనలు
    - (అ) మేలుకొలుపులు
    - (ఆ) స్వాగత గీతాలు
    - (ఇ) దర్శన అనుభూతి కీర్తనలు
    - (ఈ) స్తోత్రాత్మక కీర్తనలు
      - (క) సంబోధాత్మకాలు
      - (గ) శరణు వేడేవి
      - (చ) నమో వాకాలు
      - (జ) జయగీతాలు
  - 3.2.2 జానపద రీతులు
    - (అ) సువ్వి పాటలు
    - (ఆ) కోలాట పాటలు
    - (ఇ) శోభన పాటలు
    - (ఈ) హారతి పాటలు
    - (ఉ) ధవళ గీతాలు
    - (ఊ) ఊయల పాటలు
    - (ఋ) లాలి పాటలు
    - (ౠ) మంగళ గీతాలు



# 4

# శ్రీనివాస సంకీర్తనలు వస్తు వైవిధ్యం

ఈ అధ్యాయంలో కన్నడాంధ్ర శ్రీనివాస సంకీర్తనల్లోని వస్తు వైవిధ్యాన్ని తిరుమల, శ్రీనివాస విగ్రహ వర్ణన, రామాయణ ఘట్టాలు, భాగవత పాత్రలు, సంబోధనలు అనే శీర్షికలుగా వర్గీకరించి పరిశీలించడమైంది.

## 4.1 తిరుమల

ప్రాచీన కాలంనుండే తిరుమల భూలోకవైకుంఠంగా ప్రసిద్ధి పొందిన పుణ్యక్షేత్రం. ఈ క్షేత్రంలో వెలసిన శ్రీనివాసుని, తిరుమల కొండను, కొండ మార్గాన్ని, గోపురాలను, శ్రీనివాసుని దర్శించవలసిన పద్ధతిని, పలు తీర్థాలను, వరాహ స్వామిని, మహాద్వారం మొదలుకొని స్వామి వరకు వున్న దేవాలయపు భాగాలను, స్వామి దర్శనార్థం విచ్చేసే రకరకాల భక్తులను, తిరుమలలోని యితర వేల్పులను, తొండమాన్ చక్రవర్తిని వాగ్గేయకారులు తమ సంకీర్తనల్లో కీర్తించారు.

### 4.1.1 తిరుమల కొండ

శేష పర్వతం ముఖభాగం వేంకటాద్రి అని పురాణాలు పేర్కొంటున్నాయి. దీనికే తిరుమల అని ప్రసిద్ధి.

**విష్ణుః పర్వతానామధిపతిః** (1) అని శ్రుతివచనం. అంటే విష్ణువు

1. శ్రీ వేంకటేశ్వర వైభవం – పీఠిక పుట : II
పండిత వేదాంతం జగన్నాథాచార్యులు. తి.తి.దే. , తిరుపతి

పర్వతాలకు అధిపతి అని అర్థం. అయితే తిరుమలకు విష్ణువు విశేషాధిపత్యాన్ని పొందాడు. ఆ తిరుమల అంజనాద్రి, నీలాద్రి, వృషాద్రి, వృషభాద్రి, శేషాద్రి, గరుడాద్రి, వరాహాద్రి, శ్రీనివాసాద్రి, తీర్థాద్రి, కనకాద్రి, పుష్కరాద్రి, సుమేరు శిఖరాద్రి, వేదాద్రి, జ్ఞానాద్రి, ఆనందాద్రి వంటి పేర్లతో పురాణ ప్రఖ్యాతి చెందింది. ఈ పేర్లలో అంజనాద్రి, వృషభాద్రి, నీలాద్రి, శేషాద్రి, గరుడాద్రి, నారాయణాద్రి, వేంకటాద్రి అనే ఏడు పేర్లు ప్రసిద్ధంగా ప్రచారంలో వున్నాయి. అందుకనే ఆ స్వామివారిని సప్తగిరి నిలయుడు, ఏడుకొండలవాడు అని భక్తులు పిలుస్తారు.

జగన్నాథ దాసులవారు, ఉరగాద్రివాస విఠలదాసులు, అన్నమయ్య పై పేర్లలో కొన్నింటిని తమ కీర్తనల్లో ప్రస్తావించారు.

జగన్నాథ దాసులవారు శరణు శంకర భూషణాద్రిగె అనే కీర్తనలో తిరుమల కొండనే శరణు వేడుతున్నారు.

శరణు శంకర భూషణాద్రిగె
శరణు అభయాచల నిగె
శరణు ఖగమృగ తరుల తాంకగె
శరణు వింశతి నామగె
వరాహ నీలాంజన కనక ఋషి
గరుడ ఘన నారాయణా
ఉరగ తీర్థానంద శ్రీ పు
ష్కర వృషభ వైకుంఠగె
జ్ఞాన పర్వత మేరు శృంగగె
శ్రీనివాస సుక్రీడగె పం
చాననా హ్వాయ వేంకటాద్రిగె
క్షోణియొళు సురమాన్యగె
రతున కాంచన శ్రీనివాసన







ప్రతిమె యందదది పాళెవగె
కృతి రమణ జగన్నాథ విఠలగె
అతుళ మంగళ నెనివగె (1)

ఈ కీర్తనలో తిరుమల కొండను శ్రీ జగన్నాథ దాసులవారు శేషాద్రి, నీలాద్రి, అంజనాద్రి, కనకాద్రి, గరుడాద్రి, నారాయణాద్రి, వృషభాద్రి, కలియుగ వైకుంఠం, అభయాచలాలుగా సంబోధిస్తున్నారు.

మేరు పర్వతంలో కొంతభాగమైన ఈ పర్వతం శ్రీనివాసునికి క్రీడాపర్వతమని, జ్ఞానులకు నిలయమని కూడా తెలుస్తోంది.

**సర్వపాపాని వేం ప్రాహుః కటః తద్దాహ ఉచ్యతే**

**తన్నామనో వేంకటాద్రిః తదీశో వేంకటేశ్వరః** అనే శ్లోక భావాన్ని దృష్టిలో పెట్టుకొని ఉరగాద్రి విఠలదాసులు **గోవిందనిన్నానందదల్లి** అనే కీర్తనలో క్రింది చరణాలను రచించి వుంటాడని చెప్పవచ్చు.

**బెట్టద దరుశన లాభవు కృష్ణ**
**పట్టరు దొరెయల సాధ్యవునోడె**
**సుట్టు హోగువుదఘ రాశియు**
**పట్టశ్రమవు ఇష్టార్థవు**
**దిట్టిమనవ కొట్టు అట్టు శియ కళెదు**
**మెట్టు మెట్టులనేరి దిట్టిపరోనిన్న** (2) అంటూ

కొండనెక్కడం కష్టమైనా, దాని వల్ల భక్తుని పాపాలు నాశనమౌతాయనీ, మెట్టు మెట్టు ఎక్కడం వల్ల పాపం ఒకటొక్కటిగా పరిహారమవుతుందని తెలుపుతున్నారు.

ఇదే కీర్తనలో

**పరిపరి ముక్త జీవరుగళు ఇల్లి పరివార తరు లతలెళెగళు** (3)

1. శ్రీ జగన్నాథదాసర కృతిగళు పుట : 57
2. ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవన మత్తు కృతిగళు పుట : 85
3. ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవన మత్తు కృతిగళు పుట : 85

అనడం బట్టి స్వామివారి పరివార దేవతలు (ముక్త జీవులు) తిరుమల కొండపైన చెట్లు, రాళ్ళు మొదలైన రూపాల్లో వున్నారనికూడా ఉరగాద్రివాస విఠలదాసులు చెప్పారు.

అన్నమయ్య తిరుమల కొండను చాలా కీర్తనల్లో వర్ణించాడు.

అదె చూడు తిరువేంకటాద్రి నాలుగు యుగము
లందు వెలుగొంది ప్రభ  గాను
ఎక్కువలకెక్కుడై యెసగి వెలసిన పెద్ద
యెక్కుడతిశయముగా నెక్కినంతటిమీద
అక్కజంబైన పల్లవరాయని మటము అలయేట్లపేడగడవన్
చక్కనేగుచు నవ్వచరిగడచి హరిదలచి (5-130)
తోరణములే త్రోవెల్లా

మూరట బారట ముంచినలతల (11-3-52) అనే కీర్తనలో అన్నమయ్య తిరువేంకటగిరి సోపాన మార్గాల విశేషాలను విపులంగా వర్ణించాడు.

## 4.1.2 మోకాళ్ళ ముడుపు

సామాన్యులకు ఈ కొండరాళ్ళు రాళ్ళుగా మాత్రమే కనిపిస్తాయి. అయితే భక్తులు, సాధకులకు ఈ రాళ్ళు సాలగ్రామ శిలలు. సాలగ్రామ శిలలు మహావిష్ణువు నివాసముండే స్థలమని ఐతిహ్యం. శ్రీరామానుజాచార్యులు, వ్యాసరాయలవారికి ఈ రాళ్ళన్నీ సాలగ్రామ శిలలుగా సాక్షాత్కరించాయి. అందుకే వారు పాదాలతో ఈ ప్రాంతాన్ని నడవలేదు. మోకాళ్ళతో నడిచారు. అందుకే యిది మోకాలి ముడుపు అయ్యింది.

ఈ ప్రాంతంలో ఒక్కొక్క మెట్టుకు మధ్యదారి ఎక్కువగా వుంది. అందుకే నడవడం చాలా కష్టం.

ఉరగాద్రివాస విఠలదాసులు జగదాది వంద్యనిగె [1] అనే కీర్తనలో

తిరు తిరుగి తురువను కరువు అరసువంతె
తిరుదాగి మొణకాల మురిగె శరణు

అంటూ మోకాళ్ళ మెట్లకు శరణు వేడుతున్నారు.

అదె చూడు తిరువెంకటాద్రి అనే కీర్తనలో

... హరి దలచి
మొక్కుచును మోకాళ్ళముడుగు గడచిన మీద
నక్కడక్కడ వేంకటాద్రీశు సంపదలు
అంతంతగాన రాగాను .............. (5-130)

అంటూ మోకాళ్ళ ముడుపును ప్రస్తావించారు.

### 4.1.3 గోపురాలు

తిరుమల ఎక్కటంలో ఎక్కువ శ్రమ కలిగించేవి పెద్ద యెక్కుడు మెట్లు. ఈ మెట్లు ఎక్కుతూ భక్తులు వారి శ్రమ తగ్గించుకొనే ప్రదేశమే ఈ గాలిగోపురం.

ఉరగాద్రివాస విఠల దాసులు గాలిగోపురాన్ని, అన్నమయ్య తిరుమల ఆలయగోపురాలను తమ కీర్తనల్లో వర్ణించారు.

ఉరగాద్రివాస విఠల దాసులు జగదాది వంద్యనిగె శరణు అనే కీర్తనలో నడక దారిలోని గాలిగోపురాన్ని కింది చరణాల్లో ప్రస్తావించారు.

మెల్ల మెల్లనె భక్తరుల్లాసవనె తోర్వ
చల్వ గాలిగోపుర ద్వారక్కె శరణు [2]

- మెల్లమెల్లగా భక్తులను వుల్లాసపరిచే అందమైన తిరుమల గాలి గోపురానికి శరణని అంటున్నారు.

1. ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవన మత్తు కృతిగళు పుట : 90
2. ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవన మత్తు కృతిగళు పుట : 90

అన్నమయ్య అదె చూడు వెంకటాద్రి అనే కీర్తనలో
గగనంబుదాకి శృంగార రసభరితమై
కనకమయమైన గోపురములను జెలువొంది
జగతీధరుని దివ్య సంపదలుగల నగరు
సరగునను గానరాగాను (5-130)

అంటూ గోపురాలను వర్ణించారు. అన్నమయ్య కనకమయమైన గోపురములను అనడం బట్టి స్వామివారికి నిలయమైన ఆనంద నిలయ గోపురాన్ని వర్ణించాడని తెలుస్తోంది.

## 4.1.4 తిరుమల శ్రీనివాసుని దర్శించవలసిన పద్ధతి

వేంకటేశ్వర స్వామికి తిరుమలలో ఆశ్రయం యిచ్చినవాడు వరాహ స్వామి అని వరాహ పురాణాంతర్గత వేంకటాచల మహాత్మ్యం తెలియజేస్తుంది. పుష్కరిణీ స్నానాంతరం ముందుగా వరాహ స్వామిని దర్శించుకొని ఆపై తిరుమల శ్రీనివాసుని దర్శించాలని పురాణ సంప్రదాయం. ఆ సాంప్రదాయాన్ని వాగ్గేయకారులు తమ కీర్తనల్లో మననం చేశారు.

శ్రీవిజయదాసులు నోడిదె నానోడిదె[1] అనే మరో కీర్తనలో
బెట్టవ కండెను సోపానంగళు నిట్టు సరిక్కద ఏరిద కట్టి
కడియణ గోపుర శిఖర దిట్టిసి కణ్ణలినోడిదె
ఈ సమస్తర గురువాద భారతి! ఈశన పాదక్కె ఎరగిదె!
క్లేశవ కళెదు ఎదురాగి పొళెవ! శ్రీశన రామహోద్వార నోడిదే!!
బాలవాగి బంధు స్వామి పుష్కరణి! వొళగె వరాహన నోడిదె!!
జలదలి మిందు వేగదలి తిరువేంగళ దేవన నోడిదె!!
గుడియ పొక్కను గరుడ గంభద సడగరవను నానోడిదె!
ఒడనె ప్రాణాచారదవరు! పడిద వరగళ కేళిదె!!

1. శ్రీ విజయదాసర హాడుగళు పుట : 25

ము‌న్న అవసర మునియొళగె ! అన్నపూర్ణి యనోడిదె !
చెన్నాగి మంటపదొళు శ్రీనివాసన్న మూరుతియ నోడిదె!!
తొట్టిల తీర్థవ కొండు ప్రసాద! ఇట్టు మురువదు నోడిదె!!
నిన్న భక్తరు సమ్ముఖదలి!! ముట్టి పాడువదు నోడిదె!!

అలిపిరి కాలనడకదారిలోని సోపానాలను, గాలి గోపురాలను, శ్రీవారి పాదాలను, మహాద్వారాన్ని, స్వామి పుష్కరిణిని, వరాహ స్వామిని, గరుడ స్తంభాన్ని, శ్రీనివాస స్వామి దర్శనానంతరం తీర్థ ప్రసాదాల అమ్మకం మొదలైన అంశాలను ప్రస్తావించారు.

సేరిదె నిన్న వెంకటరన[1] అనే మరో కీర్తనలో శ్రీ విజయదాసులు

వరుషా వరుష హీగె దరుశన కొండు ఎనగె
హరుష వాగలి పరమ పురుష విజయ విఠలా - అని

ప్రతి యేటా తనకు ఈ విధంగానే దర్శనమివ్వమని శ్రీనివాసుని విజయదాసులు వేడుతున్నారు. నేడుకూడా భక్తులు మరల నీ దర్శన భాగ్యమెప్పుడో అని స్వామిని తిరిగి తిరిగి చూస్తూ తనివితీరకనే స్వామిపైన మనస్సును లగ్నం చేస్తున్నారు.

పురందర దాసులు నిన్న దివ్యమూరుతియ [2] అనే కీర్తనలో
ఏసుజన్మద సుకృత ఫలవు బందొదగితో
ఈ స్వామి పుష్కరిణియోళ్
నా స్నానవను మాడి - వరాహ దేవర నోడి
శ్రీ స్వామి మహాద్వారకె
ఈ శరీరవను ఈడాడి ప్రదక్షిణెమాడి
లేసి నిందలి పొగళుత
ఆ సువర్ణద గరుడ గంబవను సుత్తి సంతోషదిం

1. శ్రీ విజయదాసర హాడుగళు పుట : 25
2. శ్రీనివాసన హాడుగళు సం. 1 పుట : 69

కొండాడిదె - బిడదె అంటూ స్వామిని దర్శించవలసిన రీతిని తెలియజేస్తున్నారు.

ముందుగా స్వామి పుష్కరిణిలో స్నానం చేసి, తరువాత శ్రీ వరాహ స్వామి దర్శనం చేసుకొని, ఆ పిమ్మట మహాద్వారం వద్దకు వెళ్ళి ప్రదక్షిణం చేయాలని ఆ తరువాత గరుడ స్తంభాన్ని తిరిగి ఆ పైన శ్రీనివాసుని చూడాలని దాసులవారు పేర్కొంటున్నారు.

## 4.1.5 తిరుమల తీర్థాలు

తిరుమల అనేక పుణ్య తీర్థాలకు నిలయం కాబట్టి తీర్థాద్రి అనే పేరుతో పిలుస్తున్నారు. మహనీయులచేత సేవించబడిన తీర్థాలు పుణ్య తీర్థాలుగా ప్రసిద్ధికెక్కాయి.

తిరుమలలో అరువది ఆరుకోట్ల తీర్థాలున్నాయి. వీటిలో ముఖ్యమైన పుణ్య తీర్థాలు పదివందల ఎనిమిది. వీటిలో జ్ఞానప్రదాలైన పుణ్య తీర్థాలు నూట ఎనిమిది. ఈ నూట ఎనిమిదిలో భక్తి వైరాగ్య ప్రదాలైన పుణ్య తీర్థాలు అరవై ఎనిమిది. ఈ అరవై ఎనిమిదిలో ముక్తి ప్రదాలైన తీర్థాలు ఏడు. అవి 1) శ్రీ స్వామి పుష్కరిణీ తీర్థం, 2) కుమార ధారా తీర్థం, 3) తుంబురు తీర్థం, 4) రామకృష్ణ తీర్థం, 5) ఆకాశ గంగా తీర్థం, 6) పాప వినాశన తీర్థం, 7) పాండవ తీర్థం (గోగర్భ తీర్థం).

పర్వ సమయాల్లో ఈ తీర్థాల్లో స్నానం చేస్తే మూడు కోట్ల యాభై లక్షల పుణ్య తీర్థాల్లో స్నానం చేసిన ఫలితాన్ని పొందుతారని జనశృతి.

వాగ్గేయకారుల సంకీర్తనల్లో శ్రీ స్వామి పుష్కరిణీ, పాప వినాశన తీర్థాల ప్రస్తావనలే కనిపిస్తాయి.

### అ) స్వామి పుష్కరిణి

సర్వ తీర్థాలకు స్వామిని కాబట్టి ఈ తీర్థానికి స్వామి పుష్కరిణీ అనే పేరు యేర్పడింది. వామన, భవిష్యోత్తర, స్కాంద, బ్రహ్మ, వరాహ పురాణాల

పురాణాల్లో ఈ తీర్థప్రాశస్త్యం బహు విధాలుగా ప్రశంసింపబడింది. ఇది ప్రధాన ఆలయానికి ప్రక్కనే వరాహ ఆలయానికి ముందు వుంది.

స్వామి పుష్కరిణీ పుణ్యా సర్వ పాప ప్రణాశినీ!
వైకుంఠాద్భగవత్క్రీడా వాపీ శ్రీ భూమిలాలితా!!
(వరాహ పురాణం 1. 35-16 శ్లో.)

శ్రీ భూలాలితమైన క్రీడావాపిగా, స్వామి పుష్కరిణిని వైకుంఠంనుండి శ్రీ విష్ణువు ఆజ్ఞతో గరుడుడు తెచ్చాడని వరాహ పురాణం అంటోంది.

ధనుర్మాసే సితే పక్షే ద్వాదశ్యామరుణోదయే!
ఆయాన్తి సర్వ తీర్థాని స్వామి పుష్క రిణీ జలే!!

ధనుర్మాసంలోని శ
పుష్కరిణిలో అన్ని తీ
స్వామి పుష్కరిణీ స్నానం
కంటె, ఏకాదశీ వ్రతం క

శ్రీ పురందరదాసులు మంగళం జయమంగళం అనే కీర్తనలో

స్థిరవాగి పుష్కరిణియలి నెలసిహగె
పరతర శ్రీ పురందర విఠలగె [1] అంటూ

స్వామి పుష్కరిణిని ప్రస్తావించారు. వీరే ఈ జీవనిందు ఫలవేను అనే మరో కీర్తనలో

స్వామి పుష్కరణిగళు మొదలాద
పరిపరి తీర్థగళు నెల్లమిందు [2] పుష్కరణి వంటి అనేక తీర్థాలలో మునిగి పునీతుడయ్యానని అంటున్నారు.

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు సం. 1 పుట : 58
2. శ్రీ శ్రీనివాసన హాడుగళు సం. 1, పుట : 53

జగన్నాథ దాసులు శ్రీశైల దొళగిప్ప స్వామి పుష్కరణి ఇతిహాసవ అనే [(1)] 17 చరణాలతో కూడిన సంకీర్తనలో స్వామి పుష్కరణి మాహాత్మ్యాన్ని తెలిపారు. దుర్వాసముని దిలీపమహారాజుల సంవాద రూపంలో ఈ పాట వుంది.

ఈయన భాగీరథ్యాది నదిగళ తారతమ్య[(2)] అనే మరో కీర్తనలో భరత ఖండంలోని అనేక నదులలో, సరస్సులలో స్వామి పుష్కరిణికి వుండే ప్రముఖ స్థానాన్ని ప్రస్తావించారు.

అన్నమయ్య స్వామి పుష్కరిణీ పవిత్రతను ఎన్నో కీర్తనల్లో కీర్తించాడు. ధర్మార్థ కామ మోక్షాలు ఈ కోనేటి సోపానాలుగా, నాలుగు వేదాలు కోనేటి దరులుగా, కోనేటిలోని నిర్మల జలం సప్త సాగరాలుగా, కోనేటి లోతు ఆది కూర్మాన్ని తాకేదిగా, కోనేటిలో దేవతలు జలచరాలుగా, కోనేటి చుట్టుపక్కల వుండే (మాను) మాకులు మునులుగా భావించి అన్నమయ్య కింది కీర్తనను చెప్పారు.

దేవ దేవునికి నీతెప్పల కోనేరమ్మ
వేవేలు మొక్కులు లోక పావని నీకమ్మా
ధర్మార్థ కామ మోక్షతతులు నీ సోబనాలు
అర్మిలి నాలుగు వేదాలదే నీ దరులు
నిర్మలపు నీ జలములు నిండు సప్తసాగరాలు
కూర్మము నీలోతు వోకోనేరమ్మా
తగిన గంగాది తీర్థములు నీకడళ్ళు
జగతి దేవతలు నీ జలజంతువులు
గగనపు బుణ్య లోకాలు నీదరి మేడలు
మొగి నీచుట్టు మాకులు ముని లోయమ్మా

1. జగన్నాథ దాసర కృతిగళు డా. కె. యం. కృష్ణారావు పుట : 47
2. జగన్నాథ దాసర కృతిగళు డా. కె. యం. కృష్ణారావు పుట : 51

## ఆ) పాపవినాశన తీర్థము

తిరుమల ఆస్వామి పుష్కరిణికి ఉత్తరం దిక్కు దాదాపు మూడు కి.మీ. దూరంలో పాపవినాశన తీర్థం వుంది. ఇది ముక్తి ప్రదాలైన సప్త తీర్థాలలో ఒకటి. ఈ తీర్థపర్వ సమయం ఆశ్వయుజ శుద్ధ సప్తమి ఉత్తరాషాఢ నక్షత్రం లేక ఆశ్వయుజ శుద్ధ ద్వాదశి ఉత్తరాభాద్ర.

స్కాంధ పురాణంలో దీని మాహాత్మ్యం కనిపిస్తోంది. అగస్త్యుని ఆదేశానుసారం బ్రాహ్మణ బాలకుడు ఈ పాపవినాశని తీర్థంలో స్నానం చేసి బ్రహ్మ రాక్షసి బారి నుండి తప్పించుకోవడమే కాక దివ్య దేహంతో విమానంలో స్వర్గానికి వెళ్ళాడని ఈ పురాణం చెబుతోంది.

శ్రీ పురందరదాసులు శరణు వెంకటరమణ (1) - అనే కీర్తనలో

**పాపవినాశిని తీర్థనమ్మ**
**పాతకవ పరిహారనె!**
**శ్రీ వేంకటగిరి నివాస**

కోనేరి తీర్థాధివాస నివాస - అంటూ పాపాలను పోగొట్టేటి కోనేటి అధిపతిని ప్రస్తుతిస్తూ పాపవినాశిని ప్రస్తావించారు.

అన్నమయ్య అదె చూడు తిరువేంకటాద్రి అనే కీర్తనలో

ప్రాకటంబైన పాప వినాశములోని
భరితమంగు దురితములు పగిలి పారుచునుండు అంటూ పాపవినాశము ద్వారా పాపాలు తొలగిపోతాయంటున్నారు.

శ్రీ ప్రసన్నవేంకటదాసులు - బణ్ణి సాలెమ్మా నామా(2) అనే కీర్తనలో

గిరియొళగ మలంతర్గంగె పాపాంతె
వరపాండు తీర్థ బిల్వాంబు కచ్ఛపతీర్థ
శిరివరహ మచ్చసలిల పావన లక్ష్మి

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1 పుట : 75
2. శ్రీ శ్రీనివాస సంకీర్తనలు పుట : 101

నరనారదీయ సరస్వతీయ తోయ
మెరెవ తుంబురు జలమొదలాదస్థళగళ
సరవ సానిధ్యదస్వామి పుష్కరణియా నెరకొండు పూతంగరూ
సిరి హరి పాదసరసిజరత భృంగరూ జ్ఞానోన్మత్త
భరితాంగ మత్తాంగరూ వాదంవాద - అంటూ

శ్రీ వేంకటాద్రిపైగల ఆకాశగంగ, పాపవినాశిని, పాండు, బిల్వ, కూర్మ, వరాహ, మత్స్య, లక్ష్మి, నారద, తుంబురు, సరస్వతీ అనే తీర్థాల నిలయంగా స్వామి పుష్కరిణి పేర్కొన్నారు.

## 4.1.6 వరాహ స్వామి

స్వామి పుష్కరిణికి వాయవ్య దిశలో వరాహ స్వామి ఆలయం వుంది. తిరుమల వరాహ క్షేత్రంగా ప్రసిద్ధి గాంచింది. వరాహ స్వామి శ్రీనివాసుడికి స్థలాన్నిచ్చాడని, అందుకే శ్రీవేంకటేశ్వరుడు తన దర్శనానికి వచ్చే భక్తులు ముందుగా వరాహ స్వామిని దర్శించి ఆ స్వామి దగ్గరికి వెళ్ళాలని ఈ క్షేత్ర మహాత్మ్యం తెలుపుతోంది.

ధరణీ ధరుడైన వరాహ ప్రభువును తనను ఉద్ధరించమని కోరుతూ ప్రసన్న వేంకటదాసులు

శరణు హరి ఆనతజనాశ్రయ
దురిత కరి కంఠీరవ
శరణు శ్రీ భూవరాహ దేవనె
శరణు వరయజ్ఞాత్మకా (1) అంటూ

వరాహ స్వామిని ప్రార్థించారు.

జగదాది వంద్యనిగె (2) అనే కీర్తనలో భూదేవియారమయ ఆది శ్రీ భూవరాహ మూర్తియ శ్రీపాదయుగ్మక్కె శరణు అంటూ ఉరగాద్రివాస

1. శ్రీ శ్రీనివాస సంకీర్తనలు పుట : 28
2. ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవనమత్తు కృతిగళు పుట : 89

..తల దాసులు వరాహ స్వామి పాదాలను శరణు వేడుతున్నారు.

శ్రీ జగన్నాథ దాసులు ఆవకారణ మొగవ తిరుగిహిద్యోపేళు [1] అనే కీర్తనలో శ్రీ భూ వరాహ స్వామిని స్తుతిస్తూ సతియం లావణ్యాతిశయువ నోడువ బగెయో భార్య సౌందర్యాతిశయాన్ని చూసేందుకని ముఖాన్ని ప్రక్కకు తిప్పుకున్నావేమో అని చమత్కరిస్తున్నారు.

అన్నమయ్య ప్రత్యేకించి వరాహ స్వామిని కీర్తించడం కనిపించదు[2] కానీ దశావతార స్తుతుల్లో వరాహ స్వామి వర్ణనలు కనిపిస్తాయి.

### 4.1.7 మహాద్వారం మొదలుకొని లోపలి భాగమంతా (బంగారు గోపురంతో)

ఉరగాద్రివాస విఠలదాసులు - జగదాది వంద్యనిగె[3] అనే కీర్తనలో మహాద్వారాన్ని, ఆకాశావరణాన్ని, బహిరావరణాన్ని, స్వర్ణమయమైన గరుడ ధ్వజాన్ని, స్వామి దర్శనానికి విచ్చేసే భక్తజనాన్ని, ఆనంద నిలయమనే బంగారు గోపురాన్ని వర్ణించాడు.

సచ్చిదానందాత్మ శ్రీముకుందనదివ్య<br>
అరమనెయ మహాద్వారక్కె శరణు<br>
అచ్యుతనరాణి సిరిమెచ్చి తుతిసువ<br>
అవ్యాకృతాకాశా వరణక్కె శరణు<br>
బ్రహ్మాండ దొడెయన దివ్యనిలయ దొళిరువ<br>
బహిరావరణక్కె శరణు<br>
సర్వగుణ సంపూర్ణవైకుంఠ మందిరన<br>
స్వర్ణమయ సుపర్ణ స్తంభక్కె శరణు

1. శ్రీ జగన్నాథదాసర కృతిగళు సం. డా. కె.యం. కృష్ణారావు పుట : 103
2. తాళ్ళపాక కవుల పదకవితలు – భాషా ప్రయోగ విశేషాలు డా. వేటూరి ఆనందమూర్తి పుట : 228
3. ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవన మత్తు కృతిగళు పుట : 89

స్వామి సందర్శనక్కె గమన నిర్గమన వుళ్ళ
సుమనరస భక్తిజన సంఘక్కె శరణు
సుమన సరు హ్వాన్మనది దేనిసువ కాంచన
విమానదలి మెళగుతిహ శ్రీనివాసనిగె శరణు

నేడు స్వామి దర్శనార్థం విచ్చేసే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని మహాద్వారం ప్రవేశించిన తర్వాతకూడా నేరుగా గర్భాలయం దగ్గరకు వెళ్ళటం లేదు. అయితే ఆనాడు భక్తులు మహాద్వారం గుండా నేరుగా గరుడ స్థంభాన్ని దాటి స్వామిని దర్శించుకొనేవారని పై కీర్తనను బట్టి తెలుస్తోంది.

## 4.1.8 తిరుమలలో తీర్థ విక్రయం

తిరుమల స్వామి దర్శనానంతరం భక్తులకు ఉచిత తీర్థప్రసాదాలు అందజేస్తున్నారు. ఎక్కువగా కావాలనుకొనేవారు ప్రసాదాన్ని కొనవచ్చు. తీర్థ ప్రసాద విక్రయం నేడేకాదు నాడుకూడా వుండేదని శ్రీ పురందరదాసులు - కండె కండె స్వామియబేడి కొండె[1] అనే కీర్తనలో పేర్కొన్నాడు.

ఇప్పత్తుదుడ్డిగె సేరు తీర్థవ
ఒప్పదింక్రియమాడి కొడిసువ - ఆరోజుల్లో ఇరవై డబ్బులకు ఒకసేరు తీర్థాన్ని అమ్మేవారని తెలుస్తోంది.

తాళ్ళపాక కవులు శ్రీపాదవుల కడిగిన తీర్థము మహా మహిమోపేతమైందని, సకల దివ్యౌషధమని కింది కీర్తనలో కీర్తిస్తున్నారు.

శ్రీహరి పాద తీర్థమే చెడని మందు
మోహపాశాలు గోసి మోక్షమిచ్చే మందు
కారమై కంటగించని కడుజల్లని మందు

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు సం. 1 పుట : 69

కాచని యట్టి మన్నని మందు
కోరికతో వెవెట్టి కనితే నొల్లని మందు
వేరు వెల్లంకులు కూర్చినట్టి వెందు వోని మందు
గురుతైన రోగముల గుణము చేసే మందు
దురితములు పెడబాపే దొడ్డమందు
నిరతము బ్రహ్మాదులు నేరుపుతో సేవించే మందు
నరకము సొరనట్టి నయమయిన మందు (అన్నమా. చ.పీఠిక పుట 34)

### 4.1.9 తిరుమలకు విచ్చేసే భక్తులు

నిత్య కళ్యాణం పచ్చతోరణంలా తిరుమల శ్రీనివాసునికి సంవత్సరం పొడవునా ఎన్నో సంబరాలు జరుగుతుంటాయి. ఆ సంబరాలను తిలకించడానికి, స్వామిని దర్శించడానికి విచ్చేసే నానా విధాలైన భక్తులను అన్నమయ్య

నానా దిక్కుల నరులెల్ల
వానలలోనే వత్తురుగదలి
సతులు సుతులు బరిసరులు బాంధవులు
హితులు గొలువగ నిందరును
శత సహస్ర యోజన వాసులు సు
వ్రతముల తోడనే వత్తురు గదలి
ముడుపులు జాళెలు మొగిదల మూటలు
కడలేని ధనము గొంతలును
కడుమంచి మణులు కరులు దురగములు
వడిగొని చెలగుచు వత్తురు గదలి
మగుట వర్ధనులు మండలేశ్వరులు
జగదేక పతులు జతురులును
తగువేంకటపతి దరుశింపగ బహు
వగల సంపదల వత్తురు గదలి (1-345) అని వర్ణించాడు.

## 4.1.10 తిరుమలలో యితర వేల్పులు

తిరుమల ఆలయంలో ప్రధాన దైవంతో పాటు రాముడు, కృష్ణుడు, నరసింహ స్వామి మొదలైన దేవతా మూర్తుల విగ్రహాలున్నాయి. కన్నడాంధ్ర వాగ్గేయకారులు తిరుమల ఆలయప్రాంగణంలో వున్న నరసింహ స్వామిని కీర్తించారు.

శ్రీ విజయదాసులు నోడిదెను వెంగళేశనా అనే కీర్తనలో

**భంగరహిత బంగార మ...వాదా! తుంగ ఆనంద నిలయ విమానా!**
**కంగళిగె బలుతేజః పుంజది! హింగదలె గోచరసుతనదె నరసింగ**
**మూర్త్యాదిగళు ప్రాణభూ! జంగధరాది దిక్పాలరెల్లరు!! సంగ**
**మతియలి వాసవాగిరి! మంగళాంగ ప్రియాంగ ప్రియనా**[1]

అంటూ యోగ నారసింహుని పేర్కొన్నారు.

అన్నమయ్య నర్శింహ స్వామిని
నానాభరణముల నరసింహ
పూనిన ప్రతాపముల నరసింహ
నమోస్తుతే శుభ నరసింహ
కమలాంక శ్రీ వేంకటనరసింహ **(9-244)**

అని కీర్తించాడు. ఈ స్వామిని యోగనరసింహ స్వామి అనికూడా అంటారు. కొండమీదికి వెళ్ళే దారిలో కూడా ఒక నరసింహాలయం వుంది.

## 4.1.11 తొండమాన్ చక్రవర్తి

శ్రీ వేంకటేశ్వరునికి కైంకర్యము చేసిన రాజులలో తొండమాన్ ప్రసిద్ధుడు. వరాహాది పురాణాలను అనుసరించి రంగదాసు పూలమాలల కైంకర్యాలను చేస్తూ మలు జన్మలో తొండమాను ప్రభువుగా జన్మించాడని

1. శ్రీ విజయదాసర పదగళు పుట : 89

తెలుస్తుంది. ఈతడు తిరుమలలో రేణుకాదేవిని కొలిచి స్వామి నివాసాన్ని కనుగొన్నాడనీ, శ్రీనివాసునికి మొట్టమొదట ఆలయగోపుర ప్రాకారాలను నిర్మించాడనీ, వరాహ భవిష్యోత్తర పురాణాలు చెబుతున్నాయి.

జగన్నాథ దాసులు ఆ వేంకటగిరి నిలయునంఘ్రి అనే కీర్తనలో భూసురనోర్వసు తొండమానవ అంటూ తొండమాను చక్రవర్తిని ప్రస్తావించాడు.

అన్నమయ్య కొండలలో నెలకొన్న కోనేటిరాయడు వాడు అనే కీర్తనలో

**దొమ్ములు సేసిన యట్టి తొండమాంజక్కురవర్తి**
**రమ్మన్నచోటికి వచ్చి నమ్మినవాడు (5-93)**

అంటూ శ్రీనివాసునికి ఆరాజుపైవుండే వాత్సల్యాన్ని పేర్కొన్నాడు.

ఈ విధంగా స్వామి నిలయమైన తిరుమలను వాగ్గేయకారులు వారి కీర్తనల్లో స్మరించి తరించారు.

ఇక స్వామి ఆపాదమస్తకాన్ని దర్శించి తమ మనోఫలకాలలో శాశ్వతంగా నిలుపుకొన్నారు.

## 4.2 శ్రీనివాస విగ్రహ వర్ణన

శ్రీనివాసుని మంగళమయమైన రూపాన్ని కన్నడాంధ్ర వాగ్గేయకారులు ఆపాద మౌళి పర్యంతం కీర్తించారు. అలా కీర్తించడంలో భక్తి రహస్యంకూడా వుంది. స్వామి ధరించిన పీతాంబరాది ఆభరణాలను ఆయుధాలను ప్రస్తావించారు.

### 4.2.1 పాదాలు

అవయవాలలో పాదాలదే అగ్రస్థానం. ఎందుచేత అంటే తల్లి, తండ్రి, గురువు, దైవం మొదలైనవారికి పాదాలకే నమస్కరిస్తాం కానీ, వారి శరీరంలో అగ్రభాగమైన శిరస్సుకు నమస్కరించం. పాద పూజ చేయడం,

పాదోదకాన్ని తీసుకోవడం, పాద నమస్కారం చేయడం, పాదాలను ఆశ్రయించడం అనాదిగా లోకం పాదాలకిచ్చే గౌరవం. వాగ్గేయకారులు కూడా స్వామివారి పాదాలను అభివర్ణించారు.

శ్రీ ఉరగాద్రివాస విఠలదాసులు గోవింద నిన్నాందల్లిడో [1] అనే కీర్తనలో పాదాలను వర్ణిస్తూ

ధ్వజ వజ్రాంకుశ యుక్త కాంచన దేవ
అబ్జ భవారాధ్య చరణ దివ్య
అబ్జ సఖకోటి కిరణ
పాదాభరణ దింద కిరణా
తారుఝుగి ఝుగి సుత్తనూపుర కాలందిగె
గజ్జెసజ్జె గొండిహ మూర్జగ దొడెయనె హరి - అంటూ

వాటిపై ధ్వ వజ్రాంకుశాల్లాంటి గుర్తులున్నాయనీ, కోటిసూర్య కిరణాలతో సమానమైన కాంతి వుండే నూపురాలు గజ్జెల్లాంటి ఆభరణాలతో కూడిన ఈ పాదాన్ని బ్రహ్మ రుద్రాదులు పూజిస్తుంటారని కీర్తిస్తున్నారు.

అన్నమయ్య కీర్తనల్లో చాలాచోట్ల శ్రీనివాసుని పాదాల ప్రశంస కనిపిస్తుంది. ప్రత్యేకించి కింది కీర్తనల్లో బ్రహ్మ కడిగిన పాదాలు, బ్రహ్మము తానైన పాదాలు వాటి నాశ్రయించినవారికి శాశ్వతానందం లభిస్తుందని అన్నమయ్య అంటున్నాడు.

బ్రహ్మ గడిగిన పాదము
బ్రహ్మము దానె నీపాదము
చెలగివసుధ గొలిచిన నీపాదము
బలితల మోపిన పాదము
తలకక గగనము దన్నిన పాదము

1. ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవనమత్తు కృతిగళు పుట : 85

బలిరిపు గాచిన పాదము
కామిని పాపము గడిగిన పాదము
పాము తలనిడిన పాదము
ప్రేమపు శ్రీసతి పిసికెడి పాదము
పామిడి తురగపు బాదము
పరమ యోగులకు బరిపరి విధముల
వరమొసగెడి నీపాదము
తిరువేంకటగిరి తిరమని చూపిన
పరమ పదము నీపాదము (1-19)

శ్రీ వేంకటేశ్వరుని పాదారవిందాలను భక్తితో కొలవడానికి వుండే కారణాలను యుగయుగాల ప్రాధాన్యతను ఈ కీర్తనలో తెలుపడమయింది.

ఈ పాదమే కదా యిలనెల్ల గొలిచినది
యీపాదమే కదా ఇందిరా హస్తముల కితవైనది (1-66)

అంటూ మరో కీర్తనలో ప్రస్తుతించారు.

త్యాగరాజస్వామివారుకూడా

**వేంకటేశ నిను సేవింపను పదివేల కన్నులు గావలెనయ్య**[1] అనే కీర్తనలో **శోభాయ మానాంఘ్రులు** గా శ్రీనివాసుని పాదాలను స్తుతించాడు.

ముత్తుస్వామి దీక్షితులవారు

శంఖ చక్ర గదా పాణిం అనే కీర్తనలో శ్రీవారి పాదాలను పంకేరుహ చరణం[2] గా కీర్తించారు.

## 4.2.2 పాదాలనుండి నడుము వరకు

గురుజగన్నాథ దాసులు, అన్నమయ్య సంకీర్తనల్లో పిక్కల నుండి

1. Tirupathi Sri Venkateswara, by S.S. Sastry, Page No. 378
2. ,, ,, ,, Page No. 380

నడుందాకా వుండే అవయవాలు వర్ణించబడ్డాయి. గురు జగన్నాథ దాసులు నోడిదె వెంకట నిన్న [1] అనే కీర్తనలో

కుంభి మస్తక దోల్పితంబ, దింద
రంభైపోలువ ఊరుస్తంభ, ఇందు
బింబ వెనిపజాను, డింబ భక్తక
దంబ మోహిపవిడంబ ఆహో
అంబుజాసన పితన తుంబిద మీన్జంఘె
నంబిదజనరన్న ఇంబాగి సలహోనా అంటూ

కుంభి మస్తకాల్లాంటి నితంబాలను, అరటి స్తంభాల్లాంటి తొడలను, చంద్ర బింబం లాంటి మోకాళ్ళను, స్తంభాల్లాంటి కాళ్ళను వర్ణించారు.

అన్నమయ్య సంకీర్తనల్లో పిక్కలు, తొడలు, పిఱుదులు, నడుము అవయవాలను వర్ణించాడు.

అన్నమయ్య పిక్కల్ని రాజనపు పొట్టలు, అంపపొదలు, మరుకాళెలతో పోల్చి వర్ణించాడు.

సరిన నంట్లు రాజనపు బొట్టలవె
వెరపున తామర విరులు నవె - (13-281)

పై వర్ణనలో రాజనపు పొట్టలు అమ్మవారి పిక్కల్ని స్ఫురింపజేస్తున్నాయి.

అనటులంప పొదలు నబ్జములు ముత్తేలు
వొనరి వరుసగూడి వుండగాను
ఘనుడైన శ్రీ వేంకటేశు నురము మీద
పనుపడల మేల్మంగ పాదములై నిలిచె - (13-337)

పై చరణంలో పిక్కల్ని అంప పొదితో పోల్చడమైంది.

చిగురు మరుకాళెలు జిగగల యరటులు
సొగసైన యట్టి యిసుక దిబ్బలు - (23-239)

1. శ్రీ గురు జగన్నాథ దాసర కృతిగళు పుట : 213

అమ్మవారి పిక్కలను మరుని కాళెలతో పోల్చాడు.

అన్నమయ్య, తొడల్ని ఏనుగు తొండంతో, అరటి బోదెలతో పోల్చాడు.

**అక్కర ఏనుగ తొండారంట్లే తొడలు - (13-287)**

**అరటులు జిగురులు నాసపడి చూచితే**

**వెరవుతోడత దెరవేయనేటికే - (13-172)**

పై చరణాలలో ఊరువుల్ని ఏనుగు తొండంతో, అరటి స్తంభంతో పోల్చాడు.

పిరుదుల్ని కరికుంభంతో, ఇసుక దిబ్బలతో, చక్రంతో పోల్చాడు -

**పెనుగ జయానకు పిరిది బటువులే**

**మొన కుంభస్థలములు దొరసె - (13-298)**

**ఎరగొని చెమటల యేరు కతమున**

**పిరిది యిసుక దిబ్బల వొదలె - (13-305)**

**జలజవదన చక్ర జఘన - (24-124)**

అన్నమయ్య నడుమును సింహ మధ్యంతో పోల్చాడు -

**చెందియాకె యప్పటిని సింహ మధ్యగనుక - (30-652)**

### 4.2.3 ఉదర భాగంపైనుండి

గురు జగన్నాథ దాసులు, విజయదాసులు, ఉరగాద్రివాస విఠలదాసులు కన్నడ సంకీర్తనల్లో, తాళ్ళపాక కవులు తెలుగు సంకీర్తనల్లో శ్రీనివాస స్వామివారి అవయవాల్లో ఉదరాది అగ్రభాగాల్ని కూడా అభివర్ణించారు. గురు జగన్నాథ దాసులు **నోడిదె వెంకట**[1] అనే కీర్తనలో

**ఉదరత్రిరేఖ రోమాళి నాభి**

1. శ్రీ గురుజగన్నాథ దాసర కృతిగళు పుట : 213

పదుమ శోభిప గుంభసుళి మేలె
ఉదయార్క హోలువ కలె ఇంద
సదమలాంబర పటావళి ఆహా
బిదుర శోభిత మహా చతుర దొడ్యాణవు
పదక ముత్తిన తుది విధవిధ పొళెవోదు అంటూ

కడుపుపైన వున్న మూడు మడతలు, కమలాలతో శోభించే చక్కటి నాభి విశాలమైన వక్షస్థలము, రకరకాల ముత్యాలతో శోభిల్లే వడ్డాణం, శ్రీనివాసునికి అందాన్ని తెచ్చిపెట్టాయని అంటున్నారు.

వర్ణిసలరియెనిన్న! వర్ణిసలరియె గు
ణార్ణవ హరియెసు! వర్ణగిరీశను! పర్ణగమనరంగా
మణిమయమకుటకాం! చనదకుండలకర్ణ
ఫణియకస్తూరినామ! మినగువ హస్తకంకణ బెరళుంగర
ఎణెగాణె కొరళ ముత్తిన హారకౌస్తుభ,
మణిరిపుగళదల్లణకంబుసుదరు
శన భుజకీర్తిభూషణవాద శిరిఉరవప్పలుకిం!
కిణి కనకాంబరవ పూసిద గంధ, పునగు జవ్వాదియిందె సెవసుర తరువె
సుళినాభి ఉదర త్రివళికాంచిదామత, థళిసువ పదకన్యా
వళసరసరిగె పవళదుట బాయ తుంమలవు సూసుతిరె దంతా
వళదాళింబర బీజ ! ఎళనగె మాతారగిళి యంతె శోభిసి
హొళెవకపోల సుత్తలు బెళగువ కంగళ నాసకాంతి
సుళి గురళు తింగళ నందిది మొగ! చలువదేవర దేవసిరి తిరువెంగళా
వరచతుర్భుజకటి కర అభయ హస్తవెరడేలు లోకజఠరదొళడగిరె
కిరిదొడెదర్పణ తెరదింమొప్పుజానుకరి పల్లినంతె సుందర జంఘె గుల్ఫవి
స్తార పాదనఖ సా! ల్బెరళు పాదతళపరి! పరిరేఖెగళకాలిందింగె
బిరిదిన పెండెగళ తొడరనిట్టు! మెరవపరమ పురుషనిత్య మంగళా(1)

1. శ్రీ విజయదాసర పదగళు పుట : 100



NOS-VII

శ్రీ విజయదాసులు తిరుమల శ్రీనివాసుని దివ్యమంగళ సౌందర్యాన్ని పై కీర్తనలో వర్ణిస్తున్నారు. స్వామి నాలుగుచేతులలో ఒకటి కటి ప్రదేశాన్ని చూపిస్తోంది. ఆ భంగిమ పదునాలుగు లోకాలు తన జఠరంలో వున్నట్లుగా చూపించటానికని కవిభావన.

ఉరగాద్రివాస విఠలదాసులు **జగదాది వంద్యేనిగె శరణు** అనే కీర్తనలో

**చారు జాను యుగ జంఘెయు గళ సంయుక్తతుంగ**
**గుల్ఫారుణనఖధృతా దీధితియుక్తతవశరణు**

ఆజానుబాహునిగా

**కంబు కంఠ నిన్న నాభివళి మత్ పల్లవోదర**
**బృహత్ కటతట శ్రోణికర భోరుద్వయాన్విత తవశరణు**
**విభ్రాజమాన శ్రీవత్సకౌస్తుభ**
**వైజయంతి వనమాల తవశరణు**

ప్రకాశమానంగా వెలుగొందే శ్రీవత్సకౌస్తుభాలను, వైజయంతీ వనమాలలను ధరించినవానిగా,

**ప్రలయపీవర భుజతుంగాం శోర్షస్థ లాశ్రయ తవశరణు**
**అనర్ఘ్యరత్న మౌక్తిక వ్రాత కిరీట కటకాంగద**
**కటిసూత్ర బ్రహ్మసూత్రహారనూపురకుండ లాన్విత తవశరణు**

దివ్యమైన రత్నమౌక్తికలచే వెలుగొందే కిరీటాన్ని ధరించినవానిగా, మొలతాడును, యజ్ఞోపవీతాన్ని, కర్ణకుండలాలను ధరించినవానిగా

**లోల విశాలఫాల కస్తూరి తిలకాంకిత శ్రీలోల శరణు**

విశాల ఫాలభాగంలో కస్తూరి తిలకాన్ని దిద్దిన వానిగా వర్ణించారు.

అన్నమయ్య శ్రీనివాస స్వామివారి నాభిని వర్ణించాడు.

**పట్టముగట్టితి వింక బతుకరయ్యా**

చిట్టకాలు లేవు మీకు శ్రీవేంకటేశుడా
కొంతనియ్యారును బొడ్డుకుంచెయు గాళాజి
చెంతలనన్నీ నమరె శ్రీవేంకటేశుడా

కవులు సామాన్యంగా స్త్రీల నాభినే వర్ణిస్తారు. అన్నమయ్య పై కీర్తనలో స్వామివారి నాభిని అలమేలు మంగకు ఉపయుక్తమయ్యే కాళాజిగ [1] వర్ణించడం విశేషం.

### 4.2.4 అభయహస్తం

అన్నమయ్య స్వామివారి చేతుల్ని అనేక కీర్తనల్లో వర్ణించాడు.

కరిరాజు గాచిన చక్రము బట్టిన హస్తము
కరితుండమని చెప్పగానమరు
బలుకాళింగుని తోక పట్టిన కటిహస్తము
పొలుపైన ఫణీంద్రుని పొగడగదగును **(2-221)**

ఏనుగును కాపాడిన చేతిని ఏనుగు తొండంతో, పాము కాటువేసిన హస్తం ఫణీంద్రునితో పోల్చడంపై వర్ణనలోని ప్రత్యేకత.

అన్నమయ్య స్వామి హస్తాన్ని

ఇందరికి నభయంబు లిచ్చు చేయి
కందువగు మంచి బంగారు చేయి
వెలలేని వేదములు వెదకి తెచ్చిన చేయి
చిలికి గుబ్బలి కిందజేర్చు చేయి
కలికియగు భూకాంత కౌగలించిన చేయి
వలసైన కొనగోళ్ళవాడిచేయి
తొలసరంగ భూదాన మొసగుచేయి
మొనసి జలనిధియమ్ము మొనకు దెచ్చిన చేయి
మొనయ నాగేలు ధరియించు చేయి... **(1-334)**

1. కాళాజి = తమ్మపడిగ, తాంబూలాన్ని ఉమ్మివేయటానికి ఉపయుక్తమయ్యే పాత్ర. దీని ఆకృతిని బట్టి దీన్ని బొడ్డుతో పోలుస్తారు.

అంటూ ముక్తి మార్గము చూపే చేతులని శ్రీనివాసుని అభయహస్తాన్ని అన్నమయ్య వర్ణిస్తున్నాడు.

### 4.2.5 ముఖ పద్మం

ముత్తుస్వామి దీక్షితులు స్వామి రూపవర్ణన చేస్తూ మందహాస ముఖాన్ని కింది విధంగా కీర్తించారు.

మందహాస వదనం
స్వచ్ఛంద హృదయ సదనం
సుందర జితమదనం
ముకుందం మధుసూధనం
అరవింద పత్రనయనం
గోవింద ఉరగశయనం
సురబృంద సత్కృతాధ్యయనం
నంద నారాయణం (1)

### 4.2.6 ఆభరణాలు

అలంకారప్రియో విష్ణుః అని నానుడి. స్వామివారి దివ్యమంగళ విగ్రహాన్ని రకరకాల ఆభరణాలతో ఆకర్షణీయంగా అలంకరిస్తారు. స్వామికి అలంకరించిన ఆభరణాలను తిలకించిన వాగ్గేయకారులు భక్తితో వర్ణించారు.

విజయదాసులు

సౌందర్య పురుషన కణ్ణారవ నోడిదెను అనే కీర్తనలో
ఉంగరికై బెరళ కర రథాంగ శంఖ పాణి మంగళాంగియమసణా
ముంగైయద కడగకంకణ బాహు భుజకీర్తి ముంగైయఫణియతిలకా
బంగారదంబర భవదూర పదదల్లి, పొంగెజ్జె సర్వాభరణదింద ఒప్పువా

1. Tirupathi Sri Venkateswara, by S.S. Sastry, Page No. 381

అంటూ స్వామి ఉంగరాలను, శంఖచక్రాలను, కంకణాలను, భుజకీర్తులను, పీతాంబరాన్ని, గజ్జెల వడ్డాణాన్ని ధరించి సర్వాభరణ శోభితంగా వున్నాడని కీర్తిస్తున్నారు.

ఉరగాద్రివాస విఠలదాసులు **జగదాది వంద్యనిగె శరణు**[1] అనే కీర్తనలో శ్రీనివాసుడు మెడలో శ్రీవత్సాన్ని, కౌస్తుభాన్ని, వైజయంతి వనమాలను దాల్చాడు. మొలతాడును యజ్ఞోపవీతాన్ని ధరించాడు. చెవులకు కనకరత్నమణి ఖచితమైన మకరకుండలాలను పెట్టుకున్నాడు. కనకరత్న హారాన్ని మౌక్తిక హారాన్ని, కల్హారపుష్పమాలలను ధరించాడని వర్ణించాడు.

అన్నమయ్య కింది కీర్తనలో స్వామికి అలంకరించిన మాణిక్యాలు, ముత్యాలు, మాలలు, పతకాలు, కిరీటం, శంఖ-చక్రాలు, భుజకీర్తులు, కఠారు, పీతాంబరం మొదలైనవాటిని పేర్కొన్నాడు.

**చూడజూడ మాణిక్యాలు చుక్కలవలెనున్నవి**
**యీడులేని కన్నులవెయిన చంద్రులు**
**కంటి కంటి వాడె వాడె ఘనమైన ముత్యాల**
**కంటి మాలలనే పదకములనవె**
**మింటి పొడవైనట్టి మించు గిరీటంబదె**
**జంటల వెలుగు శంఖచక్రాలవె...**
**పుక్కిట లోకములవె భుజకీర్తులునవె...**
**ముంగై మురాలును నలెమొకఠారునునదె**
**బంగారు నిగ్గుల వన్నె పచ్చ బట్టదె**
**యింగిత మెరిగి వేంకటేశుడిదె కన్నులకు**
**ముంగిటి నిదానమైన మూలభూతమదె - చూడ -(1-183)**
**కంటి గంటి నిలువు చక్కని మేను దండలను**

1. శ్రీ ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవనమత్తు కృతిగళు పుట : 133

నంటు జూపులను జూచే నవ్వుమోము దేవుని
కనకపు బాదములు గజ్జెలు నందెలును
గనపీతాంబరముపై కట్టుకటారి
మొనసి యొడ్డాణపు మొగపుల మొలనూలు
ఒనర నా భీకమల మందార బంధములు
గరము వరదహస్తకటి హస్తములును
సరసనెత్తిన శంఖ చక్ర హస్తములును
ఉరమ్మైపై కౌస్తుభమొప్పుగు హారములు
కట్టిన కంటునరులు ఘన భుజకీర్తులు
కట్టాణి ముత్యాల సింగారనామము
నెట్టన శ్రీ వేంకటేశ నీకు గర్ణపత్రములు
నట్టెశిరసుమీద నమరే కిరీటము[1]

(శేషాచార్యుల వ్రాతప్రతి చూ. అన్నమా. చరిత్ర. పీఠిక పుట : 23)

## 4.2.7 ఆయుధాలు

స్వామివారి పంచాయుధాల్లో ఉరగాద్రివాస విఠలదాసులవారు శంఖ చక్రాలనూ, అన్నమయ్య శంఖ, చక్ర, శార్ఙ్గ, నందకా (కఠారు)లను వర్ణించారు.

ఉరగాద్రివాస విఠల దాసులు శరణ శరణ్య నారాయణ[2] అనే కీర్తనలో
నక్రన హరిసిద చక్రాయుధవెన్న
శత్రు భాదె గళింద రక్షిసుతిరలి
విక్రమ గదెయు ఆశ్రితరు పద్రదు
రాగ్రహ నిగ్రహ మాడలి అనుదిన
ప్రమథభూత పిశాచ ప్రేత భయది

1. తాళ్ళపాక కవుల పదకవితలు భాషా ప్రయోగ విశేషాలు
– డా. వేటూరి ఆనందమూర్తి పుట : 238
2. ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవనమత్తుకృతిగళు పుట : 78

పాంచజన్య శంఖరాజ రక్షసలి అంటూ

మొసలిని చంపిన సుదర్శన చక్రం తన్ను శత్రువులనుండి రక్షిస్తుందనీ, కౌమోదకీగద ఉపద్రవాలను పోగొడుతుందనీ, పాంచజన్యమనే శంఖం ప్రేతాదుల భయాన్ని పరిహరిస్తుందనీ స్వామి ఆయుధాలను ప్రశంసించారు.

అన్నమయ్య కింది కీర్తనలో

చక్రమా హరి చక్రమా
వక్రమైన దనుజుల వక్కలించవో
చుట్టుముట్టి పాతాళము చొచ్చి హిరణ్యాక్షుని
చట్టలు చీరినవో చక్రమా
పట్టిన శ్రీహరిచేత బాయక యీజగములు
వొట్టుకొని కావగదవో వో చక్రమా
పాసుకొని దనుజుల బలకిరీటమణుల సానలు దీరినవో చక్రమా

(1-183)

అని శ్రీనివాసుని చక్రాన్ని వర్ణించిన తీరు అమోఘం.

కోరిమా భుజముల డాగులు మోచుకున్నారము
ధారుణిలోపల మమ్ముదయజూచుగాక
సతతము హరిచేతి శంఖ చక్రములే
గతియై మాపాల నుండి కాచుగాక
అతిరమమైనట్టి అచ్యుతుని ఆయుధాలే
హితువుగ మమ్ము నిట్టే మేలుగాక
కమలాపతి చేతుల గదా పద్మములు
మమకారముతో మమ్ము మన్నించుగాక
సమర విజయమైన శారాది శరములు
తమితోడ మాకు గాపు దండై వుండుగాక
ముంచి శ్రీ వేంకటేశుడు మొలగట్టినకటారు

అంచల మాకెల్లరక్షై అమరు గాక... (2-101)

శ్రీనివాసుని శంఖ చక్రాది ఆయుధాలను వర్ణిస్తూ అవి భక్తులను సదా రక్షిస్తూంటాయని అన్నమయ్య అంటున్నాడు.

ఇలా స్వామి పాదంనుండి శిరస్సు వరకు రూపలావణ్య విలాసాదులను సంకీర్తనకారులు ప్రశంసించారు.

స్వామిని పౌరాణిక పురుషుడిగా చిత్రించిన వైనాన్ని రాబోయే శీర్షికల్లో పరిశీలించడమైంది.

## 4.3 రామాయణ ఘట్టాలు

**యావత్ స్థాస్యంతి గిరయః సరితశ్చమహీతలే!**
**తావత్ రామాయణ కథాలోకేషు ప్రచలిష్యతి!!**

వాల్మీకి మహర్షి గిరులు, నదులు, భూమిపైన వున్నంతకాలం రామాయణ కథ వుంటుందన్నారు. రామాయణ కథా నాయకునికి తిరుమల శ్రీనివాసునికి అభేదం పాటించి వాగ్గేయకారులు కీర్తనల్లో రాముణ్ణి అనేక సందర్భాలలో ప్రస్తావించారు. దశావతారాలను కీర్తించేటప్పుడు మాత్రమే కాక యితర సందర్భాలలో కూడా శ్రీనివాసుని ప్రస్తుతించారు. కన్నడాంధ్ర వాగ్గేయకారులు రామాయణాన్నంతా సంగ్రహంగా కీర్తించడమే గాక పలు రామాయణ సంఘటనలను ఆయా సందర్భాలలో వర్ణించారు. వీటిలో బాలకాండలో యాగ సంరక్షణ, అహల్యా శాప విమోచనం, సీతాకళ్యాణం, వనవాసం, శబరి కథ, వాలివధ, సుగ్రీవ పట్టాభిషేకం, వారధి నిర్మాణం, రావణ సంహారం, విభీషణ పట్టాభిషేకం, ఉత్తరకాండ వంటి ఘట్టాలు ముఖ్యమైనవి.

### 4.3.1 సంకీర్తనల్లో సంగ్రహ రామాయణం

సంస్కృతంలో వాల్మీకి వ్రాసిన రామాయణాన్నంతా తెలిపే క్రింది శ్లోకం ఏకశ్లోక రామాయణంగా ప్రసిద్ధి చెందింది.

శ్లో. అదౌరామ తపోవనాది గమనం హత్వామృగం కాంచనం
వైదేహీహరణం జటాయుమరణం సుగ్రీవ సంభాషణం!
వాలీ నిగ్రహణం సముద్ర తరణం లంకాపురీదాహనం
పశ్చాత్ రావణ కుంభకర్ణహననం ఏతద్ధిరామాయణం!!

రామాయణం ముఖ్యంగా శ్రీరాముని వనవాసంతో ప్రారంభమౌతుందని ఈ శ్లోకం ద్వారా తెలుస్తోంది. ముఖ్య ఘట్టాలుగా బంగారులేడి చావడం, సీతాపహరణం, హనుమంతుడు సముద్రాన్ని దాటడం, లంకాదహనం, రావణ కుంభకర్ణుల సంహరణలు పేర్కొనబడ్డాయి.

కన్నడ కీర్తనకారుల్లో శ్రీపాదరాయులు, పురందరదాసులు, కనకదాసులు, ఉరగాద్రివాస విఠలదాసులు వారి శ్రీనివాస సంకీర్తనల్లో రామాయణ కథను పేర్కొన్నారు.

సాగిబారయ్యా నీ బాగి నమిసువె అనే కీర్తనలో శ్రీపాదరాయులు
త్రేతాయుగది నిన్నమాతె యాజ్ఞేయకొండు
ప్రీతియిందలి వనకె నీపోగలు
అతురది మృగసీతె బేడలు బా డవెసెయలు అదు
లక్ష్మణా ఎందుకూగలు
మత్తాత పోగలు ఇత్తరావణను కరదొయ్యె సతియళ వాత సుత తానె నిసె
నీమున్నా అవపోగ ఉంగుర ఖ్యాతి యిందలి
నీడలద కిన్న తనుమునద
లతిభోగది శిఖెయ శిరోమణి యన్నె కొడలను గ్రహదలి
ఛాతియిందలి అవగె విధాత పదవియ పాలిసిదె జగన్నాథ [1]

వనవాసం, కాంచనమృగం, సీతాపహరణం లాంటి ఘట్టాలను ప్రస్తావించారు. శ్రీరాముని మాటమేరకు సీతజాడ తెలుసుకొన్న

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 2 పుట : 68



NOS-VII

హనుమంతుడు స్వామి ద్వారా బ్రహ్మ పదవిని పొందాడని తెలుస్తుంది.
బణ్ణి సలళవే నిన్న అనే కీర్తనలో పురందరదాసులు

దశరథరామ కౌసల్యానందననాగి
ఋషి విశ్వామిత్రన ధ్వరవ రక్షిసి ఘన
విషకంఠ ధనువఖండిసి జానకియ తందు
త్రిశిర దూషణ ఖరరళిదు విలియనందు
నిశితాస్త్రదింద సంహరిసి సాగరవ బం-
ధిసిరావణ శిరవ - కత్తరిసి రం-
జిసువలంకాపురవ - విభీషణాగె
ఎసెవ పట్టవ కట్టిదలె దేవగరువ (1)

శ్రీరాముడి జననం నుండి రావణ హననం వరకు ప్రస్తావించాడు. ఇందులో యాగసంరక్షణ, శివధనుర్భంగం, ఖరదూషణ రావణాదుల సంహారం, సేతుబంధనం, విభీషణ పట్టాభిషేకం వున్నాయి.

మాడయ్య నిన్న దాసర మేలెకృపగళను అనే కీర్తనలో కనకదాసులు
సీతయను కద్దుఒయ్దవన కొల్లువ భరది!
భూతళద కపిగళను కూడికొండు -
సేతువెయకట్టి శరనిధిదాటి బరలాగ!
భూతగణ సంతతియు నడునడుగు తిరలు!!
చేతనద రావణేశ్వర కుంభకర్ణన!
త్వాతిశయ రక్కసర ఇరిదొరగిసి
మాతు లాలిసి విభీషణగె పట్టవనిత్త!
దాత రఘునాథనె శరణెంబెను!! (2)

రావణ కుంభ కర్ణాదులను చంపి విభీషణునికి పట్టంగట్టిన

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1 పుట : 79
2. ,, ,, సం. 2 పుట : 83

శ్రీరాముడిని శరణు వేడుతున్నట్లు చెప్పాడు. ఇందులో సీతాపహరణం నుండి విభీషణుని పట్టాభిషేకం దాకా వుండే ప్రధాన ఘట్టాలను ప్రస్తావించాడు.

బందునిల్లో శ్రీహరే అనే కీర్తనలో శ్రీ ఉరగాద్రివాస విఠలదాసులు
శరధి బంధిసి సేతు కట్టి కపి
వీరరొడనె ఆరావణ నడగిసి భూ
భార వనిళుహిసి భూమి జెయను తంద అ
సురమర్దన దాశరథి రాఘవ (1)

సముద్రంపైన వంతెన కట్టి రావణాదులను చంపి సీతను తెచ్చిన శ్రీ వేంకటరాముడిని పేర్కొన్నారు.

అన్నమయ్య, చిన తిరుమలాచార్యుల సంకీర్తనల్లో కూడ రామాయణ కథ సంగ్రహంగా పేర్కొనబడింది.

చెప్పితే నాశ్చర్యము చేసిన చేతలితడు
ముప్పిరి మనుజ వేషమున బుట్టెనీతడు
రాముడుదయించె దశరథునకిదమ్ములతో
గామిడైన తాటకిని ఖండించెను
ఆముక యజ్ఞముగాచ హరుని విల్లు విరిచె
ప్రేమమున సీతాదేవి బెండ్లియాడెను
మొదియించె ఖరుని మారీచుని వధియించె
కెడపె వాలిని యాసుగ్రీవుని బెంచె
జలధి బంధించెను సరుగ రావణుని గొట్టె
బడిసే విభీషణుని బట్టముగట్టెను
సీతాదేవితో నయోధ్య సింహాసనం బెక్కె
చేతరించి కుశలవ పుత్రులగాంచె

1. ఉరగాద్రివాస విఠల దాసార్యుల జీవనము కృతులు పుట : 54

శ్రీ తరుణితో గూడ శ్రీ వేంకటేశుడై నిల్చి
కౌతుకమున జగము ఐ కరుణగాంచెను (సం. 11, ఒకటవ నాగము కీర్తన 182)

పై కీర్తనలో అన్నమయ్య శ్రీరామ జననం, తాటకి సంహారం, యాగరక్షణ, శివధనుర్భంగం, సీతాకళ్యాణం, ఖరమారీచ సంహారం, వాలి వధ, సుగ్రీవ పట్టాభిషేకం, వారధి నిర్మాణం, రావణ వధ, విభీషణ పట్టాభిషేకం, సీతా సమేతంగా రాముడు అయోధ్యకు వచ్చి పట్టాభిషిక్తుడవడం, కుశలవ జననం మొదలైన రామాయణ ఘట్టాల్ని పేర్కొన్నాడు.

రామ రామచంద్ర రాఘవా రాజీవలోచన రాఘవా
సౌమిత్రి భరత శత్రుఘ్నులతోడ జయమందు దశరథ రాఘవా
శిరసు కూకటుల రాఘవా చిన్నారి పొన్నారి రాఘవా
గరిమ నావయసున తాటకి జంపిరన కౌసల్య నందన రాఘవా
అరిది యజ్ఞముగాచి రాఘవా మదహరుని విల్లు విరిచిన రాఘవా
సిరులతో జనకుని యింట జానకి జలగి పెండ్లాడిన రాఘవా
మూలము నయోధ్య రాఘవా మాయామృగాంతక రాఘవా
చెలగి చుప్పనాతి గర్వమడచి దైత్యసే నల జంపిన రాఘవా
సొలసి వాలి జంపి రాఘవా దండి సుగ్రీవునేలిన రాఘవా
జలధి బంధించిన రాఘవా లంక సంహరించిన రాఘవా
దేవతలు చూడ రాఘవా దేవేంద్రు రథమెక్కి రాఘవా
రావణాదులను జంపి విభీషణు రాజ్యమేలించిన రాఘవా
శ్రీ వేంకటగిరిమీద నభయములు చెలగి మాకిచ్చిన రాఘవా

చిన తిరుమలాచార్యులు రామాయణంలోని ముఖ్య సంఘటనలతో పాటు శూర్పణఖను ప్రస్తావించాడు. శ్రీరాముడు యుద్ధసమయంలో దేవేంద్రుడు పంపిన రథాన్ని అధిరోహించాడని కూడా తెలిపాడు.

## 4.3.2 యాగ సంరక్షణ

పితుర్వచన నిర్దేశాత్ పితుర్వచన గౌరవాత్
వచనం కౌశికస్యేతి కర్తవ్య మవిశంకయా. బాల. 26 సర్గ 2వ శ్లో.

తండ్రి ఆజ్ఞను శిరసావహించి కౌశికుని మాటను విని తాటకాదుల్ని చంపి రాముడు యాగరక్షణ చేశాడు.

ఇదే విషయాన్ని కన్నడ వాగ్గేయకారులకు ఆచార్యులైన శ్రీ మధ్వులు మహాభారత తాత్పర్య నిర్ణయంలో కూడా తెలిపారు.

**తేనిర్థితో యజ్ఞరిరక్షయైవ**
**కృచ్ఛ్రేణ పిత్రాస్య భయాద్విసృష్టః!**
**జగామ రామః సహలక్ష్మణేన**
**సిద్ధాశ్రమం సిద్ధ జనాభివంద్యః!! అధ్యాయం 4, శ్లో. 5**

శ్రీ ప్రసన్న వేంకటదాసులు మంగళం మకరకుండల [1] అనే కీర్తనలో

యాగపాలాహి అని యాగ సంరక్షణ ఘట్టాన్ని ప్రస్తావించారు.

శ్రీ ఉరగాద్రివాస విఠలదాసులు ఎల్లిగోగువె ఎలో హరియె అనే కీర్తనలో యాగ రక్షణగె నీరక్షకనెనిసి [2] అని

యాగ రక్షకుడిగా స్వామి రామావతారంలో నిలిచాడని తెలిపాడు.

అన్నమయ్య తాటకి సంహారాన్ని, యాగ సంరక్షణ ఘట్టాలను కింది కీర్తనలో ప్రస్తావించాడు.

కొండలంత సనుగుబ్బల రాకాసి
మిండెత గవిశిపై మింగరాగా

1. శ్రీ శ్రీనివాస సంకీర్తనలు పుట : 157
2. ఉరాగాద్రివాస విఠల దాసార్యర జీవనమత్తు కృతిగళు పుట : 51

గుండె పగుల నొక్క కోలనె సరబున
నెండి వేసినట్టి ........ (12-378)

### 4.3.3 అహల్యా శాప విమోచనం

శ్లో. అథో అహల్యాం పతినానిశప్తాం
ప్రదర్షణాదింద్ర కృతాచ్ఛిలీకృతాం!
స్వదర్శనాన్మానుషతాముపేతాం
సుయోజ యామాస సగౌతమేన!!
(మహాభారత తాత్పర్య నిర్ణయం అ. 4, శ్లో. 10)

గౌతముని శాపం వల్ల శిలగా మారిన అహల్య, శ్రీరాముని కృపాయుక్తమైన దర్శనం ద్వారా మనుష్య రూపాన్ని పొందినట్లుగా పై శ్లోకంలో వర్ణించబడింది.

అహల్య శాపఘట్టాన్ని ప్రస్తావిస్తూ శ్రీ పురందర దాసులు నానేను మాడిదెనో అనే కీర్తనలో

కరుణ దిండలి ఋషిపత్నియ శాపవ
పరిహరిసిదె యల్లవో - రంగయ్య [1]

కరుణతో ఋషి పత్నియైన అహల్య శాపాన్ని పరిహరించాడని శ్రీనివాసుని వర్ణిస్తున్నారు.

వీరే నిన్ననే నంబిదే నీరజ నయన అనే మరో కీర్తనలో
గౌతమ మునియ శాపదలి అహల్యెయు
పథదొళు శిలెయాగి మలగిరలు
పతిత పావన నిన్న పాదసోకె సతియాగి
అతిశయది భకుతరను కాయ్దునెంబోదు కేళి [2]

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 55
2. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 93

- ముని శాపం వల్ల శిలగా పరుండిన అహల్యను పతిత పావనమైన శ్రీనివాస పాదం పునీతం చేసిందని పేర్కొంటున్నారు.

ఎల్లిగోగువె ఎలో హరియె అనే కీర్తనలో శ్రీ ఉరగాద్రివాస విఠలదాసులు

**శిలెయమెట్టి ముని సతియరనుద్ధరిసి** [1]

అంటూ అహల్య శాపవిమోచన ప్రస్తావన చేశారు.

అన్నమయ్య చాలా కీర్తనల్లో అహల్యా శాప విమోచనాన్ని ప్రస్తావించారు.

యిరవైన రాతికి బ్రాణమిచ్చితివి (2-29)
తొల్లి శిలను బడతి గావించిన రామ (9-201)
అలరగ తానొక రాజట పావన నహల్యా శాపము మాన్పెనట (10-277)

ధరనహల్య పాలిన దశరథరామ (9-11)
గౌతముని నార్య పాలిటి కామధేను వితడు (10-147)

అహల్యా శాప విమోచన తరువాతే శ్రీరాముడు మిథిలకు వచ్చి సీతను పరిణయమాడాడు.

## 4.3.4 సీతాకళ్యాణం

**అథోకరాభ్యాం ప్రతిగృహ్యామాలా**
**మమ్లాన పద్మాం జలజాయతాక్షీ!**
**ఉపేత్యమందం లలితైః పదైస్తాం**
**తదంస ఆసజ్యచ పాశ్యతో భవత్!!** (మ.భా.తా.ని. అ 4, శ్లో. 28)

1. ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవనమత్తు కృతిగళు పుట : 50

జలజాయతాక్షి సీతాదేవి వరమాలతో మెల్లగా నడుస్తూ శ్రీరాముణ్ణి వరించిందని పై శ్లోక భావం.

శ్రీ పురందర దాసులు శోభాన శోభనవెనమ్మ అనే కీర్తనలో

**జనకన మనె యల్లి రాజాధి రాజరు**
**ఎణికె ఇల్లదె బందిరలాగి**
**సనకాది వంద్యనకండు సంతోషది**
**జనకజెమాలెయ హాకిద రామగె** [1]

జనక మహారాజు సభకు ఎందరో రాజాధి రాజులు విచ్చేస్తే అందులో సనకాది వంద్యుడైన శ్రీరాముడికే సీతాదేవి స్వయంవరమాలను వేసిందని అంటున్నారు.

ప్రసన్న వేంకటదాసులు **మంగళ మహిమగె** అనే కీర్తనలో **త్రయంత్రక ధనుహర సీతావర** [2] శివధనుర్భంగ ఘట్టాన్ని ప్రస్తావించారు.

ఉరగాద్రివాస విఠల దాసులు ఎల్లి గోగువె ఎలో హరియె అనే కీర్తనలో **బిల్లనెత్తి వరిసిదె సీతెయం** [3] విల్లును ఎత్తి సీతను వరించాడని పేర్కొంటున్నాడు.

అన్నమయ్య దేవ దేవం భజే దివ్య ప్రభావం అనే సంస్కృత కీర్తనలో **శంకరార్జిత జనక చాపదళనం** (1-314) అని మరో తెలుగు కీర్తనలో సెలవిల్లు విరిచిన సీతారామ (9-11) అని

సీతా కళ్యాణ ఘట్టంలో అతి ముఖ్యమైన శివధనుర్భంగాన్ని ప్రస్తావించాడు. హరువిల్లు విరిచిన తరువాత జనకుడు శ్రీరామునికి కన్యాదానం చేశాడు. సీతారాము కళ్యాణాన్ని ఒక చక్కటి వ్యాఖ్యాతగా అన్నమయ్య వర్ణించాడు.

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 103
2. శ్రీనివాస సంకీర్తనలు పుట : 149
3. ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవనమత్తు కృతిగళు పుట : 51

సిగ్గరి పెండ్లికూతుర సీతమ్మ
దగ్గరి సింగార బొమ్మ తలవంచకమ్మా
అల్లనాడే రాఘవుడు విరిచెను
మళ్ళీ నేడే పెండ్లాడి విడవోవిన్ను
మెల్లగా జనకుడు నిన్నిచ్చేనట పీదె
వెళ్ళివిరి నీ మాట వినవమ్మా
అదే పెండ్లి తెర యెత్తిరండనే వసిష్ఠుడుండి
చదివి మంత్రాలు సేస చల్లవమ్మా
మొదల రాముని కంటె ముంచి తలంబ్రాలు వోసి
సుదతి యూతని మోము చూడవమ్మా
కంకణ దారాలు గట్టి కాలు తొక్కితివి మీరు
పొంకాన బువ్వమంతలో పొత్తులనమ్మా
వుంకాన విలిలిపాటు నుండి శ్రీవేంకటగిరి
తెంకుల నిన్నుగూడా తిరమాయనమ్మా (32-46)

సీతారామ కళ్యాణంలో తెలుగువారి ఆచారాలను అన్నమయ్య పేర్కొన్నాడు. అన్నమయ్య తెలుగువాడు కావడమే దానికి ప్రధాన కారణంగా భావించవచ్చు.

4.[illegible] వనవాసం

సీతారాముల వివాహానంతరం కైకేయికి శ్రీరాముడిపట్ల వున్న ప్రేమ, అభిమానం తగ్గి తన కుమారుడైన భరతుడే రాజు కావాలన్న ఆకాంక్షతో వరపు కోరికలు కోరింది.

శ్లో. స్మరరాజన్ పురావృత్తం తస్మిన్ దైవాసురే రణే
అత్ర చాచ్యావయచ్ఛత్రుః తవ జీవితమంతరా!
తత్ర చాపి మయా దేవ యత్ త్వం సముభిరక్షితః!


NOS-VIII

జాగ్రత్యా ఇమిత మానాయాః తతోమే ప్రాదదావరౌ॥
(వాల్మీకి రామాయణం 2/11 సర్గ/19, 20 శ్లో.)

దేవాసుర రణంలో దశరథుడికి కైకేయి సహాయం చేసి విజయాన్ని చేకూర్చి, భర్తద్వారా వరాలను పొందిందని భావం. ఈ కైకేయి మంథరద్వారా ప్రేరితురాలయింది. రామాయణంలోని పాత్రల స్వరూపాదులను తెలియజేస్తూ శ్రీ మధ్వాచార్యులు తమ మహాభారత తాత్పర్య నిర్ణయంలో మంథర అలక్ష్మి అవతారమని, కైకేయిలో నిక్రృతి అనే రాక్షసి ఆవేశం వుందని తెలిపారు.

శ్రీ ఉరగాద్రివాస విఠలదాసులు ఆరిగె ఆరాగరయ్యా అనే కీర్తనలో సతియింద దశరథపతియు సుతననట్టి

గతికాణదె తానె నొందనో [1] కైకేయి మాట విని శ్రీరాముడిని వనాలకు పంపిన దశరథుని గతి ఏమైందో తెలుసుకదా అని వాపోయాడు.

వనంలో తిరిగే రాముడిని ప్రస్తావిస్తూ శ్రీ పురందర దాసులు ఏనబేడలి అనే కీర్తనలో అరణ్యా తిరుగువన [2] అంటూ చెప్పాన్నాడు.

ఇదేవిధంగా శ్రీ ఉరగాద్రివాస విఠలదాసులు కూడ ఎల్లిగోగువె ఎలో హరియె అనే కీర్తనలో వనవనగళచరిసువ [3] అని కీర్తించాడు.

అన్నమయ్య మాతృపక్షి సేతివనాయబ జడశైక [illegible] విడచి ముడద్యులకోగ [illegible] అని కైకేయి మాత్రుత్న [illegible] సూచించాడు.

శ్రీ రాముడు వనవాస [illegible] యంలో ఖర [illegible] సంహరించి మునులను రక్షించాడో [illegible] అన్నమా [illegible]

1. ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవనమత్తు కృతిగళు పుట : [illegible]
2. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 2, పుట : 94
3. ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవనమత్తు కృతిగళు పుట : [illegible]

గురుమౌనులను గాచే కోదండరామా (9-11) అని పేర్కొన్నాడు. సీతను మింగబోయిన శూర్పణఖ మీద అన్నమయ్య పలుచోట్ల చుప్పనాతి, కుటిలగా అని తన కోపాన్ని ప్రకటించాడు.

సేరవచ్చిన యింతి సెవులు ముక్కుగోసి (12-378)
సుప్పనాతి శిక్షించి
కుటిల శూర్పణఖ ముక్కున... (11-1-225)
చెలగి చుప్పనాతి గర్వమడచి... (1-392)
ముచ్చటాడి చుప్పనాతి ముక్కుగోసిన (10-281)
సారిది ముక్కు జెవులు చుప్పనాతిని గోసె (11-1-284)

## 4.3.6 శబరి కథ

శబరి రామభక్తురాలు. రామదర్శనంకోసం ఈమె నిరీక్షించింది. ఈ కథ వాల్మీకి రామాయణం అరణ్యకాండ 74వ సర్గలో వుంది.

శ్లో. అద్యమే సఫలం జన్మ స్వర్గశ్చైవ భవిష్యతి!
త్వయి దేవవరే రామః పూజితే పురుషర్ష భ!!

శ్రీరాముని దర్శించిన శబరి జన్మ సాఫల్యాన్ని పొందింది.

మహాభారత తాత్పర్య నిర్ణయంలోని 5వ అధ్యాయంలో శబరి పూర్వజన్మ వృత్తాంతం పేర్కొనబడింది.

శ్లో. దుష్టవ్రతమేవ శబరీ పరమం హరించ
జ్ఞాత్వా వివేశ దహనం పురతోస్యతస్యై!
ప్రాదాత్ స్వలోక మిమమేవ వహి సాప్రతీక్ష్య
ప్రార్థ్యం మతంగ వచనేన వనేత్ర సాభూత్!! 44

శ్లో. శాపాద్వరాప్స సమేవహితాం విమోచ్య
శచ్యాకృతాత్ పతి పురస్త్వతి దర్పహేతో!

గత్వా దదర్శ పవనాత్మజ మృశ్యమూకే
సహ్యైక ఏనమవ గచ్ఛతి సమ్యగీశం!! 45

శబరి ఒక అప్సరస, శాపవశాత్తు జన్మించి మాతంగముని ఆశ్రయం వల్ల శ్రీరామ దర్శన భాగ్యాన్ని పొందింది.

ఉరగాద్రివాస విఠలదాసులు, అన్నమయ్య తమ కీర్తనల్లో రామభక్తురాలైన శబరి ప్రస్తావన చేశారు.

ఉరగాద్రివాస విఠలదాసులు శబరిని ప్రస్తావిస్తూ మునియువరే కృష్ణా అనే కీర్తనలో **ఎంజలాసగె పోతు శబరియ పొరెదె** (1) అంటూ శబరి ఎంగిలికై ఆశపడి ఆమెను చేరాడని భక్తవరదుడైన శ్రీనివాసుని కీర్తిస్తున్నారు.

శ్రీ గురు జగన్నాథ దాసులు యాకెనిన్న మనకె బారెనో శ్రీ వేంకటేశ అనే కీర్తనలో నాచిక్కిల్ల దెంజల్లహణ్ణు యాచిసి తిందవ్వల్లో (2) అంటూ సిగ్గు విడిచి, యాచించి శబరి ఎంగిలి పండ్లను తిన్నాడని, అదే కీర్తనలో

వనది బందాన బోరె బన దల్లియ బరియంజాలు

తినిసిద శెరనాతిని సల్లలవో హే వెంకటేశా(3)

ఆమె స్వామికి రేగు పండ్లను తినిపించినట్లుగా తాను తినిపించలేక పోయానని వాపోయాడు.

అన్నమయ్య సంకీర్తనల్లో శ్రీరాముడు శబరి ఎంగిలి చవిమాసిన వైనం ప్రస్తావించాడు.

నీవు బోయదాని యెంగిలి దిన్నది చెప్పుమా (2-23)

1. ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవనమత్తు కృతిగళు పుట : 50
2. శ్రీగురుజగన్నాథ దాసర కృతిగళు పుట : 206
3. శ్రీగురుజగన్నాథ దాసర కృతిగళు పుట : 206

సారపు శబరి విందు చవిగొన్నట్టు (2-60)
ఆహా శబరి యెంగిలారగించి తనుమాట (10-89)

వృద్ధురాలు, వనవాసి అయిన శబరి భక్తి అన్నమయ్య దృష్టిని బాగా ఆకర్షించింది. అందుకే

మున్నీట శబరి నీ ముమ్మనుమరాలా? (2-25)

పరమాత్ముని దర్శనం పొంది మోక్షాన్ని పొందిన శబరి స్వామికి ముని మనుమరాలా అని ప్రశ్నిస్తున్నాడు.

శ్రీరామలక్ష్మణులకు శబరి దిశాదర్శనం చేయడం వల్లే సుగ్రీవ సమాగమం అవుతుంది.

## 4.3.7 వాలి వధ, సుగ్రీవ పట్టాభిషేకం

అమోఘ సూర్య సంకాశా నిశితాశరాః మమైతే!
తస్మిన్వాలిని దుర్వృత్తే నిపతిష్యందే గితాః!!
యావత్తం నహి పశ్యేయం తవ భార్యా పరిహారిణం!
తావచ్చ జీవేత్పాపాత్మా వాలీ చారిత్రదూషకః (4-10-32, 33)

సూర్య సన్నిభములైన రాముని శరములు వేగంతో పోయి వాలిపై పడనంతవరకే, చారిత్రక దూషకుడైన వాలి జీవించివుండగలడని శ్రీరాముడు సుగ్రీవునితో చెప్పినట్లు పై రామాయణ శ్లోకార్థం.

శ్రీరాముడు సుగ్రీనికిచ్చిన మాట ప్రకారమే వాలిని చంపాడు. పురందరదాసులు, అన్నమయ్య తమ సంకీర్తనల్లో వాలి వధ, సుగ్రీవ పట్టాభిషేక అంశాల్ని ప్రస్తావించారు. శ్రీ పురందరదాసులు నీనొలిద రేనాహుదు - శ్రీహరియే అనే కీర్తనలో

వాలి బల్లిద వానరరిగె - శ్రీహరిగె
నీమునిదు ఎచ్చువనకొందె!

మేలెకిష్కింధెయపురద సుగ్రీవన
వాలియ పట్టదల్లిట్టె [1] అంటూ

శ్రీహరి తన రామావతారంలో వాలిని చంపి సుగ్రీవుని కిష్కిందాధిపతిగా పట్టం కట్టాడని, స్వామి తాను అనుకొన్నదేదైనా నెరవేర్చగలడని ఉదహరిస్తూ శ్రీనివాసుని కీర్తించాడు.

అన్నమయ్య కూడా చాలా చోట్ల సుగ్రీవుణ్ణి ప్రస్తావించాడు. మచ్చుకు చెలిమి సుగ్రీవునితోడు చేసిన రావూ (9-20) అల సుగ్రీవునేలిన అయోధ్యరామా(9-11) అంతేకాక సుగ్రీవుని భార్య రుమను తోడనె సుగ్రీవుని కొలువబెట్టి యాతని కొమ్మనిప్పించె (10-141) అంటూ ప్రస్తావించాడు.

## 4.3.8 వారధి నిర్మాణం

వాలి వధ తరువాత వచ్చే ముఖ్య ఘట్టం వారధి కట్టడం. అసాధ్యమైన పనికూడా భక్తి ద్వారా సాధ్యంకావడం వల్ల పలుచోట్ల ఈ సేతుబంధన ప్రస్తావనలు కనిపిస్తాయి.

శ్లో. బధ్వోదధౌ రఘుపతి ద్వివిధాద్రికోట్యైః
సేతుం కపీంద్ర కరకంపిత భూరుహాంగైః!
సుగ్రీవ నీలహనుమత్ప్రముఖైరనేకైః
లంకాం విభీషణ దృశావిశదాశు దగ్దామ్!! (మ.భా.తా.ని. అధ్య. 8 శ్లో. 15)

రకరకాల పర్వతాల రాళ్ళతో సుగ్రీవాదులు సేతువు నిర్మించారని భావం.

ఈ వారధి నిర్మాణానికి ప్రేరణనిచ్చినవాడు శ్రీరాముడు. ఆ స్వామిని స్తుతిస్తూ శ్రీ పురందరదాసులు ఏళయ్యా బెళగాయితు అనే కీర్తనలో సాధిసుత శరధియలి సేతువెయకట్టేళు[2] అంటాడు. సాగరంపైన

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 95
2. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 49

సేతు నిర్మాణం చేయవలసిన అవసరం వుందని త్వరగా మేలుకొమ్మని దాసులు అన్నారు.

శ్రీ ఉరగాద్రివాస విఠలదాసులు ఎల్లిగోగువె ఎలో హరియె అనే కీర్తనలో సాగరకె సేతు కట్టువ[1] అంటూ వంతెన కట్టవలసిన పని వుందని ఎక్కడికీ వెళ్ళవద్దని వేడుతున్నారు.

అన్నమయ్య - శరధింబంధన రామా సవనరక్షక రామా

(ఆ.రేకు సం. 32వా. 10)

జలధి బంధించిన సౌమిత్రిరామ (9-11)

అంటూ పై ప్రస్తావనలు చేశారు.

### 4.3.9 రావణ సంహారం

శ్లో. కృత్తానితాని పునరేవ సముత్థితాని
దృష్ట్వావరాచ్చుత ధృతేర్హృదయం బిభేద!
బాణేన వజ్రసదృశేన సభిన్నహృత్కో
రక్తం వమన్ న్యపతదాశు మహావిమానాత్!!

(మ.భా.తా.ని.అ. 8, శ్లో. 210)

తిరుగులేని శ్రీరామబాణం వజ్రసదృశమైన రావణ హృదయాన్ని భేదించగా, ఆ లంకాధిపతి రక్తం కారుస్తూ నేలకొరిగాడు అని పై శ్లోకానికి అర్థం.

ఈ విషయాలను ప్రస్తావిస్తూ శ్రీ పురందరదాసులు సకల దురితగళ అనే కీర్తనలో

దశశిరనను కుట్టి శశిముఖియళతంద్యోవేంకటేశ[2]

1. ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవనమత్తు కృతిగళు ఫుట : 51
2. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 71

దశముఖుడైన రావణుని చంపిన వెంకటేశుని కొనియాడుతున్నారు.

శ్రీ కనకదాసులు పరమ పురుష హరిగోవింద అనే కీర్తనలో త్రినయన నొలిసిద రావణ ననురణాంగణ దొళగొరసిదె గోవింద[1] - రావణ వధను ప్రస్తావించారు.

కలుష రావణ భయంకర రామా (అ.రేకు. సం. 327, వా. 10)

అరిరావణాంతక - ఆదిత్యకుల రామా (9-11) అంటూ

లంకాధిపతి వధను అన్నమయ్య పరోక్షంగా పేర్కొన్నాడు.

పెద తిరుమలాచార్యులు కింది కీర్తనలో శ్రీరామరావణ యుద్ధాన్ని కళ్ళకు కట్టినట్లు వర్ణించారు.

అనుచు రావణ సేనలటు భ్రమయుచువేగ
ఇనకుల చంద్ర నేడిదిగో నీమహిమ...
దద దద దద దద దశరథ తనయా
కదిశితి కక కక కావ వతె
అదె వచ్చె బాణాలు హానాథ హానాథ
పద పద పద పద పారదోవ పుంజలు..
తెతె తెత్తె తెతె తెత్తె తెరువేది లంకకు
తత తత్త తలయుని దాగుదుటు
గతియైన శ్రీ వేంకటగిరి రఘునాథ
సతతమై మహిమాంక నేలి జయజయమనికను

రాముడు రావణుని సంహరించిన తరువాత లంకాధిపతిగా విభీషణునికి పట్టంగట్టాడు. ఈ విషయాన్ని కూడా అక్కడక్కడా వాగ్గేయకారులు పేర్కొన్నారు.

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 2, పుట : 91

## 4.3.10 విభీషణ పట్టాభిషేకం

రామరావణ యుద్ధం కంటె ముందే శ్రీరాముడు విభీషణునికి రాజ్యాభిషేకం చేస్తానని వాగ్దానం చేస్తాడు. రావణ సంహారం తర్వాత అతడు అధికారికంగా రాజవుతాడు.

శ్రీ పురందరదాసులు అందింద నిన్న నెరనంబిదెనో కృష్ణ అనే కీర్తనలో

**ఛలబేడ రామన లలనెయ బిడుయెందు**
**తలె హత్తరవాగె పేళలు తమ్మన**
**బళసి హోరడి సలవ నిన్న మొరహోగె**
**సవిభీషణగె లంగెయ నిత్తుదకె.**(1)

-శ్రీరాముడి భార్యను ఎత్తుకురావడం తప్పన్న విభీషణుని రావణుడు అవమానిస్తే, ఆ విభీషణునికి లంకారాజ్యమిచ్చాడని అంటున్నారు. శ్రీ ఉరగాద్రివాస విఠల దాసులు అరిగె ఆరాగరయ్య అనే కీర్తనలో

**భ్రాత రావణన సహజాత విభీషణనని-**
**ర్భీతన మాడి కాయ్దవరారయ్య**(2)

విభీషణునికి రావణ భయాన్ని తొలగించి కాపాడడాన్ని పరోక్షంగా పై చరణంలో పేర్కొన్నాడు.

**లంకావిశోషణం లాలిత విభీషణం (1-314)**
**శ్రీమంతుడైన నిలిచె శ్రీ వేంకటాద్రిమీద**
**కామించె విభీషణులంకకు బట్టముగట్టె (11-224)**
**వెడ రావణుని జంపి విభీషణుని గాచె**

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 92
2. ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవనమత్తు కృతిగళు పుట : 70

చెడిముడి పడక నీచె శార్ఙ్గము (9-145)

అంటూ అన్నమయ్య విభీషణుని కాపాడడాన్ని అతడికి పట్టం కట్టడాన్ని ప్రస్తావించాడు.

### 4.3.11 ఉత్తరకాండ

శ్రీరాముడు లంకనుండి తిరిగివచ్చి పట్టాభిషిక్తుడైన తరువాత నడిచేభాగం రామాయణంలోని ఉత్తరకాండ. అన్నమయ్య మగువకై **పోరాడువారి విరక్తుడును** (1-74) అంటూ సీతాపరిత్యక్తుడైన శ్రీరాముడిని విరక్తుడన్న శబ్దం ద్వారా సూచించాడు.

**సుతకుశలవ ప్రియ సుగుణ రామా** (9-11)

అంటూ కుశలవులను పేర్కొన్నాడు.

రామాయణంలోని ప్రధాన ఘట్టాలు కన్నడాంధ్ర వాగ్గేయకారుల సంకీర్తనల్లో చాలావరకు చోటుచేసుకున్నాయి.

## 4.4 భాగవత పాత్రలు

భాగవతుల జీవిత చరిత్రల సమాహారమే శ్రీమద్భాగవతం. వాగ్గేయకారులందరికీ భాగవతులే ఆదర్శాలు. వారి సంకీర్తనల్లో సందర్భానుసారం భాగవతంలోని పలు పాత్రలను ఉటంకించడం ద్వారా వీరు సులభంగా పాఠకుల మనస్సులోకి చొరబడగలిగారు. ఈ కన్నడాంధ్ర వాగ్గేయకారుల సంకీర్తనల్లో ప్రసక్తమైన భాగవతంలోని పాత్రలను మానవీకరించబడ్డ పాత్రలు, సహజ పాత్రలుగా వింగడించి పరిశీలించడమైంది.

### 4.4.1 మానవీకరించబడ్డ పాత్రలు

భాగవతంలో మానవులే కాక అనేక ప్రాణులు ప్రస్తావించబడ్డాయి. అందులో శాపగ్రస్తులై భూలోకంలో జీవించే గజమకరాదులేకాక

గోవర్ధనగిరి వంటి పర్వతాల ప్రస్తావనలు కూడా కనిపిస్తాయి. వీటిని జడ పదార్థాలు, తిర్యక్కులు అనే శీర్షికల కింద పరిశీలించడమైంది.

## అ) జడ పదార్థాలు - గోవర్ధనగిరి

భాగవతంలో పర్వత పూజ ప్రసంగం వస్తుంది. ఇంద్రుని గర్వాన్ని అణచడం అన్నది ముఖ్య కారణమైతే పర్యావరణ రక్షణ అనేది మరో కారణమని శాస్త్రవేత్తలు ఈనాడు అంటున్నారు.

నందాదులు చేసే ఇంద్రయాగం కంటె అక్కడ పర్వతానికి, బ్రాహ్మణులకు, గోవులకు పూజ చేయడం మేలని కృష్ణుడు అంటాడు. గోపకులు అక్కడి శైలానికి పూజలు చేస్తారు. కోపించిన ఇంద్రుడు రాళ్ళవానను కురిపిస్తాడు. శ్రీకృష్ణుడు గోవర్ధనగిరిని ఎత్తి అందరినీ కాపాడుతాడు. ఏడు దినాలు రాళ్ళవాన కురిసినా వాళ్ళు ఒక్కింతకూడా చలించకపోవడంతో శ్రీకృష్ణుని క్షమించమని ఇంద్రుడు శరణు వేడుతాడు.

శ్రీ పురందరదాసులు **బణ్ణిసలళవే నిన్న వెంకటరన్న** - అనే కీర్తనలో

**గోవళనాగి గోవర్ధనగిరి యెత్తి** (1) అంటూ

గోవుల్ను కాపాడడానికి గోవర్ధనగిరిని ఎత్తాడని అంటున్నారు.

వీరే **మంగళం జయమంగళం** అనే కీర్తనలో

శక్రన గర్వాపహారవమాడిద (2) అని

ఇంద్రుని గర్వాన్ని తొలగించాడని గోవర్ధనగిరిని ఎత్తి చూపాడని పేర్కొంటున్నారు.

అన్నమయ్య కినిసి గోవర్ధనగిరి వెల్లగించిన

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 79
2. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 102

యినుము వంటి చేతులివియపో (1-166) అనే కీర్తనలో స్వామి చేతుల ఘనతను కొనియాడుతూ గోవర్ధనగిరిని ప్రస్తావించారు.

కొండ వెత్తినట్టి గుణమున దిరుమల
కొండమీద నీకు గూచుండవలసె (1-277) అని అన్నమయ్య వాపోయాడు.

ఇంట్లో పిల్లవాడు తప్పుచేస్తే ఎత్తైన స్థలంలో కూర్చోపెట్టడం చూస్తూంటాము అమాంతం కొండనే ఎత్తి అల్లరి చేసే ఈ అల్లరి పిల్లవాణ్ణే కొండమీదనే కోర్చోపెట్టడం సబబేనేమో. అన్నమయ్య అందుకే స్వామి తిరుమల కొండపైన వుండడం సమంజసమని చమత్కారంగా అంటున్నాడు.

## ఆ) తిర్యక్కులు

పశు పక్ష్యాదులు తిర్యక్ జీవులు. వాటి లక్షణాలను బట్టి విభజనలున్నాయి. వాటిలో క్షీరదాలు, సరీసృపాలు ముఖ్యమైనవి. వాటి ప్రస్తావనలు కన్నడాంధ్ర సంకీర్తనల్లో కనిపిస్తాయి.

### క) క్షీరదాలు - గజేంద్రుడు

వెన్నెముక వుండే ప్రాణులు క్షీరదాలు. వీటిలో ఒకటైన గజేంద్రుడి ప్రస్తావన కనిపిస్తోంది. ఈ గజేంద్రుడు పూర్వ జన్మంలో ఇంద్రద్యుమ్నుడనే ద్రావిడాధీశుడు. అగస్త్యుడు ఇతడి దగ్గరకు రాగా, ఇతడు లేవలేక పోవడంచేత గజం కమ్మని శపిస్తాడు. ఒకరోజు దీని ఆశ్రయంలో వున్న ఏనుగులతో కలిసి దాహం తీర్చుకోవడం కోసం ఒక కొలనులో ప్రవేశించడం జరుగుతుంది. నీటిలో వుండే మొసలి గజేంద్రుడి కాలును పట్టుకొంటుంది. అనేక సంవత్సరాలు పోరాడినా లాభంలేక చివరికి శ్రీహరిని శరణుకోరి గజేంద్రుడు రక్షింపబడతాడు.

శ్రీ ఉరగాద్రివాస విఠలదాసులు ఆరిగె ఆరాగరయ్య అనే కీర్తనలో

బంధుగళిరె గజరాజనక్రవు
బందుబాధిసె బంధ బందు హరిసిదర్యారో
అందు ఇందు ఎందనిమిత్త బంధునీ
బంధువల్లవె ఎల్లరు బంధకరయ్య[1] అని మొసలికి చిక్కిన గజేంద్రుణ్ణి వర్ణిస్తున్నారు. గజేంద్రుడితో పాటు ఎంతమంది బంధువులున్నా అతడ్ని ఎవరూ కాపాడలేక పోయారని, అనిమిత్త బంధువైన స్వామి మాత్రమే రక్షించగలిగాడని స్తుతిస్తున్నారు.

ఈ దాసులే భయకృద్భయనాశన అనే మరో కీర్తనలో
ఆకరి మకరి పిడియలు బంద పరియేను
నిఖిళ ఖళకులవైరి శ్రీహరి సిరిగె హేళద్దేను
భకుత నార్తధ్వనియ కేళి బందెయా ఎను [2]

భక్తుడైన గజేంద్రుని ఆర్తనాదాన్ని విని సిరికి కూడా చెప్పకుండా వచ్చాడని పేర్కొన్నాడు.

అన్నమయ్య కరిరాజు గాచిన కరుణానిధివి నీవు (1-140) కరివరద (1-267) అని గజేంద్ర రక్షణను ప్రస్తావించాడు.

## గ) సరీసృపాలు

ఇవి ప్రాకుడు జంతువులు. పాము, బల్లి, మొసలి మొదలైనవి. వీటిలో సర్పం, మకరాలు ప్రస్తావించబడ్డాయి.

## A) సర్పం-కాళీయుడు

కద్రువ కుమారుడు. ఇతడొక సర్పం. గరుడునికి భయపడి

1. ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవనమత్తు కృతిగళు పుట : 102
2. ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవనమత్తు కృతిగళు పుట : 74

కాళిందిమడుగులోకి వచ్చి నివాసమేర్పరచుకొంటాడు. అందులోని జలమంతా విషపూరితమౌతుంది. కృష్ణుడు ఆ మడుగులో దిగి దానిపై చిందులు త్రొక్కుతాడు. కాళీయుని భార్యలు తమ భర్తను రక్షింపమని వేడితే చంపకుండా పాతాళానికి పొమ్మని పంపుతాడు.

శ్రీ పురందరదాసులు **బణ్ణి సలళవే నిన్న వెంకటరన్న** అనే కీర్తనలో **పన్నగన పడెయమెట్టె** (1) పాము పడగపై కొట్టిన స్వామిని కీర్తించాడు. వీరే **తూగిరె రంగన తూగిరె కృష్ణన** అనే కీర్తనలో

**పాసువ మడువినొళ్ కాళియన తుళిదిట్ట**
**దోష విదూరన తూగిరె** (2)

కాళిందిమడుగులో కాళీయుని వంచి పట్టిన దోష దూరుడైన స్వామికి లాలి పాడుతున్నారు.

## B) మొసలి - హూహూ

గజేంద్రుడిని మడుగులో పట్టిన మొసలి ఇది. దేవలునిచే శపించబడ్డ హూహూ పేరుగల గంధర్వుడు మొసలిగా మారి మడుగులో నివసిస్తూండేవాడు. గజేంద్రుడిని పట్టి శ్రీహరివల్ల శాపవిముక్తుడైనాడు.

శ్రీపురందర దాసులు **మంగళం జయమంగళం** అనే కీర్తనలో.

**నక్రన గెలిద పరాక్రమిగె** (3) అంటూ మొసలిని చంపిన వీరునికి మంగళం అంటూ ప్రస్తావించారు.

## 4.4.2 సహజ పాత్రలు

పైన పరిశీలించబడిన మానవీకరించబడ్డ పాత్రలేకాక సహజ పాత్రలు

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 79
2. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 104
3. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 79

ఎన్నో కనిపిస్తాయి. అందులో 29 పాత్రల ప్రస్తావనలు లభించిన వాగ్గేయకారుల కీర్తనల్లో ప్రసక్తమయ్యాయి. వీటిని పురుష, స్త్రీ పాత్రలుగా వర్గీకరించి పరిశీలించడమైంది.

## అ) పురుష పాత్రలు

భాగవతంలోని 16మంది పురుషుల ప్రస్తావనలు యిందులో కనిపిస్తాయి. వారిలో పురవాసులు, ఆశ్రమవాసులున్నారు. మానవులు, దానవులున్నారు. రాజులు, సేవకులున్నారు. ముందుగా దుష్ట, శిష్ట పాత్రలుగా వర్గీకరించి వాటిని పరిశీలించడమైంది.

## క) దుష్ట పాత్రలు

భగవంతుడు భగవద్గీతలో వినాశాయచ దుష్కృతాం, సంభవామి యుగే యుగే అంటాడు. ఈ దుష్టులలో రాజులున్నారు, వారి ఆజ్ఞను పాలించే సేవకులు కూడా వున్నారు.

## A) రాజులు

శ్రీనివాస సంకీర్తనల్లో ప్రసక్తమైన రాజపాత్రలు రెండు. కంస, శిశుపాల పాత్రలు. ఒకరు శ్రీకృష్ణునికి మామ, మరొకరు మరిది. మేనమామ కంసుడు మధురకు రాజైతే, శిశుపాలుడు చేది దేశపు రాజు.

### i) కంసుడు

కంసుడు ఉగ్రసేనుని క్షేత్రజ కుమారుడు. ఇతడు ఉగ్రసేనుని భార్యకు, మాయచే ఉగ్రసేనుని రూపంలో వున్న ద్రవిళుడనే దానవుడికి జన్మించినవాడు. వంచించబడిన ఉగ్రసేనుని భార్య కోపంతో ద్రవిళుడి వలన పుట్టిన కంసుడు హరివంశంలో పుట్టినవాని చేతిలో చావగలడని శపిస్తుంది. అదేవిధంగా శ్రీకృష్ణునిచేతిలో కంసుడు చస్తాడు.

పురందరదాసులు కంసుని సంహరించిన కృష్ణుని

మాతులాంతక [1]

కంసన మడుహిద్యో వెంకటేశ [2]

మావ - మల్లర కొందు - అని

కొనియాడాడు. మామగా, మాతులుడిగా, కంసుడిని నామమాత్ర ప్రస్తావనలు చేశారు.

## ii) శిశుపాలుడు

శిశుపాలుడు దమఘోష, సాత్వతిల కుమారుడు, శ్రీకృష్ణుని వంజేది. హిరణ్య కశిపుడి అంశగా ఇతడు శ్రీకృష్ణుని చేతిలో సంహరించబడతాడని సాత్వతి తెలిసికొని పుత్రభిక్షను యాచిస్తుంది. శ్రీకృష్ణుడు అపరాధ శతాన్ని సహిస్తానంటాడు. నూరు తప్పుల తరువాత చక్రంతో శిశుపాలుడి తలను ఛేదిస్తాడు.

శ్రీ ఉరగాద్రివాస విఠలదాసులు బందు నిల్లో శ్రీహరే - అనే కీర్తనలో

శిశుపాలాది గళంతక [3] అంటూ శిశుపాలుడిని పేర్కొన్నారు.

శ్రీనివాసా నిన్నయాటె ఏనుపేళాలి

హీన చైద్యన పొరెదెయో [4] అని శ్రీగురు జగన్నాథదాసులు హీనుడైన చేది దేశపు రాజు శిశుపాలుడిని రక్షించావు అని నిందాస్తుతి చేశారు.

వైకుంఠపాలకులైన జయ విజయులు సనకాది మునులవల్ల శాపగ్రస్తులై భూలోకంలో మూడు అవతారాలను దాలుస్తారు. వాటిలో శిశుపాల B) అఘాసురుడు

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 63
2. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 71
3. ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవనమత్తు కృతిగళు పుట : 54
4. గురుజగన్నాథ దాసర కృతిగళు పుట : 220

దంతవక్త్రుల అవతారం చివరిది. శిశుపాలుడిని సంహరించి తిరిగి ఆతనిని తన సన్నిధికి చేర్చుకొని రక్షించినట్లు శ్రీ గురు జగన్నాథ దాసులు పేర్కొనడం గమనార్హం.

## B) సేవకులు

శ్రీకృష్ణుని తుదముట్టించడానికి కంసునిచేత నియోగింపబడినవారిలో మానవులే కాక దానవులూ వున్నారు.

### i) మానవులు - చాణూర ముష్టికులు

వీరిరువులు కంసుని కొలువులో వుండే మల్లులు. బల సంపన్నులు. కంసుని ప్రేరేపణతో బలరామకృష్ణులను చంపబోయి వారి చేతిలో హతులౌతారు.

శ్రీ పురందరదాసులు బందు నింతిహనోడి అనే కీర్తనలో మల్లమర్దన(1) అంటూ స్వామిని కీర్తించారు.

శ్రీ ఉరగాద్రివాస విఠల దాసులు ఇందిరారాధ్యనే బందునిల్లో అనే కీర్తనలో మల్లరమడుహితోరిదె (2) అని ఇద్దరు మల్లుల ప్రస్తావనలను నామమాత్రంగా పేర్కొన్నారు.

బాలకృష్ణుడు చాణూరుడితో యుద్ధం చేసిన తీరును కింది కీర్తనలో అన్నమయ్య వర్ణించాడు.

ఎటువంటి రౌద్రమో యెటువంటి కోపమో
తటతట నిరువంక దాటీవీడే
తోరంపు మెను చేతుల మల్ల చఱచి
దారుణలీల బెదవు లవుడు కఱచి

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 63
2. ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవనమత్తు కృతిగళు పుట : 51

కారించి చాణూరు గడుభంగపఱచి
వీరుడై యెముకలు విఱచీ వీడే
పిడుగడచిన యట్టు పెడచేత నడిచి
పడనీక పురము లోపల జౌరబొడిచి
తొడికి చాణూరు నెత్తుక దయవిడిచి
వడినెట్టి నెత్తురు వడిచీ వీడె
బుస కొట్టుచును వూరువుల జెమరించి
మసిగాగ బెదపెద మల్లుల దంచీ-
నెసగి శ్రీతిరు వేంకటేశుడై మించి
ముసిముసి నవ్వుల ముంచీ వీడె (1-211)

## ii) దానవులు

కంసుడు శ్రీకృష్ణుని చంపడానికి ధేనుకాసురుడు, బకాసురుడు వంటి దానవుల నెందరినో గోకులానికి పంపిస్తాడు. శ్రీనివాస సంకీర్తనల్లో శకటాసురుడు, అఘాసురుల ప్రస్తావనలు కనిపిస్తాయి.

## A) శకటాసురుడు

ఇతడు కంసుని ఆజ్ఞమేరకు పంపబడిన రాక్షసుడు. బండి రూపంలో వచ్చి కృష్ణుని చేతిలో హతుడవుతాడు.

అన్నమయ్య బండి విఱిచినట్టి పాతకమున బెద్ద

బండి బోయిడవై పని సేయవలసె (1-277) అని రాక్షసుని చంపినందుకేనేమో బండి బోయిడిగా (పార్థసారథిగా) బతకవలసి వచ్చిందని

ఎట్టి వారికినెల్ల నిట్టి కర్మములు మా
యెట్టి వారికి నింకనేది తోవయ్యా అని అంటారు.

ఇతడు కూడా కంసుని ఆజ్ఞమేరకు పంపబడిన అసురుడు. ఇతడు బకాసురుడి తమ్ముడు. గోపకులను, పశువులను మింగి కృష్ణుని మింగలేకపోతాడు. కృష్ణునిచేతిలోనే చంపబడతాడు.

**పాము జంపినయట్టి పాతకమున బెద్ద**

**పాముమీద నీకు బవళించవలసె (1-277)** అని

అఘాసురుడిని సంహరించినందుకే స్వామి పామైన ఆదిశేషుడిపైన పవళించవలసి వచ్చిందనీ లేకపోతే ఏ హంస తూలికా తల్పంపైనైనా హాయిగా పరుండే భాగ్యం వుండేదని అన్నమయ్య వ్యాజస్తుతి చేశారు.

## గ) శిష్టులు

వీరిని ఆశ్రమవాసులు, పురవాసులుగా వింగడించి అనుశీలించడమైనది.

## A) ఆశ్రమవాసులు

వీరు ఆశ్రమాల్లో నివసించేవారు. వీరిలో స్థిరంగా ఒకచోట వుండే వారే కాక ఆయాలోకాల్లో సంచరించేవారు కూడా వుంటారు. వీరిని త్రిలోక సంచారులు, భూలోక వాసులుగా వర్గీకరించవచ్చు.

### i) త్రిలోక సంచారి – నారదుడు

త్రిలోక సంచారి, వార్తా హరుడైన నారదుడు బ్రహ్మపుత్రుడు, సంసారము లేనివాడు. మహతి అనే వీణపై సదా విష్ణుగానాన్ని చేసేవాడని ప్రసిద్ధి.

అన్నమయ్య - కొనరో కొనరో మీరు కూరిమి మందు

వునికి మనికి కెల్ల నొక్కటే మందు –

నిలిచి నారదుడు గొనినమందు

అదే... గోనేటి దరి నున్న మందు - అని శ్రీనివాసుని స్మరిస్తూ నారదుని స్వామిభక్తుడిగా పేర్కొన్నాడు.

## ii) భూలోకవాసులు

భూలోకంలోని ఆశ్రమాల్లో నివసించేవారిలో అనేకమంది తపస్సంపన్నులున్నారు. వారిలో అధ్యాపకులు, ఆచార్యులు, పౌరాణికులు వున్నారు.

### A) పౌరాణికుడు - శుకుడు

ఇతడు వేదవ్యాసుని కుమారుడు. పౌరాణికుడైన ఇతడు ప్రాయోపవిష్టుడైన పరీక్షిత్తు మహారాజుకు ఏడు రోజులు భాగవతాన్ని చెప్తాడు.

అన్నమయ్య **గురుతుగ బలియు శుకుడుగాలుడు**
**వరుసగ నెఱుగుదురు వడి రహస్యముగ**
**హరియితడే పరమాత్ముడని** (1-253) అని

ప్రహ్లాద, భీష్మ, జనకాది భాగవతోత్తములలో శుకుని ఒకడిగా చిత్రించాడు. ఇతడే శ్రీశో **యం సుస్థిరోయం** అంటూ శ్రీనివాసుని కీర్తిస్తూ **శుక ముఖ మునిజన సులభోయం** (1-264) అని శుకమునిని పేర్కొన్నాడు.

### B) ఆచార్యుడు - సాందీపముని

ఇతడు ఒక బ్రాహ్మణుడు. బలరామకృష్ణులు, కుచేలుడు ఇతని దగ్గరే విద్యనభ్యసించారు. ప్రభాసతీర్థంలో స్నానం చేస్తూ మునిగి, చనిపోయిన ఈతని కొడుకుని బలరామకృష్ణులు బతికించి గురుదక్షిణగా సమర్పిస్తారు.

శ్రీ గురుజగన్నాథ దాసులు **యాకె నిన్నమనకె బారెనో హేవెంకటేశ** అనే కీర్తనలో

దిట్టి గురు విన మనిగె కట్టిగే హోరిసిదంతె
కట్టిగెయ హోర సలిల్లవో హేవెంకటేశా[1] అని

గురువైన సాందీపుని యింట కట్టెలు మోసాడని పేర్కొంటున్నారు.

## B) పురవాసులు

నగరంలో నివసించే వారు పురవాసు963.లు. చాతుర్వర్ణ్యాలకు సంబంధించిన వారున్నా ప్రస్తుతము బ్రాహ్మణ క్షత్రియులే ఇందు ప్రసక్తం.

## i) బ్రాహ్మణులు

బ్రహ్మశిరమునుండి పుట్టినవారు బ్రాహ్మణులని భాగవతం అంటోంది. వీరిలో సదాచారులే గాక దురాచారులూ వున్నారు.

## A) సదాచారుడు - కుచేలుడు

వేద శాస్త్రాలను చదవడమే కాకుండా నిష్ఠతో జీవితాన్ని గడిపేవారు సదాచారులు. సదాచారులలో కుచేలుని ప్రస్తావన కనిపిస్తోంది.

కుచేలుడు ఒక బీద బ్రాహ్మణుడు. శ్రీకృష్ణుని చెలికాడు. వీరిద్దరు సాందీపునివద్ద చదువుకున్నారు. అతడు దారిద్ర్యంతో బాధపడుతూ ఒకనాడు శ్రీకృష్ణుని దగ్గరికి వస్తాడు. అతణ్ణి సాదరంగా ఆహ్వానించి తనకోసం ఏమి తెచ్చాడని శ్రీకృష్ణుడు అడుగుతాడు. కుచేలుడు సందేహిస్తూ తాను తెచ్చిన అటుకులను దాచితే కృష్ణుడు కనుగొని ఒక గుప్పెడు తింటాడు. ఆ ప్రభావం వల్ల కుచేలుని దారిద్ర్యం తీరుతుంది.

గురు జగన్నాథ దాసులు యాకె నిన్నమునకె బారెనో శ్రీ వేంకటేశ అనే కీర్తనలో

1. గురుజగన్నాథ దాసర కృతిగళు పుట : 207

హొట్టై గశన విల్ల దిరువో నష్ట దారిద్ర్య ద్విజన
ముష్టి యవలక్కి-తిందు అష్టైశ్వర్య కొట్టెయల్లో (1)

కడుపునిండా తిండికి గతిలేని కుచేలుని దగ్గరున్న ముష్టి అటుకులు తిని అతడికి అష్టైశ్వర్యాలు యిచ్చాడని శ్రీనివాసుని స్తుతించారు.

వీరే శ్రీరమణ సర్వేశ అనే మరో కీర్తనలో కూడా

**మడది మాతను కేళి బలుపరి**
**బడవ బ్రాహ్మణ ధాన్యకొడలు**
**పొడవిగసదళ భాగ్యనీడిదే శేషగిరివాస(2)**

అంటూ పై ప్రస్తావన చేశారు.

## B) దురాచారుడు – అజామిళుడు

పాపకర్మలు చేసేవారు దురాచారులు. వీరిలో అజామిళుని ప్రస్తావన కనిపిస్తోంది. అజామిళుడు బ్రాహ్మణుడై వేద శాస్త్రాలను చదివిన ధర్మిష్ఠి. అయితే కొంత కాలానికి కాముకుడై పెడత్రోవ బట్టి పాపకర్మలు చేస్తూ జీవన యాత్ర కొనసాగిస్తాడు. అతని పుత్రులలో నారాయణుడంటే అతనికి మక్కువ ఎక్కువ. అంత్యకాలంలో కొడుకైన నారాయణుడిని పిలుస్తూ కన్నుమూస్తాడు. మరణ సమయంలో నారాయణ నామం స్మరించడం వల్ల విష్ణుదూతలు వచ్చి వైకుంఠానికి తీసుకువెళతారు.

శ్రీ పురందరదాసులు **వరమణిగళకెత్తిసిద** అనే సుళాదిలో **మిడుకు వజామిళన పాశ పరిహరిసి** (3) అని

అజామిళుని పాపాలను పరిహరించాడని స్వామిని కొనియాడారు.

---

1. గురుజగన్నాథ దాసర కృతిగళు   పుట : 206
2. గురుజగన్నాథ దాసర కృతిగళు   పుట : 243
3. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 67

శ్రీ ఉరగాద్రివాస విఠలదాసులు మునియువరె కృష్ణా అనే కీర్తనలో

**అంజదె అజామిళ గొలిదెయో దేవ** [1] అని

అజామిళుని రక్షించాడని కీర్తించారు.

## ii) క్షత్రియులు

క్షత్రియులు బ్రహ్మ బాహువులనుండి జన్మించిన వారుగా భాగవతం చెబుతోంది. వీరిలో అనేక వంశాలవారున్నా కురు వంశీయుల ప్రస్తావన మాత్రమే లభించిన కన్నడాంధ్ర కీర్తనల్లో కనిపిస్తోంది.

## A) కురు వంశీయులు

తపతి అనే సూర్య కన్యకు పుట్టిన వాడు కురుడు. ఇతని వంశములో జన్మించినవారే కౌరవ పాండవులు. వీరు కురుక్షేత్రంలో జరిగిన యుద్ధంలో రెండు వర్గాలై పోరాడారు.

### అ) దుర్యోధన పక్షం - భీష్ముడు

భీష్ముడు గంగాశంతనుల అష్టమ పుత్రుడు. తండ్రికోసం జీవితాంతం బ్రహ్మచారిగా వుంటూ రాజ్యాధికారాన్ని త్యాగం చేస్తాడు. శ్రీకృష్ణుడే శ్రీహరి అని తెలుసుకొన్నా, భారత యుద్ధంలో దుర్యోధనునివైపునే వుంటాడు. తాను అధర్మమువైపున వున్నాడని అంతిమ విజయం ధర్మానిదేనన్న స్పృహ కలిగినవాడు. యుద్ధంలో శిఖండి ఎదురుకావడం వల్ల అస్త్ర సన్యాసం చేసి నేలకొరుగుతాడు.

శ్రీ ఉరగాద్రివాస విఠలదాసులు ఆరిగె ఆరాగరయ్యా అనే కీర్తనలో

**... ... ... ... సతత కురుపతి**
**అతిహితవాదవ భీష్మగె**

1. ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవనమత్తు కృతిగళు పుట : 58

పతిత పావన నీనంత్యకాలక్కాదె[1]

భీష్ముడు దుర్యోధనుని పక్షానే వుండి యుద్ధం చేసినాడని, భక్తుడనే ప్రేమతో అతనికి అంత్యకాలంలో దర్శనాన్ని సాయుజ్యాన్నిచ్చాడని శరతల్పగతుడైన భీష్ముడు అంత్యకాలంలో స్వామి స్మరణ వల్ల వైకుంఠాన్ని పొందాడని శ్రీనివాసుని స్తుతించారు.

అన్నమయ్య - బెరసి ప్రహ్లాదుడు భీష్ముడు జనకుడు
గరుతుగ బలియు శుకుడు గాలుడు
వరుస నలుగుదురు వడి రహస్యముగ
హరి యితడే పరమాత్ముడని (1-253)

అంటూ ప్రహ్లాదాది భక్తుల కోవలోనే భీష్ముడిని చేర్చాడు.

## आ) ధర్మజ పక్షం

ధర్మరాజువైపు వుండి కురుక్షేత్రంలో పోరినవారు పాండవ పక్షంవారు, అర్జునుని, అతని మనుమని ప్రస్తావనలు లభ్యమైన కన్నడాంధ్ర కీర్తనల్లో కానవస్తున్నాయి.

### क) అర్జునుడు

ఇతడు పాండురాజు కుమారులలో మధ్యముడు. విజయుడని ఖ్యాతి పొందినవాడు శ్రీకృష్ణునికి ఇష్టుడు. సఖ్య భక్తితో కృష్ణున్ని మెప్పించినవాడు. భారత కురుక్షేత్ర యుద్ధంలో కృష్ణుడినే రథసారథిగా చేసుకొని విజయాన్ని సాధించాడు.

శ్రీ పురందరదాసులు బందు నింతహనోడి అనే కీర్తనలో

ఫల్గుణ సఖ[2] అంటూ స్వామిని కీర్తిస్తూ అర్జునుడిని ప్రస్తావించారు.

1. ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవనమత్తు కృతిగళు పుట : 58
2. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 63

గురు జగన్నాథ దాసులు యాకె నిన్నమనకె బారెనో అనే కీర్తనలో

తొండపార్థ రణదితన్న బండిబోవన మాడిదంతె
బండి హోడి ఎందునడసలిల్ల వోహొ వెంకటేశా(1)

అర్జునుడి రథానికి స్వామిని సారథిగా చేసి బండినిన నడపమంటే చక్కటి సారథ్యాన్ని నిర్వహించాడనీ

చలావ్యాకోనినగె ఎన్నలి అనే మరో కీర్తనలో
తక్షక శరబరె వీక్షిసి రథ ఒత్తి
తక్షణదలి సాసిరాక్ష తన సున పొరెది.

కర్ణుడు నాగాస్త్రాన్ని సంధించడాన్ని గమనించి ఆ బాణం వచ్చే సమయంలో రథాన్ని భూమిలోనికి అదిమి అర్జునుడిని కాపాడాడని పేర్కొన్నాడు.

అన్నమయ్య స్వామిని విజయసఖోయం (1-264) అని విజయుని నామమాత్రంగా ప్రస్తావించాడు. బ

## ग) పరీక్షిత్తు

ఇతడు ఉత్తర అభిమన్యుల కుమారుడు. పాండవ వంశాంకురం. తల్లిగర్భంలో వున్నప్పుడే అశ్వత్థామ ఇతడిని చంపాలనుకొంటాడు. శ్రీకృష్ణునివల్ల రక్షింపబడతాడు. ఇతడు గర్భస్త శిశువుగా వున్నప్పుడు చూసిన దేవుడే లోకమంతా వున్నాడని పరీక్షించడం వల్ల యితనికి పరీక్షిత్తు అనే పేరు వస్తుంది. (2)

గురు జగన్నాథ దాసులు చలవ్యాకోనినగె ఎన్నలి అనే కీర్తనలో

భర్మానస్త్రద నిజమర్మవరితు నీ

1. గురుజగన్నాథ దాసర కృతిగళు పుట : 207
2. పూర్వ గాథాలహరి పుట : 268



NOS-IX

ధర్మాపౌత్రన కాయ్దు సుధర్మనామకనినగె[1] అంటూ పాండవ పౌత్రుడైన పరీక్షిత్తుపైకి అశ్వత్థామ బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించడం, అతన్ని శ్రీకృష్ణుడు రక్షించడాన్ని ప్రస్తావించారు.

అన్నమయ్య పరీక్షిత్తు రక్షణ పొందిన విషయాన్ని కింది కీర్తనలో పేర్కొన్నాడు.

వెరవు మిగుల నా విజయుని మనుమని
పరీక్షిత్తు దగ బ్రదికించెన్
తిరువేంకటగిరి దేవుడు దానై
గరిమల భారత కథ గలిగించెన్

## B) ఇతర వంశీయులు

కురు వంశం కాని వారిని ఇక్కడ ఇతర వంశీయులుగా పేర్కొనడమైంది. వీరిలో మానవులే కాక దానవులు కూడా వున్నారు.

### అ) మానవులు - ధ్రువుడు

క్షత్రియ మానవుల్లో ధ్రువుడి ప్రస్తావన కనిపిస్తోంది. సునీతి ఉత్తానపాదుల కుమారుడు ధ్రువుడు. సవతి తల్లి సురుచి తండ్రి తొడపైన కూర్చోవడానికి ధ్రువునికి అర్హత లేదని సురుచి అంది. ధ్రువుడు ఆ అర్హతను పొందడానికై అడవికి తపస్సు చేయడానికి వెళతాడు. నారదుడివల్ల ఉపదేశం పొంది ఘోర తపస్సు చేస్తాడు.

శ్రీ గురు జగన్నాథదాసులు శ్రీరమణ సర్వేశ సర్వగ అనే శ్రీ వేంకటేశ స్తవరాజంలో

తందె తాయ్గళ బిట్టు విపినది
నిందు తపిసువ పంచవత్సర
కందనా ధ్రువ గొలిదు పొరెదెయో శేష గిరివాస[2]

1. గురుజగన్నాథ దాసర కృతిగళు పుట : 208
2. గురుజగన్నాథ దాసర కృతిగళు పుట : 243

తల్లి తండ్రిని వదలి అడవిలో తపస్సుకు వెళ్ళిన ధ్రువునికి దర్శనాన్నిచ్చి రక్షించాడని శ్రీనివాసుని కీర్తిస్తున్నారు. అప్పుడు ధ్రువుడికి వయస్సు కేవలం అయిదు సంవత్సరాలని ప్రత్యేకించి **పంచవత్సర కంద** అంటూ పేర్కొన్నారు.

శ్రీ గురుశ్రీశ విఠలదాసులు **శ్రీపతియె నిన్న ఆపనితు బేడువె** అనే సుళాదిలో **అరణ్యాకె పోద ధ్రువగె సంపదహ్యాగె** [1]

అరణ్యానికి వెళ్ళిన ధ్రువునికి అపార సంపద ఎలావచ్చిందని ప్రశ్నించుకుంటూ శ్రీహరి ప్రసాదం వల్లే సాధ్యమైందని తెలుపుతున్నారు.

శ్రీ ఉరగాద్రివాస విఠలదాసులు ఆరిగె ఆరాగరయ్య (ఎవరికి ఎవరు ఏమౌతారు?) అనే కీర్తనలో **మాతె ఇద్దరు దృఢవ్రతనాద ధ్రువగె శ్రీపతినీనె గతియాదె ఆరాదరయ్య** [2]

-తల్లి వున్నా ధ్రువునికి ఆమె వల్ల జరుగవలసిన న్యాయం జరుగలేదని అంతకంటె గొప్ప సహాయం స్వామివల్లే సాధ్యమయిందని చెబుతున్నారు.

శ్రీ పురందర దాసులు **వరమణిగళకెత్తిసిద ముకుటద చారు** అనే సుళాదిలో

**కడుమెచ్చి ధ్రువగె ఉన్నత పదవిత్తనీత** [3]

-స్వామి ధ్రువునికి అత్యున్నత పదవిని యిచ్చాడని పేర్కొంటున్నారు.

## आ) దానవులు

క్షత్రియ దానవుల్లో ప్రహ్లాదుడు, బలిచక్రవర్తుల ప్రస్తావనలు మనకు కనిపిస్తాయి.

1. శ్రీ గురు శ్రీశ విఠల దాసర కృతిగళు పుట : 25
2. ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవనమత్తు కృతిగళు పుట : 102
3. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 67

**क) ప్రహ్లాదుడు**

హిరణ్య కశిపుడు లీలావతిల పుత్రుడు ప్రహ్లాదుడు. పరమ భాగవతోత్తముడు. సదా శ్రీహరిని స్మరించేవాడు.

శ్రీగురు శ్రీశ విఠల దాసులు **శ్రీ పతియె నిన్న ఆపనితు బేడువె** అనే సుళాదిలో

**నారదరింద ప్రహ్లాదగె బోధ**[1] అంటూ

ప్రహ్లాదునికి నారదుడే విష్ణుభక్తిని ప్రభోదించాడని పేర్కొన్నాడు. నారదుడు లీలావతిని ఇంద్రుని బారి నుండి కాపాడి తన ఆశ్రమానికి తీసుకొని వెళ్ళి ఆమె గర్భస్థ శిశువుకు మంత్రోపదేశం చేస్తాడు. శ్రీ ఉరగాద్రివాస విఠల దాసులు **ఆరిగె ఆరాగరయ్య** అనే కీర్తనలో

**పితను హితనెన్న ప్రహ్లాదగాదంథ**
**గతినోడి నరహరిగతి ప్రద నీనాదె**[2] అని

ప్రహ్లాదుడికి శ్రీహరే రక్షకుడయ్యాడని పేర్కొన్నారు.

శ్రీ గురు జగన్నాథదాసులు శ్రీరమణ సర్వేశ అనే శ్రీవేంకటేశస్తవరాజంలో

**హిందె నీప్రహ్లాద గోసుగ**

**ఎందునోడద రూపధరిసి**

**బందు దైత్యన ఒడల బగదో పొరెదె బాలకన**[3] అంటూ భక్తవత్సలుడైన స్వామి ప్రహ్లాదునికొరకు ఎన్నడూ చూడని, ఎవరి వూహకూ అందని రూపాన్ని ధరించి హిరణ్య కశిపుని చీల్చి చెండాడాడని

1. శ్రీ గురు శ్రీశ విఠల దాసర కృతిగలు పుట : 25
2. ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవనమత్తు కృతిగళు పుట : 102
3. గురుజగన్నాథ దాసర కృతిగళు పుట : 242

కీర్తించారు. అన్నమయ్య ...

తొల్లియు బ్రహ్లాదుడు
చవిగా గొనిన మందు చల్లని మందు
భవరోగములు వీడి పారగ బెద్దలు మున్ను
జవకట్టి కొనిన నిచ్చలమైన మందు (1-237)

అంటూ శ్రీహరి నామస్మరణే చక్కటి మందని, దాన్ని ప్రహ్లాదుడు సేవించి మనకు మార్గదర్శకుడయ్యాడని అంటున్నారు.

గ) బలిచక్రవర్తి

ఇతడు విరోచనుని పుత్రుడు, సద్ధర్ముడు, ఆడితప్పనివాడు. మూడు లోకాలకు ప్రభువౌతాడు. గర్వంతో శ్రీహరిని తూలనాడతాడు. వామనావతారంలో విష్ణువు వచ్చి మూడడుగుల స్థలాన్ని దానంగా పొందుతాడు. రెండడుగులతో విశ్వాన్నంతటిని ఆక్రమించి మూడవ అడుగుకు స్థలాన్నిమ్మని కోరతాడు. బలి ఇవ్వలేక తన శిరసును చూపుతాడు. విష్ణుమూర్తి బలిని పాదంతో పాతాళానికి తొక్కి ఆ లోకానికి ప్రభువును చేసి, తాను అతని వాకిట కావలివాడు అవుతాడు. శ్రీ ఉరగాద్రివాస విఠలదాసులు ఏనుకొండెనో నాను అనే కీర్తనలో

కరి ధ్రువ బలి ముఖ్యులెల్ల[1] అంటూ

బలిచక్రవర్తికి ధ్రువుడితో, గజేంద్రుడితో సమానమైన స్థానాన్నిచ్చారు.

శ్రీ గురు జగన్నాథ దాసులు శ్రీనివాసా నిన్నమావె ఏనుపేళాలి అనే కీర్తనలో

దానవ నిత్త బలియనొత్తి (2)

1. ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవనమత్తు కృతిగళు పుట : 43
2. గురుజగన్నాథ దాసర కృతిగళు పుట : 220

- దానం చేసిన బలి చక్రవర్తిని ఒత్తేసావు కదయ్యా! అంటూ స్వామి లీలల గురించి ఏమని అర్థం చేసుకోవాలోనని నిందాస్తుత్యంగా చెబుతున్నారు.

పై వాగ్గేయకారులిరువులు బలిచక్రవర్తిని భాగవతోత్తముడిగానే చిత్రించడం జరిగింది.

అరుదుగ బలిమద మడపగ నొక సమంటిన రూపము బలిగర్వి కావడం వల్లే పతనమయ్యాడని అన్నమయ్య పేర్కొన్నాడు.

**ఆ) స్త్రీ పాత్రలు**

కన్నడాంధ్ర సంకీర్తనల్లో ప్రసక్తమైన భాగవత స్త్రీపాత్రలు పదమూడు. వీరిని మానవ, మానవేతర స్త్రీ పాత్రలుగా వింగడించవచ్చు.

**క) మానవేతర**

మానవేతర స్త్రీపాత్రల్లో రాక్షసులు, దేవతలు ప్రసక్తాలు.

**A) రాక్షస స్త్రీ**

కంసుని ఆజ్ఞతో శ్రీకృష్ణుని చంపడానికి నియుక్తురాలైన రాక్షస స్త్రీ పూతన. ఈమె నందగోకులం చేరి సుందర రూపంతో బిడ్డలున్న చోటికి వెళుతూ పాలిచ్చే నెపంతో విషపు చనుబాలతో నందబాలురను చంపుతూ వుండేది.

బాల కృష్ణుని ప్రాణాలు తీయబోయి తానే చస్తుంది. పూతనను ప్రస్తావిస్తూ అన్నమయ్య-

**వెడలివెడలి పూతకి చంటి విషము దాగినయంత (11-2-47)**
**చెన్నుదాగి రాకాసి పీచము హరించితివి (10-171)**
**పూతకి జంపినవాడే... (10-54)**
**పిసికి పూతకి చన్ను బిగియించి పట్టిన... (1-166)**
**పూతకి చన్నుదాగి పొదలినాడు (10-6)**

దొంగనిద్రలో వున్న ఆ సర్వాంతర్యామి పూతన పాలతో పాటు ప్రాణాలను కూడా తాగేశాడని అంటున్నాడు.

## B) దేవత

స్త్రీ దేవతామూర్తుల్లో విష్ణుపత్ని, విష్ణు పుత్రి సంకీర్తనల్లో ప్రస్తావించబడ్డారు.

### i) లక్ష్మీదేవి

ఈమె తండ్రి సాగరుడు. దేవదానవులు అమృతంకోసం సముద్ర మథనం చేసే సమయంలో ఈమె జన్మిస్తుంది. సకలాభరణ శోభితగా, నిత్యయౌవ్వనవతిగా, జన్మించి శ్రీహరిని వివాహమాడుతుంది.

శ్రీ పురందరదాసులు శోభాన శోభనవే నమ్మ! అనే కీర్తనలో

**అందుక్షీరాంబుధియన్ను మథిసలాగ**
**ఇందిరె హరుష దిందుదిసి బంధు!!**
**మందార మాలెయ హాకి దదేవగె**

**కందర్పకోటి లావణ్య మూరుతిగె!!**[1] అని

క్షీర సాగరాన్ని మధించే సమయంలో ఇందిరగా వుద్భవించి మందారమాలను లావణ్యమూర్తి అయిన శ్రీహరికి వేసిందనీ లక్ష్మీజననాన్ని, కళ్యాణాన్ని పేర్కొన్నాడు.

### ii) గంగాదేవి

పురాణాల్లో గంగాదేవి నదిగానే కాక, దేవతాస్త్రీగా కూడా గౌరవం పొందింది. ఈమెను విష్ణుపాదాబ్జ సంభూతా అనీ అంటారు. శ్రీ పురందర దాసులు దాసన మాడికో ఎన్న అనే కీర్తనలో

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 103

గంగెయం పడెదంథ పాద అని స్వామి పాదం గంగాదేవికి జన్మనిచ్చిందంటూ ప్రస్తావించారు.

అన్నమయ్య గంగాది నదులెల్ల గడిగినీ పాదములు **(11-1-74)** అనే చోట నదిగాను,

**గంగాజనకుడట కడుచెప్పే పుణ్యమెంత (11-1-187)**

**పావన గంగా జనకుని బంట్లము మా పాపములన్నిట బాసితిమి (9-82)**

**కాలిగోరం బుట్టినట్టి గద్దరి కూతురు... (12-3-63)** అనే చోట గంగాదేవి శ్రీహరి కూతురుగాను పేర్కొన్నాడు.

## గ) మానవ

మానవ స్త్రీ పాత్రలను పల్లీయులు, నాగరికులుగా వర్గీకరించి పరిశీలించడమైంది.

## A) పల్లీయులు

పల్లెలో నివసించే వారు పల్లీయులు. వీరిలో గోపికలను సంకీర్తనల్లో సామాన్యంగా ప్రస్తావించడమే కాక, ప్రత్యేకంగా రాధను పేర్కొనడం గమనార్హం.

### i) గోపికలు

శ్రీకృష్ణుని అణువణువు మధురమే. దాన్నే

**వేణుర్మధురో రేణుర్మధురో పాణీమధురౌ పాదౌ మధురౌ!**

**నృత్యం మధురం సఖ్యం మధురం మధురాధిపతే రఖిలం మధురమ్!!**

అని మధురాష్టకం చెబుతోంది.

శ్రీ పురందర దాసులు నీ నిరులెల్లిద్ది హేళయ్య అనే కీర్తనలో

గోపి యరల్లి[1] అంటూ స్వామి ఎక్కడెక్కడ వుంటాడో పేర్కొంటూ సదా గోపికాస్త్రీల దగ్గరుంటాడని చెబుతున్నారు.

పిల్లగోవి రాగాలనె పెక్కు మంత్రాలు మంత్రించి
కల్లరివై తిరిగేవు కానీ కానీరా
గోవుల మరపినట్లు గొల్లెతల వలపించి
కావరించి తిరిగేవు కానీ కానీరా **(25-76)**

గొల్లెతల చీరలెల్లా గోరి ముచ్చిల లేదా **(26-140)** అని అన్నమయ్య గోపికలను ప్రస్తావించడమే కాక, గోపికల వస్త్రాపహరణాన్ని కూడా ఉటంకించాడు.

## ii) రాధ

ఆదర్శ ప్రేమకు ప్రతినిధి రాధ. రాధాకృష్ణులు అనడంతోటే యీామె కుండే ప్రాధాన్యం స్పష్టమవుతోంది. అయితే కన్నడ హరిదాసుల సంకీర్తనల్లో రాధా ప్రస్తావన కనిపించదు.[2]

అన్నమయ్య సంకీర్తనల్లో రాధను గురించిన ప్రస్తావనలు అంతగా కనిపించవు. అయితే మధుర భక్తితో ప్రేమ తత్త్వానికి చెందిన సంకీర్తనలు రాధకు చెందినవిగా భావించవచ్చు.

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 74
2. డా. జి. వరదరాజ రావు గారి హరిదాస హృదయ అనే కన్నడ గ్రంథం లో శ్రీ సోసలే శ్రీవ్యాసరాజ మఠాధీశులైన శ్రీమత్ విద్యా శ్రీప్రసన్న తీర్థ శ్రీపాదుల వారు మున్నుడి వ్రాశారు అందులో వారు శ్రీ విజయదాసుల వారు శ్రీకృష్ణుని కీర్తిస్తూ వ్రాసిన ఒక కీర్తనలో రాధికా రమణ అనే సంబోధన కనిపిస్తుంది. ఇది ఒక అపూర్వ శోధన. మిగిలిన ఏ దాసుల కీర్తనలో గాని, భాగవతంలోను గాని రాధా అన్నవ్యక్తి గురించి చెప్పబడలేదు. బహుశ శ్రీ విజయదాసుల వారికి ఉత్తర దేశంలోని గ్రంథాలతో కొంతపరిచయం వుండవచ్చుని తెలుస్తుందంటు వ్రాశారు.



NOS-X

రాధా మాధవ రచన సకల జన
సాధు వేదమే జగమున గలిగె (11-2-60)

అనే కీర్తనలో రాధాకృష్ణుల దివ్య ప్రేమను వేదంతో పోల్చాడు.

**B) నాగరికులు**

నగరంలో నివసించే వీరిని రాజసేవకులుగ, రాజ బంధువులుగా వింగడించి అనుశీలించడమైంది.

**i) రాజ సేవకులు**

కుబ్జ కంసుని దగ్గర పనిచేసే ఒక దాసి. చందన లేపనాన్ని అందించడం ఈమె ముఖ్యమైన పని. బలరామకృష్ణులను ఈమె మధురలో చూస్తుంది. కృష్ణుడు గంధాన్ని యిమ్మని కోరతాడు. ఆమె యిస్తుంది. అందుకు ప్రతిఫలంగా ఆమె వక్రతను పోగొట్టి సుందరాంగిగా మారుస్తాడు.

గురు జగన్నాథ దాసులు .... త్రి

**వక్ర గంధకె ఒలిదు కుబ్జెయ ఆక్రతదళి బెరెతియల్లో**

త్రివక్ర గంధాన్ని స్వీకరించి ఆమె ఆకారాన్ని మార్చాడని తెలుపుతూ కుబ్జను ప్రస్తావిస్తాడు.

అన్నమయ్య కుబ్జపేరు పేర్కొనకనే ఆమె శ్రీకృష్ణునికి గంధం యిచ్చిందని పేర్కొంటాడు.

**గంధమిచ్చి మెప్పించిన కలికియొకతె (17-271)**

**పొరసి కామించి నిన్ను భోగించ గుబ్జ గద్దు (13-319)**

అంటూ కుబ్జను కృష్ణుడు స్వీకరించాడని కూడా అన్నమయ్య అంటాడు.

## ii) రాజబంధువులు

రాజ బంధువుల్లో రాజమాతలతోపాటు రాజపత్నులు కూడా వున్నారు.

### A) రాజమాత

రాజమాతల్లో ఇద్దరి ప్రసక్తి కనిపిస్తుంది. ఒకరు కృష్ణుడి తల్లి దేవకి, మరొకరు పాండవుల తల్లి కుంతి.

### अ) దేవకీ దేవి

ఈమె శూరసేన మహారాజు కోడలు. వసుదేవుని భార్య, కంసుని చెల్లెలు. కారాగారంలో శ్రీ మహావిష్ణువునే అష్టమ పుత్రుడిగా పొంది ధన్యురాలైంది.

శ్రీ పురందరదాసులు **బణ్ణి సలళవే నిన్న వెంకటరన్న** అనే కీర్తనలో **దేవకి వసుదేవరల్లి జనిసి** [1]

దేవకీ వసుదేవులకు శ్రీకృష్ణుడు జన్మించాడని చెప్పాడు.

దేవకి కృష్ణుడికి జన్మనిచ్చిన విషయాన్ని అన్నమయ్య

దేవకీ నందనా దేవేంద్రువందితా **(10-256)**

దేవకి గనిన యట్టి దివ్యరత్నము **(10-139)**

అన్నువ దేవకి గర్భమందు పుట్టెను **(10-234)**

వసుదేవ దేవకుల వరమునేడు **(10-179)**

యితండా దేవకిగన్న యింద్రనీల మాణిక్యము **(10-6)** అని పేర్కొన్నాడు.

### आ) కుంతి

కుంతి భోజుడి పెంపుడు కూతురు. అసలు పేరు పృథ. వసుదేవుని చెల్లెలు. శ్రీకృష్ణునికి మేనత్త. శ్రీకృష్ణునే సదా స్మరించాలనీ, అందుకోసం

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 79

కష్టాలను వరంగా యిమ్మని కోరిందనీ శ్రీమద్భాగవతం చెబుతోంది.

కన్నడ వాగ్గేయకారుల సంకీర్తనల్లో ఈమె ప్రస్తావన వృగ్యం. అన్నమయ్యకూడా ఈమెను ఒక్క సంకీర్తనలో తప్ప వేరెక్కడా పేర్కొనలేదు.

గొంతి దేవి మేనల్లుడు గోపసతుల మగడు (10-60)

అని కృష్ణుని మేనత్తగా కుంతిని పరిచయం చేస్తాడు.

భాగవతంలో శ్రీకృష్ణ భక్తురాలిగా సముచిత స్థానం పొందిన కుంతి భాగవతోత్తములైన వాగ్గేయకారుల సంకీర్తనల్లో కనిపించకపోవడం ఆశ్చర్యమే.

**B) రాజపత్నులు**

రాజపత్నుల్లో పాండవుల పత్ని, శ్రీకృష్ణుని పత్నులు ప్రస్తావించబడ్డారు.

**అ) ద్రౌపది**

భీమార్జునులకు వేరువేరుగా భార్యలున్నా పాండవులందరికీ భార్య ద్రౌపది ఒకటే. ఈమె ద్రుపదుని కూతురు.

శ్రీ పురంధరదాసులు వరమణిగళ కిత్తిసిద అనే సుళాదిలో

**మడది ద్రౌపదియభిమాన రక్షకనీత** [1] అంటూ స్వామిని ద్రౌపది శీలాన్ని రక్షించినవాడిగా కీర్తించారు.

శ్రీ ఉరగాద్రివాస విఠలదాసులు ఆరిగె ఆరాగరయ్య అనే కీర్తనలో

**పతిగళైవరు సతియా అతిభేద హారిసిదరె?**

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 67

సంతైసి దానాథ రక్షక హరియల్లవే[1]

- అయిదుగురు పతులున్నా ద్రౌపది మానాన్ని కాపాడగలిగారా?

అనాథ రక్షకుడైన శ్రీహరే వచ్చి కాపాడలేదా? అని ద్రౌపది మానసంరక్షణ అంశాన్ని ఉటంకించాడు.

ఆడు మాటలనక అంతలో ద్రౌపదిని

**వాడిమి గాచిన వరదుడు (1-394)**

**ద్రౌపది మానము గాచిన ఎట్లు (1-391)**

అంటూ స్వామి ఆర్తత్రాణ పరాయణత్వాన్ని, ద్రౌపదికి చీరలందించిన విషయాన్ని అన్నమయ్య ప్రశంసించాడు.

**आ) శ్రీకృష్ణుని భార్యలు**

శ్రీకృష్ణుడికి చాలామంది భార్యలున్నారు. వీరిని రాజకన్యలుగా పట్టమహిషులుగా వర్గీకరించవచ్చు.

**क) పదహారువేల రాజకన్యలు**

నరకాసురుడు పదహారువేలమంది కన్యలను చెఱబడతాడు. నరకుడిని సంహరించి శ్రీకృష్ణుడు ఆ కన్యలను విడిపిస్తాడు. వీరందరి కోరికమేరకు తానే వారిని భార్యలుగా స్వీకరిస్తాడు.

శ్రీ పురందరదాసులు శోభాన శోభానవేనమ్మ అనే కీర్తనలో

మత్తె సోళాసాసిర గోపికెయర

ప్రత్యక్షవాళిద కల్యాణగె[2] అంటూ పదహారువేల రాజకన్యల ప్రస్తావన చేశారు. ఇక్కడ సోళ అన్న హిందీపదం అన్యదేశం. పదహారువేల మంది

1. ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవనమత్తు కృతిగళు పుట : 102
2. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 103

భార్యలను ప్రత్యక్షంగా ఏలుకొన్నాడనడం ద్వారా స్వామి అప్రాకృతమైన వాడిగా సంబోధిస్తున్నారు.

అన్నమయ్య నరకుడి బారినుండి శ్రీకృష్ణుడు పదహారువేల మంది కన్యలను కాపాడి పెండ్లాడిన విషయాన్ని అనేక కీర్తనల్లో ప్రస్తావించాడు.

నరకాసురుని జంపి నాతులం బదారువేల
వెరసి పెండ్లాడిన... (2-24)
... పదారువేల బెండ్లాడగ (10-236)
పనివడి తెచ్చుకొన్న పదారువేలుండగాను (17-271)
అరుదుగ మును నరకాసురుచే
శిరలతో జెరలు వెట్టిన సతుల
పరువస్థ వయసులం బదారు వేలను
సారెది బెండ్లాడిన సుముఖునికి (3-16)

గ) పట్టమహిషులు :

శ్రీకృష్ణునికి పట్టమహిషులు ఎనిమిది మంది. వారిలో ఇద్దరిని ప్రత్యేకంగా, మిగిలిన ఆరుమందిని నామమాత్రంగా ప్రస్తావించారు.

అ) ప్రత్యేక ప్రస్తావనలు

ప్రత్యేకంగా ప్రస్తావించబడ్డవారు ఇద్దరు. వారు రుక్మిణీ సత్యభామలు.

i) రుక్మిణీదేవి

రుక్మిణి విదర్భదేశపు రాజైన భీష్మకుడి కుమార్తె. శ్రీకృష్ణుడి గొప్పతనాన్ని విని అతడే తన భర్త అని నిశ్చయించుకొంటుంది. ఆమె అన్న రుక్మి ఆమెను శిశుపాలునికిచ్చి వివాహం చేయాలని ముహూర్తం

నిర్ణయిస్తాడు. రుక్మిణి తన ప్రేమను తెలియజేస్తూ అగ్ని ద్యోతనుడనే బ్రాహ్మణున్ని శ్రీకృష్ణునివద్దకు రాయబారిగా పంపుతుంది.

అన్నమయ్య రుక్మిణి పంపిన ప్రేమలేఖ వృదంతాన్ని

**రేపు మాపు గోరుదమ్మి రేకులనే లేఖవ్రాసి**
**రూపునీకు జెప్పి పంప రుకుమిణి (12-43)**
**నిండార రుకుమిణి నీకంపిన లేకలు (26-133)**

వంటి కీర్తనలలో ప్రస్తావించాడు.

శ్రీ పురందరదాసులు **బణ్ణిసలళవే నిన్న వెంకటరన్న** అనే సంకీర్తనలో

**శ్రీ రుక్మిణీదేవి మనోహర శుభనీలగాత్ర**[1] అంటూ రుక్మిణీదేవి స్వామిని మనసారా వరించిందని పరోక్షంగా తెలుపుతున్నారు. రుక్మి అడ్డం వచ్చి యుద్ధం చేస్తాడు. ఆ సమయంలో కృష్ణుడు అతణ్ణి ఓడించిన విషయాన్ని

**అల రుక్మిణి బెండ్లాడి ఆకెయన్నను ఓడించి (32-296)** అని అన్నమయ్య పేర్కొన్నాడు.

శ్రీ ఉరగాద్రివాస విఠలదాసులు **బందునిల్లో శ్రీహరే** అనే కీర్తనలో

**శిశుపాలాది గళంతక నెనిసిద**
**శశిముఖి రుక్మిణి సహిత శ్రీకృష్ణ**[2]

శిశుపాలాదులను ఓడించి రుక్మిణీ సహితుడై రమ్మని స్వామిని వేడుతున్నారు. రుక్మిణీ కళ్యాణాన్ని

**దొమ్మి రుక్మిణి పెండ్లికి దోరనట్టితేరు (10-35)**
**కొత్త పెండ్లికూతుచూడబోయి**

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 80
2. ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవనమత్తు కృతిగళు పుట : 54

ఎత్తితేరుమీద నిడుకొని... (2-111)

అని అన్నమయ్య వర్ణించాడు.

ii) సత్యభామ

సత్యభామ సత్రాజిత్తు కూతురు. సౌందర్యరాశి, వీర వనిత. శ్రీకృష్ణుని అష్టభార్యలలో ఒకతె. ఇష్టసఖి, నరకాసుర సంహారానికి శ్రీకృష్ణునికి సహాయాన్ని అందించింది.

నంది తిమ్మన పారిజాతాపహరణ ప్రబంధానికి మూలం కన్నడంలో వున్నట్టు శ్రీ సరస్వతీపుత్ర పుట్టపర్తి నారాయణాచార్యులవారు పేర్కొన్నారు.

తెలుగువారికి స్ఫూర్తినిచ్చిన ఈ పాత్రకు కన్నడ వాగ్గేయకారులు ప్రత్యేక స్థానాన్ని యిచ్చినట్టు కనిపించదు. ఇక్కడ వారి పౌరాణిక దృష్టే యిందుకు కారణం కావచ్చు. అష్ట భార్యలను ప్రస్తావిస్తూ ఆమెను అందులో ఒకతెగా వర్ణించారు. శ్రీ పురందరదాసులు - **బణ్ణిసలళవే నిన్నవెంకటరన్న** అనే కీర్తనలో **పారిజాతవ తందు**[1] పారిజాత వృక్షాన్ని తీసుకురావడం అనడం ద్వారా సత్యభామ కోరికమేరకే శ్రీకృష్ణుడు ఆ వృక్షాన్ని తెచ్చాడనీ ఈ నేపథ్యంలో ఆమెను పరోక్షంగా ప్రస్తావించారు.

అన్నమయ్య **నరకాసురు నడచి నవ్వుతాజెయి వేసితివి**
**సరిగా సత్యభామేపో సంగ్రామలక్ష్మి** (26-303)

అంటూ సత్యభామను వీరనారిగా, నరకుణ్ణి సంహరించిన ఘట్టాన్ని ప్రస్తావించాడు.

ఆమె ఆగ్రహాన్ని వేరే ఇతర నాయిక ద్వారా వర్ణిస్తూ
**సొలపు మాటల నిట్టె చూపులనె జంకించి**
**చలము సాధించనే సత్యభామనా...** (12-43) అంటాడు.

పొలసి సత్యభామకు పూవు దెచ్చి చేతికిచ్చి
యెలమి సవతులలో నెక్కుడు సేసితివి (32-296)

సవతులలో సత్యభామ ఆధిక్యతను నిరూపించిన ఈ ఘట్టంకూడా అన్నమయ్య సంకీర్తనలోనిదే.

సొక్కుటాలు నిన్ను నాడి సోలి సత్యభామకు
మొక్కితివి నేడు నాకు మొక్కవలెగా (4-163) అని మరో నాయిక కోరినట్లు అన్నమయ్య చిత్రించాడు.

**ఆ) నామమాత్రపు ప్రస్తావనలు**

నామమాత్రంగా శ్రీకృష్ణునికి ఎనిమిది మంది భార్యలను కింది కీర్తనల్లో పేర్కొన్నారు.

శ్రీ పురందరదాసులు శోభాన శోభనవేనమ్మ! అనే కీర్తనలో

రుక్మిణి-మాలెయ హాకిదకృష్ణగె
సత్యభామె నీళాభద్రా కాళిందియు!
మిత్రవిందాలక్షణా జాంబవతి![1]

అంటూ శ్రీకృష్ణునికి శోభనం పాడుతున్నారు. ఇందులో అష్టభార్యల ప్రస్తావన కనిపిస్తోంది.


వీరే ఏకె దయ బారదో అష్టమాస్త్రీ యరపతియే[2] అనే కీర్తనలో అష్టభార్యలను ప్రస్తావించారు.


ఇలా శ్రీనివాస సంకీర్తనల్లో కన్నడాంధ్ర బయలాకారులు భాగవతంలోని ముప్పై మూడు పాత్రలను ఉటంకించారు.

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 103
2. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 55



NOS-X


4.4.3 సంకీర్తనల్లో భాగవత పాత్రలు (33)
4.4.1 మానవీకరించబడ్డ పాత్రలు (4)
4.4.2 సహజ పాత్రలు(29)
తిర్యక్కులు (3)
జడ (1)
1. గోవర్ధనగిరి
సరీసృపాలు (2)
క్షీరదాలు (1)
2. గజేంద్రుడు
సర్పం (1)
3. కాళీయుడు
మొసలి (1)
4. హుహు
పురుష పాత్రలు (16)
స్త్రీ పాత్రలు (13)
దుష్ట (5)
శిష్ట (11)
మానవేతర(3)
Contd.2
రాజులు (2)
సేవకులు (3)
మామ(1)
5. కంసుడు
మరిది(1)
6. శిశుపాలుడు
దానవులు(2)
మానవులు(1)
7. చాణూర ముష్టికులు
రాక్షస(1)
21. పూతన
దేవత(2)
సర్పరూపి(1)
9. అఘాసురుడు
శకటరూపి(1)
8. శకటాసురుడు
విష్ణుపత్ని(1)
22. లక్ష్మీదేవి
విష్ణుపుత్రి(1)
23. గంగాదేవి
పురవాసులు(8)
ఆశ్రమవాసులు(3)
బ్రాహ్మణ(2)
క్షత్రియ (6)
భూలోకవాసులు(2)
త్రిలోక సంచారి(1)
10. నారదుడు
సదాచారుడు(1)
13. కుచేలుడు
దురాచారుడు(1)
14. అజామిళుడు
Contd.1
ఆచార్యుడు(1)
12. సాందీపుడు
పౌరాణికుడు(1)
11. శుకుడు



Contd.1
కురువంశీయులు(3)
ఇతరులు(3)
దుర్యోధన పక్షం (1)
15. భీష్ముడు
ధర్మజ పక్షం
(2)
దానవ(2)
మానవ(1)
18. ధ్రువుడు
19. ప్రహ్లాదుడు(1)
20. బలి(1)
16. అర్జునుడు (1)
17. పరీక్షిత్తు (1)
Contd.2
మానవ(10)
నాగరికులు(8)
పల్లీయులు(2)
24. గోపికలు(1)
రాజబంధువులు(7)
రాజసేవకులు(1)
26. కుబ్జ
రాజమాత(2)
రాజపత్ని(5)
27. దేవకి(1)
28. కుంతి(1)
శ్రీకృష్ణునిభార్యలు(4)
పాండవుల భార్య(
29. ద్రౌపది
పట్టమహిషులు(3)
రాజకన్యలు(1)
30. 16వేల మంది
ప్రత్యేక ప్రస్తావనలు(2)
నామమాత్ర ప్రస్తావనలు(1)
33. అష్ట భార్యలు
31. రుక్మిణి(1)
32. సత్యభామ(1)

## 4.5 సంబోధనలు

భక్తులు తమ ఇష్టదైవాన్ని అనేక విధాలుగా సంబోధించడం సంప్రదాయం. కేశవాది చతుర్వింశతి, అష్టోత్తర శత, విష్ణు సహస్ర నామాలు ఈ కోవలోనివే. పరమ ప్రేమ రూపమైన భక్తే యిందుకు కారణం. ఈ సంబోధనల్లో వైవిధ్యం, నూతనత్వం, సహజంగా ప్రకటించబడుతూనే వుంటుంది. భక్తులైన వాగ్గేయకారులు తమ సంకీర్తనల్లో కూడా తిరుమల శ్రీనివాసుని అనంతనామునిగానే కీర్తించారు. శ్రీపురందరదాసులు **దాసనమాడికో ఎన్నస్వామి, సాసిరనామద వెంకటరమణ** (వేయిపేర్లు కల వెంకటరమణా! నన్ను దాసునిగా స్వీకరించు) అని కీర్తించారు. వీరి సంకీర్తనల్లో శ్రీనివాస సంబోధనలను ప్రాదేశిక, పౌరాణిక సంబంధిగా వర్గీకరించి పరిశీలించడమైంది.

### 4.5.1 ప్రాదేశిక సంబంధి

వీటిలో మూర్తికి సంబంధించినవేకాక తిరుమలకు సంబంధించినవికూడా చోటు చేసుకున్నాయి.

#### అ) మూర్తి సంబంధి

శ్రీనివాస మూర్తికి సంబంధించిన సంబోధనలు సామాన్య, ప్రత్యేక, దైహిక, పరికర సంబంధిగా విభజించి పరిశీలించడమైంది.

#### i) సామాన్య సంబోధనలు

శ్రీనివాసుడు, వెంకటేశ్వరుడు, తిరువేంగళరాయడు వంటి అనేక పేర్లతో వాగ్గేయకారులు స్వామిని కొలిచారు.

**ఎ) శ్రీనివాస** (శ్రీపా-శ్రీని. సం. 2 పు67) అంటూ పిలవడం ఎన్నోచోట్ల కనిపిస్తోంది.

బి) వెంకటపతి (అ-ఆ.సం.1 సం.1), వెంకట భూపరన్న (పు-శ్రీని సం.1 పు 86), వెంకట దొరయె (వి.శ్రీవి. ప, పు.83), హరే వేంకట శైల వల్లభ ( శ్రీపా. - శ్రీని. సం. 2, పు : 72)

సి) తిమ్మప్ప (వా.-శ్రీని. సం.2 పు. 87), తిమ్మయ్య (పు-శ్రీని. సం.1 పు. 61), తిమ్మ (వి-శ్రీవి.ప.పు. 86), వరహ తిమ్మప్ప (వి-శ్రీని. సం.2 పు. 93)

డి) తిరువెంకటేశ (క-శ్రీని.సం.2 పు 64), తిరువెంగళప్ప (పు-శ్రీని. సం.1, పు. 83), తిరువెంగళేశనె (ప్ర-శ్రీని. సం. పు. 70), తిరుమల రాయు (పు-శ్రీని. సం.1 పు. 48), తిరువెంకటగిరి దేవుడు (అ-ఆ.సం.1 సం.6)

అంటూ స్వామిని వెంకట, తిమ్మప్ప, తిరు నామాలతో పిలవడం గమనించవచ్చు. వెంకట, తిరు నామాలు కన్నడాంధ్రలలో కనిపించినా తిమ్మప్ప అన్న సంభోధన కన్నడంలోనే ఎక్కువగా కనిపిస్తోంది.

ii) ప్రత్యేక సంబోధనలు

వాగ్గేయకారులు తిరుమల శ్రీనివాసుని శ్రేష్ఠిగా, వైద్యునిగా పిలిచారు.

ఎ) శ్రేష్ఠిగా

గోవిందశెట్టి (క-శ్రీని. సం. 2 పు. 89), తివమ్మశెట్టి (క-శ్రీని.సం.2, పు 89), కడులోభి శెట్టి (క-శ్రీని సం.2, పు 89) అని శ్రీనివాసుని వడ్డీకాసులవానిగా సంబోధిస్తున్నారు.

బి) వైద్యుడిగా

వైద్య (పు - శ్రీని. సం.1, పు 64), ధర్మవైద్య (పు-శ్రీని. సం.1, పు 64) వైద్య శిరోమణి (పు-శ్రీని. సం.1, పు 65) అంటూ

సంసారమనే రోగాన్ని మాన్పి మోక్షమనే మందును యిచ్చేవానిగా శ్రీనివాసుని పిలుస్తున్నారు.

### iii) దైహిక సంబంధి

ఈ సంబోధనలను అంగి, అంగ అనే రెండు విధాలుగా వింగడించి పరిశీలించడమైంది. స్వామి పూర్ణ విగ్రహాన్ని సంబోధించినవి అంగి సంబంధాలు. ఒక్కొక్క అవయవాన్ని ప్రస్తావించేవి అంగ సంబంధాలు.

### ఎ) అంగి

జగన్మోహనుడయిన ఆ స్వామి రూప సౌందర్యాదులను మొత్తంగా చూసి సంబోధించేవి ఇందులో ప్రస్తావించబడ్డాయి.

స్వామి రూపం మంగళమయం. అతని విగ్రహం లావణ్య భరితం. శ్రీనివాసుని దేహపు రంగును, తేజస్సును, గుణాన్ని ప్రస్తావిస్తూ క్రింది విధంగా సంబోధిస్తున్నారు.

**మంగళాంగా** (శ్రీపా. - శ్రీని. సం.2, పుట 69), **మంగళ మూరుతి** (పు. -శ్రీని. సం. 1, పు : 52) **శుభ కాయనె** (క-శ్రీని. సం.2, పు 70), అంటూ మంగళమయ రూపాన్ని కొనియాడారు.

**లావణ్య మూరుతి** (పు. - శ్రీని. సం.1, పుట 103), **మోహనాంగా** (వ్యా- - శ్రీని. సం.2, పుట 65), **మోహనాకారనె** (క - శ్రీని. సం.2, పుట 97), **జగన్మోహనా** (శ్రీపా. - శ్రీని. సం.2, పుట 86), **సుందర మూరుతి** (గు. శ్రీ - గు. శ్రీ.కృ పుట 17) అంటూ స్వామి సుందర మూర్తిని తనివితీరా చూసి పరవశించారు.

**నీలమైయ్య** (నీలపు దేహం కలవాడా!) (ప్ర - శ్రీని. సం.2, పుట 68), **ఇందీవరశ్యామ** (అ- అ.ఆ.-సం.1, సంకీర్తన 5) అని ఆ స్వా విగ్రహాన్ని నీలంగా వర్ణీకరించారు. భాను సాసిరమైయ్య (వేయి

సూర్యులతేజస్సు కలవాడా!), **అంబుజమిత్ర తేజ.** (గో- శ్రీగో. సు.ప. పు. 291) అంటూ సూర్యతేజోవిభ్రాజితపు స్వామిని కీర్తించారు.

శుద్ధ మారుతి (గో- శ్రీగో.సు.ప. పు. 336) అంటూ స్వామి మనోగుణాన్ని గుర్తించారు. స్వామి ముగ్ధ మనోహర రూపం వాగ్గేయకారుల మానసాలలో శాశ్వత స్థానం పొంది వారి గేయాలలో ప్రతిధ్వనించింది.

**బి) అంగ సంబంధి**

భగవంతుని పాదాల నుండి కిరీటం వరకు చూడాలని ధ్యానించాలని పెద్దలంటూరు. వాగ్గేయకారులుకూడా ఈ పద్ధతినే పాటించారు. పాదకమలం నుండి ముఖపద్మం వరకు ప్రస్తావిస్తూ పిలవడం కనిపిస్తోంది.

**i) పాదం**

స్వామి పాదం భక్తులకు వైకుంఠ సమానం. అది అతి పవిత్రం కాబట్టే బ్రహ్మాది దేవతలచేత నిత్యం పూజింపబడుతోంది.

**పావన చరణా** (క - శ్రీని. సం.2, పుట 97), **సురముని జన నుత పాదా** (ప్ర. - శ్రీని. సం., పుట 60), **విధి శంభు వందిత పదయుగ కమలా** (గు.-గు.కృ.పు. 201), అంటూ బ్రహ్మ కడిగిన ఆ పాదాలను, బ్రహ్మము తానైన ఆ చరణయుగ్మాలను ప్రస్తావించారు.

**ii) నాభి**

స్వామి బొడ్డు నుండి కమలం పుట్టింది. ఈ అంశాన్ని వారు కింది సంబోధనల్లో ప్రస్తావించారు. **కమలనాభ** (పు. - శ్రీని. సం.1, పుట 91), **అంబుజనాభ** (పు. - శ్రీని. సం.1, పుట 101), **వారిజనాభ** (గో- శ్రీగో. సు.ప.పు. 330), **అరవిందనాభ** (అ-ఆ.సం.1, సం. 46), **అంభోజనాభ** (అ-ఆసం.1, సం. 46)

iii) మెడ

మెడ శంఖంలా వుండడం అందం మాత్రమే కాదు. శుభంకూడా ప్రణవం శంఖం నుండి వినిపించే నాదం. అందుకే స్వామి మెడను శంఖంతో పోలుస్తూ **కంబుకంధర** (పు. - శ్రీని. సం.1, పుట 101) అని సంబోధించారు.

iv) ముఖం

స్వామిముఖాన్ని **సుందరవదన** (వా. - శ్రీని. సం.2, పుట 75) **అంబుజ వదన** (గో- శ్రీగో.సు.ప. - పు. 291) అని సంబోధించారు.

v) కనులు

భక్తుడికి స్వామి పాదాలు ఎంత ముఖ్యమో కళ్ళుకూడా అంతే ముఖ్యం. కారణం పాదాలు భక్తునికి ఆశ్రయాలు. కళ్ళు భక్తునిపైకి కరుణను ప్రసరించే తేజోధామాలు. స్వామివారి నయనాలను కమలాలతో పోల్చారు.

**నీరజాక్ష** (శ్రీపా. - శ్రీని. సం.2, పుట 72), **పంకజాక్ష** (శ్రీపు. - శ్రీని. సం.1, పుట 53), **అరవిందనయన** (శ్రీపా. - శ్రీని. సం.2, పుట 72), **జలజదళనేత్ర** (క. - శ్రీని. సం.2, పుట 97), **శ్రీకంజదళాక్ష** (పు. - శ్రీని. సం.1, పుట 106), **కమలాక్ష** (అ.ఆ. సం.1, సం. 25) **రాజీవలోచన** (పు. - శ్రీని. సం.1, పుట 106) అంటూ సూర్యునికోసం కాచుకొనే కమలాలుగా సంబోధించారు.

iv) పరికర సంబంధి

ఇందులో స్వామి అలంకారాలతో పాటు ఆయుధాల ప్రస్తావనలు కనిపిస్తాయి.

ఎ) అలంకారాలు

ఆభరణ అలంకారాల వల్ల స్వామికి అందం పెరిగింది. కానీ స్వామివల్ల వాటికి అందం ఇనుమడించింది.

i) వస్త్రం

స్వామి నీరుకావి పంచను ధరిస్తాడు. అందువల్లే అరుణాంబరధర (ప్ర. - శ్రీని. సం., పుట 76) అని పిలువబడ్డాడు.

ii) భూషణాలు

స్వామి ధరించిన అనేక భూషణాలలో హారాదులు, ఊర్ధ్వ పుండ్రాల ప్రసక్తులు కనిపిస్తాయి. రకరకాల పూలతోను, వజ్రవైఢూర్యాలతో కూడిన హారాలు స్వామికి అందాన్నిస్తున్నాయని పేర్కొంటూ **మంజుళహారనె** (పు. - శ్రీని. సం.1, పుట 106) అని సంబోధించారు. **కౌస్తుభ భూష** (క-శ్రీని. సం.2, పు. 97) అని స్వామి ధరించిన వైజయంతీమాలలోని కౌస్తుభాన్ని గుర్తుచేశారు.

వాగ్గేయకారులలో విశిష్టాద్వైతులు తిరుమణి తిరుచూర్ణనామధారుల్ని ప్రస్తావించగా ద్వైతులు **కస్తూరి నామద చలువా** (ప్ర. - శ్రీని. సం. , పుట 87) అని సంబోధించారు.

బి) ఆయుధాలు

స్వామికి నాలుగు చేతులు. కింది రెండు చేతుల్లో ఒకటి అభయహస్తం. మరొకటి కటిహస్తం. పై రెండు చేతులలో శంఖం, చక్రం ధరించాడు. వీటిని దుష్టశిక్షణకు ఉపయోగిస్తుంటాడు. **కంబుచక్రధర** (పు. - శ్రీని. సం.1, పుట 92), **శంఖ చక్రాంకనె** (పూ. - శ్రీని. సం.1, పుట98) అంటూ స్వామిని సంబోధించారు.

ఆ) తిరుమల సంబంధి

తిరుమలకు సంబంధించిన సంబోధనల్లో పుష్కరిణికి సంబంధించినవి, కొండకు సంబంధించినవిగా వింగడించి పరిశీలించడమైంది.

i) పుష్కరిణి సంబంధి

తిరుమలలో స్వామి పుష్కరణి అత్యంత ప్రసిద్ధి గాంచిన కోనేరు. ఆ తట నివాసుడిగా స్వామి సంబోధింపబడ్డాడు. కోనేటి తిమ్మనాయుడు (అ-ఆ. సం.1, సం. 61), కొండ కోనేటి నిలయ (అ-ఆ. సం.1, సం. 44), స్వామి తీర్థకర్త (ప్ర - శ్రీని. సం., పుట 96), స్వామి తీర్థాధివాస (వి. - శ్రీవి. ప.పుట 89), స్వామి పుష్కర సన్నిభ (ప్ర. - శ్రీని. సం.2, పుట 84), శేషాద్రితటవాస (వి. - శ్రీవి. ప. పుట 56) ఈ సంబోధనల్లో కోనేరు. తీర్థ, పుష్కర, తట అన్నవి పుష్కరిణికి సంబంధించిన పేర్లుగా ప్రయోగించబడ్డాయి.

ii) కొండకు సంబంధించినవి

తిరుమల స్థూలంగా ఒక పెద్ద కొండగా కనిపిస్తోంది. అయితే దీనిలో ఏడు కొండలున్నాయి. స్వామిని ఒక గిరిపై కూర్చొన్నవాడిగా పిలవడంతోపాటు సప్తగిరులలో ఒక్కొక్క పర్వతంతో ప్రత్యేక సంబంధం వున్నట్లు పిలవబడే ప్రస్తావనలు కూడా చోటు చేసుకున్నాయి.

ఎ) ఏకగిరి సంబంధి

గిరియ రాయ (పు. శ్రీని. సం.1, పు. 56), గిరియతిమ్మ (వి. శ్రీవి. ప. పు. 93), మేలుగిరివాస (పు. శ్రీని. సం.1, పు. 65), మూడలగిరియవాస (వి. శ్రీవి.ప. పు. 93) అంటూ సామాన్య సంబోధనలేకాక అభయగిరివాస (వి- శ్రీవి. ప. పు. 95), కనకాద్రి

నిలయ (క. శ్రీని. సం.2, పు. 97), కాంచనగిరివాసా (గు.-గు.కృ. పు. 219) అని సంబోధించారు.

ఖ) సప్తగిరుల సంబంధి

తిరుమలలో నారాయణాద్రి, గరుడాద్రి, వృషభాద్రి, నీలాద్రి, అంజనాద్రి, శేషాద్రి, వెంకటాద్రి అనే ఏడు కొండలున్నాయి. వీటిలో అంజనాద్రి, శేషాద్రి, వెంకటాద్రులు వాగ్గేయకారుల సంకీర్తనల్లో ప్రసక్తాలు.

క) అంజనాద్రి

అంజనాద్రీశ (పు. శ్రీని. సం.1, పు. 56).

గ) శేషాద్రి

శేషగిరియవాస (పు. శ్రీని. సం.1, పు. 91), పన్నగాద్రివాస (వా. శ్రీని. సం.2, పు. 73), పన్నగగిరివాస (పు. - శ్రీని. సం. 1, పు. 65), పన్నగాద్రి నిలయ (పు.-శ్రీని. సం.1, పు. 82), పన్నగగిరి నిజకృతవాసా (గు.-గుకృ. పు. 219). ఉరగ గిరి వెంకటాదికేశవ (క. శ్రీని. సం.2, పు. 71), ఉరగ గిరివాస (పు.-శ్రీని. సం.1, పు. 73), అహిగిరి తిమ్మ (గో-శ్రీగో.సు.ప., పు. 291).

చ) వేంకటాద్రి

వేంకటగిరిపతి (అ-ఆ-సం.1, సం.4) వాగ్గేయకారులు సప్తగిరీశ్వరుడైన స్వామిని ఆ గిరులకు సంబంధించే కాక వేంకటేశ్వరుడు, శ్రీనివాసుడు అనే పేర్లతోనూ పిలిచారు.

### 4.5.2 పౌరాణిక సంబంధి

పురాణ సంబంధిత సంబోధనల్ని ప్రత్యక్ష పరోక్ష సంబోధనలుగా పరిశీలించడమైంది.

అ) ప్రత్యక్ష సంబంధ సంబోధనలు

వీటిని ద్వావింశత్యవతార, అవతారేతర సంబంధులుగా పరిశీలించడమైంది.

i) ద్వావింశత్యవతార సంబంధి

స్వామి అవతారాలు **అవతారాహ్యసంఖ్యేయా** (1-1-26) అంటూ, అందులోని యిరవై రెండింటిని మాత్రమే భాగవతం ప్రస్తావించింది. వాటిని దశావతారాలు, ద్వాదశావతారాలుగా పరిశీలించడమైంది.

ఎ) దశావతారాలు

దశావతారాలపై కొన్ని భేదాభిప్రాయాలున్నాయి. బలరాముడిని దశావతారాలలో ఒకడిగా స్వీకరించినవారు కొందరు. బుద్ధుడిని ఈ అవతారాలలో ఒప్పుకున్నవారు మరికొందరు. వాగ్గేయకారులు రెండవ పక్షంలోనే నిలిచారు.

క) మత్స్యావతారం

**ఆది మత్స్యావతార** (క. శ్రీని. సం.2, పు. 82), **మత్స్య మూరుతి** (ఉ.-ఉ.జీ.కృ.పు. 53), అంటూ వాచ్యంగా పేర్కొన్నారు. **వేద ఉద్ధారగె** (పు. శ్రీని. సం.1, పు. 101), **వేదరక్షకుడు** (అ-ఆ. సం.1, సం. 46) అంటూ అవతార కార్యాలను ప్రస్తావించారు. **వారి విహారి** (ఉ.-ఉ.జీ.కృ.పు. 72) **చంచల** (పు. శ్రీని. సం.1, పు. 94) అని మత్స్యాన్ని వర్ణించారు. **వేద గోచర** (పు. శ్రీని. సం.1, పు. 51) అంటూ అటు అవతార కార్యంగా వేదాలను వెదికిన వాడిగానే కాక వేదాల చేత గోచరించదగినవాడిగా, పరాత్పరుడిగా సంబోధించారు.

గ) కూర్మావతారం

కమఠ మూరుతి (క. శ్రీని. సం.2, పు. 82) కమఠ రూపనె (ఉ. -ఉ.జీ.కృ. పు. 53), అని వాచ్యంగాను ప్రస్తావించారు. మందరోద్ధర (శ్రీపా. శ్రీని. సం.2, పు. 68), మందరధర (పు. శ్రీని. సం.1, పు. 57), మందరధరుడు (అ-ఆ-సం.1, సం. 12) అంటూ అవతార కార్యాన్ని తెలిపారు. కఠినణ (పు. శ్రీని. సం.1, పు. 94) తాబేలు పైభాగం కఠినంగా వుంటుంది. కాబట్టి కఠినుడని పేర్కొన్నారు.

చ) వరాహావతారం

మోద సూకర (పు-శ్రీని. సం.1, పు. 57), ధరణి సూకర (ఉ-ఉ.జీ.కృ. పు. 72), క్రోధ రూపనె (ఉ-ఉ.జీ.కృ., పు.53) అంటూ ఈ అవతారాన్ని ప్రస్తావించారు. మోరె ఒరె మాడువన (పు-శ్రీని. సం.1, పు. 82) అని ముఖం ప్రక్కకు తిప్పుకున్న స్వామిగా సంబోధించారు. తిరుమల ఆలయాల్లో వరాహ స్వామి మాత్రమే ముఖం ప్రక్కకు తిప్పుకొన్న విధంగా కనిపించడం ఈ సంబోధనకు కారణం. ఇది శిల్ప సౌకర్యం.

జ) నరసింహావతారం

నరమృగాకారి (క-శ్రీని. సం.2, పు. 97), నరసింగ (పు-శ్రీని.సం.1, పు. 90), నరహరియె (ఉ.ఉ.జీ.కృ., పు. 54), శ్రీ నరసింహము (అ-ఆ.సం.1, సం. 13), మానవ మృగవదన (ప్ర-శ్రీనిసం. పు. 78), సామజారియ వదన (క-శ్రీని.సం.2, పు. 83), అంటూ నరసింహాకృతిని గుర్తుచేస్తున్నారు. హిరణ్యనవైరి (క-శ్రీని. సం.2, పు.97) అంటూ హిరణ్యకశిపుడి శత్రువుగా సంబోధిస్తున్నారు. కరుళహారకన (పు-శ్రీని. సం.1, పు. 94) అంటూ ఆ రాక్షసుడి పేగులు తీసినవాడిగా చిత్రిస్తున్నారు.

ట) వామనావతారం

వామన (వా.-శ్రీని. సం.2, పు. 74), **వటువామన** (ఉ-ఉ.జీ.కృ., పు. 54) అని వామనుడిని పేర్కొంటున్నారు. **యాచకధీర** (ఉ.-ఉ.జీ.కృ., పు. 72), **తిరిదు తింబువన** (పు-శ్రీని. సం.1, పు. 94) అంటూ ఆ అవతార సమయంలో యాచించే కార్యాన్ని పేర్కొన్నారు. త్రివిక్రమ (పు. శ్రీని. సం.1, పు. 102) అంటూ త్రివిక్రమ రూపుడిని గుర్తుచేస్తున్నారు. **బలిభేది** (అ-ఆ.సం.1, సం. 46) అంటూ బలిగర్వాపహరణను గుర్తుకు తెస్తున్నారు.

డ) పరశురామావతారం

భార్గవమూరుతి (ఉ.ఉ.జీ.కృ., పు.54) అని మాత్రమే కాక **కొరళగొయ్క** (పు. శ్రీని. సం.1, పు. 95)(గొంతులు కోసేవాడిగా) అంటూ అవతారకార్యాన్ని ప్రస్తావించారు.

ఐ) రామావతారం

**రఘునాథ** (క-శ్రీని. సం. 2, పు. 83), **రఘువంశ తిలక** (క. శ్రీని. సం.2, పు. 97), అని వంశ ప్రస్తావనలు, **కౌసల్యారామ** (వా. శ్రీని. సం.2, పు. 74), **దశరథ నందన** (వా. శ్రీని. సం.2, పు. 74), **దాశరథి రాఘవ** (ఉ. - ఉ.జీ.కృ.పు. 54), అని శ్రీరాముడి తల్లిదండ్రుల ప్రస్తావనలు, **కౌశిక యజ్ఞప** (వి.-శ్రీవి.ప., పు. 84), అని విశ్వామిత్రుడి యాగరక్షణ ప్రస్తావన, **అరణ్య తిరుగువన** (పు. శ్రీని. సం.1, పు. 95), **వనభ్రమణా** (ప్ర. శ్రీని. సం., పు. 76) అంటూ అరణ్యవాసపు ప్రస్తావనలు, **దశానన హర** (ప్ర. శ్రీని. సం., పు. 78) అని అవతార కార్యపు ప్రస్తావనలు సంబోధనల్లో కనిపిస్తాయి. రామాయణంలోని ప్రధాన సంఘటనలలో ఇవి అన్నీ అల్లుకున్నాయి.

త) కృష్ణావతారం

శ్రీకృష్ణుడే భాగవతం, భాగవతమే శ్రీకృష్ణుడని శ్రీమద్భాగవతంలో పేర్కొనబడింది. భక్తుల కథలతో నిండిన ఈ గ్రంథంలో స్వామి అనేక లీలలు చోటు చేసుకున్నాయి. నందుని యింట పుట్టాడు. పూతనాది రాక్షసులను సంహరించాడు, రుక్మిణి వంటి వారిని పెళ్ళాడాడు, పాండవాదులను రక్షించాడు. గోవులను కాచాడు, వీటన్నిటిని ప్రస్తావిస్తూ వాగ్గేయకారులు తిరుమలేశుని గానం చేశారు.

a) శ్రీకృష్ణ జనన సంబంధితాలు

యదుకులోత్తమ (వి-శ్రీవి. ప. పు. 104) అంటూ కులాన్ని యశోదకంత (వా. శ్రీని. సం.2, పు. 75) అంటూ తల్లిని, వసుదేవతనయ (క. శ్రీని. సం.2, పు. 97), నందన కంద (పు. శ్రీని. సం.1, పు. 92) అని తల్లిదండ్రులను ప్రస్తావించారు.

b) దుష్ట శిక్షణ సంబంధితాలు

ముష్టికమర్దన (పు. శ్రీని. సం.1, పు. 55), మురారి (పు. శ్రీని. సం.1, పు. 94), కంసామధనకారీ (ప్ర. శ్రీని. సం., పు. 96), కంసాంతక (అ-ఆ.సం.1, సం.4), దానవ కులవైరి (వా. శ్రీని. సం.2, పు. 79), దనుజ మర్దన (పు. శ్రీని. సం.1, పు. 83), దానవాంతక (పు. శ్రీని. సం.1, పు. 81), రాక్షస కులశిక్ష (వి.-శ్రీవి.ప. పు. 81), దుష్ట రణజిత (ప్ర. శ్రీని. సం., పు. 87), రాక్షసలోక సంహార (అ-ఆ.సం.1, సం.25), హంసాడిబిక వైరి (ప్ర. శ్రీని. సం., పు. 96), కౌరవాంతక (ప్ర. శ్రీని. సం., పు. 98) అని ప్రత్యేకించి, సాధరణీకరించి సంబోధించారు.

c) శ్రీకృష్ణకళ్యాణ సంబంధితాలు

రుక్మిణియరస (క. శ్రీని. సం.2, పు. 64), భైష్మి సత్యారమణ

(ప్ర. శ్రీని. సం., పు. 96), అని రుక్మిణీ సత్యభామల వల్లభునిగా సంబోధించారు.

d) శిష్ట రక్షణ సంబంధితాలు

ముచుకుంద నుతసార (క. శ్రీని. సం.2, పు. 97), పాండవ పక్ష (పు.-శ్రీని. సం. 1, పు. 72), పార్థ సారథి (పు- శ్రీని. సం.1, పు. 91), అర్జున సారథి (పు. శ్రీని. సం.1, పు. 106); గజవరద (శ్రీపా. శ్రీని. సం.2, పు. 86), సామజవరద (వా. శ్రీని. సం.2, పు. 75), కరిరాజ రక్షక (క. శ్రీని. సం.2, పు. 97), కరిరాజ వరద (అ-ఆ.సం.1, సం.25) అనే సంబోధనల్లో స్వామి భక్త రక్షణ పరాయణత గోచరిస్తోంది.

e) గోసంబంధితాలు

గోపాల (క. శ్రీని. సం.2, పు. 97), గోవళరాయ (పు. శ్రీని. సం.1, పు. 74), (వి.-శ్రీవి.ప.పు. 105) అని కృష్ణుని గోపాలకృష్ణుడిగా సంబోధించారు.

ద) బుద్ధావతారం

బుద్ధ (క. శ్రీని. సం.2, పు. 84), బుద్ధ స్వరూపనె (ఉ.-ఉ.జీ.కృ. పు. 54) అని సంబోధిస్తూ వాస శూన్యనె (పు. శ్రీని. సం.1, పు. 95) అని బుద్ధావతార కార్య ప్రస్తావన చేశారు.

న) కల్కి అవతారం

కల్కి (క. శ్రీని. సం.2, పు. 84), కల్కి రూపనె (ఉ.-ఉ.జీ.కృ.పు. 54), కత్తి బీసి సవరువన (కత్తిని ఝళిపించేవాడా)(పు. శ్రీని. సం.1, పు. 95), అంటూ అవతార కార్యాన్ని గుర్తు చేస్తున్నారు. దశావతారాల సంబోధనలు ఉక్తివైచిత్రితోను, అలంకారికంగాను, అవతార పరమార్థాన్ని సూచించే విధంగా వున్నాయి. కాని దశావతారేతర సంబోధనల్లో ఆరు

మాత్రం వాచ్యంగా వుండడం, మిగిలిన వాటి ప్రస్తావనలు అసలు లేకపోవడం గమనార్హం.

బి) ద్వాదశావతారాలు

ఈ పన్నెండు అవతారాల్లో. వాగ్గేయకారులు ఆరింటిని మాత్రమే ప్రస్తావించారు.

మహిదాస (వి. శ్రీవి.ప. పు. 97)

కపిల (ఉ.-ఉ.జీ.కృ.పు. 52)

దత్త (వి- శ్రీవి.ప.పు. 97, దత్తాత్రేయ (ఉ.-ఉ.జీ.కృ.పు. 52), అనసూయజ (ఉ.-ఉ.జీ.కృ.పు. 97)

జ్ఞాన రూపి వృషభ (ఉ.-ఉ.జీ.కృ.పు. 80)

ధన్వంత్రి (ఉ.-ఉ.జీ.కృ.పు.79)

వ్యాసముని (పు. శ్రీని. సం.1, పు. 100), సత్యవతి సూను (వి. శ్రీవి. ప, పు. 97), బాదరాయణ (ఉ.-ఉ.జీ.కృ.పు. 53), వేద వ్యాస (ఉ.-ఉ.జీ.కృ., పు. 80)

మిగిలిన అవతారాలైన సనత్కుమార, నరనారాయణ, యజ్ఞావతారం, పృథు, మోహినీ, బలరామునిలో ఆవిష్టమైన శుక్లకేశావతారాల ప్రస్తావనలు వాగ్గేయకారుల సంబోధనల్లో కనిపించవు.

ii) అవతారేతర సంబంధి

అనేక అవతారాలు ధరించి దుష్ట శిక్షణ, శిష్ట పరిపాలన చేసే స్వామి అవ్యక్తుడిగా, అగోచరుడిగా, సర్వాంతర్యామిగా వుంటూ వివిధ వ్యాపారాలను నిర్వహిస్తుంటాడు. సర్వోత్కృష్టుడైన ఆ స్వామిని

సంబోధించిన తీరును చతుర్వింశతి నామాల (కేశవాది) సంబంధిగా, గుణ సంబంధిగా వర్గీకరించి పరిశీలించడమైంది.

ఎ) కేశవాది చతుర్వింశతినామ సంబోధనలు

స్వామి యిరవైనాలుగు విధాలుగా వుంటూ అన్ని విధాల పనులు చేస్తూంటాడని అన్ని పేర్లతో భక్తుడు నిత్యము స్మరిస్తూండడం పరిపాటి. కేశవ, నారాయణ, మాధవాది చతుర్వింశతి నామాలతో తిరుమల శ్రీనివాసుని వాగ్గేయకారులు స్మరించారు.

1. కేశవ: కేశవ (ఉ. ఉ.జీ.కృ.పు. 66)
2. నారాయణ : నారాయణ (వి.-శ్రీవి.ప.పు. 93), (గు.శ్రీ-గు.శ్రీకృ. పు. 32)
3. మాధవ : మాధవ (వా. శ్రీని. సం.2, పు. 75), (వి-శ్రీవి.ప.పు. 93), (ప్ర.శ్రీని. సం. పు. 84)
4. గోవింద : గోవింద (ఉ.-ఉ.జీ.కృ.పు.67)
5. విష్ణు : విష్ణు (ఉ.- ఉ.జీ.కృ.పు. 67)
6. మధుసూదన : మధుసూదన (వి.శ్రీవి.ప.పు. 93),
7. త్రివిక్రమ : త్రివిక్రమ (ఉ.ఉ.జీ.కృ.పు. 67)
8. వామన : వామన (వా.-శ్రీని. సం.2, పు. 74), (క. శ్రీని. సం.2, పు. 83)
9. శ్రీధర : శ్రీధర (వా. శ్రీని. సం.2, పు. 81), (అ-ఆ-సం.1, సం.46)
10. హృషీకేశ : హృషీకేశ (ఉ.-ఉ.జీ.కృ.పు. 67)
11. పద్మనాభ : పద్మనాభ (ఉ.-ఉ.జీ.కృ.పు. 67)

12. దామోదర : దామోదర (వి.-శ్రీవి.ప.పు. 93)

13. సంకర్షణ : సంకర్షణ (గో-శ్రీగో.సు.ప., పు. 309)

14. వాసుదేవ: వాసుదేవ (పు. శ్రీని. సం.1, పు. 49), (గో-శ్రీ.గో.సు.ప., పు. 309),(అ-ఆ.సం.1, సం. 53)

15. ప్రద్యుమ్న : ప్రద్యుమ్న (గో.-శ్రీగో. సు.ప., పు. 309)

16. అనిరుద్ధ : అనిరుద్ధ (గో-శ్రీగో.సు.ప., పు. 309)

17. పురుషోత్తమ: పురుషోత్తమ (గు.శ్రీ-గు.శ్రీకృ.-పు.24), (అ.-ఆ.సం.1, సం.20)

18. అధోక్షజ : అధోక్షజ (ఉ.-ఉ.జీ.కృ.పు.68)

19. నరసింహా : నరసింహా (ఉ.-ఉ.జీ.కృ.పు. 68)

20. అచ్యుత : అచ్యుత (వి.-శ్రీవి.ప.పు. 93), (ప్ర-శ్రీని.సం. పు. 84), (అ-ఆ. సం.1, సం.46)

21. జనార్ధన : జనార్ధన (శ్రీ.పా.-శ్రీని.సం.2, పు. 86)

22. ఉపేంద్ర : ఉపేంద్ర (ఉ.ఉ.జీ.కృ.పు. 68)

23. హరి : హరి (పు-శ్రీని.సం.1, పు. 89), (అ-ఆ.సం.1, సం.4)

24. శ్రీకృష్ణ: శ్రీకృష్ణ (క-శ్రీని.సం.2, పు. 70), (పు.-శ్రీని.సం.1, పు. 89)

**బి) గుణ సంబంధ సంబోధనలు**

వాగ్గేయకారులు తిరుమల శ్రీనివాసుని సర్వేశ్వరునిగా, ఆనంద స్వరూపునిగా, దోష వినాశకునిగా ముక్తిదాతగా, కరుణాస్వరూపునిగా, పరాక్రమశాలిగా, గానలోలునిగా సంబోధించారు.

క) సర్వేశ్వరుడిగా

స్వామి సర్వవ్యాపి, సర్వేశ్వరుడు. అందుకే బ్రహ్మాండానికి నాయకుడు జగత్పాలకుడు, పరిపూర్ణుడు వంటి సంబోధనలతో స్వామిని పిలవడం కనిపిస్తోంది.

బ్రహ్మాండనాయక (క. శ్రీని. సం.2, పు. 63)
విశ్వసంచార (క. శ్రీని. సం.2, పు. 97)
భువనేశ (అ-ఆ.సం.1, సం. 25)
జగదేక నాయక (క. శ్రీని. సం.2, పు. 97)
జగత్పాలక దేవ (పు.- శ్రీని. సం.1, పు. 67)
జగదాధార (అ-ఆ.సం.1, సం. 25)
సకలాధిప (అ-ఆ.సం.1, సం. 25)
సర్వేశ (క. శ్రీని. సం.2, పు. 63)
పరిపూర్ణ (క. శ్రీని. సం.2, పు. 88)
వ్యక్తావ్యక్త జీవరగుణదాప్త (ఉ.-ఉ.జీ.కృ.పు. 64)
అంటూ జగదేకనాయకుడిగా కీర్తించారు.

గ) ఆనంద స్వరూపునిగా

పుట్టిన ప్రతిజీవి ఆనందాన్ని కోరుతాడు, భక్తుడు భగవంతుని దర్శనాన్ని ఆనందంగా భావిస్తాడు. అతణ్ణే ఆనంద స్వరూపునిగా ఆరాధిస్తాడు.

ఆనందమయ (శ్రీపా. శ్రీని. సం.2, పు. 86)
ఆనందమూర్తి (పు. శ్రీని. సం.1, పు. 54)
ఆనందనిలయ (గు-గు.కృ.పు. 200)
సచ్చిదానంద (పు. శ్రీని. సం.1, పు. 101)
జ్ఞానానంద (ప్ర. శ్రీని. సం.1, పు. 80)
నిత్యానంద (అ-ఆ. సం.1, సం.25)
పూర్ణానంద (అ-ఆ.సం.1, సం.25)

చ) దోష వినాశకునిగా

పాపాలు చేయడం వల్లే జన్మలు వస్తాయంటారు. జన్మరాహిత్యం కావాలంటే శ్రీనివాసుని అనుగ్రహం కావాలి. ఆ స్వామి పాపవినాశకుడై కాపాడుతాడని, దోష వినాశకునిగా కీర్తిస్తున్నారు.

దోష వినాశ (శ్రీపా. శ్రీని. సం.2, పు. 86)
అఘహరణ (క. శ్రీని. సం.2, పు. 97)
దురితదూర (శ్రీపా. శ్రీని. సం.2, పు. 72)
భజక భక్త రఘునాశ (ప్ర. శ్రీని. సం., పు. 38)
అశేషదురిత దూరకా (ప్ర. శ్రీని. సం., పు. 46)

జ) కరుణా స్వరూపునిగా

భక్తుడిపై కరుణను చూపమంటూ స్వామిని కోరుతూ కరుణాలోలునిగా సంబోధించడం పరిపాటి. కింది సంబోధనల్లో కరుణ, కృప, దయ వంటి పిలుపులు కూడా కనిపిస్తాయి.

కరుణావిలాస (శ్రీపా. శ్రీని. సం.2, పు. 86)
కరుణా సింధు (వా. శ్రీని. సం.2, పు. 87)
కారుణ్య నిధి (క. శ్రీని. సం.2, పు. 88)
కరుణావారిధి (పు. శ్రీని. సం.1, పు. 91)
కరుణాకర (పు. శ్రీని. సం.1, పు. 100)
కరుణాకరుడు (అ-ఆ.సం.1, సం.46)
పరమ కరుణ శరధియె(ఉ.-ఉ.జీ.కృ.పు.64)
సుస్థిర కృపాభరణ (అ-ఆ.సం.1,సం. 25)
కృపానిధి (పు. - శ్రీని. సం.1, పు. 94)
దయానిధే (పు. - శ్రీని. సం.1, పు. 91)
దయాంబుధి (ప్ర. శ్రీని. సం., పు. 86)
దాక్షిణ్యగుణ నిధి (అ-ఆ.సం.1, సం.25)

ట) పరాక్రమశాలిగా

దుష్ట శిక్షణ కార్యం కొరకే అనేక అవతారాలు ధరించిన స్వామిని పరాక్రమునిగా సంబోధిస్తూ కీర్తించడం కింద గమనించవచ్చు.

శూర (గు.-గు.కృ.పు. 222)
వీర (గు.-గు.కృ.పు. 222)
ధీర (వా. శ్రీని. సం.2, పు. 87)
భీమ (వా. శ్రీని. సం.2, పు. 74)
పరాక్రమి (పు. శ్రీని. సం.1, పు. 102)
నిర్జిత (క. శ్రీని. సం.2, పు. 88)
సకల రక్షక (అ.-ఆ.సం.1, సం.5)

డ) గానలోలునిగా

భక్తుడి గానం వినడానికి వైకుంఠాన్నే వదలగల స్వామిని గాన లోలుడిగా కీర్తిస్తున్నారు.

సామవేదనాద వినోద (అ.- ఆ.సం.1, సం. 44)
సామగాన ప్రియ (ప్ర. శ్రీని. సం. పు. 80)
సామగాయన విలాసా (ప్ర. శ్రీని. సం. పు. 46)
సంగీతలోల(వి.వి.ప. పు. 82)
శుభగాన ప్రియ (ప్ర. శ్రీని. సం. పు. 60)
గాన లోల (పు. శ్రీని. సం.1, పు. 57)

ఆ) పరోక్ష సంబోధనలు

వీటిని బాంధవ, భక్త సంబంధాలుగా పరిశీలించడమైంది.

i) బాంధవ సంబంధి

జగత్తంతా స్వామి పరివారమే. ఆయన జగన్నాథుడు. వారి వారి యోగ్యతలననుసరించి వారికి పరివారంలో స్థానాన్ని కల్పించారు. శ్రీ

మహాలక్ష్మి స్వామి భార్య, చతుర్ముఖబ్రహ్మ, మదనుడు స్వామి పుత్రులు. గంగాదేవి స్వామి కూతురు. గరుడ, శేష, రుద్రులు స్వామి సేవకులు. సురముని గణం మిగిలిన పరివారం. పరివార సేవితుడైన స్వామిని, కీర్తనల్లో సంబోధించారు. వాటిని పత్నీ సహిత సంబోధనలు, సంతాన సహిత సంబోధనలుగా పరిశీలించడమైంది.

ఎ) పత్నీ సహిత సంబోధనలు

శ్రీ మహావిష్ణువుకు భార్యలు ఇద్దరు. శ్రీదేవి, భూదేవి. ఈ సంబోధనలను పట్టమహిషి, మహిషిలుగా చూడవచ్చు.

క) పట్టమహిషి

స్వామికి శ్రీమహాలక్ష్మి పట్టమహిషి. లక్ష్మి, రమా, ఇందిరా, శ్రీ, శ్రీదేవి, మా, నీరజ, కనకస్త్రీ అనే పేర్లతో ఈ సంబోధనలు కనిపిస్తాయి.

**లక్ష్మీరమణ** (పు-శ్రీని. సం.1, పు. 89)
**లక్ష్మీకాంత** (పు-శ్రీని. సం.1, పు. 98)
**లకుమీశ** (గు.శ.-గు.శ్రీ.కృ.పు. 19)
**రమాపతి** (శ్రీపా-శ్రీని. సం.2, పు. 66)
**శ్రీశ** (శ్రీపా-శ్రీని. సం.2, పు. 67)
**ఇందిరా రమణ** (శ్రీపా-శ్రీని. సం.2, పు. 68)
**ఇందిరేశ** (శ్రీపా-శ్రీని. సం.2, పు. 72)
**ఇందిరెయరస** (పు-శ్రీని. సం.1, పు. 65)
**శ్రీనాథ** (వా-శ్రీని. సం.2, పు. 79)
**సిరిధర** (క-శ్రీని. సం.2, పు. 97)
**సిరికాంత** (ప్ర-శ్రీని. సం. పు. 87)
**శ్రీకాంత** (పు-శ్రీని. సం.1, పు. 89)
**సిరియరమణ** (పు-శ్రీని. సం. 1, పు. 91)

శ్రీదేవా (ఉ. ఉ.జీ.కృ.పు. 72)
శ్రీదేవిరమణ (పు- శ్రీని. సం.1, పు. 64)
మాకాంత (ప్ర- శ్రీని. సం. పు. 46)
నీరజాప్రియ (ప్ర- శ్రీని. సం. పు. 68)
కనకస్త్రీప్రియ (ప్ర- శ్రీని. సం. పు. 76)

గ) మహిషి

విష్ణువుకు లక్ష్మి పట్టమహిషి భూదేవి మహిషి.

భూదేవా (ఉ.-ఉ.జీ.కృ.పు. 72)
ధరణీధర (అ.-ఆ.-సం.1, సం.25)
ధరారమణ (అ-ఆ-సం.1, సం.25)

అనే భూదేవి ప్రస్తావనలు సంకీర్తనల్లో వాగ్గేయకారులు ఉటంకించారు.

బి) సంతాన సహిత సంబోధనలు

శ్రీమన్నారాయణుని కుమార్తె గంగాదేవి. పెద్దకుమారుడు బ్రహ్మ, చిన్న కుమారుడు పుష్పబాణధరుడు. వీరికి సంబంధించిన సంబోధనలు.

క) పుత్రిక

గంగాదేవి స్వామి పాదాలనుండి వుద్భవించింది.

అందుకే మందాకినీ జనక (క- శ్రీని. సం.2, పు. 97), భాగీరథీజనక (అ-ఆ.సం.1, సం.25), భాగీరతిపిత (వి- శ్రీవి.ప. - పు. 84), అంటూ గంగాజనకుడిగా స్వామిని పిలిచారు.

గ) పుత్ర

స్వామివారి జ్యేష్ఠ, కనిష్ఠ పుత్రుల ప్రస్తావనలు కనిపిస్తాయి.

i) జ్యేష్ఠ

బ్రహ్మ స్వామి జ్యేష్ఠ పుత్రుడు

కమలజజనకనె (శ్రీపా-శ్రీని. సం.2, పు. 86)
వనజాసన జనక (ప్ర-శ్రీని. సం., పు. 76)
అజనపెత్తవగె (పు-శ్రీని. సం.1, పు. 101)
అంబుజభవ జనక (గో-శ్రీగో. సు. పు. 291)
బొమ్మన పెత్తవగె (గో.-శ్రీగో. సు.పు. 291)

ii) కనిష్ఠ :

మన్మథుడు స్వామి చిన్న కుమారుడు.

మారపిత (శ్రీపా-శ్రీని. సం.2, పు. 66)
మారజనక (వా-శ్రీని. సం.2, పు. 87)
మారనయ్య (పు-శ్రీని. సం.1, పు. 53)
అంగజపిత (శ్రీపా.-శ్రీని. సం.2, పు. 72)
అంగజనయ్య (పు.- శ్రీని. సం. 1, పు. 102)
మనసిజనయ్య (వా-శ్రీని. సం.2, పు. 73)
మనసిజ జనక (గో-శ్రీగో.సు.ప. పు. 291)
స్మరనపిత (క-శ్రీని. సం.1, పు. 63)
స్మరబొమ్మరయ్య (ప్ర-శ్రీని. సం.2, పు. 68)
పూబాణ జనక (క-శ్రీని. సం.2, పు. 83)
సుమనస రొడెయ (గు.శ్రీ.-గు.శ్రీకృ.పు. 13)
భావజనయ్య (పు-శ్రీని. సం.1, పు. 52)
కంతుజనక (పు-శ్రీని. సం. 1, పు. 72)
కంతుగురుడు (అ-ఆ.సం.1, సం.10)
ఇక్షుచాపన పితన (పు-శ్రీని. సం.1, పు. 73)
శ్రీరతిపతి పిత (పు-శ్రీని. సం.1, పు. 90)
కామిజనక (పు-శ్రీని. సం.1, పు. 91)

మదన గరుడు (అ-ఆ.సం.1, సం. 20)
కందర్పజనకుడు (అ-ఆ.సం.1, సం.53)

సంతానాల్లో స్వామిని బ్రహ్మతండ్రిగాకంటె మదన పితగానే ఎక్కువచోట్ల పిలువబడడం గమనించదగ్గ అంశం.

ii) భక్త సంబంధి సంబోధనలు

శ్రీమహావిష్ణువుకు సదా సేవచేసే భక్తులు ముగ్గురు. వారు గరుడ, శేష, రుద్రులు. వాహనంగా సేవ చేసేవారు గరుడ శేషులు. శివుడు స్వామి ద్వారా నియామకుడైన లయకారుడు. వీరిని వాహన, మిత్ర అని విభజించి పరిశీలించడమైంది.

ఎ) వాహన

స్వామి అనేక వాహనాలనధిరోహించినవాడిగా పిలువబడ్డా, గరుడ, శేషవాహనాలకు వచ్చిన ఖ్యాతి మిగిలిన వాటికి రాలేదు.

క) గరుడ వాహనుడిగా

పన్నగారి వాహన (వా-శ్రీని. సం.2, పు. 87)
నాగారిగమన (అ-ఆ.సం.1, సం. 25)
సుపర్ణ వాహన (పు.-శ్రీని. సం.1, పు. 80)
ఖగపతి వాహన (పు.-శ్రీని. సం.1, పు. 81)
ఖగరాజ సువాహన (పు.-శ్రీని సం.1, పు. 98)
పక్షి వాహన (గో-శ్రీగో.సు.ప. పు. 291)

గ) శేషశాయిగా

అహిరాజశయ్య (శ్రీపా-శ్రీని. సం.2, పు. 72)
అహిశయన (అ-ఆ.సం.1, సం.4)
ఉరగశయన (పు-శ్రీని. సం.1, పు. 91)
ఫణివరశాయి (ప్ర-శ్రీని. సం.1, పు. 44)

ఫణిశయనుడు (అ-ఆ.సం.1, సం. 20)
భగీంద్ర శయన (అ-ఆ.సం.1, సం.25)
భుజంగశయన (పు-శ్రీని. సం.1, పు. 52)
శంబరశాయి (వి.-శ్రీవి. సం. - పు. 38)
వ్యాళశయ్య (ప్ర-శ్రీని. సం.1, పు. 58)
సర్పశయన (పు-శ్రీని. సం.1, పు. 83)
శేష పన్నగరాజ శయన (అ.-ఆ.సం.1, సం.53)
సరీసృపశయ్య (ప్ర-శ్రీని. సం.పు. 68)

బి) మిత్ర


శివుడిని లయకార్యంలో నియోగించిన స్వామి అతడిని మిత్రునిగా కూడా పరిగణించడం జరగింది.

శంకరమిత్ర ( పు.-శ్రీని. సం.1, పు. 53)
దక్షభంజన సఖ (గో-శ్రీగో.సు.ప. పు. 309)

ఈ విధంగా శ్రీనివాస సంకీర్తనల్లో వైవిధ్య భరితమైన సంబోధనలు కనిపిస్తాయి.


ఇంతవరకు శ్రీనివాస సంకీర్తనల్లో తిరుమలను, స్వామి విగ్రహ వర్ణనను, పౌరాణికాంశాలను, సంబోధనలను పరిశీలించడమైంది. తరువాతి అధ్యాయంలో వారి కీర్తనల్లోని తాత్విక అంశాలను అనుశీలించడం జరుగుతుంది.

## 4.5.3 సంకీర్తనల్లో శ్రీనివాస సంబోధనలు



## 4.5.4 ఈ అధ్యాయంలో ఉపయోగించిన సంకేతాల వివరణ

| సంకేతం | వాగ్గేయకారులు | గ్రంథము |
|---|---|---|
| శ్రీపా.-శ్రీని.సం.2 | శ్రీపాదరాయలు | శ్రీనివాసన హాడుగళు సంపుటం. 2 |
| వా.-శ్రీని.సం.2 | వాదిరాజులు | శ్రీనివాసన హాడుగళు సంపుటం. 2 |
| వ్యా.-శ్రీని. సం.2 | వ్యాసరాయలు | శ్రీనివాసన హాడుగళు సంపుటం. 2 |
| క-శ్రీని.సం.1 | కనకదాసులు | శ్రీనివాసన హాడుగళు సంపుటం. 2 |
| పు. శ్రీని.సం.1 | పురందరదాసులు | శ్రీనివాసన హాడుగళు సంపుటం. 1 |
| వి.-శ్రీవి.ప. | విజయదాసులు | శ్రీవిజయదాసర పదగళు భాగ1 |
| ప్ర. శ్రీని. సం. | ప్రసన్నవేంకటదాసులు | శ్రీనివాస సంకీర్తనలు |
| గో.-శ్రీగో. సు.ప. | గోపాల దాసులు | శ్రీగోపాలదాసరసుళాదిగళు మత్తుపదగళు |
| జ.-శ్రీజ. కృ. | జగన్నాథ దాసులు | శ్రీ జగన్నాథ దాసర కృతిగళు |
| గు.-గు.కృ. | గురుజగన్నాథదాసులు | గురు జగన్నాథ దాసర కృతిగళు |
| గు.శ్రీ.-గు.శ్రీ.కృ. | గురుశ్రీశవిఠలదాసులు | గురు శ్రీశవిఠలదాసర కృతిగళు |
| ఉ.-ఉ.జీ.కృ. | ఉరగాద్రివాస విఠల దాసులు | ఉరగాద్రివాస విఠలదాసార్యర జీవన మత్తు కృతిగళు |
| అ.ఆ. | అన్నమయ్య | ఆధ్యాత్మ సంకీర్తనలు |



# 5

# శ్రీనివాస సంకీర్తనలు తాత్త్వికత

తత్, త్వమ్ అనే పదాల కలయిక వల్ల ఏర్పడింది తత్త్వం. తత్ అంటే అది. త్వమ్ అంటే మానవులలోని వైయుక్తిక సత్వదార్థం. త్రిమతాచార్యులుగా ప్రసిద్ధి చెందిన శంకర, రామానుజ, మధ్వాచార్యులు ఈ రెండింటి మధ్య సంబంధాన్ని వేద, ఉపనిషత్తు, పురాణాల ఆధారంగా వివరించి సిద్ధాంతాల్ని ఏర్పరిచారు. వాటన్నింటిలో జ్ఞాన, భక్తి, వైరాగ్యాలు సామ్యంగా కనిపిస్తాయి. వాటిని ఆయా మతానికి చెందిన వాగ్గేయకారులు వారివారి కీర్తనల్లో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రస్తావించారు. వాటిని జ్ఞాన, భక్తి, వైరాగ్యాలు, భగవద్గీతాంశాలు అనే శీర్షికల కింద పరిశీలించడమైంది.

## 5.1 జ్ఞానం

జ్ఞానం అంటే పరమాత్మునికి సంబంధించిన అవగాహన. పరమాత్ముని గుణగణాలు, జీవుడి స్వరూపం, జగత్తు స్వభావం తెలుసుకోవడం, వీటిమధ్యవుండే సంబంధాలు కూడా జ్ఞానంలోని అంశాలే. శ్రీపాదరాయలవారి పరంపరలోని కన్నడ వాగ్గేయకారుల కీర్తనల్లో ద్వైత మత సిద్ధాంత ప్రతిపాదనలు కనిపిస్తాయి. తాళ్ళపాక వారి కృతుల్లో విశిష్టాద్వైత భావజాలం కనిపిస్తోంది. ఈ రెండు సిద్ధాంతాలు

విష్ణు సర్వోత్తమత్వాన్ని ప్రతిపాదించినా వాటి మధ్య సాదృశ్య బేధాలున్నాయి. వారి వారి కీర్తనల్లో వుటంకించబడిన పరమాత్మ తత్త్వాన్ని, జీవతత్త్వాన్ని, దేహం, ముక్తి, సాధన గురువు స్వామి అనుగ్రహం అనే ఉప శీర్షికలతో కింద పరిశీలించడమైనది.

### 5.1.1 పరమాత్మ తత్త్వం

అద్వైత సిద్ధాంత స్థాపకులైన శ్రీ శంకరులు పరమాత్ముని గురించి తెలియజేస్తూ బ్రహ్మయైన వానికే సంపూర్ణ బ్రహ్మత్వం అనుభవైక వేద్యమని యితరులకు అసాధ్యమని అంటారు. నేతి (న+ ఇతి అంటే ఇది కాదు.) యోగమే బ్రహ్మను తెలుసుకొనే మార్గం. అలాంటి తత్త్వాన్ని నిర్గుణం, నిర్వికల్పం, నిర్విశేషం అనేకొన్ని ప్రమాణాలతో శ్రీ శంకరులు నిర్ణయించారు. శ్రీ రామానుజులు పరమాత్ముడు వేద ప్రతిపాద్యుడైన సగుణుడంటారు. వేద వాఙ్మయంలో చెప్పబడిన శ్రీ విష్ణువే పరమ దైవం. జ్ఞానం, ఆనందం, శక్తి, కరుణ, బలం, వీర్యం, ఆధిపత్యం, ప్రకాశం మొదలైన కల్యాణ గుణాలు అనంతంగా కలిగినవాడు సర్వోత్తముడని శ్రీ రామానుజులవారి అభిప్రాయం. శ్రీ మధ్వులు, శ్రీ రామానుజులు పేర్కొన్న సగుణ బ్రహ్మ విష్ణువే అన్న అబిప్రాయాన్ని అంగీకరిస్తూ జ్ఞానానందాది గుణాలే ఆయన శరీరమని తెలుపుతూ అనేక ప్రమాణాలను వుదహరించారు.

#### ఎ) కన్నడ వాగ్గేయకారుల కీర్తనల్లో పరమాత్మ తత్త్వం

వీరి కీర్తనల్లో పరమాత్ముడైనా, నాయకుడైనా అంతా ఆ తిరుమల శ్రీనివాసుడే. అతడే విష్ణువు, సర్వాంతర్యామి. ఈ శ్రీనివాసునే వారు దశావతారాల్లో దర్శించారు. కపిల, దత్తాత్రేయ, ధన్వంత్రి, వృషభ, యజ్ఞ, వేదవ్యాసలాంటి దశావతారేతర రూపాలలో పూజించారు. కాలనామకుడిగా, దుర్గా శ్రీరమణుడిగా సంబోధించారు.

శ్రీ పురందర దాసులు శరణు వెంకటరమణ (1) అనే కీర్తనలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయక అని స్వామిని సర్వోత్కృష్టుడిగా కీర్తిస్తున్నారు.

కనకదాసులు ఏనెందుకొండాడిస్తుతిసలోదేవ (2) అనే కీర్తనలో

పరమాత్మ నీను పామరనునాను

... ... ...

పరమజ్యోతియు నీను – తిరుకను నాను అంటూ

స్వామిని పరమాత్ముడిగా, పరమజ్యోతిగా పేర్కొంటూ జీవాత్మ పరమాత్మల భేదాన్ని తెలిపే సిద్ధాంతాన్ని ప్రతిష్ఠిస్తున్నారు.

శ్రీ గురు జగన్నాథదాసులు కరుణి సలోల్యాకరుణానిధే(3) అనే కీర్తనలో

విశ్వాంతర్గతనే విశ్వాహ్వాయా
విశ్వ వ్యాపకనే విశ్వానువిశ్వనీ
విశ్వప్రేరక నిన్న విశ్వపాదదొళునా
విశ్వాసమాళ్పంతె

విశ్వాంతర్గతుడు, విశ్వవ్యాపకుడు, విశ్వప్రేరకుడైన స్వామి పాదాలు విశ్వమంత విశాలమైనవనీ వాటిపైన విశ్వాసాన్ని వుంచే శక్తినిమ్మని వేడుకుంటున్నారు.

పరమాత్మ తత్వాన్ని, అవతారాలు, కాలనామక పరమాత్ముడు, దుర్గాశ్రీరమణుడు అనే అంశాలుగా విభజించి దిగువ స్థూలంగా పరిశీలించడమైంది.

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 75
2. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 2, పుట : 88
3. గురుజగన్నాథ దాసర కృతిగళు పుట : 227

## అ) అవతారాలు

అవతారాహ్యా సంఖ్యేయా హరేస్సత్వ నిధేర్ద్విజాః!
యథావిదాసినః కుల్యాః సరసః స్సుసహస్రశః!! (1)

ఎత్తైన ప్రదేశం నుంచి కిందికి దుమికి జలపాతం ఎన్నో చిన్న నీటిపాయలుగా ఎలా ప్రవహిస్తుందో అలాగే మూలరూపంనుండి అనంతరూపాలు వ్యక్తమౌతాయి. శ్రీహరి అనేక అవతారాలలో 22 అవతారాలు మాత్రమే శ్రీమద్భాగవతం పేర్కొనబడింది. సనత్కుమారావతారం, వరాహవతారం, మహిదాసరూపం, నరనారాయణ రూపం, కపిలావతారం, దత్తాత్రేయ, యజ్ఞ, వృషభ, పృథు, మత్స్య, కూర్మ, ధన్వంతరి, మోహిని, నరసింహ, వామన, పరశురామ, వేదవ్యాస, శ్రీరామ, కృష్ణ, బుద్ధ, కల్కి అనే అవతారాల్లో ప్రసిద్ధి చెందినవి దశావతారాలు. కన్నడ వాగ్గేయకారులు దశావతారాలతో కూడిన అనేక కీర్తనలు చేశారు.

శ్రీ పురందరదాసులు ఏళయ్యా బెళగాయితు(2) అనే కీర్తనలో

వేదవను తరలేళు, మందరవ హొరలేళు!
ఛేదిసుత అసురరను దాడె యింతరలేళు
కాది హిరణ్యాకన కరుళకొరళోళగె ధరిసేళు!
కాయ్దు బలి బాగిల దొళు
భేదిసి భూమియ త్రిపాదదండలె యేళు
ఛేదిసుత క్షత్రియర కొడలియింకడియేళు
సాధిసుత శరధియలి సేతువెయ కట్టేళు
నందగోపన ఉదరది
పురమూర గెలబేకు అరివెయను కళిబేకు!

1. శ్రీమత్ భాగవతం ప్రథమ స్కందం – తృతీయాధ్యాయం – 26వ శ్లోకం
2. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 49



NOS-XII

దురుళరను కొలబేకు తురగవాహననాగు!

పరిపరియకెలసగళ మాడలుద్యోగిసదె

మరెతు నిద్రెయగైవరే

వేదాలను తీసుకురావడానికై మేల్కొనమని మత్స్యావతారాన్ని, మందర పర్వతాన్ని మోయటానికి నిద్రలేవమని కూర్మ రూపాన్ని స్మరిస్తున్నారు. ఇదేవిధంగా వరాహం నుండి కల్కి వరకు ప్రస్తావించారు.

శ్రీమద్భాగవతంలో పేర్కొన్న అవతారాల్లో దశావతారాలేకాక మరో పన్నెండు అవతారాలున్నాయి. వాటిలో కపిల, దత్తాత్రేయ, యజ్ఞ, వృషభ, ధన్వంతరి, వేదవ్యాస అవతారాల ప్రస్తావన కన్నడ కీర్తనల్లో కనిపిస్తాయి. మిగిలిన ఆరు అవతారాల ప్రస్తావన లభ్యకీర్తనల్లో కనిపించలేదు.

i) కపిల దత్తాత్రేయ అవతారాలు

శ్రీ మహావిష్ణువు దేవహూతి కర్దముల పుత్రుడిగా కపిలుడనే పేరుతో జన్మించి సాంఖ్య శాస్త్రాన్ని ఉపదేశించగా, దత్తాత్రేయుడిగా అత్రి అనసూయల కుమారుడిగా జన్మించి ఆత్మవిద్యను తెలిపాడు.

తిరుమల శ్రీనివాసుడు కపిల మహర్షిరూపం ధరించినవానిగా, దత్తాత్రేయ అవతారం ఎత్తినవానిగా ఉరగాద్రివాస విఠలదాసులు బందునిల్లో శ్రీహరే[1] అనే కీర్తనలో

హంస కపిల దత్తాత్రేయ రూపనె

హరి సరహస్య గళెల్లవపేళి

సంశయబిడిసిదె... అని ప్రస్తావించారు.

1. ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవనమత్తు కృతిగళు ... పుట : 52

## ii) యజ్ఞనామక, వృషభ అవతారాలు

శ్రీమహావిష్ణువు ఆకూతి, రుచి ప్రజాపతుల కుమారునిగా జన్మించాడు. అతడే యజ్ఞుడు. అతని తోబుట్టువు లక్ష్మి అంశ. వీరు వివాహం చేసుకొని ఆదిమిథును లయ్యారు. వృషభ నామకుడిగా శ్రీమహావిష్ణువు నాభికి, మేరు దేవికి జన్మించి పరమ హంసాభిగమ్యమైన మార్గాన్ని మహర్షులకు బోధించాడు.

ఉరగాద్రివాస విఠలదాసులు

శరణర శరణ్య నారాయణ [1] అనే కీర్తనలో

**జ్ఞానరూపి వృషభసేతా తపదింద ఎ**
**న్నానుదిన ఊర్ధ్వంద్వది కాయలి**
**యజ్ఞమూరుతి లోకాపవాదది కాయలి** అంటూ

శ్రీనివాసుని యజ్ఞనామకుడిగా, వృషభుడిగా ప్రస్తావించారు.

## iii) వ్యాసావతారం

పరాశరునికి, సత్యవతికి జన్మించిన కృష్ణద్వైపాయనుడే శ్రీ విష్ణువు అంశ కలిగిన వ్యాసుడు. వేదాలను విభజించి వేదవ్యాసుడయ్యాడు.

ఉరగాద్రివాస విఠలదాసులు

**శరణర శరణ్య నారాయణ** అనే కీర్తనలో

**వేదవ్యాసను శుద్ధ జ్ఞానవ నీయలి**[2] అంటూ వేదవ్యాసునిగా అవతరించిన శ్రీనివాసుని శుద్ధ జ్ఞానాన్ని ఇవ్వమని వేడుతున్నారు.

**వీరే బందు నిల్లో శ్రీహరే**[3] అనే మరో కీర్తనలో

1. ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవనమత్తు కృతిగళు పుట : 78
2. ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవనమత్తు కృతిగళు పుట : 78
3. ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవనమత్తు కృతిగళు పుట : 53

ಬುಧರರಿಯಲು ಆವೇದ ಭಾಗಿಸಿ
ಸದಮಲ ಮೂರುತಿ ಸತ್ಯವತಿ ಯೊಳು
ಉದಯಿಸಿ ಮುದದಿಂದ ಬದರಿಯ

సదనది భోధి సుత్తలిహ బాదరాయణనె అంటూ వేదాలను విభజించిన వ్యాసుని ప్రస్తావించారు.

ఈ విధంగా తిరుమల శ్రీనివాసుని వివిధ అవతార స్వరూపాలనే గాక వివిధ సంబోధనలతో కీర్తించడం కూడా కనిపిస్తోంది. కాలనామక పరమాత్ముడిగా దుర్గాధిపతిగా పిలవడం కింది కీర్తనల్లో ప్రస్తావించబడింది.

### అ) కాలనామక పరమాత్ముడు

కాల ప్రవాహస్తు నిత్యః! సర్వకార్యోత్పత్తి హేతుః అని శాస్త్రవచనం. కాలము ప్రవాహతః నిత్యత్వం కలిగి సర్వకార్యోత్పత్తికి కారణమవుతోంది. ఈ విషయాన్నే కాలాత్ప్రసూతింమన్యంతే కాలాద్భవంతి భూతాని అనే వేదవాణి సమర్థిస్తోంది. కాలనామక పరమాత్మునిగా శ్రీనివాసుని కీర్తించడం కనిపిస్తోంది.

ఉరగాద్రివాస విఠల దాసులు **పాలిసో పరిపాలిసో**[1] అనే కీర్తనలో

**ಪಾಲಿಸೋ ನೀಕಾಲನಾಮಕ - ಶ್ರೀಲೋಲ**

**ಕಾಲದರ್ಶದ** ಲೆನ್ನ ಕರುಣಿಸಿ ನೀನೀಗ అంటూ శ్రీనివాసుని కాలనామకుడిగా కీర్తించారు.

వీరే శరణరశరణ్యా నారాయణ[2] అనే మరో కీర్తనలో కూడ **ಕಾಲನಾಮಕ ಬೆಳಗಿನ ಝಾವದಿ ಕಾಯಲಿ** అంటూ కాలనామకుడైన స్వామిని రక్షించమని తెల్లవారగనే వేడుతున్నారు.

1. ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవనమత్తు కృతిగళు   పుట : 69
2. ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవనమత్తు కృతిగళు   పుట : 79

ఇ) దుర్గా శ్రీరమణుడు

ఉరగాద్రివాస విఠల దాసులు శరణాగత రక్షక బేగది బందు[1] అనే కీర్తనలో తిరుమల శ్రీనివాసుని దుర్గా శ్రీరమణ అంటూ సంబోధించారు. మరో కీర్తన సచ్చిదానందాత్మ[2] లో శ్రీదేవ భూదేవ దుర్గాధవ అంటూ తిరుమల శ్రీనివాసుని లక్ష్మీపతిగా, భూదేవి భర్తగా, దుర్గాధవుడిగా వర్ణించారు. లక్ష్మీదేవిని, శ్రీ, భూ, దుర్గలుగా కొలిచే పద్ధతి మాధ్వులలో కనిపిస్తుంది. ఆ విధమైన లక్ష్మీరమణునిగా శ్రీనివాసుని కీర్తిస్తున్నారు.

ఈ) తెలుగు కీర్తనల్లో పరమాత్మ తత్త్వం

అన్నమయ్య సర్వోన్నతుడైన పరమాత్ముని మహిమను, శక్తిని అనేక కీర్తనల్లో వర్ణించాడు.

అనంతమహిముడవు – అనంత శక్తివి నీవు
ఎనలేని దైవమా! ని–న్నేమని నుతింతును?
అన్ని లోకములు నీయందు నున్నవందురు నీ
వున్న లోకమిట్టిదని – వూహించరాదు.
ఎన్ననీవు రక్షకుడు – విందరి పాలిటికి
నిన్ను రక్షించేటి వారి – నేనెవ్వరి నందును
తల్లివి దండ్రివి నీవు – తగు బ్రహ్మాదులకు
ఎల్లగా నీతల్లి దండ్రు–లెవ్వరందును
ఇల్లిదె వరములు నీ–విత్తువిందరికిని
చెల్లబో, నీకొక దాత – చెప్పగ జోటేది
జీవుల కేలికవు – శ్రీవేంకటేశుడవు నీ

1. ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవనమత్తు కృతిగళు పుట : 71
2. ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవనమత్తు కృతిగళు పుట : 79

వేనల జూచిన నీకే - యేలికె తాడు
వేవేలు మునులును - వెదకేరు నిన్నును
నీవెవ్వరి వెదికేవు - నిర్మల మూరితివి (8-81)

అన్నమయ్య తాను నమ్మిన విశిష్టాద్వైత సంప్రదాయాన్ని అనుసరించి పరమాత్ముని పరా, వ్యూహా, విభవ, అంతర్యామి, అర్చా అనే అయిదు రూపాల్లో కీర్తించాడు.

అ) పరా

అన్నమయ్య పరంజ్యోతి స్వరూపమైన పరా రూపాన్ని కింది కీర్తనలో స్మరించాడు.

ఈతడే యీతడే సుండి యెంత యెంచి చూచినా
చేతనే వరాలిచ్చే శేషాచలేశుడు
విశ్వరూపపు బ్రహ్మము విరాట్టయిన బ్రహ్మము
ఐశ్వర్య స్వరాట్టు సామ్రాట్టయిన బ్రహ్మము
శాశ్వత బ్రహ్మాండము శరీరమయిన బ్రహ్మము
యీశ్వరుడై మహారాట్టై యిందరిలో బ్రహ్మము!! (7-137)

ఆ) వ్యూహా

కింది కీర్తనలో వ్యూహా రూపాన్ని అన్నమయ్య కీర్తిస్తున్నాడు.
ఇవియే పోప్రద్యుమ్న యిహపర సాధనము
భవజలధుల తేప పరమ యోగులకు
అనిరుద్ధ పురుషోత్తమాధోక్షజ ఉపేంద్ర
జనార్దన కేశవ సంకర్షణా
నినుదలచగ లేము నిన్ను దెలియగ లేము
నునుపై నీనామమె నోటికి సులభము!!

వామన గోవింద విష్ణు వాసుదేవ హరికృష్ణ
దామోదరాచ్యుత మాధవ శ్రీధరా!! (11-110)

పరా వాసుదేవుడే వ్యూహ వాసుదేవుడవుతాడని, ఇతడే మళ్ళీ సంకర్షణ, ప్రద్యుమ్న అనిరుద్ధ రూపాలలో జీవులను వుద్ధరిస్తాడని ఆగమాలు తెల్పుతున్నాయి. ఈ రూపాలను అన్నమయ్య అనేక కీర్తనల్లో ప్రస్తావించాడు.

ఇ) విభవ

శిష్ట రక్షణకోసం పరమాత్ముడు యుగయుగాలలో అవతారాలెత్తటమే విభవం. అన్నమయ్య విభవ వర్ణనలో దశావతారాలను చిత్రిస్తూ అనేక కీర్తనలు చేశాడు.

పెక్కులంపటాల మనసు పేదవైతివి నీకు
నెక్కడా నెవ్వరు లేరు యేమి సేతువయ్య !!
(1) కన్నుమూయ బ్రొద్దులేదు (2) కాలు చాచ నిమ్ములేదు.
(3) మన్ను ద్రవ్వి క్రిందనైన మనికి లేదు
మున్నిటివలెనే (4) గోరు మోపనైన జోటు లేదు
ఇన్నిటా నిట్లానైతివేమి సేతువయ్యా
(5) అడుగిడగ నవ్వలలేదు (6) అండనైన నుండలేదు.
పుడమి (7) గూడ గుడవనైన బ్రొద్దులేదు
(8)వెడగు దినము విడువలేదు (9) వేదమైన జదువలేదు
ఎడప దడప నిట్లనీకు నేమి సేతువయ్య!!
ఉప్పరములు మానియైన నుండలేదు లోకమందు
నిప్పుడైన (10) నీవిహారమిట్లనాయను
చెప్పనరుదు నీగుణాలు శ్రీ వేంకటేశయిట్లు
నెప్పడలను ఘనుడవరయ నేమిసేతువయ్య !! (5-67)

ఇందులో వరుసగా మత్స్య, కూర్మ, వరాహ, నృసింహ, వామన, పరశురామ, రామ, శ్రీకృష్ణ, బుద్ధ, కల్కి అవతారాలను ప్రస్తావించాడు. విశిష్టాద్వైత సిద్ధాంతములో బుద్ధావతారానికి బదులుగా బలరామావతారాన్ని తీసుకొంటారు. అయితే అన్నమయ్య పై కీర్తనలో బుద్ధావతారాన్ని ప్రస్తావించడం గమనార్హం.

అన్నమయ్య కుమారుడైన పెద తిరుమలయ్య కూడా దశావతార వర్ణనల్ని చేశాడు మచ్చుకు

ఇన్నియునుండగ దమకేమి గడమ
వున్నవాడు సిరిపురుషోత్తమ రాజు
వీలుచు వీరాపటించి వేదమ రాజు
కులికి గుండ్లు మోచీ గూర్మరాజు
పాలిమి నేలలు దవ్వీ బొలము రాజు
నాలి బడచాటు లాడీ నరసింగరాజు!! (23-431)

ఇందులో వేదమరాజుగా మత్స్యావతారాన్నీ, పొలంరాజుగా వరాహతారాన్ని వర్ణించాడు

ఈ) అంతర్యామి

పరావ్యూహ విభవాదులనే కాకుండా అంతర్యామి స్వరూపాన్నిగూడా అన్నమయ్య కీర్తించాడు.

సర్వశక్తివి నీవె సకల లోకేశ్వరా
నిర్వహించి నన్ను రక్షించ నీవె!!
తండ్రిపై జేసిన భక్తి దైవమా నీకె సెలవు
తండ్రికి దండ్రివి నీవంతర్యామి.
మండ్రాడి తల్లిపై జేసే మచ్చికెల్లానీది
నిండు దల్లిలోవాడవు నీవే కనుక!!

ఇమ్ముల దేహునకు భోగించిన భోగమునీదె
నెమ్మది నంతర్యామి విసీవు గనక
యిమ్ముల శ్రీ వేంకటేశ యిన్నియు విన్నవించితే
కమ్మి నాకన్నింటికి కర్తవు నీవే కాన!! (2-150)

పరమాత్ముడే సర్వ జీవకోటిలో అంతర్యామిగా వుంటూ రక్షిస్తున్నాడని పేర్కొంటున్నాడు.

**ఉ) అర్చా రూపం**

తిరుమలపైన వెలసిన శ్రీ వేంకటేశ్వరుని మంగళ స్వరూపం ఈ అర్చా రూపమే.

చేరి కొల్వరో యీతడు శ్రీదేవుడు
యీరీతి శ్రీ వేంకటాద్రి నిరవైన దేవుడు
అలమేలు మంగ సురమందిడుకొన్న దేవుడు
చెలగి శంఖ చక్రాల చేతి దేవుడు
కల వరద హస్తముగటి హస్తపు దేవుడు
తులసీ శ్రీవత్స వనమాలి కలదేవుడు
ఘన మకరకుండల వర్ణముల దేవుడు
కనక పీతాంబర శృంగార దేవుడు
సనిచి బ్రహ్మాదుల నాభిగన్న దేవుడు
జనించె బాదాల గంగ సంగతైన దేవుడు
కోటి మన్మథాకార సంకులమైన దేవుడు
జూటపు గిరీటపు మించుల దేవుడు
వాటపు సొమ్ముల తోడి వసుధాధిపతి దేవుడు
యీటులేని శ్రీవేంకటేశుడైన దేవుడు (11-1)

ఇలా పదకవితా పితామహుడైన అన్నమయ్య పరమాత్ముని అయిదు

స్వరూపాలను తన సంకీర్తనలో వర్ణించాడు.

## 5.1.2 జీవ తత్త్వం

జీవుడు, పరమాత్మ వేరుకాదని శ్రీ శంకరాద్వైతం అంటుంది. పరమాత్మ అనే అగ్నినుండి వెలువడే నెరసులే జీవాత్మలు. అవిద్యా బుద్ధుల ద్వారా ఈ జీవులు పరమాత్మ వేరనే భ్రాంతి చెందుతున్నారు. శ్రీ శంకరుల నిర్వచనాన్ని శ్రీరామానుజులు నిరసిస్తూ బ్రహ్మయొక్క ఆశ్రయం లేకుండా జీవులు మనుగడ సాగించలేవు. కాబట్టి బ్రహ్మాంతర్గతులైన బ్రహ్మయొక్క విశేషణ రూపాలుగా జీవులుంటారని వీరి వాదన. వీరు జీవులకు వ్యక్తిత్వాన్ని, నిత్యత్వాన్ని అంగీకరించారు. జీవుల కర్మ బంధాన్ని అంగీకరిస్తూ కర్తృత్వ విషయంలో కొంత స్వాతంత్ర్యం వుందని పేర్కొంటారు. శ్రీమధ్వుల అభిప్రాయంలో జీవులు కూడా పరమాత్మలా అనాది నిత్యులైనా స్వరూపంలో వారివారి యోగ్యతానుసారం జ్ఞానానందం వుండే చేతనములు పరమాత్మయొక్క స్వరూప గుణాలు అపరిమితమైతే జీవుల స్వరూప గుణాలు వారి యోగ్యతానుసారం పరిమితమై వుంటాయని, జీవులు పరస్పర భిన్నత్వము కలిగి వుంటారని, ముఖ్యంగా మూడు గుణాలైన సాత్విక, రాజస, తామసాలకు చెందినవారై వుంటారని శ్రీమధ్వులు అంగీకరిస్తారు.

### ఎ) కన్నడ కీర్తనల్లో జీవతత్త్వం

శ్రీ మధ్వ సిద్ధాంత ప్రతిపాద్యులైన కన్నడ కీర్తనకారులు అనేక కీర్తనల్లో జీవుడి అస్వాతంత్ర్యాన్ని ప్రస్తావించారు. స్వతంత్రం-అస్వతంత్రంచ ద్వివిధం తత్త్వముచ్యతే అని వీరి ముఖ్య ప్రమేయం.

శ్రీ పురందరులు తన కీర్తనలో శ్రీనివాస నీనే పాలిసో శ్రిత జనపాలా[1] అంటూ తనను రక్షించమని, శ్రీనివాసుని పాదాల దగ్గర

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 57

చోటు కల్పించమని, దాసన మాడికో ఎన్న[1] అనే మరో కీర్తనలో తనను దాసుడిగా చేసుకోమని వేడుతున్నారు.

శ్రీ కనకదాసులు తను నిన్నదో జీవన నిన్నదో[2] అనే కీర్తనలో తన శరీరము, జీవనము అంతా శ్రీనివాసునిదే అంటూ తన అస్వతంత్ర్యాన్ని ప్రకటించుకొంటున్నారు.

జీవులలో వారి వారి యోగ్యతలను బట్టి తారతమ్యాన్ని ద్వైత సిద్ధాంతం ప్రతిపాదిస్తోంది. దేవతలు రాక్షసులుకూడా జీవులుగా పరిగణింపబడి వారిలో కూడా కక్ష్య తారతమ్యం వుంది[3].

ఈ తారతమ్యాన్ని పరోక్షంగా ప్రస్తావించిన వారు శ్రీ పురందర దాసులు, కనకదాసులు, గురుజగన్నాథదాసులు.

వెంకటేశ బేడికొంబె కృపయపాలిసో - బ్రహ్మ
శంకరాదివంద్య ఎనగె ముక్తి తోరిసో [4] - అంటూ

శ్రీనివాసుడు చతుర్ముఖ బ్రహ్మ, శంకరాది దేవతలచే వంద్యుడని పేర్కొంటున్నారు.

శ్రీ కనకదాసులు శిరియ మదువె ముకుంద[5] అనే కీర్తనలో

సకలైశ్వర్యద శిరిదేవి నిన్నరసిబహు
ముకుతి యిందలి లోక పుట్టిసువ
శకుత నిన్న హిరియ మగను ప్రాణిగళమో
హాకది మరళు మాళ్పకిరియ మగనిగనినగి హను అని మొదట స్వామి,

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 86
2. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 2, పుట : 103
3. చూడు – అనుబంధం
4. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 96
5. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 2, పుట : 76

తరువాతఅతని భార్య లక్ష్మీదేవి, ఆ తరువాత అతని కుమారుడైన సృష్టికర్త బ్రహ్మ అని కక్ష్యా తారతమ్యాన్ని వివక్షిస్తున్నారు.

గురు జగన్నాథదాసులు నినగేను భకుతరచింతీ [1] అనే కీర్తనలో

శిరిదేవి నినరాణి పరమేష్ఠి నినపుత్ర
కిరియ మగను జగత్ప్రాణ దేవ
హిరియ సొసెయు వాణి కిరియు భారతీదేవి
పురహరను మొమ్మగను సురరు పరివార

లక్ష్మీదేవి స్వామి భార్య అని, బ్రహ్మ పెద్దకుమారుడని, వాయుదేవుడు చిన్న కుమారుడని, సరస్వతి పెద్ద కోడలని, భారతీదేవి చిన్నకోడలని, శివుడు మనుమడని, దేవతలందరు స్వామి పరివారమని తెలుపుతున్నారు.

బి) తెలుగు కీర్తనల్లో జీవతత్త్వం

విశిష్టాద్వైత అనుయాయులైన తాళ్ళపాక కీర్తనకారుల అభిప్రాయంలో కూడా జీవుడికి శక్తియుక్తులేవి వుండవు. అందుకే అన్నమయ్య

సర్వేశ్వరుండవు స్వతంత్రుడవు నీవు
సర్వోత్తముండ నన్నిచ్చుట గావవే!!
శక్తి కలిగితే నీ సరసదేవుడు గానా
యుక్తి గలిగితే నేనొడలు మోతునా
యుక్తియు శక్తియు నొకటి లేక నీ
భక్తుండనైతి నన్నుంబాలించవే (2-27)

అంటూ భారమంతా భగవంతునిమీద వేసి శరణాగతిని కోరుతున్నారు.

1. గురుజగన్నాథ దాసర కృతిగళు పుట : 210

ఆత్మ శాశ్వతం, శరీరం అశాశ్వతం అనే విషయాన్ని ప్రతిపాదించే అన్నమయ్య కీర్తన

దేశి నిత్యుడు - దేహములనిత్యాలు
ఈ హల నామనసా - యిది మరవకు మీ
గుది బాత చీర మాని - కొత్త చీరగట్టినట్టు
మది మేను మాని దేహి - మొగి గొత్తమేను మోచు
అదన జంపగలేవు-ఆయుధములతని
గదిసి యగ్నియు నీరు - గాలియు జంపగలేవు
ఈతడు నరకువడ-డీతడగ్నిగాలడు
ఈతడు నీట మునుగ - డీతడు గాలిబోడు
చేతనుడై సర్వగతుండా-చెలియించడేమిటను
ఈతలననాది యీత-డిరవు గదలడు
చేరి కానరానివాడు-చింతించరానివాడు
భారపు వికారాల-బాసిన వాడీయాత్మ
ఆరయ శ్రీవేంకటేశు-నాధీనమీతడని
సారముదెలియుటె-సత్యం జ్ఞానము (7-185)

ఆత్మ పంచ భూతాలకతీతమైందిగా, ఏ వికారములేనిదిగా అన్నమయ్య వర్ణించాడు. భగవద్గీత ద్వితీయాధ్యాయంలో ప్రతిపాదించిన జీవ తత్త్వాన్ని అన్నమయ్య పై కీర్తనలో తెలిపాడు.(1)

1. శ్లో. వాసాంసి జీర్ణాని యథావిహాయ నవాని గృహ్ణాతి నరూపరాణి।
తథాశరీరాణి విహాయ జీర్ణాన్యన్యాని సంయాతి నవాని దేహి॥
శ్లో. నైనం ఛిందంతి శస్త్రాణి నైనం దహతి పావకః।
నచైనం క్లేదయన్త్యాపోనశోషయతి మారుతః॥
శ్లో. అచ్ఛేద్యోయ మదాహ్యో యమక్లేద్యో శోష్యఏవచ।
నిత్య సర్వగతఃస్థాణు రచలోయం సనాతనః॥
శ్లో. అవ్యక్తోయ మచిన్త్యోయ మవికార్యోయముచ్యతే।
తస్మాదేవం విదిత్త్వైనం నాను శోచితుమ్మర్హసి॥
- భగవద్గీత 2వ అధ్యాయం.

నేనేమి జేయగలేను నీవు పరిపూర్ణుడవు
హీనుడ నేనధికుడ విన్నిటా నీవు
దండము పెట్టుట నాది, తప్పులో గొనుట నీది
నిండి నీవెప్పుడు దయానిధివిగాన
అండచేరుకొంటనాది అందుకు నూకొంటనీది
దండియైన దేవదేవోత్తముడవు గాన... (2-433)

భగవంతుని పరిపూర్ణత్వాన్ని, జీవుడి అస్వతంత్ర్యాన్ని పై కీర్తనలో అన్నమయ్య తెలియచేస్తున్నాడు.

ఈ విధంగా కన్నడాంధ్ర కీర్తనల్లో జీవుడి అస్వతంత్ర్యం తెలుపబడింది. కేవలం కన్నడ కీర్తనకారులు మాత్రం జీవులలో వుండే తారతమ్యాన్ని ప్రకటించారు.

### 5.1.3 దేహం

దేహం అనిత్యమనే భావం కన్నడాంధ్ర వాగ్గేయకారులిరువురిలో ఒకేవిధంగా ద్యోతకమవుతోంది.

శ్రీ పురందరదాసులు నీనిరలునమగేతర భయవో[1] అనే కీర్తనలో, నీరబొబ్బుళియంతె నిత్యవల్లవోదేహ అంటూ నీటిబుడగ వంటి ఈ శరీరం నిత్యం కాదని దేహతత్త్వాన్ని తెలియచేస్తున్నారు.

కాయమిదే వూరికి గంతలు తొమ్మిది యాయ
పాయక తిరిగాడేరు పాపపు తలారులు
కాముడని యెడిరాజు గద్దెమీద నుండగాను
దీము గోపపు ప్రధాని దిక్కులేలీని
కోమలపు జ్ఞానమెల్లా గొల్లబోయనాడనాడ
గామిడులైదింద్రియపు గాపు లెల్లానిదివో (1-488)

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట: 84

అంటూ నవరంధ్రాల కాయాన్ని అన్నమయ్య వర్ణించాడు.

### 5.1.4 ముక్తి

**ముక్తిర్నైజ సుఖానుభూతిః** అని వేదమత మంటోంది. ముక్తి అంటే జీవుని స్వస్వరూపానందావిర్భావమే. మోక్షాన్ని కోరే జీవులు శ్రీహరి సర్వోత్తమత్వ జ్ఞానంతో శ్రీహరి పట్ల అత్యంత భక్తితో నేను, నాది అనే అహంకార మమకార రహితులై, శాస్త్రోక్తమైన పుణ్య కర్మల్ని ఆచరించి ఆ కర్మఫలాన్ని శ్రీహరికే అర్పణ చేస్తూంటారు. జీవులు అల్పజ్ఞానంతో కూడిన అధిక నిష్కామ కర్మతోగాని, అధిక జ్ఞానంతో కూడిన అల్ప నిష్కామ కర్మవల్లగాని ముక్తిని సాధించడానికి వీలవుతుంది.

శ్రీ పురందరదాసులు **వెంకటేశ బేడికొంబె**[1] అనే కీర్తనలో **ఎనగె ముక్తి తోరిసో** తనకు ముక్తిని చూపమని ప్రార్థిస్తున్నారు. ఇదే కీర్తనలో **ముందె హుట్టిబాహ జన్మంగళ ఎనగె బిడిసో** అంటూ ఇకపై జన్మలు లేకుండా చెయ్యమని వేడుతున్నారు.

అన్నమయ్య ముక్తిని ప్రస్తావిస్తూ చేసిన అధ్యాత్మిక సంకీర్తనలెన్నో వున్నా ఒక సంకీర్తనలో స్వామి భక్తునికి జన్మను యిచ్చాడని ఆయన ఆజ్ఞను తిరస్కరించి మోక్షము కోరడం ద్రోహమని అంటున్నాడు.

**భావించనేర్చనైతి – పశు బుద్ధినైతిని**
**యీవల నాయపచార – మిది గావవయ్యా**
**హరినీవు ప్రపంచ–మందు బుట్టించితి మమ్ము**
**పరమునే సాధించేది – బలు ద్రోహ మవుగాదో (8–20)**

స్వామి తానే భక్తుని అనుగ్రహిస్తాడని, అడిగే అవసరం లేదన్నది అన్నమయ్య అభిప్రాయం.

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 96

## 5.1.5 సాధన

శ్రీ శంకరులు జగత్తు మిథ్య, కర్త బ్రహ్మ, భోక్త బ్రహ్మ, భోజ్యం బ్రహ్మ అని ప్రతిపాదించడం వల్ల సాధకునికి అనుకూలత కోసం బ్రహ్మను సగుణునిగా, జగత్తును వ్యావహారిక సత్యంగా జీవేశ్వరులకు వ్యావహారిక భేదం వున్నట్లుగా భావించి సాధన చేయవలసిందని అంటారు. భక్తి ఒక్కటే మోక్ష ప్రాప్తికి ఉత్తమ సాధనమని శ్రీ రామానుజులవారి అభిప్రాయం. సర్వమానవ సమానత్వాన్ని అంగీకరించే శ్రీరామానుజులవారి మతం భాగవత పురాణం చెప్పే నవవిధ భక్తుల్లో శరణాగతిని పొందడమే ఉత్తమమైందని తెలుపుతుంది. జీవుల స్వరూప యోగ్యతల్ని వాటిలో వుండే తరతమ భేదాల్ని బట్టి వారి జ్ఞానానందాల్ని శ్రీ రామానుజులు పరిగణించలేదు. శ్రీ మధ్వులు వారి తత్త్వ వాదంకూడా నిర్మలమైన శ్రీహరి భక్తే ముక్తికి సాధనమని తెల్పుతోంది. జీవేశ్వర ప్రకృతులను గురించిన యదార్థ జ్ఞానాన్ని పొందడమే జీవునికి ముక్తి హేతువైనప్పటికి శ్రీహరి అనుగ్రహం వల్ల ఆ జ్ఞానం లభిస్తోంది.

శ్రీ ప్రసన్న వేంకటదాసులు **ననగె మనకె బడిదాటిళె దాటా**[1] అనే కీర్తనలో

**మన పశుకట్టలు జ్ఞానదదృఢవిల్ల**

**ఘన వైరాగ్య కట్టు దృఢ ఎల్లవు** అని

మనస్సనే పశువును కట్టడానికి అవసరమైన జ్ఞానాన్ని యిమ్మని స్వామిని వేడుతున్నారు.

## 5.1.6 గురువు :

ఆధ్యాత్మిక సాధనలో గురువుకు అత్యంత ప్రాధాన్యం వుంది. అనే

1. శ్రీ శ్రీనివాససంకీర్తనలు , పుట : 127

మోక్షగామికి గురువు సాధనంగా ఉపయోగపడతాడు. వారి గురువులనే కాక వారి తాత్త్వికిక సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన మతాచార్యులను కూడా ఆచార్యులుగా భావించి కీర్తనకారులు వారిని ప్రస్తావించారు.

## 5.1.7 స్వామివారి అనుగ్రహం

శ్రీ గురుశ్రీశ విఠల దాసులు శ్రీపతి యెనిన్న అనే సుళాదిలో

**జ్ఞాన విల్లద స్నాన దాన యజ్ఞంగళితె**

**శ్రీనివాసను ప్రీతినల్లవెందు**[1] అంటూ

జ్ఞానంలేని దాన, యజ్ఞాదులవల్ల శ్రీనివాసుడు తృప్తుడు కాడనీ శ్రుతి, స్మృతుల అధ్యయనం అవసరమనీ తెల్పుతున్నారు. వీరే మరో సుళాదిలో **శ్రీనివాసనే పూర్ణజ్ఞానానందంనెలాఏను ఒదిదరేను ఏను పేళిదరేను**

**నీ నొలియదిరే ఆనంద పుట్టువదె**[2] అంటూ ఏమి చదివినా స్వామి అనుగ్రహం లేకపోతే అంతా వ్యర్థమేననీ, నిజమైన ఆనందం దొరకదనీ అంటున్నారు. జ్ఞానంతో పాటు అనుగ్రహం కూడా అవసరమేనని తెలుపుతున్నారు.

**నానుకేళిదంతె తరతమ పంచభేద!**

**జ్ఞాన పుట్టిసి నిన్న మూర్తిగళ!**

**ధ్యానవ మాడిసో అనుదిన తప్పదలె**[3]

ద్వైత సిద్ధాంతం దేవ, జీవ, జడ పదార్థాల వల్ల కలిగే 1. దేవజీవ భేదం, 2. జీవ జీవ భేదం, 3. జీవ జడ భేదం, 4. దేవ జడ భేదం, 5. జడ, జడ

1. గురుశ్రీశ విఠల దాసరకృతిగలు పుట : 25
2. గురుశ్రీశ విఠల దాసరకృతిగలు పుట : 26
3. గురుశ్రీశ విఠల దాసరకృతిగలు పుట : 26



NOS-XIII

భేదాలను తెలుపుతోంది. ఈపంచ భేదాలవల్ల కలిగే జ్ఞానాన్ని తనకు అనుగ్రహించమని పై కీర్తనలో వేడుకోబడింది.

## 5.2 భక్తి

యోగం అంటే కలయిక. జీవాత్మ పరమాత్మ అనుసంధానమే యోగం. కర్మ, జ్ఞాన, భక్తి యోగాలు పరమపద సోపాన మార్గాలు. వీటిలో భక్తి ప్రధానమైంది. సులభమైంది, శ్రేష్ఠమైంది, అందరికీ ఆమోదయోగ్యమైంది. పరమాత్మ సాధకులంతా వారి ప్రాథమిక దశలో భక్తినే ఆశ్రయించి ముక్తిని పొందారు.

భజ్ అనే ధాతువుకు క్తిన్ అనే ప్రత్యయంచేరి భక్తి అనే శబ్దం ఉత్పన్నమైంది. దీనికి సేవచేయడం, భజించడం, అర్పించడం, ప్రేమించడం అని అర్థాలున్నాయి. తమ చిత్త వృత్తులకు అనుగుణంగా నారదుడు, శాండిల్యుడు, త్రిమతాచార్యులు మొదలయినవారు భక్తిని నిర్వచించారు. సామాన్యునికి భగవంతునిపట్ల కలిగే అనిర్వచనీయమైన నిరుపమ రక్తే భక్తి అని స్థూలంగా చెప్పవచ్చు.

భక్తిని పలువురు సూత్రకారులు పలురకాలుగా వింగడించారు. కొందరు భక్తిని 11 రకాలుగా, యింకొందరు 9 రకాలుగా వర్గీకరించారు. అన్నమయ్య 11 రకాలుగా, మరికొందరు కీర్తనకారులు 5 రకాలుగా తెలిపారు.

### ఎ) ఏకాదశవిధ భక్తి

నారదుడు గుణమాహాత్మ్య, రూప, పూజ, స్మరణ, దాస్య, సఖ్య, కాంత, వాత్సల్య, ఆత్మనివేదన, తన్మయత, పరమ విరహాసక్తులు అని భక్తిని 11 రకాలుగా ప్రతిపాదించారు.

బి) నవవిధ భక్తి

శ్రవణం కీర్తనం విష్ణోః స్మరణం పాదసేవనమ్!

అర్చనం వందనం దాస్యం సఖ్యమాత్మ నివేదనమ్!!

అని 9 రకాల భక్తిని భాగవతం ప్రతిపాదిస్తోంది. శ్రవణ భక్తికి పరీక్షిత్తును, కీర్తన భక్తికి శకుని, స్మరణ భక్తికి ప్రహ్లాదుని, పాదసేవన భక్తికి లక్ష్మీదేవిని, అర్చన భక్తికి పృధు మహారాజును, వందన భక్తికి అక్రూరుని, దాస్య భక్తికి ఆంజనేయుని, సఖ్య భక్తికి అర్జునుని, ఆత్మ సమర్పణ భక్తికి బలిచక్రవర్తిని ఉదహరించింది.

సి) అన్నమయ్య - భక్తి వర్గీకరణ

హరికిగా వాదించుటది ఉన్మాద భక్తి
పరుల గొలువకుంటే పతివ్రతా భక్తి
అరసియాత్మ గనుటదియే విజ్ఞాన భక్తి
అరమరచి చొక్కుటే ఆనంద భక్తి
అతి సాహసాల పూజ అది రాక్షస భక్తి
అతని దాసులసేవే అదియే తురీయ భక్తి
క్షితి నొకపనిగోరి చేసుటే తామస భక్తి
అతడే గతని వుంటది వైరాగ్య భక్తి
అట్టె స్వతంత్రుడౌటే అది రాజస భక్తి
నెట్టున శరణమంటే నిర్మల భక్తి
గట్టిగా శ్రీ వేంకటేశు కైంకర్యమేసేసి
తట్టు ముట్టులేనిదే తగనిజ భక్తి

పై సంకీర్తనలో అన్నమయ్య తనదైన శైలిలో నరులు ఆచరించే నానారకాలైన 11 భక్తుల్ని నిర్వచించాడు.

### డి) పంచవిధ భక్తి

ఈ భక్తి మధుర, సఖ్య, శాంత, వాత్సల్య, దాస్య భావాలనే పంచవిధ సాధనాలద్వారా అనుభూతమై పంచవిధ రూపాలతో అభివ్యక్తమౌతుంది.[1]

ఈ అయిదు విధాల భక్తిని కన్నడాంధ్ర వాగ్గేయకారులు వారి సంకీర్తనల్లో పొందుపరిచారు. వాటిని స్థూలంగా పరిశీలించడమైంది.

### i) మధుర భక్తి

భగవంతుని ప్రాణనాథునిగా ఎంచుకునే మహాభావమే మధుర భక్తి. భక్తుడు తనను స్త్రీగా భావించుకోవడం ఇందులో ప్రత్యేకత. భగవంతుడొకడే పురుషుడనీ, తక్కిన జీవరాశి స్త్రీరూపమని ఉద్దేశ్యం. ఈ భావన ఆళ్వారులలోని నమ్మాళ్వారు వ్యక్తం చేశాడు. ఈ భక్తిని పెంచి పోషించినవాడు అన్నమయ్య, ఈ భక్తికి తన్ను అంకితం చేసుకొన్నవాడు క్షేత్రయ్య.

ద్వైత సిద్ధాంత దీక్ష అంటే భగవంతుడు ఈశుడనీ, భక్తుడు దాసుడనే ప్రమేయం. అందువల్ల కన్నడ సంకీర్తనల్లో మధుర భక్తి కనిపించదు.

అయితే మోహన తరంగిణి, నళచరిత్రె వంటి కావ్యాలను వ్రాసిన శ్రీ కనకదాసుల సంకీర్తనల్లో క్రింది ఒక కీర్తనలో పరోక్షంగా మధుర భక్తి కనిపిస్తోంది.

**రమణి కేళెలె మోహన శుభకాయన**
**అమరవందిత రవిశతకోటి తేజన**
**విమల చరిత్రది మెరెవ శ్రీకృష్ణన**
**కమల వదనె నీతోరె**[2] - అంటూ

1. విజ్ఞాన సర్వస్వం – మతం, దర్శనములు, కేశవతీర్థగారు పుట : 232
2. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 2, పుట : 20

మోహన శుభ కాయుడైన శ్రీకృష్ణుడిని తనకు చూపని తనను గోపికగా సంభావించుకొని శ్రీకనకదాసులు లక్ష్మీదేవిని అర్థిస్తున్నారు. శ్రీకనకదాసులు ఇంకా దాస దీక్ష స్వీకరించని సమయంలో విశిష్టాద్వైత సిద్ధాంత ప్రభావంలో దీనిని రచించి వుండవచ్చు.

అన్నమయ్య రచించిన ముప్పయి రెండువేల సంకీర్తనల్లో సగానికిపైగా శృంగార సంకీర్తనల్లో మధుర భక్తి చోటుచేసుకుంది. తనే అలమేలు మంగగా చెప్పినవి ఎన్నో వున్నాయి. పద్మావతీ శ్రీనివాసులకు దూతికగా రాయబారాలు నిర్వహించాడు, రాజీలు కుదిరించాడు, రహస్యాలు చెప్పాడు.

చక్కని నీరూపు చూచి చొక్కివున్నదాన నేను
పక్కన నీవేనన్ను పైకొనుమీ - అని అన్నమయ్య అంటాడు.
ముదము దొలికెడి యట్టి మంచి వయసున మనకు
తుదలేని వేడుకలు దొరకుటెన్నడురా **(12-54)**
కడుమోహమున సిగ్గు గదియు టెన్నడులేక
యడలేని కూటముల యెచ్చరికె లేక
విడువ కీటు వలెనె తిరువేంకటేశుడు నీవు
వడి దలచి నాకడకు వచ్చుటెన్నడురా **(12-133)**

అంటూ తానే అలమేలు మంగగా భావించుకొని వేడుకుంటున్నాడు.

విచ్చేయవయ్యా వేగుదాక జాగులేల
కొచ్చి చెలులము నేము కొండేలు చెప్పేమా **(19-220)**
ఎదురుగా హంస నంపి ఇంటోన నున్నదిదే
కుదిసి మన్నించరాదా ఘనత మీర **(17-180)**

దీనిలో నాయిక పడుతున్న అవస్థలను వివరించి, నాయకునికి ఆశ పుట్టించి, అతనిని రప్పించే ప్రయత్నం కనిపిస్తోంది.

## ii) సఖ్య భక్తి

Sakhyam or friendship of Lord is an advanced stage of devotion, where one considers one self to be the friend of the Lord[1]

స్నేహ ధర్మంతో భగవంతునితో నెయ్యాన్ని నడపడమే సఖ్య భక్తి. భారతంలో అర్జునుడు శ్రీకృష్ణుడితో ఈ భక్తినే నెరిపాడు.

ప్రాచీన కన్నడ వాగ్గేయకారుల కీర్తనల్లో ఈ సఖ్య భక్తికి సంబంధించిన కీర్తనలు ఎక్కడా కనిపించవు. స్వామిని ఈశుడిగా తాము దాసులుగా భావించడమే యిందుకు కారణం. కాని అర్వాచీన వాగ్గేయకారులలో క్వాచిత్కంగా ఈ సఖ్య భక్తి ప్రస్తావన కనిపిస్తోంది.

శ్రీగురుశ్రీశ విఠలదాసులు నారాయణ గోవింద అనే కీర్తనలో

శ్రీయరసను తన్న ప్రియనెందవన
ఎన్నమాయవ దాటిదనెందా [2]

శ్రీపతి తన ప్రియుడని, స్నేహితుడని భావించేవాడే ఈ మాయను దాటడానికి అర్హుడని అంటున్నారు.

అన్నమయ్య సఖ్య భక్తిలో దేవుణ్ణి తన ప్రాణ మిత్రునిగా భావించి హితోపదేశం చేస్తాడు.

ఇంతిమేలు కొంటి నింక విడువరాదు
చెంత వానిన్నపమిద్ది చేకొనవయ్యా
చెలిమి సేయగరాదు చేసి విడువంగరాదు
తలచి బాసలీరాదు తప్పగరాదు

1. The Bhagavatha Bhakti cult and three Advita by Rama Narayana Vyas Page :178
2. గురుశ్రీశ విఠల దాసరకృతిగలు పుట : 30

మలసి మన్నింపగరాదు మన్నించి
చెరుపరాదు వలచి వదలరాదు (3-107)

అంటూ విన్నవిస్తాడు. స్వప్నావస్థలో, జాగ్రదవస్థలో చుట్టంగా, హితుడిగా స్వామి తనదగ్గరే వున్నాడనుకొంటూ

సందేహమెక్కడాలేదు సంతోషించుకొలదీనేను
కందున బ్రహ్మానందము గైకొంటినేను
కైవసమై నీవు నాకు కలము నానతియ్యగా
నావద్దవున్నాడ వని నమ్మితినేను
యేవేళ శ్రీవేంకటేశ యేదురనే వుండగాను
పావనమైనన్నింటను ప్రబలితినేను (3-363)

అని తన ప్రాబల్యాన్ని కూడా చాటుకున్నాడు.

iii) శాంతభక్తి

పరాభక్తియొక్క ప్రపథమ రూపమే శాంత భక్తి. భగవంతుని పరమాత్మగా భావించి సర్వదా అభిన్నుడై, సమదర్శనుడై అనన్యభావంతో ప్రేమించేవాడిని శాంత భక్తుడంటారు.

శాంత భక్తితో శ్రీనివాసుని పరమాత్మునిగా, కరుణానిధిగా సంస్తుతిస్తూ కన్నడ వాగ్గేయకారులు చాలా కీర్తనలు వ్రాశారు.

శ్రీ పురందరదాసులు కండె కండె స్వామియ బేడికొండె అనే కీర్తనలో

కండె తిరుపతి వెంకటేశన
కారణాత్మక సార్వభౌమన!
కామితార్థవనీవ దేవన
కరుణనిధిఎందెనిసి మెరెవన[1] అంటూ

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 69

కామితార్థులను తీర్చే దేవదేవుడైన తిరుపతి వెంకటరమణుని శాంతభక్తితో కొలుస్తున్నారు.

ఈ భక్తి మార్గంలో అన్నమయ్య

నిత్యాత్ముడైయుండి నిత్యుడై వెలుగొందు
సత్యాత్ముడై యుండి సత్యమై తానుండు
ప్రత్యక్షమైయుండు బ్రహ్మమైయుండు సం
స్తుత్యుడై తిరువెంకటాద్రివిభుడు (ఉత్సవ సంపుటి. సంకీర్తన **124**)

అనీ..

ఏదితుద? యెన్నడు ముగుసును? - ఆదికినాది హరిమాయ
సాధించి సుజ్ఞానిమైతే యీదెసవెదికిన ఇహమేపరము
(సంపుటి ఎఎ. సంకీర్తన **10**)

అని అంటాడు.

iv) వాత్సల్య భక్తి :

నిఘంటువులో వాత్సల్యమనే మాటకు పుత్రాదుల పట్ల ప్రదర్శించే స్నేహమనే అర్థం కనిపిస్తుంది. దూడకు తల్లికి ఉన్న అనుబంధాన్ని దృష్టిలో ఉంచుకొని వత్సల, వాత్సల్యం లాంటి పదాలు వ్యాప్తిలోకి వచ్చాయి. భరతుడు తన నాట్య శాస్త్రంలో కరుణ వాత్సల్య భయానకేషు అనుదాత్త స్వర కంపితైః వర్ణైః అన్నాడు. అయితే ఎనిమిది రసాలలో వత్సల రసాన్ని చేర్చలేదు. ఇక భక్తిసంబంధి లక్షణగ్రంథాలలో నారదుడు వాత్సల్యాసక్తిని పేర్కొన్నాడు.

మనిషి జీవితంలోని ఆరు అవస్థలలో బాల్యదశ మనోహరమైంది. ఈ దశను దేవతలకు కూడా అన్వయించి ఆరాధించడం ఆర్షసంప్రదాయం, బాలరాముడు, బాలకృష్ణుడు, బాల గంగాధరుడు,

బాలసుబ్రహ్మణ్యంలాంటి మాటలు ఈ అభిప్రాయంలో ప్రయోగించబడ్డవే.

శ్రీనివాసుడు అనేకావతార స్వరూపుడు. ఆయా అవతారాలలో బాల లీలా చేష్టాదులకు మురిసి వాగ్గేయకారులు బాలరాముడిని, బాలకృష్ణుడిని వాత్సల్యంతో కీర్తించడం గమనించవచ్చు. అయితే వేంకటేశుడిని బాలుడిగా ఊహించుకొని కీర్తించడం విడ్డూరంగా కనిపిస్తోంది. ఇది కన్నడ హరిదాసుల వారికే చెందుతుంది.

శ్రీ పురందరదాసులు **కూసుకండె వమ్మ-అమ్మ-నిమ్మ**

**కూసుకండెవమ్మ** అనే కీర్తనలో

**కాసిగె వీసద బడ్డి గళిసికొండు**

**శేషగిరియ మేలె వాసవాగిద్దానె**[1]

- కాసుకు వీసపు వడ్డీని సంపాదిస్తూ శేషాద్రిపైన నిలిచిన బాలుడిని చూశానని వాత్సల్యంతో పాడుతున్నారు.

శ్రీ విజయదాసులు కూడా **బారయ్యా తిమ్మయ్యా** అనే కీర్తనలో

**తోరయ్యా ముఖవను! తారయ్యా**

**ఒందు చుంబన కరుణ! బీరయ్యా నమ్మవశకె**[2] అంటూ

బాలశ్రీనివాసుడి ముఖాన్ని చూపమని, ఒక చిన్నముద్దును యిమ్మని వాత్సల్యంతో అడుగుతున్నారు.

అన్నమయ్య శ్రీనివాసుని పుత్రభావంతో ప్రేమించాడు. తానే యశోదగా, తన బిడ్డదైవంగా ఊహించుకుంటూ

---

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 68
2. శ్రీ విజయ దాసర పదగళు పుట : 83

జో అచ్యుతానందా జోజో ముకుందా
రావె పరమానంద రామగోవిందా

(అన్నమాచార్య సంకీర్తనలు (1951) సంకీర్తన 152)

అని లాలిపాటలు పాడాడు.

చందమామా రావె జాబిల్లి రావే
మంచికుందనపు పైడి కోరవెన్నపాలు తేవె

(అ.సం. 1951 సంకీర్తన 144)

అని గోరుముద్దలు తినిపించాడు.

చిన్ని శిశువూ చిన్ని శిశువూ

ఎన్నడూ చూడమమ్మ ఇటువంటి శిశువూ

అని తన దేవుణ్ణి చూసి పరవశించిపోయాడు.

గోపికలు కృష్ణునిపై నేరాలు చాటితే తానే యశోదగా భావిస్తూ అన్నమయ్య

కానరటె పెంచటరె కటకటా బిడ్డలను
నేను మీవలెనే కంటి నెయ్యమైన బిడ్డను
బాయిట పారవేసిన పాలు వెన్నయును
చేయిపెట్టకుందురా చిన్ని బిడ్డలు
మీఇండ్లు జతనాలు మీరు సేమకొనక
పాయక దూరేరేమే ప్రతిలేని బిడ్డను అంటూ గోపికలనే నిందించాడు.

(ఉత్సవ సంపుటి సంకీర్తన 112)

### V) దాస్య భక్తి

"Dasya or the service of the Lord signifies an attitude of mind which considers Lord as the master and the devotee as a faithfull servant thereof[1]

దాస్య భక్తి సేవ్యసేవక సంబంధాన్ని కలిగి వుంటుంది. భక్తుడు విశ్వాస పాత్రుడైన సేవకునిలా యజమాని అయిన భగవంతుని సేవిస్తాడు. శ్రద్ధాయుక్తుడైన సేవకునికి తన ప్రభువుమీద వుండే అనురాగం దాస్య భక్తునికి ఆదర్శం.

దాసః అహం, నేను దాసుడిని. ఎవరికి? భగవంతుడికి. తనను తాను భగవంతునికి సమర్పించుకోవడం - దాసోహం. సత్యశుద్ధకాయకం ద్వారా సంపాదించిన ధనాన్ని హరిదాసుల సేవకు అర్పించాలి అని దాసోహానికి వ్యుత్పత్తి అర్థాన్ని కూడా చెప్పుకోవచ్చు.

దాస్యభక్తి శైవుల్లోకన్నా వైష్ణవుల్లో ఎక్కువ. కర్ణాటక సాహిత్యంలో ఇది ముఖ్యమైన స్థానాన్ని పొంది ఒక ఉద్యమంగా సాగింది. మధ్వాచార్యులు తాము దాసులమని, తమ సాహిత్యం దాస సాహిత్యమన్నారు. శ్రుతి, స్మృతి, ఇతిహాస పురాణాలను నమ్మడం, హరిదిన వ్రతాచరణలు చేయడం, వేషంలో, భూషణాలలో హరిదాసులను అనుసరించడం, సంగీత రూపకసాధన చేయడం, అప్పుచేయకపోవడం, గురునింద, హరినిందలు చేయకుండా వుండడం, రేపటికి దాచుకోకపోవడం, హరిదాసుల లక్షణాలు.

వ్యాసరాయలు పురందరదాసులను దాసరందరే పురందర దాసరయ్యా అని శ్లాఘించారు. దాసనమాడకో ఎన్నస్వామి సాసిరనామద వెంకటరమణ

1. The Bhagavatha Bhakti cult and three Advita by Rama Narayana Vyas Page :180

అంటూ తనను దాసుడిగా చేసుకొమ్మని శ్రీ పురందరదాసులవారు సహస్రనామ వేంకటేశ్వర సంకీర్తనం చేశాడు.

ఏకాలంలోనైనా ఈశుడు ఈశుడే, దాసుడు దాసుడే. వాడు వీడు కాలేడు. ఇదే దాస సిద్ధాంతం. ద్వైత సిద్ధాంత ప్రమేయం.

శ్రీ పురందరదాసులు బారయ్యా వెంకటరమణ[1] అనే కీర్తనలో

**ఒడెయ నీనెనగె అనాదికాల దింద**
**బడవను నానిన్న దాసనయ్యా,**
**కడు కరుణ దింద దాసత్వనీడు - గ**
**రుడ గమననె వెంకటేశ ఎన్నమనకె**

అనాదికాలంనుంచి స్వామికి తాను దాసుడినని, కరుణతో దాసత్వమనే ఆ భాగ్యాన్ని తనకు అలాగే వుంచమని వేంకటేశుని వేడుతున్నారు.

వీరే దాసన మాడికో ఎన్నస్వామి[2] అంటూ దాసుడిగా చేసుకొమ్మని ప్రాధేయపడుతున్నారు.

శ్రీ వాదిరాజులు సేవకనేలో నాను నిన్నయపాద

సేవె నీడలో నీను[3] అంటూ తాను స్వామి సేవకుడినని తనకు పాదసేవ చేసే అవకాశమిమ్మని కోరుతున్నారు.

శ్రీ కనకదాసులు శిరియమదవె ముకుంద నిన్న

చరణ సేవకన బిన్నహపరాకెలో దేవ[4] అని స్వామి చరణ సేకుడైన తనపై పరాకెందుకని వాపోతున్నారు.

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 51
2. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 85
3. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 2, పుట : 74
4. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 2, పుట : 76

శ్రీ ఉరగాద్రివాస విఠలదాసులు భయకృద్భయనాశన [1] అనే కీర్తనలో

దాస దాస దాసర దాస్య కొడిసెనగె అంటూ

శ్రీహరి దాస దాసుల దాసత్వాన్నివ్వమని కోరుతున్నారు.

శ్రీ గురుశ్రీశవిఠల దాసులు దాసనాగోమనవే అనే కీర్తనలో

దాస భాసక నాగదె మనది శ్రీనివాస నెనిసుకాండ్యా!
వాసుదేవన నిజదాసర పాదసే
విసుబిడదె గురుశ్రీశ విఠలన [2] అంటూ

శ్రీనివాసుని మనసులో తలుస్తూ స్వామి నిజదాసుల పాదసేవ చేయమని ఆచార్యదాస్యాన్ని చెబుతున్నారు. వీరే నారాయణ గోవింద అనే కీర్తనలో

సకల బుధరను భకుతిలి సేవిసె

ముకుత రొళగె అవ బందా [3] అంటూ

జ్ఞానులను సేవించడం ద్వారా ముక్తిని కూడా పొందవచ్చని తెలుపుతున్నారు.

గురు జగన్నాథ దాసులు నీనేనో నిన్నలక్షేనో అనే కీర్తనలో
గురు దొరెతరె ఇన్ను హరినేను దొరెతియ!
గురువు దొరెయదిరె హరి నీను దొరెయెయ్యా [4]

-గురువు దొరికితే శ్రీహరి దొరుకుతాడని, గురువు దొరకకపోతే హరి దొరకడని అందుకోసం గురుదాస్యం అవసరమని అంటున్నారు.

---

1. ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవనమత్తు కృతిగళు పుట : 75
2. గురుశ్రీశ విఠల దాసర కృతిగళు పుట : 37
3. గురుశ్రీశ విఠల దాసర కృతిగళు పుట : 32
4. గురుజగన్నాథ దాసర కృతిగలు పుట : 211

అన్నమయ్య చెప్పిన దాస్య భక్తి సంకీర్తనలు కొన్నివేలుంటాయి. ఈ భక్తిమార్గంలో అన్నమయ్య

కొంత నాకర్మ ఫలము కొంత నీరక్షకత్వము
ఇంతలో రెండు గలవా యేమో దేవా
అంతర్యామివి నీవు ఆడేటి బొమ్మను నేను
చెంతగాంచుట నీపని సేవచేయుట నాపని అనీ (2-33)
శక్తి గలిగితే నీసరస దేవుండగానా
యుక్తి గలిగితే నేనొడల మోతునా
శక్తియు యుక్తియు నొకటి లేక నీ భక్తుండనైతి నన్ను పాలింపవే!
(సంపుటి ఎ.ఎ. - సంకీర్తన 27) అనీ
నేనైతే ఈడేరుదు, నీకు లీలామాత్రమింతే
మానక నన్నేలుకొమ్ము మాధవ గోవిందా
ఇందరిపై సూర్యుండు ఎండలు గాసించెను
అందు కొన్ని కిరణాలు అణగిపోయేనా

- అని స్వామిని హెచ్చరిస్తాడు.

కర్మమంటానూ మాయకట్టేవుగానీ
కర్మము ధర్మము నీకల్పితమే కదా? (2-14)

అని అంతా అతనిదేనని తెలియచేస్తాడు.

కందువ శ్రీ వేంకటేశకడునీ బంటు బంటుకు
సందడి బంట నవుటే చాలదా నాకు (8-23)
శ్రీ వేంకటేశు చూచిన వారి శ్రీపాద
సేవకుండై వుండ చేరినంజాలు (2-352) అని స్పష్టం చేశాడు.

దాస్య భక్తిని ప్రత్యక్ష, పరోక్షాలని రెండు రకాలుగా విభజించి పరిశీలించవచ్చు. ప్రత్యక్ష దాస్యం అంటే నేరుగా భగవత్సేవ చేయడం. పరోక్ష దాస్యం - ఆచార్య దాస్యం, భాగవత దాస్యం అని తిరిగి రెండు

రకాలుగా, నేరుగా పరమాత్మ స్వరూపాన్ని తెలుసుకోలేని భక్తుడు గురుముఖంగా భగవత్తత్వాన్ని తెలుసుకోవడం కోసం గురువుకు చేసే సేవ ఆచార్యదాస్యం. భగవంతుడు ఎంత గొప్పవాడయినప్పటికి భక్తునికి తాను దాసునిగా వ్యవహరించడం చేత భాగవతుని భగవత్స్వరూపంగా సంభావించి దాస్యం చేయటం భాగవత దాస్యం.

మహాత్ముల సంగమం దుర్లభం, అగమ్యం అమోఘం. మహత్సంగస్తు దుర్లభోగమ్యో అమోఘశ్చ అని నారదుడు ఇలాంటి గురుతుల్యుల్ని ప్రశంసించాడు.

ఇదియే మర్మము హరియిందుగాని లోనుగాడు
పదపడి జీవులాల బ్రదుకరో
హరిగానగలేరు మీరు అరసెందు వెదికినా
గరిమ బ్రత్యక్షముగాడు దేవుడెవ్వరికి
ధర బ్రత్యక్షము హరిదాసుల గొలువరో!!
అంతరంగమున నున్నాడందురు విష్ణుడుగాని
అంతటనున్నారు వైష్ణవాధికులు
చెంతల తదీయుల చేతియనుజ్ఞవడసి
సంతతము శ్రీ వేంకటేశు శరణము చొరరో (5-243)

తాళ్ళపాక కవులిలా గురుస్వరూపులను సేవించమనీ, సేవించినగాని పరమ మర్మం బోధ పడదనీ చెప్పారు.

ఎన్నటికి నీవు జీవుడా యిదియె బుద్ధి వో జీవుడా
మన్నించిన నీ గురువుల పాదము మఱువకు వోవోయి జీవుడా
(16-3)

అంటూ చిన తిరుమలాచార్యులవారు గురుపాద శుశ్రూష మరువరాదని హెచ్చరించారు.

కెరళి సదాచార్య కృపగలిగిన గదా
నిరతి శ్రీ వేంకటేశ నిన్నుగనుట

నిరంతరం ఆచార్యుని కృపలేనిదే గాని స్వామి దర్శనం సాధ్యం కాదనే సత్యాన్ని అన్నమాచార్యులవారు స్పష్టం చేస్తున్నారు.

గురు భక్తిని తాళ్ళపాక అన్నమాచార్యులవారే కాదు ఆయన కుమారుడు పెద తిరుమలాచార్యుడు చిత్త శుద్ధితో కొనియాడారు.

తన తండ్రియైన అన్నమాచార్యులనే పెద తిరుమలయ్య తన దేహికి తరుణోపాయం ఉపదేశించే ఆచార్యునిగా, ప్రత్యక్షదైవంగా భావించి ఇలా కీర్తించారు.

**అఱిముఱి జూడబోతే నజ్ఞానిని నేను**
**మఱుగు సొచ్చితి మీకు మహిలో నారాయణా!!**
**నిన్ను ధ్యానము చేసీ నిచ్చదాళ్ళపాక**
**అన్నమయ్య గారెదుట నదిగోవయ్య**
**పన్నియాతనినేచూచి పాతకులమైన మమ్ము**
**మన్నించవయ్య వో మధుసూదనా!! (8-127)**

సామాన్యులైన భక్తులు నేరుగా పరమాత్ముని చేరలేరు. అందువల్ల రు స్వామి అనుగ్రహం కోసం గురువును ఆశ్రయిస్తారు. ఆ గురువే వారిని పరమాత్మునియొక్క కృపకు పాత్రులను చేస్తాడు. ఆ ఆచార్యుని ముఖం ాసి పరమాత్ముడు ఆ భక్తులు పాతకులైనప్పటికిని అనుగ్రహిస్తాడని సంకీర్తన తెలియజేస్తుంది.

చిన తిరుమలాచార్యునికి బ్రహ్మోపదేశం చేసినది కూడా న్నమాచార్యులవారే. శ్రీ వేంకటేశ మంత్రాన్ని ఉపదేశించినవారుకూడా న్నమాచార్యులవారే. కాబట్టి ఆయనకు పరమగురువులు న్నమాచార్యులవారే. మంత్రాన్ని ఉపదేశించి వేదాంతాన్ని బోధించిన

పరమగురువైన అన్నమాచార్యులవారి పట్ల ఆయన మనుమడు చిన తిరుమలాచార్యులు కింది కీర్తనలో గురుభక్తిని ఇలా ప్రకటించుకొన్నాడు.

తాళ్ళపాకాన్నమాచార్య దైవమవు నీవు మాకు
వేళమే శ్రీహరి గనే వెరవానతిచ్చితివి!!
గురుడవు నీవె సుమ్మీ కుమతినైన నాకు
సరవి బ్రహ్మోపదేశము సేసితి
పరమ బంధుడవైనా పరికింపనీవె సుమ్మీ
వరుసనే జెడకుండవహించుకొంటివి **(16-39)**

ప్రహ్లాద, నారద, పరాశర, పుండరీక, వ్యాస, అంబరీష, శుక, శౌనక, భీష్మాదులు పరమ భాగవతులు. భగవత్తత్త్వవేది భాగవతుడు. అతనికి దాస్యం చేయడమే భాగవతదాస్యం.

తాళ్ళపాక కవుల సంకీర్తనల్లో ఈ దాస్యానికి సంబంధించిన ప్రస్తావనలు కానవస్తున్నాయి.

**అ) ప్రేమముతో హరిదాసులపై సంప్రీతి నిలుపగాలేవు (1-184)**

ప్రాణి వట్టియాసలకు లోనై వదలక తిరుగాడుతుంది. ఈ సంసారపు యొక్క గుట్టు బట్టబయలని తెలుసుకోలేదు. మానవుడు ఐహికలాలసతో పామరుడై దుర్వ్యాపారానికి పలుమారులు లోనవుతున్నాడు. దుర్జన సాంగత్యంలో విశ్రాంతి లభిస్తుందని ఎండమావి వెంటపడినట్లు భ్రమిస్తున్నాడు. తామసునిలా ప్రవర్తించడం వల్ల మానవునికి వేంకటనాథుని తత్త్వం తెలియ రావటం లేదు. అందు వల్ల మొక్కుబడిగా కాకుండా ఎంతో ప్రేమతో భగవత్తత్త్వవేదులు, భగవత్స్వరూపులూ అయిన హరిదాసులపై సంప్రీతిని నిలుపుకొమ్మని అన్నమయ్య హెచ్చరిస్తున్నాడు.

**ఆ) ఏలిన నీదాసులు నన్నియ్యకొంటే చాలును. (1-403)**

మానవుని వ్యక్తిత్వాన్ని హరించేవాటిలో అతి ముఖ్యమైంది భయం.

నాస్తికుల భయాలు వేరు, భక్తుల భయాలు వేరు. భక్తుడు కాలానికీ, కర్మానికీ వెరువడు, కాలమేమైనా కర్మమేమైనా ఆ భగవంతుని కృపకు పాత్రులైన హరిదాసులు అనుగ్రహిస్తే చాలనుకుంటాడు. అది లభిస్తే నిర్భీతిలో బ్రహ్మానందాన్ని అనుభవిస్తాడు.

## ఇ) ఏ పనికెదురేలేదు (1-417)

అధమం సేవకావృత్తిః అని నానుడి. దీనికి అపవాదం భగవత్సేవ, భాగవత దాస్యం. ఈ దాస్యాన్ని వేముతో పోల్చవచ్చు. వేపాకు చేదు, తినాలనిపించదు. కానీ ఆరోగ్యానికి మంచిది. అభ్యాసం చేసుకొంటే వేము తియ్యనౌతుంది. అలాగే తొలిదశలో మనసుకు రానిదైనా మంచి చేసుకుంటే భాగవత దాస్యం అభ్యాసంలో కూసు విద్య అవుతుంది. తృప్తితో శ్రీ వేంకటేశ్వరునికి దాసుడైతే ఏపనికి ఎదురుండదని అన్నమయ్య భావన.

## ఈ) నీ దాసుడైన కతమునసె కాదె (1-399)

రాచరిక వ్యవస్థలో వర్ణాశ్రమ ధర్మం ప్రకారం ధర్మరాజు దాసి కుమారుడైన విదురునికి అంత్యక్రియలు చేయడానికి వీల్లేదు. ధర్మం తెలిసిన ధర్మసుతుడు ఆయనకు పరలోక విధులు చేశాడు. ఎందుకు? విదురుడు విష్ణుదాసుడు కావడంచేత. ఈ కారణంగానే విదురునికి పరమపదం ఈ లోకంలోనే కళ్ళెదుట లభించింది. భాగవతుడు కులాతీతుడు, పూజనీయుడు అని అన్నమయ్య తీర్మానం.

## ఉ) ఆతని దాసాన దాసినై వొంటినుండెద (1-235)

శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల ఆధ్యాత్మ సంకీర్తనలు అనే గ్రంథంలో పరిష్కర్త బ్రహ్మశ్రీ గౌరి పెద్దిరామ సుబ్బరాయ శర్మగారు (పుట 158లో) దాసినై అనేది దాసుడై కావచ్చునన్నారు. కానీ దాసానుదాసుడై అనే ప్రయోగం కంటే దాసాను దాసియై అనేది కళాత్మక సార్థక ప్రయోగం అనిపిస్తుంది.

ఎందుచేతనంటే స్త్రీకి సహజంగా పురుషునికంటే సేవాస్వభావం ఎక్కువ. రాగి రేకు ప్రతిలో కూడా దాసినై అనే వుంది. భగవంతుని పురుషునిగా తనను స్త్రీగా సంభావించటం గీతగోవిందం నాటికే మధుర భక్తి కవితా సంప్రదాయంగా కనిపిస్తుంది.

ఇలువేల్పు శ్రీ వేంకటేశ్వర స్వామిని తనవెంట వెంటతిప్పే ఆ నిజమైన విభునికి నేర్పరినై, దాసాను దాసినై ఒంటరిగా వుంటాను. నాకేమి అవసరం! అంటాడు. తనను స్త్రీగా భావించుకున్న అన్నమయ్య

భగవంతునికి తన్నుతాను అర్పించుకోవడమే భగవద్దాస్యం. పౌరాణికులైన ధ్రువాదులు భగవద్దాస్యం చేశారు. అన్నమయ్య ఆధ్యాత్మిక సంకీర్తనల్లో భగవద్దాస్యాన్ని గురించి తెలియచేసే ప్రస్తావనలున్నాయి.

**ఊ)  నీదాసుడనేనైతే చాలు (1-403)**

మానవుడు హరిదాసైతే చాలు, అతడు ఎవరినీ ఏమీ యాచించవలసిన పనిలేదు. సుఖ దుఃఖాలకు భయపడవలసిన పని వుండదు. జన్మ పరంపరలకు వెరవ వలసిన అగత్యం లేదు. ఎందుకంటే స్వామి కోరి తన భక్తునికి కైవల్యాన్ని అనుగ్రహిస్తాడు. అందువల్ల తాను అతనిదాసుడై తే చాలని అనుకుంటున్నాడు అన్నమయ్య

**ఋ)  .... అడ్డమా? ..... వేంకటేశ్వరుని దాసులకును (1-288)**

శ్రీకాంతుని భజించే సేవకులకు ఆకాశంగానీ, దాని అవతల వుండే లోకాలుగాని అడ్డం కాలేవు. అలాగే బలిమదన దాసులకు పాతాళం, పుణ్యులకు భూతలం అడ్డం కాదు. పరమ భాగవతులకు సేతుకైలాసాలు పై త్రోవలు. హరిదాసులకు అమరావతి అడ్డంకాదు. దివ్యులకు తిమిరం అవరోధం కాదు. విమలాత్ములై వెలిగే విష్ణుదాసులకు బ్రహ్మలోకం కూడా అడ్డం కాదు. శ్రీ వేంకటేశ్వరుని దాసులకు పరమ పదం ఒక అడ్డమా అని కీర్తనలో అన్నమయ్య ప్రశ్నిస్తున్నాడు.

ఆకాశం, దానికి అవతల వుండే లోకాలు, పాతాళం, భూలోకం, అమరావతి, మహాతిమిరాలు, బ్రహ్మలోకం ఇవన్నీ బ్రహ్మాండంలోనివే. ఈ బ్రహ్మాండాన్నే ధరించిన శ్రీ వేంకటేశ్వర స్వామివారి దాసులకు పరమపదమే అవలీలగా లభించేటప్పుడు పై మిగిలినవన్నీ ఓ లెక్కా? కాదని అన్నమయ్య భావం.

## ఋ) వెఱ్ఱివాడు? (1-413)

భక్తి భావన ఒక ఉద్వేగం. భక్త్యావేశానికి లోనైన వాడు తన్మయత్వంతో ఊగిపోతాడు. సామాన్యలోకం వాడిని వెర్రివాడని అంటుంది. నిజానికి అతడు వెర్రివాడు కాడు. విష్ణుదాస్యం లేక విర్రవీగే అహంకారే నిజమైన వెర్రివాడని అన్నమయ్య ఈ కీర్తనలో అసలు ఉన్మాది ఎవడో తేల్చాడు.

## ఎ) కొంగు బంగరువు (1-439)

అమూల్యమైనది అనాయాసంగా లభించడమనే అర్థంలో కొంగు బంగారం అనే జాతీయం వ్యవహారంలో స్థిరపడింది. అన్నిటికన్నా అమూల్యమైనది ఏది? శ్రీ వేంకటేశ్వరుని కృప. అది సునాయాసంగా లభించేదెవరికి? విష్ణుదాసులకు. ఈ సంకీర్తనలో హరిదాసులైన వారికి కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా స్వామివారు దర్శనమిస్తారు.

## ఏ) చలువలకు గడచలువ (1-199)

సంసారం సాగరం, చమురు దీసిన దివ్వె, ఓ రణం, అయితే వేంకటేశ్వరుని దాసులకు మాత్రం సంసారం సౌఖ్యావహంగా వుంటుందని అన్నమయ్య ఈ కీర్తనలో స్పష్టీకరించాడు.

## ఐ) దాస్యమున విభీషణాదులు (1-490)

ధ్రువాదులు సాహసులు, నిత్య శూరులు, దురిత విదూరులు. సనకాదులు శ్రీహరి భక్తిని సోపానాలుగా చేసి వైకుంఠాన్ని చేరుకున్నారు.

భీష్మాదులు విష్ణుకథలనే ఓడనెక్కి సంసార సాగరాన్ని దాటారు. నారదాదులు విరక్తి అనే కత్తితో భవపాశాన్ని ఖండించారు. శాంతం అనే ఏనుగు మీద వ్యాసాదులు ఊరేగారు.

ఆ విధంగా విభీషణాదులు దాస్యంతో సిరుల - శ్రీవేంకటేశ్వరుని సన్నిధిని చేరి సుఖ శాంతుల్ని పొందారు.

విభీషణుని పేరు వినబడగానే శ్రీరామచంద్రుని శరణాగతి పొందిన మూర్తి మన స్మృతిపథంలో నిలుస్తుంది. అయితే ఈ కీర్తనలో అన్నమయ్య విభీషణుని ఆంజనేయునిలా దాస్య భక్తునిగా పేర్కొనటం విశేషం.

## 5.3 వైరాగ్యం

భగవంతుని పట్ల తప్ప మిగిలిన విషయాలపట్ల అనురక్తి లేకపోవడమే వైరాగ్యం. శ్రీపాదరాయలు బారో మనెగె గోవింద[1] అనే కీర్తనలో స్వామిని మారపిత (మన్మథుని తండ్రి) గా సంబోధిస్తూ

**............ ధన యువతియరసుఖ**

**లేసు ఎంబుదనుకొల్లి - ఆశె బిడిసిల్లి !** అంటూ

ధనవ్యామోహాన్ని, స్త్రీవ్యామోహాన్ని నాశనం చేసే వైరాగ్యాన్నివ్వమని వేడుకుంటున్నారు. కాముని వశంలో పెట్టడం కాముని తండ్రికే సాధ్యమని మారపితని ప్రార్థిస్తున్నారు.

శ్రీగురు శ్రీశ విఠల దాసులు తమ ఉగాభోగములో
శ్రీశ నంఘ్రిగళ నీబ్యా సరదలి స్మరిసు
ఈషణ త్రయగళ ఆసె బ్యాగనె బిడు
హేసి విషయద సుఖలేసెందు తిళియదిరు
కాసు బాళద సంసారదొళు తొళల దిరు

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 2, పుట : 68

లేసుభయనినగిల్ల వాసుదేవన నంబు
భూషణవు నినగె వైరాగ్య భాగ్యవ ఘళిసు
శేషగిరియవాస గురు శ్రీశ విఠల రేయన
దాసాను దాసర దాసనెందెనిసో [1] అంటూ

శ్రీనివాసుని పాదాలపై మనసు వుంచి భౌతిక సుఖాలపైన, సిరసంపదలపైన వ్యామోహాన్ని వదలి వైరాగ్యంతో స్వామిని కొలవమని చెబుతున్నారు.

వైరాగ్యమే తనకు సకలవిధ సంపదలతో గూడిన సామ్రాజ్యమని అదే తనకు చాలని అన్నమయ్య అంటున్నాడు.

చాలునిదే నా విరతి - సకల సామ్రాజ్యము
నాలోని పని యెంతై - నా నాకు గలదు
వడబడి పరులిండ్ల - వాకిలి గాచే నేను
వడి నాలో హరియున్న - వాకిలి గాచేను
ఒడి నొకరి గొలిచి - బహురాజ్యమేలే నేను
యెడ నామనో రాజ్య - మింతానే లేను
చేరి యెరులకు బని - సేసి యలసీ నేను
సారె నా యోగాభ్యా - సాద నలసేను
ఆరసి నేనడుగగ - నన్యులిచ్చే యీవులు
తారి పూర్వకర్మాది - దైవమే యిచ్చీని
అందు సంతోషమే ఫల - మిందు సంతోషమే ఫల
మందును మాయా కల్పిత - మిందును మాయే
అందునిందు శ్రీవేంకటా - ధీశుడే కర్త
అంద్వైతే బరతంత్రు - డిందునే స్వతంత్రుడ (7-206)

1. గురు శ్రీశ విఠల దాసర కృతిగళు పుట ; 35

అనిత్య వస్తువుల నుండి పరమాత్మవైపుకు మనస్సును మళ్ళించడం వల్ల ఈ వైరాగ్యభావం ఏర్పడుతుందని అన్నమయ్య

సడిబెట్టే గటకటా సంసారము - చూడ
జడధిలోపలి యీత- సంసారము
జమునోరిలో బ్రదుకు - సంసారము చూడ
చమురు దీసిన దివ్వె - సంసారము
సమయించు చెనుదెవ్వులు - సంసారము - చూడ
సమరంబులో నునికి సంసారము **(11-3-70)** అని అంటాడు.

పలు యోనులందు పుట్టి భ్రసితిని
అలర నేజాతి ననుకొందునయ్యా
వెనుక జన్మముల నావేడుకైన కాపురాల
యెనయు సతులు సుతులెందరెందరో
మునుకొని యీ జన్మమున గొందరున్నారు
మనసున నెవ్వరి మావారందున్నయా **(21-85)**

అని పెద తిరుమలయ్య సాంసారిక వైరాగ్యాన్ని ప్రతిపాదిస్తున్నారు.

మాయలో మునుగనేల మమతలేల
చేయరా దేవుడేపాటి సేయునోపండా
అట్టి దేహ సమ్మంద మానపడే జీవులాల
పట్టి హరి సమ్మంధాన బ్రదుకరాదా **(16-1-42)**

అని దేహం పైన ఆశపడకుండా చిన తిరువులయ్య శ్రీనివాసుని కొలువమంటున్నాడు.

## 5.4 కీర్తనల్లో భగవద్గీతాంశాలు

సర్వోపనిషదోగావో దోగ్ధా గోపాలనందనః !
పార్థోవత్సః సుధీర్భోక్తా దుగ్ధం గీతామృతం మహత్ !!

ఉపనిషత్తులు అనే ఆవు నుండి భగవద్గీత అనే పాలను శ్రీకృష్ణుడనే గోపాలకుడు మనందరికోసం పితికాడని పై శ్లోకం భావం. వేదోపనిషత్తుల సారంగా పిలువబడే భగవద్గీతను ఆపోశన బట్టిన వాగ్గేయకారులు వారి కీర్తనల్లో ప్రత్యక్షంగా పరోక్షంగా ఆ అంశాలను ఉగ్గడించారు.

శ్రీ పురందరదాసులు బంద నింత హనోడి [1] అనే కీర్తనలో తుది మొదలు మధ్యగళ రహితను అంటూ భగవద్గీతలోని విశ్వరూప సందర్శన యోగంలోని సాంతం నమధ్యం నపునస్తవాదిం

పశ్యామి విశ్వేశ్వర విశ్వరూప - ఆది మధ్యాంత రాహిత్యాన్ని శ్రీనివాసుడికి వర్తింపజేశారు.

శ్రీ గురు జగన్నాథ దాసులు కరుణి సలో ల్యాకరుణానిధే [2] - అనే కీర్తనలో

.......... కామితార్థ గళన్ను

కామిసదలె నిన్న నామవ భజిసువ

నేమమతి యనిత్తు అంటూ కోరికలను కోరకుండా నిన్ను భజించే మనస్తత్వాన్నివ్వమని మనవి చేస్తున్నారు.

భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పిన కర్మణ్యేవాధికారస్తే మాఫలేషు కదాచన అన్న సూక్తిని పాటించే స్థైర్యాన్నివ్వమని వేడుతున్నారు.

1. శ్రీ శ్రీనివాసన హాడుగళు, సం. 1, పుట : 62
2. గురుజగన్నాథ దాసర కృతిగళు పుట : 227

భగవద్గీత శ్లోకాలు - వాటి అనుకరణ ప్రాయమైన కొన్ని కీర్తనలు కింద ఇవ్వబడ్డాయి.

| భగవద్గీత | అన్నమయ్య సంకీర్తన |
|---|---|
| వాసాంసి జీర్ణాని యథావిహాయ | దేహి నిత్యుడు - దేహములనిత్యాలు |
| నవాని గృహ్ణాతి నరోపరాణి | ఈ హలనామనసా - యిది మరువకు మీ |
| తథాశరీరాణి విహాయ జీర్ణా | గుది బాతచీరమాని - కొత్తచీర గట్టినట్టు |
| న్యన్యాని సంయాతి నవాని దేహీ!!1 | ముదిమేను మాని దేశి - మొగి గొత్తమేను మోచు |
| నైనం ఛిందంతి శస్త్రాణి | అదనజంపగలేవు - ఆయుధములితని |
| నైనం దహతి పావకః! | గదిసి యగ్నియునీరు - గాలియు జంపగలేవు!! |
| నచైనం క్లేదయన్త్యాపః | అనియానతిచ్చెకృష్ణుడర్జునునితో |
| నశోషయతి మారుతః!! 2 | వినియాతని భజించు వివేకమా |
| గామా విశ్వచ భూతాని | భూమిలోనుచొచ్చి సర్వ భూతప్రాణులనెల్ల |
| ధారయామ్యహమోజసా! | దీమ సానవేమోచేటి - దేవుడనేను |
| పుష్ణామి చౌషధీః సర్వా | కామించి సస్యములు - గలిగించి చంద్రుడనై |
| స్సోమో భూత్వా రసాత్మకః!! 1 | తేమల బండించేటి - దేవుడనేను |
| అహం వైశ్యానరో భూత్వా | దీపనాగ్నినైన జీవ - దేహములయన్నములు |
| ప్రాణినాం దేహమాశ్రితః! | తీపుల నరగించేటి దేవుడనేను |
| ప్రాణాపాన సమాయుక్తః | ఏపున నిందరిలోని - హృదయములోనుందు |
| పచామ్యన్నం చతుర్విధం!! 2 | దీపింతు దలపు మరిపై - దేవుడనేను. 2 |

పై వాటిని తూలనాత్మకంగా పరిశీలిస్తే అన్నమయ్య సంకీర్తనల్లో భగవద్గీతాంశాలెన్నో చోటు చేసుకున్నాయని స్పష్టమౌతుంది.

# ఉపకరించిన గ్రంథాలు


## తెలుగు

| | | |
|---|---|---|
| 1. అన్నమయ్య- శ్రీపాదరాయలు 2. అన్నమయ్య - పురందర దాసులు | : | డా. కె. సర్వోత్తమన్, పారిజాత ప్రచురణలు 6-7-554, శ్రీపురం కాలనీ, తిరుపతి. 1982. |
| అన్నమయ్య సంకీర్తనల్లో జానపద గేయ ఫణితులు | : | డా. పొన్నా లీలావతమ్మ, పొన్నా పబ్లికేషన్స్, పొనకం. 1986. |
| అన్నమయ్య సంకీర్తనల్లో స్త్రీ | : | డా. గుమ్మనూరు ఉషారాణి, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి పిహెచ్.డి. పట్టాకోసం సమర్పించిన సిద్ధాంత గ్రంథం, తిరుపతి. 1995. |
| అన్నమయ్య వ్యాసావళి | : | డా. చిట్రాజు గోవిందరాజు శ్రీనివాస ప్రచురణలు, 5-40/2, మారుతి నగర్, తిరుపతి. |
| అన్నమాచార్య సంకీర్తనామృతం (ద్వితీయ భాగం) | : | సముద్రాల లక్ష్మయ్య, ఫ్రీడం ప్రెస్, 528, టి.హెచ్. రోడ్, మద్రాసు. |
| అన్నమాచార్యులవారి ఆధ్యాత్మ శృంగార సంకీర్తనలు (ప్రథమ, ద్వితీయ, తృతీయ సంపుటాలు) | : | స్వీయ రచన, ముంబాళ జగన్నాథరావు, సం. - వాడ్రేవు పురుషోత్తం, టి.టి.డి. ప్రచురణలు, తిరుపతి. 1980. |
| అన్నమాచార్యుల శృంగార సంకీర్తనలు | : | సంపుటాలు - 24, 27, 28, 29, పరిష్కర్త - శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, తి.తి.దే. ప్రచురణలు, తిరుపతి. 1977, 79, 80, 80. |

అన్నమాచార్య, ప్రముఖ వాగ్గేయకారులు తులనాత్మక అధ్యయనం : ప్రొ. యస్. గంగప్ప, శశీ ప్రచురణలు, సి/73, శ్రీనివాస నగర్ కాలనీ, గుంటూరు. 1992.

ఆంధ్ర వాగ్గేయకార చరిత్రము : బాలాంత్రపు రజనీకాంతరావు విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ఏలూరు రోడ్డు, విజయవాడ. 1975.

ఆధ్యాత్మ సంకీర్తనలు – తాళ్ళపాక అన్నమాచార్యులు : సంపుటం – 1,2 పరిష్కర్త – గౌరిపెద్ది రామసుబ్బశర్మ, తి.తి.దే. ప్రచురణలు, తిరుపతి. 1980.

ఆధ్యాత్మ సంకీర్తనలు – తాళ్ళపాక అన్నమాచార్యులు : సంపుటం – 11 పరిష్కర్త – రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ, తి.తి.దే. ప్రచురణలు, తిరుపతి. 1995.

కన్నడ సాహిత్య చరిత్ర : డా. ఆర్వీ. యస్. సుందరం, ఆం.ప్ర. సాహిత్య అకాడమీ, కళాభవన్, హైదరాబాదు. 1977.

గోపీచంద్ వ్యాసాలు (2) : (సం.) బొందలపాటి శకుంతలాదేవి, దేశీ కవితా మండలి, విజయవాడ.

టి.టి.డి. శాసనాల్లో తిరుపతి : డా. డి.సి. రెడ్డి, (తి.తి.దే. ఆర్థిక సహాయం ముద్రణ). 1994.

తాళ్ళపాక కవుల పదకవితలు : భాషాప్రయోగ విశేషాలు : డా. వేటూరి ఆనందమూర్తి శ్రీనివాస్, 6/2, ఆర్.టి. (న్యూ) విజయనగర్ కాలనీ, హైదరాబాదు. 1976.

| | | |
|---|---|---|
| తాళ్ళపాక కవుల కృతులు వివిధ సాహితీ ప్రక్రియలు | : | డా. వేటూరి ఆనందమూర్తి శ్రీనివాస్, 6/2, ఆర్. టి. (న్యూ) విజయనగర్ కాలనీ, హైదరాబాదు. 1974. |
| తాళ్ళపాక సంకీర్తన కవులు | : | డి. కృష్ణవేణమ్మ, జలదంకి, కావలి. 1989. |
| తాళ్ళపాక అన్నమయ్య సంకీర్తనలలో ఉత్సవ విశేషాలు | : | డా. చిట్రాజు గోవిందరాజు, శ్రీనివాస ప్రచురణలు, రామసముద్రం. 1987. |
| తాళ్ళపాక ఆధ్యాత్మ సంకీర్తనలు | : | సంపుటం – 5, శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రి – 1950. |
| తాళ్ళపాక ఆధ్యాత్మ సంకీర్తనలు | : | సంపుటాలు 7, 8 శ్రీమాన్ అనంతకృష్ణ శర్మ మరియు శ్రీ ఏ.వి. శ్రీనివాసాచార్యులు, తి.తి.దే. ప్రచురణ, తిరుపతి, 1951, 1952. |
| తాళ్ళపాకవారి ఆధ్యాత్మ సంకీర్తనలు | : | సంపుటాలు 9,10 శ్రీమాన్ రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ, తి.తి.దే. ప్రచురణ, తిరుపతి, 1952. |
| త్యాగరాజ స్వామి | : | బాలాంత్రపు రజనీకాంతరావు, ఐ.బి.హెచ్. ప్రకాశనము, నారాయణగూడ, హైదరాబాద్, 1976. |
| త్యాగరాజు రామదర్శనము | : | డా. ములుకుట్ల బ్రహ్మానందశాస్త్రి, త్యాగరాజ నారతి ప్రచురణలు, రామలింగేశ్వరపేట, తెనాలి, 1987. |

తిరుమల క్షేత్రం తీర్థప్రశస్తి : డా. సి. లలితారాణి, సీతా పబ్లికేషన్స్, మంగళగిరి, 1991.

దశావతార – తత్త్వ విశ్లేషణ : డా. గార్లపాటి దామోదర నాయుడు, 10-50/3, మారుతీ నగర్, తిరుపతి, 1994.

నారద భక్తి సూత్రములు : (అను) శ్రీ దొడ్ల వేంకట రామి రెడ్డి, కావలి, శ్రీ రామకృష్ణ మఠము, మైలాపూర్, మద్రాసు.

పదార్చన : డా. చిట్రాజు గోవిందరాజు, శ్రీనివాస ప్రచురణలు, కర్నూలు, 1993.

పూర్వగాథాలహరి : శ్రీ వేమూరి శ్రీనివాసరావు, వెంకట్రామ అండ్‌కో, విజయవాడ, 1976.

పెద తిరుమలాచార్యుల శృంగార సంకీర్తనలు : సంపుటి 21, పరిష్కర్తలు, డి.పి.టి. జగన్నాథరావు, తి.తి.దే. ప్రచురణలు, తిరుపతి, 1975.

రాయలసీమ పదకవులు : డా. కె. జనార్ధనం, జానకి ప్రచురణలు, కార్వేటి నగరం – 1990.

వరాహ – భవిష్యోత్తర పురాణములలోని శ్రీ వేంకటాచల మహాత్మ్యము : డి. సి. లలితారాణి, సీతా పబ్లికేషన్స్, మంగళగిరి – 1993.

శ్రీ వేంకటేశ్వర వైభవము : వేదాంతం జగన్నాథాచార్యులు, తి.తి.దే. ప్రచురణ, తిరుపతి – 1977.

వైష్ణవాంధ్ర వాఙ్మయము : డా. వేటూరి ఆనందమూర్తి, ప్రభాకర ప్రచురణము, 6/2 ఆర్టీసీ (న్యూ.) విజయనగర కాలనీ, హైదరాబాదు - 1986.

శృంగార సంకీర్తనలు : తాళ్ళపాక అన్నమాచార్యులు సంపుటాలు - 12, 13 పరిష్కర్త శ్రీమాన్ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, తి.తి.దే. ప్రచురణలు, తిరుపతి - 1956, 1960.

శృంగార సంకీర్తనలు : తాళ్ళపాక అన్నమాచార్యులు సంపుటాలు - 25,26 పరిష్కర్త గౌరిపెద్ది రామసుబ్బ శర్మ, తి.తి.దే. ప్రచురణలు, తిరుపతి - 1977.

శ్రీ ప్రసన్న వేంకటదాస విరచిత - శ్రీనివాస సంకీర్తనలు : (సం.) కె. అప్పణాచార్య, దాస సాహిత్య ప్రాజెక్టు, టి.టి.డి.; తిరుపతి - 1986.

శ్రీ మద్భాగవతము- ప్రథమ: స్కంధము (వేదవ్యాస ప్రణీతమైన) : విద్వాన్ శ్రీ పి.ఆర్. ఆనంద తీర్థాచార్యులు, ఉత్తరాది మఠం, కర్నూలు - 1994.

సర్వసిద్ధాంత సౌరభము(8) : శ్రీ అనుభవానంద స్వాములవారు, అనుభవానంద గ్రంథమాల, బాపట్ల, భీముని పట్టణము - 1963.

**కన్నడం :**

ఆనంద తీర్థర భక్తిగీతగళు : బన్నంజె గోవిందాచార్య ప్రమతి ప్రకాశన, సుబ్రహ్మణ్య, దక్షిణ కన్నడ - 1991.

| | | |
|---|---|---|
| ఉపనిషత్ప్రస్థాన | : | (సం.) ప్రా. వ్యాసనకెరె ప్రభంజనాచార్య, అఖిల భారత మాధ్వ మహామండల్ మరియు ఆనంద తీర్థ ప్రతిష్ఠాన, బెంగుళూరు – 1993. |
| ఉరగాద్రివాస విఠల దాసార్యర జీవనమత్తు కృతిగళు | : | (రచన – సంపాదకత్వం) డా. కె. ఎం. కృష్ణారావ్, టి. టి. డి. దాస సాహిత్య ప్రాజెక్టు, తిరుపతి. |
| కన్నడ హరిదాస సాహిత్య | : | అరళు మల్లిగె పార్థసారథి, అఖిల భారత మాధ్వ మహామండల, పూర్ణ ప్రజ్ఞానగర్, బెంగుళూరు – 1989 |
| కన్నడ సాహిత్య చరిత్రె | : | డా. త.సు. శామరాయ, తళుకిన వెంకణ్ణయ్య స్మారక గ్రంథమాలె, గోకులం, మూరనె హంత, మైసూరు. |
| కర్ణాటకద హరిదాసరు | : | డా. హెచ్.కె. వేదవ్యాసాచార్యరు, శ్రీ పరిమళ సంశోధన, నంజనగూడు, బెంగుళూరు, 1992. |
| గురు జగన్నాథ దాసర కృతిగళు | : | (సం.) కె. అప్పణాచార్య, దాస సాహిత్య ప్రాజెక్టు, తి.తి.దే., తిరుపతి – 1985. |
| గురు శ్రీశ విఠలదాసర కృతిగళు | : | (సం.) కె. అప్పణాచార్య, దాస సాహిత్య ప్రాజెక్టు, తి.తి.దే. తిరుపతి – 1993. |
| పురందర దాసరు మత్తు అన్నమాచార్యర కీర్తనెగళ సాంస్కృతిక అధ్యయన | : | డా. అక్కమహాదేవి – 1989. |

తిరుపతి తిమ్మప్పనన్న కంద హరిదాసరుగళు మత్తు అవర కృతిగళు : కె. రాధ, బెంగుళూరు, తి.తి.దే. ఆర్థిక సహకార ప్రచురణ - 1993.

తీర్థ ప్రబంధః (శ్రీ వాదిరాజ: విరచిత) : (అను.) ప్రొ. వ్యాసన కెరె ప్రభంజనాచార్య, ఐతరేయ ప్రకాశన, వ్యాసనకెరె - 1991.

దాస సాహిత్యదల్లి జానపద అంశగళు ఒందు అధ్యయన : డా. ఆర్. సునందమ్మ - 1994.

శ్రీ గోపాల దాసర సుళాదిగళు మత్తు పదగళు : (సం.) గునుమఖ్య రావ ఉప్లి గద్వాల, మహబూబ్‌నగర్, ఆం.ప్ర. - 1989.

శ్రీ పురందర దాసరు : వి. సీతారామయ్య, నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా, 3వ ఎడిషన్, 1995.

శ్రీ త్యాగరాజస్వామి కృతిగళు : హలవు ముఖగళు : ఎన్.ఎన్. మూర్తి, టి.టి.డి., తిరుపతి.

శ్రీ మన్మధ్వమత తత్త్వసుధా : శ్రీ గుండూరావు, శ్రీహరి విఠల ప్రకాశన, నరశింహరాజా కాలనీ, బెంగుళూరు - 1984.

శ్రీ శ్రీనివాసన హాడుగళు (ప్రథమ సంపుటము) : (సం.) కె. అప్పణాచార్య, దాస సాహిత్య ప్రాజెక్టు, టి.టి.డి. తిరుపతి - 1981.

శ్రీ శ్రీనివాసన హాడుగళు (ద్వితీయ సంపుటము) : (సం.) కె. అప్పణాచార్య, దాస సాహిత్య ప్రాజెక్టు, టి.టి.డి. తిరుపతి - 1982.

శ్రీ విజయదాసరు జీవన మత్తు కృతిగళ సమీక్షే : డా. కె. గోకులనాథ్, సింధుశయన ప్రకాశన, రాజాజినగర, బెంగుళూరు -1978.

శ్రీ విజయదాసర పదగళు : (సం.) హనుమంతరావ గోరాబాళ, శ్రీ వరదేంద్ర హరిదాస సాహిత్యమండల, లింగసోగోర.

శ్రీ విజయదాసరు : హరిదాస రత్నం గోపాలదాసరు - 1995.

శ్రీ వ్యాసరాయరు : శ్రీ కొరటి శ్రీనివాసరావ్ - 1977.

శ్రీ వేంకటేశ మహాత్మ్యం (ఆదిత్య పురాణాంతర్గత) : (అను) పండిత హనుమేశాచార్య గంగూర, శ్రీ ఆచార్య సేవా ప్రతిష్ఠాన, జాలిహాళ్.

శ్రీ ఆనంద తీర్థ భగవత్పాదాచార్య విరచిత శ్రీ మహాభారత తాత్పర్య నిర్ణయ సంపుట 1 : (సం.) ప్రా. వ్యాసనకెరె ప్రభంజనాచార్య, అఖిల భారత మాధ్వ మహామండల, ఆనంద తీర్థ ప్రతిష్ఠాన, బెంగుళూరు - 1993.

సిరిగన్నడ - అర్థకోశ : (సం.) శివరామ కారంత, ఐ.బి.హెచ్. ప్రకాశన గాంధినగర, బెంగుళూరు - 1981.

**హిందీ :**

అన్నమాచార్య ఔర్ సురదాస్: యం. సంఘమేశమ్, తి.తి.దే. తిరుపతి - 1986.

## ENGLISH


| | |
|---|---|
| History of Tirupati Vol. 1 | T.K.T. Vira Raghava Charya<br>T.T.D. Tirupati - 1977 |
| History of Tirupati Vol. 2 | T.K.T. Vira Raghava Charya<br>T.T.D. Tirupati - 1979 |
| Karnataka Haridasas | (Ed) K. Appanacharya<br>T.T.D. Tirupati - 1984 |
| Tirupati Sri Venkateswara | Sri Sadhu Subrahmanya Sastry, T.T.D. Tirupati - 1981 |
| T.T.D. Silver Jubilee Sovenir | |

# అనుబంధం - 1

## కక్ష్యా తారతమ్యం 1

**కక్ష్య :**

1. శ్రీహరి
2. మహాలక్ష్మి
3. బ్రహ్మ, వాయువు
4. సరస్వతి, భారతి
5. గరుడుడు, శేషుడు, రుద్రుడు
6. శ్రీకృష్ణుని ఆరుమంది భార్యలు (జాంబవతి, కాళింది, లక్షణా, నీల, భద్ర, మిత్రవింద)
7. సౌపర్ణి (గరుడ పత్ని), వారుణి (శేషపత్ని), పార్వతి( రుద్రుని భార్య).
8. ఇంద్రుడు, కాముడు.
9. అహంకారిక ప్రాణం.
10. స్వాయంభువ మనువు, బృహస్పతి, దక్షప్రజాపతి, కామ పుత్రుడైన అనిరుద్ధుడు, శచి, రతి.
11. ప్రవాహవాయు (వాయువ్య దిక్కు అభిమాని)
12. సూర్య, చంద్ర, యమ, శతరూపాదేవి (స్వాయంభువుని పత్ని).
13. వరుణుడు
14. నారదుడు
15. భృగుఋషి, అగ్ని, ప్రసూతి.
16. వైవస్వత మనువు, విశ్వామిత్ర సప్తఋషులు.
17. మిత్రనామకుడైన సూర్యుడు, నిరుచుతి, తారా, ప్రావహి.
18. విష్వక్సేనుడు, కుబేరుడు, గణపతి, 85 మంది జనశేష శతస్థులు
19. జయంతుడు, మరీచి, పావకుడు, కర్మజ దేవతలైన 7 మంది ఇంద్రులు, 11 మంది మనువులు, 90 మంది ఋషులు, 100

మంది రాజులు, మంగళుడు, రాహువు, కేతువు, జయుడు, విజయుడు, బలుడు, ప్రబలుడు, కుముదుడు, కుముదాక్షుడు, నంద, సునందులనే 8 మంది ద్వారపాలకులు, 8 మంది గంధర్వులు, చిత్రగుప్తుడు, విశ్వకర్ముడు, యజ్ఞసాధనాభిమాని దేవతలు, ఊర్వశి మొదలైన అప్సరసలు, అర్చిర, ధూముడు, దిక్ అభిమాని దేవతలు, అప్ అభిమాని దేవతలు, భీమసేనుని 20 మంది భార్యలు, ఉత్తమ దేవతల వాహనాలైన దేవతలు, చండక, బప్త, సుదాముడు, సప్తపితృవులు.

20. గంగాదేవి, శ్యామల, సంజ్ఞా, రోహిణి, పర్జన్య నామక సూర్యుడు, ఉషాదేవి (అనిరుద్ధుని పత్ని)
21. అనాఖ్యాత దేవతలు
22. స్వాహాదేవి
23. బుధుడు
24. ఉషా (అశ్విని దేవతల పత్ని), దేవకి, యశోద
25. భూదేవి, శనైశ్చరుడు, జయంతుడు (పృథ్వీతత్త్వానికి అభిమాని)
26. పుష్కరుడు
27. అజానజదేవతలు, అగ్ని పుత్రులైన 16వేల మంది శ్రీకృష్ణుని భార్యలు 100 మంది శ్రీకృష్ణాంగులైన గోపికాస్త్రీలు, శతన్యూనశతకోటి ఋషులు.
28. చిర, పితృవులు
29. దేవగంధర్వులు
30. మనుష్య గంధర్వులు
31. మానుష చక్రవర్తులు
32. మానుష్యోత్తములు.


**దైత్యుల తారతమ్యం 2:**

1. మూలకలి – (దుర్యోధనుడిగా... జన్మించినవాడు)
2. మంథర (కలిపత్ని)
3. విప్రచిత్త (జరాసంధుడిగా జన్మించినవాడు)
4. ఇంద్రజిత్, కాలనేమి
5. మధుకైటబులు
6. బలి
7. బాణ
8. ద్వాపర శకుని
9. మేనా పౌండ్రిక
10. ధుంధు, కుభాండ కూపకర్ణక
11. అతికాయ వికర్ణ
12. ఖర చిత్రసేన
13. దుఃశీలి
14. కాలకేయ
15. తాటకా
16. ధను
17. చము
18. మణిమాన్
19. రుక్మి
20. చితాభిమాని, శరీరాభిమాని, కరాభిమాని, పాదాభిమాని, శ్రోత్రేంద్రియాభిమాని, చక్షసేంద్రియాభిమాని, స్పర్శాభిమాని, వాగాభిమాని, శిశ్నాభిమాని, మరియు కర్మాభిమాని దైత్యులు ఈ గణంలో చేరుతారు.

అనుబంధం - 2

# తిరుమల ఆలయ పరిసరాలు


(చిత్తుపటం - స్కేలు లేదు)




| | |
|---|---|
| ★ | ప్రక్క పుటలలో పై చిత్తుపటంలోని 1, 2, 3, 4లకు సంబంధించిన ఛాయా చిత్రాలున్నవి. |
| ★ | ఛాయా చిత్రాల్లో పై రెండు - పాత, కొత్త ఉత్తరాది మఠాలలు, కింది రెండు - పాత కొత్త రాఘవేంద్ర స్వామి మఠాలు. |



1



2




3




4



ఉత్తరాదిమఠం (పాతది)



ఉత్తరాదిమఠం (కొత్తది)




రాఘవేంద్ర స్వామి మఠం (పాతది)



రాఘవేంద్ర స్వామి మఠం (కొత్తది)

ప్రముఖ కన్నడాంధ్ర వాగ్గేయకారుల సంకీర్తనలలో

తిరుమల శ్రీనివాసుని ప్రశంస - ఒక సరి



# దాచుకో! నీ పాదాలకు తగనే చేసిన పూజలివి


ముద్రణ

**నరేంద్ర ఆఫ్‌సెట్ ప్రింటర్స్**

52/53, కింగ్ మార్కెట్ రోడ్, కర్నూలు. ఫోన్: 45183